ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
6-11-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 276, పేజీలు : 10+6 వెల : 8.00

భారత్ తొలి ఓటరు
శ్యామ్ శరణ్ నేగీ మృతి 13లో

హిమాచల్ ఎన్నికలకు
కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల



## బెడిసికొట్టిన వ్యూహం!

### మూడు రాజధానులపై వెనక్కి తగ్గని వైఎస్సార్సీ
### కోర్టులను ఆశ్రయించిన రైతులు
### ఐకాస న్యాయపోరాటం విజయవంతమయ్యే సూచనలు

**సచివాలయం, నవంబరు 5, ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా అమరావతిని మార్చే విషయంలో ప్రభుత్వ వ్యూహం బెడిసికొట్టనుందా అంటే అవుననే ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు అద్దం పడుతున్నాయి. 2019 డిసెంబర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాలసాక్షిగా ఎపికి రాజధాని అమరావతితో పాటు మూడు రాజధానులు ప్రతిపాదిస్తున్నట్టు ప్రకటించారు. దీంతో అమరావతిలోని రైతులందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించడంతో పాటు ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా న్యాయస్థానాలను ఆశ్రయించిన విదితమే. ప్రభుత్వం కూడా ఈ విషయంలో తగ్గిదేలా అన్నట్టు కౌంటర్‌ను దాఖలు చేసి మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నామంటూ ప్రకటిస్తూనే ఉంది.

కేంద్ర ప్రభుత్వం రాజధాని నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే అంటూ ప్రకటిస్తున్నప్పటికీ ఏకైక రాజధాని అమరావతికి కట్టుబడి ఉన్నామంటూ బిజెపి పలు సందర్భాల్లో స్పష్టం చేసింది. రాజధాని మార్పుకు సంబంధించి నూరు శాతం రైతులకు ఇచ్చిన హామీలను ముందుగా నెరవేర్చాల్సిందేనని న్యాయస్థానం ప్రభుత్వాన్ని సూచించిన విషయం తెలిసిందే. రాజధాని సంబంధించిన విషయంలో ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంపై అమరావతి ఐకాసా వ్యతిరేకిస్తూ న్యాయస్థానాలను ఆశ్రయిస్తూనే ఉంది. ఇప్పటి వరకు ≫2

# అన్ని జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు

### ప్రజలందరికి విమాన ప్రయాణావకాశం
### అనుసంధానంగా జాతీయ రహదార్ల అభివృద్ధి
### ఇప్పటికి ఆరు విమానాశ్రయాల నిర్మాణం
### - ముఖ్యమంత్రి ఆదేశం



**విజయవాడ, నవంబరు 5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విమాన ప్రయాణాన్ని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ఇందుకు అనుగుణంగా ముఖ్యనగరాలకు డొమెస్టిక్ ఎయిర్ సర్వీసులు అందుబాటులోకి తేనున్నది. ప్రతి జిల్లాకు ఒక ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేయాలన్నది సిఎం జగన్ లక్ష్యంగా ఇప్పటికే ప్రకటించారు. ఆ దిశలో కార్యచరణ చేపట్టాలని ఎయిర్‌పోర్టులకు అనువైన స్థలాల సేకరణ చేయాలని సిఎం జగన్ అధికారులకు సూచించారు. ఎపి సమాచార, పౌరసంబంధాల శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి అందుబాటులో ఎయిర్‌పోర్టులు ఉండటంతో పాటుగా సామాన్య, మధ్యతరగతి వర్గాలకు ప్రయాణం సులభతరం అవుతుందని సిఎం జగన్ అభిప్రాయపడుతున్నారు. ఇదే విషయాన్ని అధికారులతో సిఎం జగన్ ఇంటరాక్ట్ అవుతున్న సందర్భాల్లో స్పష్టం చేస్తున్నారు. క్యాంగో విమాన సర్వీసులను అందుబాటులోకి తీసుకుని రావడం వలన వాణిజ్య ప్రయోజనాలుంటాయని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 6 విమానాశ్రయాల విస్తరణ, అభివృద్ధి పనులతో పాటు, రెండు కొత్త విమానాశ్రయాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిఎం అధికారులకు వివరించారు. విజయనగరంజిల్లా భోగాపురం ఎయిర్‌పోర్టుకు న్యాయపరంగాచిక్కులు తొలిగాయి. అందువలన ఈ పోర్టు పనులు సత్వరం ప్రారంభించాలని సిఎం జగన్ ఆదేశించారు. నెల్లూరు జిల్లా దగదర్తి విమానాశ్రయాల పనులు త్వరిత గతిన పూర్తికావాలని, ఇందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలన్నారు. నిర్వాహణలో ఉన్న విమానాశ్రయాల విస్తరణ పనులను కూడా ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు.

దీనికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. నిర్ణీత కాల వ్యవధిలోగా పెండింగ్ సమస్యలు పరిష్కారంకావాలని, గన్నవరం విమానాశ్రయం విస్తరణ పనులపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని సిఎం అధికారులకు ఆదేశించారు. రద్దీకి తగినట్లుగా మౌలిక సదుపా ≫2



## వందేమాతరం.. జనగణమన..

### రెండింటికి సమాన హోదా
### రాష్ట్రాలకు కేంద్రం మార్గదర్శకాలు

**న్యూఢిల్లీ, నవంబరు5:** జాతీయ గీతం జనగణమనకు, వందేమాతరం గేయానికి సమాన హోదా ఉందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. జాతీయ గీతం జనగణమనకి సమానమైన హోదాను వందేమాతరం గేయానికి కూడా కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై కేంద్రం తాజాగా స్పందించింది. దేశంలోని ప్రతిపౌరుడు ఈ రెండింటికి సమాన గౌరవం ఇవ్వాలని స్పష్టం చేసింది. జనగణమనకి, వందేమాతరానికి సమాన గౌరవం, హోదా కల్పించేలామార్గదర్శకాలను రూపొందించేలా తగినఆదేశాలు ఇవ్వాలని ఢిల్లీ హైకోర్టులో కొద్ది రోజుల క్రితం ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. భారత స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం కీలక పాత్ర పోషించిందని పిటిషనర్, న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో వందేమాతరానికి కూడా జనగణమన పాడేలా తగిన ఉత్తర్వులు ఇవ్వాలని అశ్విని ఉపాధ్యాయ విజ్ఞప్తి చేశారు.

# ప్రధాని సభకు భారీ ఏర్పాట్లు

### 12న ఎయు కాలేజి గ్రౌండ్స్‌లో బహిరంగసభ
### 2 లక్షల మంది రావొచ్చని అంచనా

**విశాఖపట్నం, నవంబరు 5, ప్రభాతవార్త:** ఈనెల 12న విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ ప్రధాన గ్రౌండ్‌లో జరగనున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈమేరకు రాజ్య సభ సభ్యులు విజయసాయిరెడ్డి, ఇతర ప్రముఖులు అధికారులతో కలిసి శనివారం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశం, హెలీప్యాడ్, బహిరంగ సభ ఏర్పాట్లకు సంబంధించి ఇప్పటి వరకూ పూర్తయిన పనులు, చేపట్టబోయే పనులు గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై పలు సూచనలు, సలహాలు అందించారు.

అనంతరం మీడియాతో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీల బహిరంగ సభ, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. 10వ తేదీలోగా ఏర్పాట్లు పూర్తవుతాయని అన్నారు. ప్రధానమంత్రి రాక గురించి కొంత మంది సందేహాలు వెల్లబుచ్చారు. అవి ఏ మాత్రం వాస్తవాలు కావన్నారు. 11వ తేదీన ప్రధాని, ముఖ్యమంత్రి విశాఖ చేరుకుంటారన్నారు. బహిరంగ సభ అనంతరం మధ్యాహ్నం ప్రధాని తిరుగు ప్రయాణమవుతారని వివరించారు. సుమారు 2 లక్షల మంది ప్రజలు బహిరంగ సభకు హాజరవుతారని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి వివరిస్తారన్నారు.



ప్రధాని బహిరంగ సభ జరిగే ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎంపి విజయసాయి

**భోగాపురం ఎయిర్‌పోర్టు శంకుస్థాపనకు ప్రతిపాదన...**

కోర్టులో అడ్డంకులు తొలగిపోవడంతో భోగాపురం ఎయిర్ పోర్టుకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ప్రధానమంత్రి కార్యాలయానికి ఒక ప్రతిపాదన పంపించడం జరిగిందని విజయసాయిరెడ్డి అన్నారు. పిఎంఓ నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే ఏడు అభివృద్ధి కార్యక్రమాలతోపాటు భోగాపురం ఎయిర్ పోర్టు శంకుస్థాపన కూడా జరుగుతుందని అన్నారు. పర్యావరణానికి హాని జరుగుతుందన్నది పూర్తిగా తప్పుడు ప్రచారమని, నీడ నిచ్చే చెట్లను సమీపంలోనే వేరేప్రాంతానికి జాగ్రత్తగా తరలించడం జరుగుతుందని, టేకుచెట్లు మాత్రం ≫2



ఇప్పటం గ్రామంలో బాధితులతో మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్

## నేనున్నా.. పోరాడండి

### గుంతలను పూడ్చలేని, పనికిమాలిన ప్రభుత్వం
### బస్సు సౌకర్యంలేని గ్రామానికి వంద అడుగుల రోడ్లు
### జనసేన అధినేత పవన్‌కల్యాణ్

**మంగళగిరి, నవంబరు 5, ప్రభాతవార్త :** రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చలేని ఈ సన్నాసి, పనికిమాలిన, దగుల్బాజీ ప్రభుత్వం బస్సు సౌకర్యం లేని గ్రామానికి వంద అడుగుల రోడ్డును వేస్తుందట... అని జనసేనన అధినేత పవన్ కళ్యాణ్ విమర్శించారు. అందుకు ఇప్పటం గ్రామంలో అత్యవసరంగా ఇళ్ళను పడగొట్టి పేదల బతుకులతో ఆడుతోందని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. శనివారం ఇప్పటం గ్రామ సందర్శన అనంతరం మంగళగిరి జనసేన పార్టీకార్యాలయంలో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ జనసేన పార్టీకి ఇప్పటం గ్రామం ≫2

### ఉద్రిక్తతల నడుమ పవన్ ఇప్పటం పర్యటన
### అడుగడుగునా అడ్డుకున్న పోలీసులు 2లో



## ఫైర్ ఆఫీసరుపై అట్రాసిటీ కేసు

### మరో ఇద్దరిపై కూడా..
### నరసాపురం డిఎస్పీ విచారణ

**తాడేపల్లిగూడెం, నవంబరు 5, ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం అగ్ని మాపక అధికారితో పాటు మరో ఇద్దరు ఫైర్‌మెన్‌లుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది. ఇదే ఫైర్ స్టేషన్ లో ఫైర్‌మెన్‌గా పని చేస్తున్న ఏలేటి సాగర్‌బాబు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా నరసాపురం డిఎస్పీ శనివారం తాడేపల్లిగూడెం ఫైర్ స్టేషన్ కు వచ్చి విచారణ చేపట్టారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏలేటి సాగర్‌బాబు తాడేపల్లిగూడెం ఫైర్ స్టేషన్‌లో ఫైర్‌మెన్‌గా పని చేస్తున్నారు. ఈయన నాలుగు నెలల క్రితమే ఇక్కడకు వచ్చారు. తనతో పాటు మరొక ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి తాడేపల్లిగూడెం ఫైర్ స్టేషన్ లో ఫైర్ మెన్ లుగా పని చేస్తున్నామని, తమను ఫైర్ ఆఫీసర్ తో పాటు మరో ఇద్దరు లీడింగ్ ఫైర్‌మెన్ లు కులం పేరుతో దూషిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని బాధితుడు సాగర్‌బాబు మీడియా వద్ద వాపోయారు. ఇదేంటని ప్రశ్నిస్తే ఉన్నతాధికారులకు చెప్పి ఇక్కడ నుంచి పంపిచేస్తానని, సస్పెండ్ చేయిస్తానంటూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న తన పరిస్థితే ఇలా ఉంటే ≫2



## చంద్రబాబు, పవన్ ఒకే తరహా డ్రామా

### - మంత్రి జోగి రమేశ్

**విజయవాడ, నవంబరు5, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఒకేతరహా డ్రామాలు ఆడుతున్నారని ఏపీ గృహనిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్ ఆరోపించారు. ఆయన శనివారం వైకాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పవన్‌కల్యాణ్‌పై రిక్కి నిర్వహణ పేరుతో సాగించిన విషప్రచారం ఎంటో బట్టబయలు అయిందన్నారు. తెలంగాణా ప్రభుత్వం వాళ్ళు ఎదురుగా పబ్‌కు వచ్చిన యువకులని, తాగి మాట్లాడుతుంటే పట్టుకున్నామని వెల్లడించిందన్నారు. రిక్కి అంతా కట్టుకథ అని తెలిన తరువాత కుడా పవన్ కల్యాణ్ ఇప్పటం వచ్చిన తనపై రిక్కి జరిగిందని అబద్దాలు మాట్లాడటాన్ని బట్టి చూస్తే రాజకీయంగా ఎంత దిగజారి అర్థమవుతుందన్నారు. జనసేన అధినేతగా పవన్ కల్యాణ్ పిచ్చికూతలు కూస్తున్నారన్నారు. అసత్యాలను నిజాలుగా నమ్మించడానికి చంద్రబాబు తన అనుకూల మాధ్యమాల ద్వారా విష ≫2

# తిరుమలేశుని ఆస్తులు భద్రమే!

### జాతీయ బ్యాంకుల్లో రూ.15,938 కోట్ల నగదు, 10,258 కిలోల బంగారం డిపాజిట్‌లు
### టిటిడి శ్వేతపత్రం విడుదల

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామికి భక్తులు పలు రకాలుగా వివిధ సందర్భాల్లో ఇచ్చిన బంగారు నగలు. నగదు, ఆస్తులు భద్రంగానే ఉన్నాయి. దేవదేవుడు శ్రీనివాసుడి దర్శనంకోసం రోజువారీగా వస్తున్న లక్షమంది భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీకి చెల్లిస్తున్న కానుకలు కూడా ఇందులో పేర్కొనబడ్డాయి. ఇలా ఇప్పటి వరకు తిరుమలేశునికి సంబంధించి ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పేరున వివిధ జాతీయ బ్యాంకుల్లో 15,938 కోట్ల రూపాయలు నగదు డిపాజిట్‌లు ఉన్నాయి. అలాగే బంగారం 10,258.37కిలోల బంగారం ఉన్నట్లు వెల్లడించింది. గత మూడేళ్ళలో వెంకన్న నగదు డిపాజిట్లు భారీగా పెరిగినట్లు టిటిడి తెలిపింది. 2019 జూన్‌నెలకు 13,025కోట్లు ఉండగా ప్రస్తుతం 15,938 కోట్లరూపాయలకు డిపాజిట్లు చేరాయి.

ఇక 2019 జూన్‌కి 7,339.74కిలోల బంగారం నిల్వ ఉండగా తాజాగా 10,258.37కిలోలకుచేరింది. శనివారం తిరుమల అన్నమయ్య భవనంలో జరిగిన డయల్ యువర్ ఇఓ కార్యక్రమం అనంతరం టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఏడుకొండలస్వామి నగదుడిపాజిట్లు, బంగారం పై మీడియా ప్రతినిధు లకు శ్వేతపత్రం విడుదల చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం డిపాజిట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెడుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న దుష్ప్రచారం అవాస్తవమని పేర్కొంది. కాలపరిమితి ముగుస్తున్న 5వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం బాండ్స్ రూపంలో డిపాజిట్ చేస్తున్నట్లు వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. టిటిడి ఇలా ఎప్పుడూ చేయదని తెలిపింది. జాతీయ బ్యాంకుల్లోనే టిటిడి ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నాయని ఇఓ ధర్మారెడ్డి తెలిపారు.



భక్తులు, దాతలు ఇలాంటి వదంతులు నమ్మవద్దని కోరారు. కొందరు టిటిడిపై చేస్తున్న అసత్యప్రచారాలపై ఇఓ ధర్మారెడ్డి అసహనం, మండిపడ్డారు. ఈనెల 30వతేదీ జరగనున్న పాలకమండలి సమావేశంలో ఆనందనిలయం, అనంతస్వర్ణమయంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. 15,900 కోట్లు రూపాయలు వివిధ జాతీయ బ్యాంకుల్లోనే డిపాజిట్లు ఉన్నాయని స్పష్టం చేశారు. ఇదిలాఉండగా తిరుమల తిరుపతిదేవస్థానం ఆస్తులకు సంబంధించి యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంది. ఈ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా జియో ఫెన్సింగ్‌తో రక్షణ చేపడుతోంది. దేశవ్యాప్తంగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వరస్వామిపేరున 975 ఆస్తులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ ఆస్తులన్నీటినీ పరిరక్షించుకునే దిశగా చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే 29 ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన దాదాపు 23కోట్ల రూపాయలు విలువైన 20.45 ఎకరాల వెంకన్న భూములను టిటిడి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 109 ఆస్తులను లీజుకు ఇవ్వడంతో టిటిడికి 4.15కోట్ల రూపాయలు ఆదాయం సమకూరుతుంది.

### డిసెంబరు 5న మరో 6 సీట్లకు ఉప ఎన్నిక 2లో



శనివారం సిక్కింలోని గ్యాంగ్టక్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

# నేనున్నా.. పోరాడండి


≫ అండగా నిలబడిందనే కక్షతో,ఫ్యాక్షన్‌కు అలవాటు పడిన ముఖ్యమంత్రి... కావాలని కుట్రతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారన్నారు.ఇంకెన్ని రోజులు ఈ దాష్టికాలు చేస్తారో చేయండి...ప్రజల్లో తిరుగుబాటు వస్తే మిమ్మల్ని కాపాడడం ఎవరితరం కాదని హెచ్చరించారు.ప్రజలకు వైఎస్సార్సీ ప్రభుత్వంపై కోపం కాదు.. ఆగ్రహం వస్తుందని చెప్పారు. వైఎస్సార్సీ ప్రభుత్వం వికృత చేష్టలతో ప్రజల ఆగ్రహానికి గురియై భస్మం అవుతారు జాగ్రత్త అని హెచ్చరించారు. 15అడుగుల రోడ్ల విస్తరణకు మీకు మనసు రాలేదు కానీ..70 అడుగుల రోడ్డును 100అడుగులు చేయడానికి మాత్రం మీకు అత్యవసరంగా అభివృద్ధి గుర్తుకు వచ్చిందా? నిలదీశారు. ఇప్పటం గ్రామం జనసేన పార్టీకి అండగా నిలబడిందని, వారికి కష్టమొస్తే మేము మా ప్రాణాలకు తెగించి అయిన వారిని కాపాడుకుంటామని చెప్పారు.ప్రతికూల పరిస్థితుల్లో మనకు తోడుగా నిలిచే వారిని ఎట్టిపరిస్థితుల్లో వదలుకోనన్నారు.ఖచ్చితంగా ఇప్పటం గ్రామస్తులకు చివరి వరకు తోడుంటాం, ఎన్నికేసులు,మరెన్ని నిర్భందాలు ఎదురైన ఈ పోరాటం ఆగదు.ఖచ్చితంగా ఇప్పటం గ్రామస్థులు తరపున న్యాయపోరాటం చేస్తాంఅని హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కష్టంలో ఉన్న పేదవాడికి జనసేన పార్టీ తోడుగా నిలుస్తుందన్నారు.ఇక నుంచి జన సైనికులకు చెబుతున్నా...వైసీపీ నాయకులు ప్రజాస్వామ్య భాషలో మాట్లాడితే అలాగే మాట్లాడండి...కాదు కూడదు అంటే వారి భాషలోనే మాట్లాడండి అని పిలుపునిచ్చారు.కేసులు,బెదిరింపులు,దౌర్జన్యాలు చేస్తామంటే వాటిని ఎదుర్కోవడానికి కార్యకర్తలతో పాటు తాను సిద్ధంగానే ఉన్నానని చెప్పారు.ఎంతకాలం వీరి ఆరాచకాలకు భయపెడితే అంతకాలం వైసీపీ ప్రభుత్వ రాక్షసత్వానికి అంతుండదన్నారు.కేవలం జనసేన పార్టీ ఆవిర్భావ సభ పెడితే స్థలం ఇచ్చిన వారిపై దౌర్జన్యానికి దిగుతున్న వైసీపీ ప్రభుత్వం ప్రతి లెక్కకు మీరు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి వస్తుందని వివరించారు.ఖచ్చితంగా జనసైనికులు సమిష్టిగా ఉండి...రాజ్యం పెట్టే బెదిరింపులకు ఏమాత్రం లొంగకుండా ఇదే పద్దతిలో తెగింపుతో ముందుకు వెళ్దామని,మీకు మీ పవన్ కల్యాణ్ ఉన్నాడు అన్నారు.

# ఒకే తరహా డ్రామా

≫ప్రచారం సాగిస్తున్నారన్నారని ఆరోపించారు.తాజాగా నాటకాలల్లో పార్ట్-1 పవన్‌పై రెక్కీ, నందిగామలో చంద్రబాబుపై రాయి విసరడం,పార్ట్ట-2 నందిగామలో చంద్రబాబుపై నందిగామలో రాయి విసరడం అని ఆరోపించారు.పార్ట్- 3 ఇప్పటంలో పవన్ కల్యాణ్ పిచ్చి ప్రేలాపనలాడటం అని వివరించారు.ఇప్పటంలో రోడ్డు విస్తరణ కోసం కొన్ని అక్రమణలను తొలిగించారన్నారు.రోడ్ల నిర్మాణంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.రెండు చోట్ల పోటీ చేసి గెలవలేని అసమర్దుడు పవన్ అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నాడని ,ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తున్నాడన్నారు.చంద్రబాబు.పవన్ కల్యాణ్ కలిసినా మా ప్రభుత్వాన్ని ఇంచు కుడా కదల్చలేరన్నారు.

# అన్ని జిల్లాల్లో ఏర్‌పోర్టులు

≫ యాలు, విస్తరణ పనులను వేగవంతం చేయాలని సిఎం జగన్ తెలిపారు.పోర్టులపైన సిఎం జగన్ అధికారులు కీలకాదేశాలు ఇస్తూ రాష్ట్రంలో చేపడుతున్న 9 ఫిషింగ్ హార్బర్లు, 3 పోర్టులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని నిర్మాణం చేపట్టి, పనులు వేగవంతం చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ప్రతి విమానాశ్రయానికి అనుసంధానంగా జాతీయ రహదారుల అభివృద్ధి జరగాల్సి వుందన్నారు. ఎక్కడా విమానాశ్రయాలకు తగిన రోడ్లు లేవనే మాట రాకూడదన్నారు, భావనపాడు, రామాయ పట్నం పోర్టుల పనులు త్వరలో ప్రారంభమవు తాయని సిఎంకు అధికారులు వివరించారు. ఫిషింగ్ హార్బర్లు రాష్ట్రంలోని 9 ఫిషింగ్ హార్బర్లలో తొలిదశలో నిర్మాణం చేపడుతున్న 4 ఫిషింగ్ హార్బర్లను త్వరలో పూర్తి చేస్తామని సిఎం జగన్‌కు అధికారులు వివరించారు. తొలి దశలో ఉప్పాడ (తూర్పుగోదావరి), నిజాంపట్నం (గుంటూరు), మచిలీపట్నం (కృష్ణా), జువ్వల దిన్నె (నెల్లూరు) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం, రెండో విడతలో చేపడుతున్న మిగిలిన 5 హార్బర్ల నిర్మాణాన్ని నిర్దిష్ట కాలపరిమితిలోగా నిర్మిస్తామని సిఎంకు అధికారులు తెలిపారు. ఈ 5 ఫిషింగ్ హార్బర్లకు త్వరలోనే టెండర్లు ఖరారు చేస్తామని అధికారులు తెలిపారు. ఫేజ్-2లో బుడగట్లపాలెం (శ్రీకాకుళం), పూడిమడక (విశాఖ పట్నం), బియ్యపుతిప్ప (పశ్చిమ గోదావరి), ఓడరేవు (ప్రకాశం), కొత్తపట్నం (ప్రకాశం) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం కానున్నా యని అధికారులు సిఎం వైఎస్ జగన్‌కు వివరించారు. నౌకాశ్రయాలరోడ్లును బాగుచేయ డానికి ఇప్పటి వరకు టెండర్లు పిలిచారన్నారు. విజయవాడ- బెంగుళూరు, విశాఖ షీలానగర్-సబ్బవరం,అనకాపల్లి నుంచి ఆనందపురం రోడ్డు లో ఫ్లైవోవర్లురోడ్లు,వంతెనలు పూర్తయిన చోట అప్రోచు రోడ్లు నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సులభతర వ్యాపారరంగంలో అత్యంత పురోగతిని సాధించిందని తెలిపారు.ఈ క్రమంలోనే రాష్ట్రంలో రామాయపట్టణం, మచిలీ పట్టణం,భావనపాడు వద్ద పర్యావరణానికి ఏమాత్రం విఘాతం కలిగించకుండా మూడు గ్రీన్‌ఫీల్డ్(హరిత నౌకాశ్రయాలు) పోర్టులను ఏర్పాటు చేస్తున్నామన్నారు.
24నెలల్లో రామయ పట్టణం రోడ్డునిర్మాణం పూర్తి,రూ.2647కోట్లుతో మొదటి విడతలో నాలుగు బెర్తులు పూర్తి చేయాలన్నారు. రామాయపట్టణం పోర్టు పనులు ప్రారంభమవుతాయన్నారు త్వరలో భావనపాడు పోర్టుకు, టెండర్ల ప్రక్రియముగుస్తుందన్నారు. దేశ ఆర్థిక పురోగతిలో బ్లూ ఎకానమీగా భావించే మత్స్యసంపద, సముద్ర ఉత్పత్తులద్వారా రాష్ట్రం ఆర్థికంగా ప్రగతిని సాధిస్తోందన్నారు. పాల్గొన్న సిఎం జగన్మోహనరెడ్డి కీలకంగా మాట్లాడుతూ ప్రపంచ సముద్రయాన రంగంలో భారత్ ఒక విశిష్ట గుర్తింపును ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో ఒక విశిష్ట గుర్తింపు సాధి స్తోందన్న నమ్మకం తమకుందన్నారు.పారిశ్రామిక పురోగతి,పోర్టు ఎకానమీకి మన దేశంలో రేవులు కలిగిన రాష్ట్రాలు ముఖ్య భూమికను పోషిస్తు న్నాయన్నారు.ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమయ్యేం దుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురుతర బాధ్యతను నిర్వహిస్తోందన్నారు.దేశ వాణిజ్యరంగంలో 95 శాతం వాణిజ్య విలువలో 70శాతం వరకు మారిటైమ్ ద్వారానే సాగుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో విశాఖలో అతి పెద్ద నౌకాశ్రయంతో పాటు అయిదు చోట్ల పోర్టులు,మరో పది గుర్తించిన ఓడ రేవులు ఉన్నాయన్నారు. వాటన్నింటిలో ప్రపంచ స్థాయి సదుపాయం కల్పించడం ద్వారా ఏటా 170 మిలియన్ టన్నులకు పైగా సరుకులు(కార్గో) రవాణా జరుగు తోందన్నారు.
2030 నాటికి కనీసం 10శాతం దిగుమతులు రాష్ట్రం మీదుగా జరగాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గ్రీన్ పోర్టుల నిర్వాహణ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకచర్యలను తీసుకుంటుందన్నారు. సరుకుల రవాణాకు పూర్తి అనుకూలరీతిలో ఈ పోర్టులు ఉంటాయ న్నారు. వీటి ద్వారా ఏటా 100 మిలియన్ టన్నుల కార్గో రవాణాకు వీలు చిక్కు తుందన్నారు.రాష్ట్రంలో ఆక్వా వర్శిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రవాణా వ్యవస్థ పటిష్టమైతే వాణిజ్య ప్రయోజ నాలతో పాటుగా రాష్ట్రానికి ఆర్థిక వనరులు పెరుగుతాయన్నారు. విశాఖ, విజయవాడ, తిరుపతి విమానా శ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాల్లో అత్యుత్త మంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా కేంద్రంతో అన్ని సంప్రదింపులు జరపాలన్నారు.అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. విజయవాడ నుంచి దుబాయ్ దేశాలకు విమాన సర్వీసులు అందుబాటులోకి వచ్చాయన్నారు.


శనివారం పంజాబ్‌లో రాధాస్వామి సత్సంగ్‌ను సందర్శించిన ప్రధాని మోడీ

## డిసెంబరు 5న మరో 6 సీట్లకు ఉప ఎన్నిక
### 8న ఫలితాలు వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 5:** కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఉప ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేసింది. ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్-గుజరాత్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఆ రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణపైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదే సమయంలో తాజాగా ప్రకటించిన షెడ్యూల్ మేరకు ఉన్న 5 అసెంబ్లీ స్థానాలు, ఒక పార్లమెంట్ స్థానానికి షెడ్యూల్‌ను విడుదల చేసింది. యుపి మాజీ సిఎం సమాజ్‌వాదీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ మరణంతో ఖాళీ అయిన ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురి పార్లమెంట్ స్థానానికి షెడ్యూల్ ప్రకటించారు. దీంతో పాటుగా ఒడిశాలోని పదంపూర్, రాజస్థాన్‌లోని సర్దార్‌షహర్, బీహార్ లోని కుర్హానీ, ఛత్తీస్‌గఢ్‌లోని భానుప్రతాపూర్, ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ నియోజకవర్గాల్లో డిసెంబర్ 5వ తేదీన పోలింగ్, 8వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. ఈసి నోటిఫికేషన్ ప్రకారం డిసెంబర్ 8వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది.

# భారీ ఏర్పాట్లు

≫ఆక్షన్ వేస్తామన్నారు. ఒక చెట్టు తొలగిస్తున్నం దుకు గాను 10 చెట్లు నాటడం జరుగుతుందని వాల్టా చట్టంలోబడే చెట్లు తరలింపు, తొలగింపు, తిరిగి నాటడం వంటి పనులు చేపడుతున్నామ న్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయిస్తుందని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమేయం ఉండదని దానిని తప్పు పట్టిన మాజీ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడుకు ఈ విషయం తెలియపోవడం బాధాకరమని ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. క్లారిటీ కోసం యనమల కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని సూచించారు. అప్పులు దిశగా ఎపి వెళ్తోందన్న ఆయన ఆరోపణలను ఖండించారు. యనమల వాస్తవాలు తెలుసుకోవాలని, టిడిపి ప్రభుత్వంలో ఉండే అప్పులు, ఇప్పటి అప్పులతో చూసుకోవాలని అన్నారు. అనవసరమైన రాజకీయ విమర్శలు చేయడం కన్నా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ అన్నారు.

### వారం - వర్జ్యం

6-11-2022 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
త్రయోదశి మ.3-57; రేవతి రా.12-19
వర్జ్యం మ.12-28 ల 02-02
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

# బెడిసికొట్టిన వ్యూహం!

≫ జరుగుతున్న ప్రతి విషయంలోనూ కేంద్ర న్యాయస్థానం, రాష్ట్ర న్యాయస్థానాలలో రైతులకు సానుకూలంగానే తీర్పులు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సిఆర్‌డిఎ రద్దు విషయం, న్యాయస్థానాల్లో కేసు ఉపసంహరించుకున్నట్టు న్యాయమూర్తులకు తెలియజేసిన విషయం పాఠకులకు విధితమే. ఇటీవల రాజధాని పరిధిలోని భూముల్లో రాష్ట్రంలోని ఇళ్లు లేని పేదలకు నివాస స్థలాలను కేటాయించేందుకు చట్ట సవరణ చేస్తూ ఉభయ సభల్లో ఆమోదం తీసుకుంది. దీనిపై రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించి సమస్యలు పరిష్కరించడంతో పాటు, రైతుల ప్లాట్లు అభివృద్ధి చేయకుండా ఇళ్ల స్థలాలు కేటాయించడానికి వీల్లేదంటూ పిటీషన్ దాఖలు చేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తయినప్పటికీ తీసుకున్న నిర్ణయాలపై న్యాయపరమైన చిక్కులను తొలగించడంలో ప్రభుత్వం విఫలవమైంది. ఈ దశలో మూడు రాజధానులు అమలు చేయడం వైఎస్సార్సీకి సాధ్యపడే విషయం కాదని పలు సామాజిక నేతలు, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కానీ ఏకైక రాజధాని అమరావతిని సాధించే విషయంలో ఐకాసా న్యాయ పోరాటం విజయవంతం అయ్యే అవకాశం ఉందని ప్రస్తుత పరిణామాలు తెలియజేస్తున్నాయి. గతంలో కేంద్రం, రాష్ట్రాల పరిధిలో రైతులకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు తీసుకొచ్చిన చట్టాలు ఎక్కడా కూడా న్యాయస్థానాల పరిధిలో నిలవలేదని రైతులకు అనుకూలంగా తీర్పు వచ్చిన సంఘటనలు దేశ వ్యాప్తంగా జరగడమే నిదర్శనం.

# అట్రాసిటీ కేసు

≫ఇక మిగిలిన వారి పరిస్థితి ఏంటని కలత చెంది వేధింపులు తట్టుకోలేక మానసిక క్షోభకు గురై శుక్రవారం సాయంత్రం తాడేపల్లిగూడెం ఫైర్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. సాగర్ బాబు ఫిర్యాదు మేరకు తాడేపల్లిగూడెం ఫైర్ ఆఫీసర్ గణేశ్న వెంకట రామారావు, లీడింగ్ ఫైర్‌మెన్‌లు రావూరి వెంకట సత్యనారాయణ, శ్రీశైలంలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది. ఈ ఫిర్యాదు మేరకు నరసాపురం డిఎస్పీ వీరాంజనేయ రెడ్డి శనివారం తాడేపల్లిగూడెం ఫైర్ స్టేషనకు వచ్చి విచారణ చేపట్టారు. అభియోగం ఎదుర్కొంటున్న ఫైర్ ఆఫీసర్ రామారావుతో పాటు మరో ఇద్దరిని సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా బాధితుడు సాగర్‌బాబును కూడా డిఎస్పీ విచారించారు. ఈ సందర్భంగా బాధితుడు సాగర్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ తాను నాలుగు నెలల క్రితం ఇక్కడకు బదిలీ పై వచ్చానని తెలిపారు. అప్పటి నుంచి ఫైర్ ఆఫీసర్ రామారావు తనను మానసికంగా వేధించేవారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ కులం వాడు అని పేరుతో దూషించేవారని తెలిపారు. తనతో పాటు మరో ఎస్సీ కులానికి చెందిన ఫైర్‌మెన్ ను కూడా ఇదే విధంగా ఫైర్ ఆఫీసర్ వేధించేవారని వివరించారు. తాను అగ్ని మాపక శాఖ ఎస్సీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నానని, తననే ఈ విధంగా వేధించడం వల్ల భరించలేకపోయానని తెలిపారు. ఏదైనా మాట్లాడితే తనపై అధికారులకు వ్యతిరేకంగా రిపోర్టులు పంపుతానని బెదిరించేవారని సాగర్ బాబు తెలిపారు. దీంతో ఇక తట్టుకోలేక శుక్రవారం సాయంత్రం తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. ఈ ఫిర్యాదు పై విచారణకు వచ్చిన నరసాపురం డిఎస్పీ వీరాంజనేయ రెడ్డి మాట్లాడుతూ సాగర్‌బాబు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణకు వచ్చానని తెలిపారు. విచారణ మొదలయిందని ఇంకా కొనసాగుతుందన్నారు. మరో రెండు రోజుల్లో మళ్లీ విచారణకు వస్తానన్నారు. విచారణ అనంతరం పూర్తిస్థాయిలో మాట్లాడగలనన్నారు. దీనిపై అభియోగం ఎదుర్కొంటున్న ఫైర్ ఆఫీసర్ రామారావు ను వివరణ కోరగా డిఎస్పీ విచారణ జరుగుతోందని, అది పూర్తయ్యేవరకు తాను ఎటువంటి సమాచారం ఇవ్వలేనని తెలిపారు.

### వార్తాఫలం

**మేషం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. దేశాంతర ప్రయాణ సూచన.

**వృషభం:** చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలు మంజూరు. చర్చలు వాయిదా.

**మిథునం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రయాణం లాభిస్తుంది.

**కర్కాటకం:** ముఖ్యమైన పనులు వాయిదా. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**సింహం:** కుటుంబంలో మనస్పర్థలు. ఉద్యోగులకు పనిఒత్తిడి అధికం.

**కన్య:** నూతన వస్తువులు సమకూర్చుకుంటారు. ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి.

**తుల:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. విదేశీ ప్రయాణ సూచన.

**వృశ్చికం:** ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా. ప్రముఖులతో పరిచయం.

**ధనుస్సు:** చిరకాల కోరిక తీరుతుంది. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**మకరం:** స్త్రీలకు స్థిరాస్తి లభిస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కుంభం:** నూతన వ్యక్తులతో పరిచయం. ఆర్థిక ఇబ్బందులుంటాయి. గృహ ప్రాప్తి.

**మీనం:** బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి. ఉద్యోగులకు సామాన్యం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఉద్రిక్తతల నడుమ పవన్ ఇప్పటం పర్యటన

**అమరావతి, నవంబర్ 5, ప్రభాతవార్త :** జనసేన వ్యవస్థాపకుడు పవన్‌కల్యాణ్ మంగళగిరి ఇప్పటం గ్రామ పర్యటన తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగింది. ముందుగానే భారీగా పోలీసుల మోహరించి పవన్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. జనసేన కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకోవడంతో కాలినడకన ఇప్పటం గ్రామానికి బయలుదేరారు. ఈ సమయంలో పోలీసులతో వాగ్వివాదం జరిగింది. ఆగ్రహించిన జనసేన కార్యకర్తలు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. పవన్ వారిని ఉద్యమాలు చేయవద్దని సముదాయించి ఇప్పటం గ్రామానికి బయలుదేరారు. కొంతదూరం నడిచిన తరువాత కారులో ఆయన గ్రామానికి చేరుకున్నారు. అప్పటికే అక్కడ పెద్ద సంఖ్యలో ప్రజలు గుమికూడారు. ఇప్పటంలో ఇళ్లు కూల్చివేతకు గురైన బాధిత కుటుంబాలతో పవన్ మాట్లాడారు. కూల్చివేతల సమయంలో పోలీసులు తమపై దౌర్జన్యంగా వ్యవహరించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం జనసేన సభకు తాము అనుకూలంగా వ్యవహరించామన్న కారణంగా తమపై కక్షతో ఇళ్లను కూల్చివేశారని కొందరు బాధితులు ఆరోపించారు. ఇళ్లు కోల్పోయిన వారిపై సానుభూతితో తాను వారితో మాట్లాడటానికి వస్తేపోలీసులు అడ్డుకోవడం దురదృష్ట కరమని పవన్ అన్నారు. వందల సంఖ్యలో పోలీసులు ఇక్కడ విధుల్లో ఉండటం ఆశ్చర్యకరమని ఆయన అన్నారు. కొట్టాలని ఉంటే కొట్టండి, తిట్టుకుంటే తిట్టండి, అడ్డుకుంటే అడ్డుకోండి, కావాలంటే అరెస్టులు కూడా చేసుకోండి ఎన్‌కౌంటర్ చేస్తానన్నా భయపడను అయితే బాధితులను పరామర్శించకుండా ఇక్కడి నుంచి వెళ్లేది లేదని పవన్ ఆవేశంతో అన్నారు. పోలీసుల పరిస్థితి చూస్తే తనకు జాలి కలుగుతుందని, అయితే వారిపై గౌరవం ఉందని, వత్తిళ్ల కారణంగా వారు ఇబ్బందులు పడుతున్నారని పవన్ అన్నాను. జనసేన కార్యకర్తలు పోలీసులకు వ్యతిరేకంగా వ్యవహరించవద్దని పిలుపు ఇచ్చారు. బాధితులకు జనసేన మద్దతుగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. 8 నెలల గర్భిణీ తన ఇంటిని కూల్చవద్దని ప్రాధేయపడినా వదలలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటం గ్రామ సందర్శన తరువాత తిరుగు ప్రయాణంలో పెద వడ్లమూడి - ఇప్పటం మధ్య మల్లె తోటల్లో పని చేసుకుంటున్న రైతులను, కూలీలను పవన్ పలకరించారు. తోటలోకి వెళ్లి వారి సాదకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. పూల తోటల వల్ల తమకు ఆదాయం అంతగా రావడం లేదని, మార్కెట్‌లో ధరలు చాలా తక్కువగా ఉన్నాయని రైతులు వివరించారు. పెట్టుబడి ఖర్చులు కూడా రావడం లేదని వారు వాపోయారు. జనసేన పార్టీ రైతులకు, నిరుపేదలకు అండగా ఉంటుందని, ఇబ్బందులు కలిగితే తనను సంప్రదించాలని వారికి భరోసా ఇచ్చి అక్కడి నుంచి కదిలారు.

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 63.74కోట్లు
మరణాలు-66.04 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 1080
మరణాలు - 5

**తెలంగాణలో**
తాజా కేసులు- 66
మృతులు -0

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:05/11/22

DAY - SINGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 152386
2nd Prize Rs.7000/- 88173
3rd Prize Rs.3500/-
19613 21453 29241 31420 34915
55344 65705 69738 75013 96938
4th Prize Rs.200/-
0919 1588 2920 4390 6118 6649 7588
8383 9552 9650
5th Prize Rs.100/-
0662 2191 2720 5203 5300 5468 7016
7322 8988 9457
6th Prize Rs.50/-
0032 1996 3998 5707 6992 8093 8890
0070 2029 4072 5903 7025 8103 8939
0217 2082 4129 5912 7043 8118 8992
0333 2333 4245 5938 7091 8143 9158
0342 2598 4336 5948 7103 8246 9235
0386 2746 4514 6200 7106 8251 9257
0672 2955 4759 6437 7229 8320 9384
1276 2982 4815 6486 7244 8331 9503
1309 3180 4899 6576 7452 8354 9919
1327 3371 5036 6619 7460 8573 9974
1437 3407 5144 6722 7478 8653
1487 3522 5475 6767 7744 8742
1603 3646 5480 6827 7907 8758
1616 3730 5482 6953 7959 8825
1930 3873 5527 6971 7981 8868

DAY - KUIL SERIES Dr No:159
1st Prize Rs.100000/- 851694
2nd Prize Rs.7000/- 18468
3rd Prize Rs.3500/-
13386 37127 60248 61909 66284
73501 74796 78243 89631 98911
4th Prize Rs.200/-
0568 1188 3832 5686 6164 6388 7877
8226 8681 9416
5th Prize Rs.100/-
0272 0411 0983 1221 1997 3670 5282
5425 8575 9162
6th Prize Rs.50/-
0072 1170 3033 5140 6653 7638 8875
0081 1355 3143 5193 6738 7720 9018
0149 1444 3156 5229 6743 7832 9114
0177 1494 3269 5430 6750 7851 9222
0208 1770 3336 5482 6873 8020 9231
0400 1862 3816 5721 6991 8048 9607
0546 1947 3839 5772 6992 8061 9853
0608 2215 3910 6127 7190 8066 9917
0624 2220 4229 6133 7248 8088 9926
0725 2442 4522 6168 7385 8229 9986
0901 2679 4578 6171 7397 8387
0925 2680 4820 6405 7412 8390
1040 2732 4955 6407 7494 8453
1069 3005 5008 6495 7524 8555
1096 3018 5104 6533 7618 8790

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:05/11/22

DAY - ROSA SERIES Dr No:159
1st Prize Rs.100000/- 468257
2nd Prize Rs.7000/- 81308
3rd Prize Rs.3500/-
06876 20760 38368 39570 49021
68022 69374 72307 85448 91989
4th Prize Rs.200/-
0116 0519 1582 2287 2323 5447 5510
6910 7354 7601
5th Prize Rs.100/-
0482 1265 1515 2032 2374 3917 5417
6529 9838 9934
6th Prize Rs.50/-
0098 1357 2363 4497 5805 7505 8993
0164 1413 2729 4554 5908 7638 9145
0308 1417 2756 4654 6144 7676 9285
0343 1463 2774 4755 6419 7721 9491
0517 1508 2813 4780 6481 7796 9524
0707 1735 2926 4843 6557 7845 9577
0721 1739 3026 4877 6562 7983 9850
0758 1861 3463 4910 6593 8046 9877
0768 1888 3672 4944 6721 8069 9878
1065 1927 3894 5002 6748 8212 9917
1083 2146 3905 5028 7101 8258
1157 2197 3998 5118 7157 8310
1279 2217 4042 5293 7349 8618
1284 2233 4415 5531 7360 8629
1324 2309 4487 5721 7487 8868

DAY - DEER SERIES Dr No:159
1st Prize Rs.100000/- 959683
2nd Prize Rs.7000/- 41218
3rd Prize Rs.3500/-
19209 21261 39350 39996 50566
52059 68744 73230 75628 93204
4th Prize Rs.200/-
0345 0871 2798 3470 4580 5112 5250
6670 6741 9420
5th Prize Rs.100/-
0033 1705 2486 2779 3687 4282 5968
8871 9365 9596
6th Prize Rs.50/-
0156 1269 2691 4696 6819 8170 9450
0236 1286 2934 5307 7084 8188 9478
0365 1303 2981 5398 7370 8259 9494
0427 1410 3101 5626 7474 8327 9725
0496 1569 3152 5668 7511 8360 9795
0532 1669 3260 5701 7616 8503 9805
0579 1732 3288 5813 7719 8767 9881
0616 1883 3820 5953 7809 8846 9891
0638 1911 3968 6322 7896 8874 9935
0681 1927 4100 6357 7937 9031 9937
0710 2135 4123 6386 8041 9092
0861 2231 4284 6530 8079 9141
0919 2391 4307 6612 8083 9203
1245 2399 4330 6727 8127 9408
1248 2454 4431 6757 8133 9436

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:05/11/22

DAY - THANGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 519929
2nd Prize Rs.7000/- 04265
3rd Prize Rs.3500/-
04713 07412 09180 15043 29802
38083 62542 66959 76941 84549
4th Prize Rs.200/-
1498 3918 5099 6606 6744 7355 8730
8810 8825 9687
5th Prize Rs.100/-
0048 0225 0270 1392 2404 3591 6160
6336 6392 7722
6th Prize Rs.50/-
0014 1280 3190 5168 6581 8310 9232
0049 1610 3326 5258 6803 8340 9477
0163 1714 3897 5279 6982 8615 9557
0251 1728 3949 5820 6991 8619 9560
0275 2120 3959 5832 7069 8626 9597
0314 2162 4028 5904 7265 8633 9640
0581 2504 4152 6071 7311 8711 9674
0737 2560 4156 6127 7340 8738 9692
0742 2613 4281 6144 7399 8767 9920
0765 2662 4369 6149 7508 8847 9981
0839 2668 4450 6180 7782 8880
0900 2787 4666 6270 7813 8931
1026 2828 4670 6386 8143 8980
1065 2917 4736 6423 8237 9065
1247 3117 4743 6545 8241 9076

DAY - VAIRAM SERIES Dr No:18
1st Prize Rs.50000/- 287241
2nd Prize Rs.7000/- 00832
3rd Prize Rs.3500/-
02957 38854 41024 54825 61744
65401 73576 76950 78476 82337
4th Prize Rs.200/-
2416 2813 3098 3305 4351 5204 6255
7676 7726 9784
5th Prize Rs.100/-
0926 3258 3602 6550 8165 9046 9159
9564 9720 9897
6th Prize Rs.50/-
0013 1347 2940 4725 6235 7541 8953
0080 1374 2945 4823 6706 7547 8982
0112 1510 3281 4948 6774 7628 9015
0134 1923 3463 5160 6818 7782 9262
0259 2054 3617 5168 6856 7914 9397
0581 2083 3690 5264 6877 7930 9477
0592 2105 3784 5416 6915 8082 9557
0697 2107 3938 5521 6947 8088 9566
0760 2114 4215 5747 7024 8100 9601
0879 2275 4368 5978 7099 8344 9667
1239 2332 4408 5997 7182 8393
1245 2507 4427 6040 7205 8574
1267 2618 4439 6089 7272 8641
1290 2745 4552 6155 7296 8671
1294 2844 4685 6158 7361 8792

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:05/11/22

DAY - NALLANERAM SERIES Dr No:159
1st Prize Rs.50000/- 736130
2nd Prize Rs.7000/- 84865
3rd Prize Rs.3500/-
03266 11401 11865 38215 60693
66135 79468 81202 89719 96603
4th Prize Rs.200/-
0731 2178 2897 3145 6301 6678 7235
7249 7636 8868
5th Prize Rs.100/-
0318 0990 1350 2640 3293 3519 5459
5531 5601 9590
6th Prize Rs.50/-
0033 1524 2542 4451 6028 7827 9049
0178 1631 2973 4526 6086 7979 9208
0202 1790 2996 4775 6094 8009 9227
0254 1812 3055 4982 6433 8160 9327
0476 1821 3089 5124 6492 8263 9475
0499 1948 3173 5147 6617 8265 9501
0569 2114 3327 5344 6753 8355 9612
0594 2137 3334 5345 6970 8371 9706
0596 2171 3632 5462 7160 8460 9822
0675 2305 3680 5463 7404 8474 9847
0811 2317 3689 5494 7405 8527
1262 2326 3736 5560 7557 8579
1274 2426 3751 5741 7781 8591
1427 2476 4180 5916 7799 8709
1482 2518 4182 5979 7811 8796

DAY - MANI SERIES Dr No:18
1st Prize Rs.50000/- 336475
2nd Prize Rs.7000/- 56193
3rd Prize Rs.3500/-
03989 09372 18110 22109 69601
69788 71369 74510 82236 94749
4th Prize Rs.200/-
0187 1737 2175 3136 3854 7468 8095
8570 9580 9644
5th Prize Rs.100/-
0027 1455 2007 3495 3883 4011 4556
6312 7209 8175
6th Prize Rs.50/-
0049 0954 3160 4753 6107 7268 8750
0075 1022 3227 4942 6132 7471 8873
0196 1132 3300 4975 6140 7512 8955
0286 1621 3403 4985 6303 7583 9050
0423 1834 3618 5130 6315 7755 9083
0471 1874 3649 5187 6401 7825 9549
0613 2189 3658 5263 6477 7936 9589
0652 2244 3888 5338 6547 7968 9591
0663 2285 3908 5357 6578 8024 9770
0708 2316 4056 5553 6819 8109 9849
0715 2372 4273 5773 6882 8161
0763 2431 4311 5964 7024 8183
0776 2562 4383 5981 7105 8341
0885 2970 4509 6007 7149 8387
0929 2974 4664 6068 7188 8421

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:05/11/22

DAY - KUMARAN SERIES Dr No:159
1st Prize Rs.50000/- 232377
2nd Prize Rs.7000/- 56682
3rd Prize Rs.3500/-
02398 04872 05804 06917 26667
28269 39046 45038 59654 89244
4th Prize Rs.200/-
3844 3887 4270 5065 5929 7187 7815
8818 8857 9568
5th Prize Rs.100/-
0598 1315 1474 3298 3910 4950 6324
6483 7672 8017
6th Prize Rs.50/-
0270 1496 3324 4912 6396 7418 8993
0298 1770 3461 4920 6562 7513 9078
0436 1830 3479 4936 6675 7565 9188
0484 2054 3490 5071 6726 7718 9199
0584 2127 3637 5180 6888 7768 9293
0641 2755 3750 5212 6894 7861 9414
0867 2814 3935 5310 6942 7972 9533
1074 2820 4043 5364 6967 8022 9677
1080 2837 4325 5397 7009 8219 9753
1098 2968 4356 5398 7092 8265 9986
1188 3008 4362 5551 7119 8400
1262 3135 4648 5798 7155 8422
1310 3239 4741 5820 7240 8735
1399 3245 4799 5923 7314 8739
1483 3321 4834 6222 7323 8967

DAY - VISHNU SERIES Dr No:159
1st Prize Rs.50000/- 943631
2nd Prize Rs.7000/- 62728
3rd Prize Rs.3500/-
06874 25610 28415 36938 45110
53835 63452 69221 83022 84331
4th Prize Rs.200/-
1249 3466 4129 7250 7747 8008 8163
8557 8836 9114
5th Prize Rs.100/-
3035 3936 4053 4562 4638 5526 8655
9458 9594 9723
6th Prize Rs.50/-
0265 1810 3295 4486 6523 7914 9268
0366 1873 3386 4528 6540 7973 9354
0746 1937 3477 4536 6842 8070 9460
0758 2014 3505 4833 6963 8095 9519
0780 2110 3558 4866 7011 8287 9539
1016 2306 3683 5075 7040 8511 9571
1169 2364 4004 5090 7048 8680 9600
1220 2369 4007 5211 7218 8740 9631
1238 2394 4015 5300 7317 8853 9801
1314 2810 4041 5569 7354 9032 9852
1385 2842 4179 6024 7529 9049
1492 3026 4191 6088 7621 9074
1561 3139 4192 6227 7645 9147
1566 3168 4193 6234 7697 9206
1786 3233 4275 6499 7873 9213

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:05/11/22

SWARNALAXMI SERIES Dr No:159
1st Prize Rs.50000/- 139214
2nd Prize Rs.7000/- 41112
3rd Prize Rs.3500/-
17217 28537 39341 41721 52402
63116 63969 74834 85636 96545
4th Prize Rs.200/-
0396 1187 1343 1411 1931 4856 6908
7578 8425 9183
5th Prize Rs.100/-
0069 0590 1694 3550 4137 4682 5291
7016 7422 8556
6th Prize Rs.50/-
0167 1590 3310 4335 5663 7368 9104
0266 1609 3356 4477 5693 7388 9309
0362 1732 3391 4489 5717 7415 9347
0444 1943 3468 4512 5718 7418 9555
0524 2100 3480 4574 5795 7588 9599
1014 2455 3584 4657 6166 7628 9727
1107 2477 3610 4663 6195 7914 9741
1108 2714 3639 4991 6403 8123 9773
1113 2722 3984 5118 6478 8321 9919
1331 2789 3990 5144 6550 8480 9927
1398 3007 4001 5447 6829 8562
1419 3068 4004 5512 6879 8573
1485 3173 4051 5528 7084 8613
1523 3280 4243 5547 7117 8724
1559 3292 4263 5645 7126 8997

DAY - LION SERIES Dr No:18
1st Prize Rs.50000/- 351209
2nd Prize Rs.7000/- 73109
3rd Prize Rs.3500/-
16964 23314 38483 49421 51753
62653 73402 73732 84341 95541
4th Prize Rs.200/-
1487 2992 3878 5327 5552 6281 6461
6922 8981 9580
5th Prize Rs.100/-
0043 0502 2522 2758 4902 5467 5857
6507 8398 9206
6th Prize Rs.50/-
0211 1773 3179 4659 6187 7543 9383
0344 1779 3253 4754 6209 7666 9423
0434 1824 3387 5062 6256 8008 9444
0516 2113 3766 5132 6257 8027 9564
0543 2355 3994 5138 6299 8033 9663
0768 2448 4124 5148 6395 8128 9739
0805 2549 4143 5478 6611 8203 9884
0939 2660 4155 5777 6805 8375 9886
0969 2748 4177 5835 6905 8551 9891
1029 2826 4398 5939 6907 8802 9961
1040 2958 4431 6061 6974 8807
1304 2986 4439 6095 7111 9012
1458 2995 4498 6109 7242 9318
1555 3145 4569 6149 7289 9367
1612 3156 4614 6169 7296 9378

# విద్యార్థులకు అవసరమైన వైద్యాన్ని అందిస్తున్నాం

## వైద్యుల పర్యవేక్షణలో విద్యార్థులు - ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

**శ్రీకాకుళం, నవంబర్ 5 ప్రభాతవార్త** ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటిలో విద్య నభ్యసిస్తూ అస్వస్థతకు గురైన విద్యార్థులకు అవసరమైన వైద్యాన్ని అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రతి నిమిషం కూడా ప్రత్యేక దృష్టి సారిస్తూ పర్యవేక్షించాలని జిల్లా



వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.మీనాక్షిని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు సాధారణ ఆరోగ్య స్థితికి చేరుకునేంత వరకు ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కువ అస్వస్థతకు గురైన విద్యార్థులను వేరే ఆసుపత్రికి పంపేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కావున విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, మందులు ద్వారా సాధారణ స్థితికి చేరుకుంటారని వైద్యులు తెలియజేసినట్లు కలెక్టర్ వివరించారు. రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని ట్రిపుల్ ఐటిలో శుక్రవారం అస్వస్థతకు గురైన విద్యార్థులను కలెక్టర్ శనివారం ఉదయం పరామర్శించారు. అక్కడ విద్యార్థులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీసిన కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. తదుపరి విశ్వవిద్యాలయంలోని వాటర్‌ప్లాంట్‌ను, మెస్‌ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ కలుషిత ఆహారం కారణంగా శుక్రవారం నుంచి వాంతులు, కడుపునొప్పితో ఎచ్చెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం జరిగిందని అన్నారు. అందులోకొంత మంది విద్యార్థులకు వైద్యాన్ని అందించి హాస్టల్‌కు పంపించడం జరిగిందని వివరించారు. మరికొందరు విద్యార్థులకు హాస్టల్‌లోనే సెలైన్ ఉంచి వైద్యాన్ని అందించినట్లు తెలిపారు. శనివారం కూడా కొందరు విద్యార్థులు అస్వస్థతకు గురి కాడం వలన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మరియు వారి వైద్య బృందం దగ్గరుండి వైద్యాన్ని అందిస్తున్నారని తెలిపారు. కొంత మంది ఎక్కువ అస్వస్థతకు గురైన వారిని వేరే ఆసుపత్రికి పంపే ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కావున విద్యార్థులు, తల్లి దండ్రులు గాని ఆందోళన చెందన వసరం లేదన్నారు. విద్యార్థులను యాంటీ బయోటిక్స్ మందులు ద్వారా విద్యార్థులు ఆరోగ్యవంతులవుతారని వైద్యులు సూచిం చినట్లు చెప్పారు. ప్రస్తుత విద్యార్థులకు పరిస్థితి విషమించకుండా ఉండేందుకు వైద్యులు అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అదే విధంగా కలుషిత ఆహారం జరగడానికి గల కారణాలను త్వరితగతిన తెలుసుకోవాలని, నిర్లక్ష్యం వలన జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సంచాలకులు పి.జగదీశ్వరరావును కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ట్రిబుల్ ఐటి కళాశాల డైరెక్టర్ పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బి.మీనాక్షి, రెవెన్యూ డివిజనల్ అధికారి బొడ్డేపల్లి శాంతి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# శివయ్య సేవకు పోటెత్తిన భక్తులు



## 30వేల మంది దర్శనం రికార్డు స్థాయిలో అభిషేకాలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త:** కార్తీక మాసం,వారంతంలో రద్దీ చోటు చేసుకుంది. తిరుపతిజిల్లాలోని తిరుమలేశుని సన్నిధి, తిరుచానూరులోని అమ్మవారి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయం భక్త జనులతో కిట కిట లాడుతున్నాయి.జనంలో భక్తి భావం పెరుగుతుంది. దాంతో ఆలయాలు కిట కిట లాడుతున్నాయి.అయితే ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనానికి తిప్పలు తప్పటం లేదు.దళారుల బాధ తొలగటం లేదు.వచ్చిన భక్తులు తమ ఇష్టదైవమైన భోళాశంకరుని దర్శించుకోవాలనే లక్ష్యంతో దర్శించుకుంటున్నారు. కార్తిక మాసం శివాలయ దర్శనం, ఇక్కడ దీపాలు వెలిగిస్తే మంచిదనే భావంతో భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. ముఖ్యంగా శనివారం ఆలయానికి సుమారు 30వేల మంది భక్తులు వచ్చినట్లు సాయంత్రం దేవస్థానం అధికారులు అందించిన సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. అయితే వచ్చిన భక్తులకు సుదర్శనం, సత్వర దర్శనానికి సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నారు. అలాగే భద్రత విషయంయంలో ఆచి తూచి అడుగులేస్తున్నారు. సంస్కరణలు చేపడుతున్నారు.అయినా ఇక్కడకు వచ్చిన భక్తులను దళారులుఏదో ఒక రూపంలో మభ్యపెడుతున్నారు. భక్తులను ఇబ్బంది పెడుతున్నారు. సంస్కరణలు చేపడుతున్న అధికారులు అమలులో విఫలమౌతున్నారు. దాంతో దొడ్డిదారి దర్శనలు పెరుగుతున్నాయి. సామాన్య భక్తులకు తిప్పలు తప్పటం లేదు.

**సంస్కరణలు ఘనం: ఆచరణ శూన్యం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి లెక్కలేనంత మంది అతిథులు వస్తున్నారు. దాంతో ఈ ఆలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తుల దర్శనం పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది. అతిథుల ముసుగులో కొందరు తమ పబ్బం గడుపుకుంటున్నారు.ఆలయాధికారి ఏమో మధ్యవర్తులను కట్టడి చేయటానికి ఎంతో ప్రయత్నిస్తున్నారు కానీ పేరుకు సంస్కరణలు, రికార్డులు, నమోదులు. అయితే మధ్య వర్తుల దందా యథేచ్ఛగా సాగుతుంది. ఇక్కడి ఆలయంలో లెక్కకు మించి ఎపిఆర్ఓలు ఉండటంతో ఎవరు ఎవరిని దర్శనాలకు తీసుకెళుతున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఆదివారం సాయంత్రం అందిన సమాచారం మేరకు 30వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు వివరించారు.ఉదయం రాహుకాల సమయంలో శనీశ్వరస్వామి, రాహుకాల మండపాల వద్ద కిట కిట లాడారు. అలాగే ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తులు కిక్కిరిసి కనబడ్డారు. అయితే నిత్యం ఇఒ వికె సాగర్‌బాబు,ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయంలో పరిశీనలు జరుపుతున్నారు. రాహుకేతుదోష నివారణ మండపాల్లో నిఘా పెట్టారు.అయితే దళారుల దందా కొనసాగుతూనే ఉంది.తెరచాటున సంభావనలు తీసుకుంటూనే ఉన్నారు. దొడ్డిదారి పూజలు నిరాటంకంగా సాగుతున్నాయి. ఓ వైపు అధికారులు నిబందనలు ఉల్లఘించినారంటూ సస్పెషన్లు' చేస్తునే ఉన్నారు.అయినా ఇక్కడ కట్టడి కావటం లేదు. సామాన్య భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది.

**అభిషేకాల్లో రద్దీ రద్దీ రద్దీ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం ఉదయం నుంచి ఓ వైపు అభిషేకాలకు,మరో వైపు కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఉదయం నుంచే కాకుండా సాయంత్రం నిర్వహించే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలకు రద్దీ ఏర్పడుతుంది. దాంతో అభిషేకాలకు హాజరయ్యే భక్తులు అసంతృప్తితో వెనుదిరుగుతున్నారు.శనివారం కూడా అభిషేకాలకు సొమ్ములు చెల్లించిన వారు రన్నింగ్ క్యూతో తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. సాయంత్రం అభిషేకాలకు కూడా ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది.

**రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం రూ.200 దర్శనం టిక్కెట్లుతో 1130 మంది, రూ.50ల దర్శనం టిక్కెట్టులో 2076 మంది రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500లు టిక్కెట్లు 2347 మంది, రూ.750టిక్కెట్లతో 1019, రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన 233 మంది భక్తులు రూ.2500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 192 మంది, రూ.5వేల టిక్కెట్లు 55 కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్నారు. కాగా అభిషేకాలు 61 శనీశ్వరాభిషేకాలు 72,మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాబిషేకాలు 30 జరిగినట్లు సమాచారం అందించారు.

# ఎస్వీ గోసంరక్షణకు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి చెందిన పలు రకాల ట్రస్ట్‌లలో ఎస్వీగోసంరక్షణ ట్రస్ట్‌కు శనివారం 10లక్షల రూపాయలు విరాళాలందాయి. భువనేశ్వర్‌కు చెందిన



శివం కాండెన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరఫున ప్రతినిధి రాఘవేంద్ర 10లక్షల విరాళాల చెక్కును ఇఒ ఏవి ధర్మారెడ్డికి అన్న మయ్య భవనంలో అందజేశారు.



ఎస్ఆర్ఎంలో స్పేస్ ఎగ్జిబిషన్‌కు హాజరైన విద్యార్థులు

# ఎపి రాజధానిలో షార్ విజ్ఞాన ప్రదర్శనలు

**శ్రీహరికోట (తడ), నవంబర్ 5 ప్రభాతవార్త:** ఏపీ రాజధానిలో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన మూడో రోజు కూడా విద్యార్థుల సందడితో కొనసాగింది. ఏపీఎస్ఆర్ఎం యూనివర్శిటీ క్యాంపస్‌లో మూడురోజుల పాటు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించాలని ముందుగా భావించినప్పటికీ జనం రద్దీ కారణంగా నాలుగో రోజు ఆదివారం దీనిని ఏర్పాటు చేస్తున్నట్లు షార్ అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, అణు ఇంధన శాఖల సంయుక్త ఆధ్వర్యంలో విజ్ఞాన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఇందులో షార్ నుంచి ప్రయోగించిన వివిధ రాకెట్ నమూనాలను తిలకించడానికి విద్యార్థులు ఆసక్తి చూపారు. శనివారం కూడా భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఇండియన్ అకాడమి ఆఫ్ సైన్సెస్ 88వ వార్షిక సమావేశాల సందర్భంగా ఈ సారి ఇస్రో అక్కడ తమవంతు పాత్ర పోషించింది.

# రేపు యాగంటిలో కార్తీక దీపోత్సవం

## 14న విశాఖపట్నంలో -తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు :టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో లోకక్షేమంతోబాటు ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం కార్తీకమాస దీపోత్సవాలను రేపు 7వ తేదీ సోమవారం ప్రసిద్ధ శైవపుణ్యక్షేత్రం యాగంటిలో జరుపుతోంది. అలాగే ఈనెల 14వతేదీ సోమవారం విశాఖపట్నంలో కార్తీకదీపోత్సవం వేడుకలు నిర్వహిస్తుంది. తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి కార్తీకమాస బ్రహ్మోత్సవాలు ఈనెల 20వతేదీ నుంచి 28వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. వీటికి విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. శనివారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమంలో భాగంగా ముందుగా భక్తులనుద్దేశించి మాట్లాడారు. కార్తీకమాసంలో పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలువిజయవంతంగా నిర్వహించడంలో భాగంగా 24న గజవాహనం, 25న గరుడవాహనం, 27న రథోత్సవం, 28న పంచమీతీర్థం, 29న పుష్పయాగం జరుగుతాయన్నారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో చివరగా ఈనెల 28న జరిగే అమ్మ వారిపంచమీ తీర్థంకు లక్షలాదిగా విచ్చేసే భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడతామన్నారు. సామాన్య భక్తులు సులభంగా తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించు కునేందుకు వీలుగా తిరు పతిలోని శ్రీనివాసం, అలిపిరి భూదేవికాంప్లెక్స్, గోవిందరాజస్వామి ఉచితసత్రాలు 2 వద్ద మొత్తం 30 కౌంటర్లలో సర్వదర్శన టైమ్‌స్లాట్



టోకెన్లు జారీజరుగుతోందన్నారు. ఈ టోకెన్లు శని, ఆది,సోమవారాల్లో 25వేలు, మిగతారోజుల్లో రోజుకు 15వేల టోకెన్లు జారీచేస్తున్నామన్నారు. నిర్ధేశిత కోటాపూర్తవగానే కౌంటర్లు మూసివేస్తున్నామన్నారు. టోకెన్ పొందిన భక్తులు తమకు కేటాయించిన సమయంలోనే తిరుమలకు చేరుకుని ఆలయంలోనికి రావాలన్నారు. కార్తీకమాసంలో విశేషపూజలు నిర్వహిస్తున్నామన్నారు. 9వతేదీ ఒంగోలులో శ్రీవారి కల్యాణం, ప్రపంచవ్యాప్తంగా ఈ కల్యాణాలను జరిపిస్తున్నామన్నారు.నవంబర్ 6నుంచి 13వరకు విదేశాల్లో శ్రీనివాసకల్యాణాలు నిర్వహిస్తున్నామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా గడచిన అక్టోబర్ నెలలో 22.74లక్షలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని, కానుకల రూపంలో హుండీ ఆదాయం 122.83కోట్లు రూపాయలు లభించిందన్నారు. 1.08కోట్లలడ్డూలు విక్రయాలు జరిగాయన్నారు. 10.25లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పించినట్లు ఇఒ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి జెఇఓ సదాభార్గవి , సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

# జగన్ అసమర్ధ ముఖ్యమంత్రి

## పిసిసి అధ్యక్షుడు డాక్టర్ శైలజానాథ్

**విజయవాడ.నవంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జగన్ ఆధ్వర్యంలో రాక్షస పాలన సాగుతోందని ఏపీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సాకే శైలజానాథ్ ఆరోపించారు.దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా జగన్ అండ్ కో పనిచేస్తున్నారని విమర్శించారు.శనివారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అసమర్ధ పాలనలో ప్రజలంతా అల్లాడుతున్నారన్నారు. ఆం ధ్రా విశ్వవిద్యాలయం బీఏ ప్రశ్నాపత్రంలో వైకాంగ్రెస్ పార్టీ విధానాలు, కార్యక్రమాలు గురించి ప్రశ్న ఇస్తారా అని ప్రశ్నించారు. విద్యార్ధులకు విద్య నేర్పుతున్నారా! విద్వేషాలు రెచ్చగొడుతున్నారా? ఆ ప్రశ్నకు సమాధానంగా జగన్ మాట తప్పి మడమ తిప్పి మోసం చేయడం గురించి రాయామంటారా అని ప్రశ్నించారు. విపక్షాలపై కుట్రలు, కుతంత్రాలతో అక్రమ కేసులు,అరెస్ట్‌లు చేయిస్తున్న సంగతి అధికార పార్టీ విధానమని రాయాలా?,ఇసుక, మైనింగ్, మద్యం మాఫియాలతో పాటు, భూకబ్జాలే వైకాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మక కార్యక్రమాలని రాయాలా? అడ్డగోలుగా దోచుకోవడం, దాచుకోవడం, అక్రమంగా కేసులు పెట్టడమే జగన్ పాలన అని రాయాలా? రివర్స్ టెండరింగ్ పేరుతో,రాష్ట్రాన్ని రివర్స్‌లో తిరోగమన దిశగా చేయడమే జగన్ విధానమని రాయాలా? విద్యార్ధుల మేధోశక్తిని పెంచాల్సిన ప్రభుత్వం ఇటువంటి ప్రశ్నలు ఇస్తుందా? జగన్‌రెడ్డి, బొత్సకు మతి లేదు, ఐఏఎస్‌లు చదివిన వారికైనా ఉండాలా? అని ప్రశ్నించారు.

# శివయ్య సేవలో దేవరకొండ ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త:** దక్షిణ కాశిగా ప్రఖ్యాతి చెందిన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో అతిథుల తాకిడి పెరుగుతుంది. ఈనేపథ్యంలో శనివారం తెలంగాణ నల్గొండ జిల్లా దేవరకొండ శాసనసభ్యుడు రవీంద్రకుమార్ కుటుంబసభ్యులతో విచ్చేసారు.వారికి ఆలయచైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం చెప్పారు.ఇక్కడకు వచ్చిన రవీంద్రకుమార్ ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. ఎపిఆర్ఓ శ్రీనాథ్ ఏర్పాట్లు చేసారు.సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ఆయనకు పూజలకు ఏర్పాటు చేసారు. పూజల అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఆయనకు ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు.తరువాత స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఆలయ ఏసి మల్లికార్జున ప్రసాద్,ఎపిఆర్ఓ శ్రీనాథ్‌లు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# శివయ్య సేవలో ప్రభుత్వ చీఫ్ విప్



ప్రభుత్వ చీఫ్ విప్ ప్రభాకర్‌రెడ్డికి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందిస్తున్న వైకాపా నాయకులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 5 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సేవలో శనివారం ప్రభుత్వ చీఫ్ విప్, ఎంఎల్‌సి గంగుల ప్రభాకర్‌రెడ్డి కుంటుంబసమేతంగా పాల్గొన్నారు. వారికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకానికి ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంటుంది.గతంలో ఉదయమే అభిషేకాలు నిర్వహించే వారు. అయితే సాయంత్రం వచ్చే విఐపిలకు ఈ దర్శన భాగ్యం లభించేది కాదు.ఈ సమస్యను గుర్తించిన గత పాలకమండలి ఇక్కడ మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని ప్రవేశ పెట్టారు. దాంతో మధ్యాహ్నం వచ్చే విఐపిలకు కూడా స్వామి అమ్మవార్ల సన్నిధిలో అభిషేకం భాగ్యం కల్గుతుంది.ఈ నేపథ్యంలో ప్రభుత్వ చీఫ్ విప్ గంగుల ప్రభాకర్‌రెడ్డి రాగా వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ చైర్మెన్ ఆలయమర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.స్వామి సన్నిధానంలోని సంకల్పమండపం వద్ద వారికి వేదపండితులు సంకల్పం చేసారు. స్వామి అమ్మవార్ల అభిషేకంలో ప్రభాకర్‌రెడ్డి కుటుంబం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలను అందించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ శాసనసభ్యుడు తాటిపర్తి చెంచురెడ్డి, రాజేంద్రప్రసాద్,ఆలయ ఎసి మల్లికార్జున్ ప్రసాద్, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

# తిరుప్పావై ప్రవచనాల నిర్వహణకు అంగీకార పత్రాల ఆహ్వానం

## 25 లోపు పంపుకోవాలి

**తిరుమల,నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ వైష్ణవ ఆలయాలలో పవిత్రమైన ధనుర్మాసంలో ఈ ఏడాది రానున్న డిసెంబర్ 17నుంచి జనవరి 14వతేదీ వరకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించేందుకు సమర్ధులైన శ్రీవైష్ణవ సిద్ధాంతం తెలిసిన విద్వాంసుల నుంచి అంగీకారపత్రాలను టిటిడి ఆహ్వానిస్తోంది. 2015 వ సంవత్సరం నుండి 2022 వరకు తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించిన విద్వాంసులు ఈ సంవత్సరం కూడా నిర్వహించేందుకు అంగీకారపత్రం తెలపాలని కోరింది. హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతి ఏటా ధనుర్మాసంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ఉపన్యాసాలు నిర్వహిస్తోంది. అర్హులైన వారు ఈనెల 25వతేదీ సాయంత్రం 5గంటల లోపు "ప్రత్యేక అధికారి ,ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు,శ్వేత భవనం,టిటిడి తిరుపతి-517502" చిరునామాకు అంగీకారపత్రాలు పంపాల్సి ఉంటుంది. నమూనా అంగీకారపత్రాన్ని "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుమల.ఓఆర్‌జి"వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. పూర్తి వివరాలకు టిటిడి ధార్మిక ప్రాజెక్టుల కార్యాలయాన్ని 9676120226 నంబర్‌కు కార్యాలయం పనిరోజుల్లో సంప్రదించాల్సి ఉంటుంది.

# 8న 12గంటలు శ్రీవారి ఆలయం మూత

**తిరుమల,నవంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రగ్రహణం సందర్భంగా 8వతేదీ మంగళవారం మరోసారి దేవదేవుడు



ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయం మూతబడనుంది. అన్ని రకాల దర్శనాలు టిటిడి రద్దుచేసింది. 8వతేదీ ఏకంగా 12గంటల పాటు ఆలయ తలుపులు మూసివేస్తారు. చంద్రగ్రహణం కారణంగా 8వతేదీ మధ్యాహ్నం 2.39గంటల నుంచి సాయంత్రం 6.27 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. ఈ కారణంగా మంగళవారం ఉదయం 8.40గంటల నుంచి రాత్రి 7.20గంటల వరకు ఆలయ తలుపులు మూసి ఉంచుతారు. బ్రేక్ దర్శనం, శ్రీవాణి, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, అన్ని రకాల ప్రత్యేక దర్శనాలురద్దుచేశారు. కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది. సర్వదర్శనం భక్తులను మాత్రమే అనుమతినిస్తారు.

GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE
EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME
STATION HQ (ECHS CELL) : SECUNDERABAD

EMPLOYMENT NOTICE

1. ECHS invites applications to engage following Medical & Para-Medical Staff on contractual basis in 16 x ECHS Polyclinics under the AOR of HQ TASA, Secunderabad for a period of 12 Months for ESMs and Widows of ESM and 11 Months for Civilian candidates at various locations as given below:-

| Appointment | Minimum Qualification | Salary (Rs.) | Vacancies | Location of vacancies (ECHS Polyclinics) | Interview Date |
|---|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Reserved for Retd Defence Officers) | 75,000/- | 03 | 01 x Karimnagar, 01 x Giddalur & 01 x Gulbarga | 05.12.2022 |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/- | 04 | 01 x Giddalur, 01 x Golconda & 02 x Secunderabad-I (Trimulgherry) | |
| Gynaecologist | MD/MS Gynaecology | 1,00,000/- | 01 | Secunderabad-I (Trimulgherry) | |
| Medical Officer | MBBS | 75,000/- | 15 | 01 x Chittoor, 01 x Eluru, 02 x Giddalur, 01 x Golconda, 02 x Guntur, 01 x Karimnagar, 01 x Kurnool, 03 x Secunderabad-I (Trimulgherry), 02 x Secunderabad-II (Monda Market) & 01 x Regional Centre, Hyderabad | 06.12.2022 |
| Dental Officer | BDS | 75,000/- | 05 | 01 x Anantapur, 01 x Chittoor, 01 x Eluru, 01 x Kurnool & 01 x Vijayawada | MDS – 07.12.2022 BDS – 08.12.2022 |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 04 | 01 x Karimnagar, 01 x Golconda, 01 x Gulbarga & 01 x Guntur | 08.12.2022 |
| Lab Technician | B Sc Medical Lab Tech OR 10+2 with Science and Diploma in MLT | 28,100/- | 06 | 01 x Anantapur, 01 x Golconda, 01 x Gulbarga, 01 x Guntur, 01 x Karimnagar & 01 x Nellore | 09.12.2022 |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 28,100/- | 01 | 01 x Golconda | |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 28,100/- | 03 | 01 x Chittoor, 01 x Giddalur & 01 x Golconda | |
| Nursing Assistant | GNM/Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 01 | 01 x Kurnool | 10.12.2022 |
| Pharmacist | B Pharmacy OR 10+2 with Science stream (Physics, Chemistry & Biology) and Diploma in Pharmacy | 28,100/- | 12 | 01 x Chittoor, 01 x Eluru, 02 x Guntur, 01 x Khammam, 01 x Giddalur, 01 x Golconda, 01 x Gulbarga, 01 x Nellore, 02 x Secunderabad-I (Trimulgherry) & 01 x Vijayawada | |

2. **For Terms & Conditions, Application Form & Remuneration.** For detailed qualifications, work experience, age limits and other eligibility criteria, kindly see **www.echs.gov.in>Polices>SOPs>General SOP/CO ECHS COMPENDIUM 2022**. Application Form can be collected from nearest Stn Headquarters or ECHS Polyclinic. For additional details, contact on Tele No. **7382361574** & email ID: **echsstnhqsecbad@gmail.com**. Preference will be given to the Ex-Servicemen. 3.**Submission of Applications. Station HQ ECHS Cell, c/o Bison URC Complex, Nag Mandir Road, Trimulgherry Post, Secunderabad 500015 Telangana State.** 4. **Last Date of Receipt of Applications. 19 November 2022.** No online applications will be accepted 5. **Interview Date, Timing & Venue.** Candidates must reach **Headquarters Telangana & Andhra Sub Area, Secunderabad at 08:00hrs** on the day of the interview. 6. Only candidates meeting the Qualitative Requirements should apply. 7. Candidates must bring all the original certificates, marks sheets of 10th, 10+2 & graduation/post-graduation/diploma/any other course, work experience, proof of identity (Aadhar, Passport etc) and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. 8. No TA/DA is admissible. 9. Knowledge in Computers is desirable. 10. In the event of any posts falling vacant due to resignation/illness of present employees in any Polyclinic of HQ TASA between the date of publication of this notice and date of interview, the same will also be filled up through this interview of which the advertisement shall be given in all ECHS Polyclinics, Unit Run Canteens and Army Placement Node.

కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగాఉందని, ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఎన్నికల ఓటింగ్ శాతం పడిపోయి,కనీసం డిపాజిట్ కూడా కష్టమేనన్న వాదనవినిపిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ భరోసాయాత్ర తరువాత అయినా నేతల పరిస్థితి ఎలాఉంటుందో వేచి చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న రాహుల్ భారత్‌జోడో యాత్రకు మంచి స్పందన వస్తుంది. జిల్లాలోనేతలు ఉత్సాహంతో పాల్గొంటున్నారు. రాహుల్‌గాంధీ ప్రతి జిల్లాలో అన్నివర్గాల నేతలతో మమేకమవుతున్నారు.శనివారం నాటికి దాదాపుగా పది రోజుల యాత్రను పూర్తిచేశారు. దాదాపు 20 నుంచి 25 కిలోమీటర్ల మేర సాగి స్తున్న యాత్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపిస్తున్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి,రాష్ట్రంలో టిఆర్‌ఎస్‌లు రెండు ప్రజా వ్యతిరేకవిధానాలకు పాల్పడుతున్నాయని, వేల కోట్ల భూములను అమ్మకాలు చేస్తున్నాయని, ప్రభుత్వరంగం సంస్థలను తమ అనుయాయులకు దారదత్తం చేస్తున్నారని మండిపడుతున్నారన్నారు. భారత భూభాగాన్ని చైనా ఆక్రమించినా మోడీ చోద్యం చూస్తున్నారని మండిపడు తున్నారు. మరోవైపు రాష్ట్రంలో ఉన్న టిఆర్‌ఎస్ ప్రభుత్వానికి కమిషన్లకు తప్ప మరోదానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. దేశాన్ని ఏకతాటిపై తీసుకుని రావడానికి ఈ యాత్ర లక్ష్యమని రాహుల్ అంటున్నారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు మంచి స్పందన వస్తుంది. ప్రధానంగా రాష్ట్రాలలో ఉన్న అధ్యక్షులు కింది స్థాయిలో ఉన్న కేడర్‌తో మమేకం కావాల్సిందిఉంది. అంతేకాకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు మేము ఉన్నామంటూ భరోసా కావాలి. భారత్ జోడో యాత్ర ప్రజలకు భరోసాతో పాటు తాము ఉన్న నమ్మకాన్ని కల్పిస్తుంది. ఈ జోష్‌ను ఎన్నికల వరకు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే కాంగ్రెస్ మనుగడ కష్టమే.

# భారత్ జోడో యాత్రతో నేతల్లో నూతనోత్సాహం

**తిరుమలరావు**

తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రతో నూతనోత్సాహం నింపింది. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. కానీ తెలంగాణలోనే అధికారం పాకులాడాల్సిన దుస్థితి ఉంది. ప్రజలలో నమ్మకం కలిగించే నాయకుడు కానీ, పార్టీపై పట్టు ఉన్న నాయకుడు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అతీగతీలేకుండా పోయింది. కొందరు నేతలు పార్టీ మారితే, మరికొందరు పార్టీలో ఉన్నప్పటికీ తమకెందుకు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పార్టీలో కోవర్టు ఉన్నారంటూ నేతలు ఒకరికొకరు తిట్టుకునే పరిస్థితులు ఉన్నాయి. పార్టీలో ఉన్న నేతలందరిని ఒక్క తాటిపై తేవడం అధిష్టానానికి, పార్టీ అధ్యక్షులకు కష్టంగా మారింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అధికారంలోకి ఉద్యమ టిఆర్‌ఎస్ పార్టీ వచ్చింది. ఆ పార్టీని ఎదిరించే నాయకులు అంటూ లేకుండా పోయారు. తెలంగాణ వచ్చిన తరువాత రెండవసారి జరిగిన ఎన్నికల తరువాత ప్రతిపక్ష హోదాను సైతం కోల్పోయి దారుణమైన పరిస్థితికి చేరింది. త్వరలో మరోసారి ఎన్నికలు రానున్నాదయి. అయినప్పటికీ ఇప్పటికీ నేతల మధ్య సయోధ్య ఏమాత్రం కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితులలో రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర నేత కొంతమేర ఉత్సాహాన్ని నింపిందని చెప్పొచ్చు. గత కొంత కాలంగా స్తబ్ధతతగా ఉన్న రాష్ట్రకాంగ్రెస్ నేతలు ప్రస్తుతం రాహుల్‌గాంధీ యాత్రలో కలిసి కట్టుగా ముందుకు సాగుతున్నారు. దేశ వ్యాప్తంగా రాహుల్‌గాంధీ చేపట్టిన ఈ యాత్ర కాంగ్రెస్ కార్యకర్తలలో ఒక భరోసాను నింపుతుందని చెప్పొచ్చు. కాంగ్రెస్ పార్టీ పలు రాష్ట్రాలలో కనుమరుగు అవుతున్న నేపథ్యంలో భారత్ జోడో యాత్ర భరోసా కల్పిస్తుంది. కింది స్థాయి కేడర్ మొదలు రాష్ట్ర అధ్యక్షుల వరకు ప్రజలలోకి వెళ్లి సమస్యలు తెలుసుకునే వీలుతో పాటు, క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందని, పరిస్థితులు, వాస్తవాలను అంచనావేసే తెలుసుకునే వీలు కలుగుతుంది. ఎదరించేవాడు లేకపోతే బెదిరించేవాడితే రాజ్యం అవుతుందని, చెడుపై యుద్దానికి కాలమెప్పుడు ఓ వీరుడిని సృష్టిస్తుంది, అందుకే తామందరం రాహుల్‌గాంధీ అడుగులో అడుగు వేస్తూ అందరిని కలుపుతూ ముందుకు పోతున్నామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. దేశంలో బెదిరించే వాడు రాజ్యం ఏలుతున్నాని అందుకే తమ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర చేపట్టారని, ఈ యాత్రను దేశ వ్యాప్తంగా సాగుతుందని, భారత్ జోడో యాత్ర కొత్త శకానికి నాంది పలుకుతుందన్న ధీమాను కాంగ్రెస్ శ్రేణులు వ్యక్తంచేస్తున్నారు. దేశంలో బిజెపి విద్వేష, మతతత్వం రాజకీయాలకు వ్యతిరేకంగా జాతీ సమైక్యత



కోసం రాహుల్‌గాంధీ ఎన్నో సంచలనాలు సృష్టిస్తున్నారని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు సాగుతున్న రాహుల్‌గాంధీ కవాతు తెలంగాణలో నేతలను ఏకధాటిపై నిలిచేలా చేసిందని చెప్పొచ్చు. తెలంగాణ కంటే ముందు జోడో యాత్ర నాలుగు రాష్ట్రాలలో 1500 కిలోమీటర్ల యాత్రను పూర్తి చేసితెలంగాణలోనఅడుగుపెట్టింది. కర్నాటకలోని రాయచూర్ నుంచి అక్టోబరు 23వ తేదీ ఉదయం 10గంటలకు తెలంగాణలో అడుగుపెట్టి, యాత్ర కొనసాగుతుంది. తెలంగాణాలోని మహబూబ్‌నగర్ జిల్లా గూడబెల్లూరుకు చేరి అక్కడి నుంచి యాత్ర కొనసాగింది. అయితే దీపావళి పండగ ఉండడంతో నాలుగు రోజులు బ్రేక్ తీసుకుని, 27వ తేది నుంచి తిరిగి మొదలైంది. తెలంగాణలో 16 రోజుల పాటు యాత్రకు ఉండేలా నేతలు ప్రణాళిక సిద్ధం చేశారు. మొత్తం 16 రోజుల పాటు 19 అసెంబ్లీ నియోజక వర్గాలు, ఏడు పార్లమెంటు నియోజకవర్గాల మీదుగా మొత్తం 375 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగేలా ప్రణాళిక సిద్ధం చేసి, ఆ దిశగాయాత్ర సాగుతుంది. ఈ యాత్ర తెలంగాణాలో నవంబరు 7వ తేదితో ముగియనుంది. తెలంగాణలో యాత్రను ముగించుకుని మహారాష్ట్రలోకి వెళ్తుంది. తెలంగాణలో ప్రతి రోజు 20–25కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతుంది. కొన్ని ప్రాంతాలలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, కార్నర్ మీటింగ్‌లతో యాత్ర ఉత్సాహంగా సాగు తుంది. తెలంగాణలో భారత్ జోడోయాత్ర ఉత్సాహం నింపింది. పార్టీ నేతలందరూ ఈ యాత్రలో పాల్గొంటున్నారు. దేశ వ్యాప్తంగా పరిస్థితులు పక్కనపెడితే రాష్ట్ర కాంగ్రెస్‌లో మాత్రం ఈ భారత్ జోడో యాత్ర ఎంతో ఉత్సాహాన్ని నింపుతున్నది. నేతలందరూ ఒకేదాటిపై వచ్చి యాత్రలో పాల్గొంటున్నారు. అయితే ఈ పరిస్థితులు ఇలానే కొనసాగితే క్షేత్రస్థాయిలో ఉన్న నేతల్లో భరోసా కనిపిస్తుంది. అయితే రాష్ట్రస్థాయిలో ఉన్న నేతలు ఇదేవిధంగా కలిసికట్టుగా ఉంటే భవిష్యత్తు భరోసా ఉంటుంది. అంతేకాకుండా క్షేత్ర స్థాయిలో ఉన్న కేడర్‌కు సైతం భరోసా ఇచ్చినట్లు అవుతుందన్న వాదన వినిపిస్తుంది. కాంగ్రెస్ నుంచి ఇతర పార్టీలోకి వెళ్లే అవకాశాలు తక్కువగా ఉంటాయి. కానీ రాష్ట్ర కాంగ్రెస్ పరిస్థితి కొంత భిన్నంగా ఉంటుంది. ఎప్పుడు కలిసి ఉంటారో, ఎప్పుడు గొడవలు పెట్టుకుంటారో, ఎప్పుడు ఎవరు ఎవర్ని తిడతారో, పొగుడుతారో అంచనా వేయడం చాలా కష్టం. ప్రతిసారి నేతలు కలిసికట్టుగా ఉంటూ పార్టీని బలోపేతం చేయాలంటూ పార్టీ అధిష్టానం సూచిస్తూనే ఉంటుంది. కానీ కొందరు నేతలు మాత్రం అధిష్టానం మాటలను పట్టించుకోదు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యవహారం ఉంటుంది. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు ముందు కాంగ్రెస్ నేతలు వ్యవహారంపై ఆ పార్టీకి చెందిన నేతలే మండిపడుతున్నారు. కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉందని,ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఎన్నికల ఓటింగ్ శాతం పడిపోయి,కనీసం డిపాజిట్ కూడా కష్టమేనన్న వాదన వినిపిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ భరోసా యాత్ర తరువాత అయినా నేతల పరిస్థితి ఎలా ఉంటుందో వేచి చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న రాహుల్ భారత్‌జోడో యాత్రకు మంచి స్పందన వస్తుంది. జిల్లాలోనేతలు ఉత్సాహంతో పాల్గొంటున్నారు. రాహుల్‌గాంధీ ప్రతి జిల్లాలో అన్నివర్గాల నేతలతో మమేకమవుతున్నారు.శనివారం నాటికి దాదాపుగా పది రోజుల యాత్రను పూర్తిచేశారు. దాదాపు 20 నుంచి 25 కిలోమీటర్ల మేర సాగిస్తున్న యాత్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపిస్తున్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి,రాష్ట్రంలో టిఆర్‌ఎస్‌లు రెండు ప్రజా వ్యతిరేకవిధానాలకు పాల్పడుతున్నాయని, వేల కోట్ల భూములను అమ్మకాలు చేస్తున్నాయని, ప్రభుత్వరంగం సంస్థలను తమ అనుయాయులకు దారదత్తం చేస్తున్నారని మండిపడుతున్నారన్నారు. భారత భూభాగాన్ని చైనా ఆక్రమించినా మోడీ చోద్యం చూస్తున్నారని మండిపడుతున్నారు. మరోవైపు రాష్ట్రంలో ఉన్న టిఆర్‌ఎస్ ప్రభుత్వానికి కమిషన్లకు తప్ప మరోదానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. దేశాన్ని ఏకతాటిపై తీసుకుని రావడానికి ఈ యాత్ర లక్ష్యమని రాహుల్ అంటున్నారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు మంచి స్పందన వస్తుంది. ప్రధానంగా రాష్ట్రాలలో ఉన్న అధ్యక్షులు కింది స్థాయిలో ఉన్న కేడర్‌తో మమేకం కావాల్సింది ఉంది. అంతేకాకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు మేము ఉన్నామంటూ భరోసా కావాలి. భారత్ జోడో యాత్ర ప్రజలకు భరోసాతో పాటు తాము ఉన్న నమ్మకాన్ని కల్పిస్తుంది. ఈ జోష్‌ను ఎన్నికల వరకు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే కాంగ్రెస్ మనుగడ కష్టమే. ●

గుజరాత్

# ఇదీ మరచిపోదామా!

**ఎ.వి.వి ప్రసాద్**

ఇలాంటి విషాదాలు ఇంకా ఎన్ని సంభవించాలి?ఇంకా ఎంత మంది సాధారణ ప్రజలు తమ ప్రాణాలను అర్పించాలి? మోర్బిలోని తీగలవంతెన కూలిపోయి దాదాపు 140 మంది పెద్దలు, పిల్లలు మరణించిన తర్వాత కలిగే ప్రశ్నలవి. అటువంటి ప్రశ్నలే గతంలోను పలుమార్లు వేసుకున్నాం. అవే ప్రశ్నలు మళ్లీ నెమరువేసుకుంటున్నాం. అయితే సమాధానాలే లేవు. ప్రభుత్వాల్లో,అధికారులో చెప్పే సమాధానాలు తాత్కాలికమే. ప్రకటించే పరిహారాలూ తాత్కాలికమే. వాటి వల్ల ఎలాంటి శాశ్వత ప్రయోజనమూ, ఫలితమూ సిద్ధించదు. కుటుంబ సభ్యులను పోగొట్టుకొని విలపించేవారికి ఓ రెండులక్షలో,పదిలక్షలో ఇచ్చినాఊరట కలగదు.అయినా ఒక మనిషి ప్రాణానికి కొంత డబ్బు ఎలా ప్రత్యామ్నాయమవుతుంది? కాదు, అటువంటప్పుడు ప్రభుత్వాలు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి కదా! తీసుకోనప్పుడు ప్రజలు ఏంచేయాలి? అదే ఇప్పుడు ఆలోచించవలసి ఉంది.మాచ్చు నదిపైగల తీగలవంతెన గత ఆదివారం (30,అక్టోబరు) ప్రజాస్వామ్య పాలన చేస్తున్నామనుకునే ప్రభుత్వాలకు, అధికార యంత్రాంగానికి ఒక చెంపదెబ్బ.అటువంటి ఘటన కొత్తదీకాదు. మళ్లీ జరగనిదీకాదు. ఆ తీగలవంతెన 143 సంవత్సరాల క్రితంనాటిది. అంతకంటే పురాతనమైన వంతెనలు మరికొన్ని కూడా ఉన్నాయి. ఏదైనా జరిగేవరకు ప్రజలు, అధికారులు వాటిని నిర్భయంగానే ఉపయోగిస్తుంటారు.మోర్బివంతెనను కూడా అలాగే భావించారు. ఇప్పుడది కూలిపోయి, భారీగాప్రాణనష్టం జరిగింది. గనుక ప్రస్తుతం దానిగురించి మాట్లాడుతున్నారు. ఆ విచారణ, ఈ విచారణ అంటూ కొద్ది రోజులు కాలక్షేపం చేస్తారు.ఆతర్వాత ప్రజలూ మరచిపోతారు. ప్రభుత్వాలూ మరచిపోతాయి. 2018లో కోల్‌కతాలో ఓ పెద్ద ఫ్లైఓవర్ కూలిపోయి 24 మంది చనిపోతే మరచిపోయాం. అంతకుముందు 2011లో ఓ పాదచారుల వంతెన అరుణాచల్‌ప్రదేశ్‌లో కూలిపోయి 30మంది మరణిస్తే అదీ మరచిపోయాం.దానికంటె ఇంకా వెనుక 2003లో దామన్ గంగాబ్రిడ్జి కూలిపోయి 28 మంది స్కూలు పిల్లలు మరణిస్తే దానినీ మరచిపోయాం. మహారాష్ట్రలోని మహాద్‌లో బ్రిటిష్ కాలంనాటి మరో బ్రిడ్జికూలిపోయి దాదాపు 40మంది మరణించినా ఎప్పుడో మరచిపోయాం. రాజస్థాన్, బీహార్, ఆంధ్రప్రదేశ్,కేరళ,ఇంకా మరికొన్ని రాష్ట్రాలలోను ఎన్నోబ్రిడ్జిలు కూలిపోయాయి.కొన్ని వందలమంది మరణించారు కూడా.అయినా వాటిని ఎప్పటికప్పుడు మరచిపోతూనేఉన్నాం.అందుకే అటువంటి విషాదకర ఘటన ఎప్పుడు జరిగినా అదికొత్తగా కనిపిస్తూంటుంది. పరిష్కారాలు తాత్కాలికంగానే లభించడంతో, ఎక్కడి సమస్య అక్కడే ఉంటోంది. ఒకటి మరచిపోగానే,మరొకటి ఎక్కడో అక్కడ జరుగుతూనే ఉంటుంది. అది పాత వంతెనే.పలుమార్లు మరమ్మతులు చేయవలసి వచ్చింది కూడా. కానీ ఈసారి చేసిన మరమ్మతులే బెడిసికొట్టాయి. నిర్మాణ అనుభవంలేని ఓ గడియారాల కంపెనీకి మరమ్మతుల బాధ్యత అప్పగించారని సమాచారం. మరమ్మతుల పనిలో ఫ్లోరింగ్ మార్చారుగానీ, వాటి కింద ఉంటే ఇనుపరాడ్‌లను పాతవాటినే వదిలేశారుట. నాలుగు లేయర్ల అమ్మోనియం షీట్లతో చేసిన ఫ్లోరింగ్‌ను పాత తీగలు ఆపలేకపోయాయిట. ఇది ఫోరెన్సిక్ నివేదికలో వెల్లడయిన వాస్తవం.అర్హతలేని కాంట్రాక్టర్లకు మరమ్మతు బాధ్యతలు అప్పగిస్తే ఏంజరగాలో అదే జరిగింది. ఓ 9మందిని అరెస్టు చేసి ఉండవచ్చు. వారందరు చిన్నఉద్యోగులే. నిర్ణయాలు తీసుకొనేది వారు కాదు. డిసెంబరు దాకా గడువుఉన్నా, గుజరాత్ కొత్త సంవత్సరం, దీపావళి పండుగలను దృష్టిలో ఉంచుకొని చాలాముందుగానే వంతెనను వినియోగంలోకి తెచ్చినట్లు కనిపిస్తోంది.దీనికి బాధ్యులెవరు? ఆ ఉద్యోగులు కాదుకదా! ఎఫ్‌ఐఆర్‌లో కీలక వ్యక్తుల పేర్లు కూడా లేవంటున్నారు.బ్రిడ్జి పునఃప్రారంభానికి రెండు రోజుల ముందు అంటే అక్టోబర్ 24న ఒరేవా వాచ్‌లతయారీ కంపెనీ ఎండిజయసుఖ్ భాయ్‌పటేల్ ఓప్రకటన చేశారు. అది వింటే ఇంకా ఆశ్చర్యం కలుగుతుంది. వంతెన మరమ్మతులకు కేటా యించింది రెండు కోట్ల రూపాయలు.వంతెన మరో 10సంవత్సరాలుసురక్షితంగా ఉండేట్లుమరమ్మతులు చేశామనీ,వంతెన సామర్థ్యాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవడం తమకుఅప్పగించిన బాధ్యతలో లేదనీ అన్నారు.వంతెన సామర్థ్యం అంతంత మాత్రంగానే ఉన్నట్లు ఆయన ఈప్రకటనలో చెప్పనట్లే చెప్పారు.వంతెన సామర్థ్యం 150 అయితే 650పైగా టిక్కెట్లు అమ్మారు. 'అజంతా ఒరెవా'అనే ఆగడియారాల కంపెనీ తనకు తెలియనిఏవో మరమ్మతులు చేసి,చేతులు దులిపేసుకొంది. ఆపాపం ఫలితం తర్వాత రెండు రోజులకే ఓ 140మందికి శాపంలా పరిణమించింది.ఘటన జరిగిన తర్వాత ఆ ప్రదేశానికి ప్రధాన మంత్రి వచ్చారా? ముఖ్యమంత్రివచ్చారా? అనేది విషయంకాదు.ఎందుకంటే వారు రావద్దన్నా వస్తారు. అధికారులూవస్తారు. ఏవో ఉపశమన వాక్యాలు పలుకుతారు, వెళ్లిపోతారు.కానీ బాధితుల ఇళ్లలో విషాదం కొన్ని సంవత్సరాలపాటు అలాగే గూడుకట్టుకొని ఉంటుంది. అందరూ మరచిపోవచ్చు.కానీ వారు మరచిపోలేరు. బాధ్యతారహితమైన ప్రభుత్వాలు అధికారంలో సాగుతున్నంత కాలం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయి. అది ప్రకృతి విపత్తుకాదు. దైవలీల అని సరిపెట్టుకోడానికి రాజకీయ నాయకుల కనుసన్నల్లో పనిచేసే కాంట్రాక్టర్ల లీల. అంటే పూర్తిగా మానవ తప్పిదం.మోర్బి ఘటన మరో మానవ తప్పిదం.ఇదీ మరచిపోదామా! సుప్రీం కోర్టులో విచారణ జరిగిన మరికొందరికి శిక్షలు పడితే పడవచ్చు. కానీ మూలం కమీషన్ల కోసం పనిచేసే కంట్రాక్టర్లు, వారిని నియమించే నాయకులే. అది మారనంతవరకు ఎన్నిసార్లయినా అన్నీ మరచిపోతూ ఉండవలసిందే!. ●



కూలిన తీగల వంతెన

ఇజ్రాయిల్

# అతివాదులతో కొత్త సంకీర్ణం!

**గన్ని మోహన్**

నాలుగేళ్లలోపు ఐదు ఎన్నికలు చవిచూసిన ఇజ్రాయిల్ దేశంలో మళ్లీ నెతన్యాహు పాలనాపగ్గాలు చేపట్టేందుకు సర్వం సిద్ధంచేసుకున్నారు. 120 సీట్ల పార్లమెంటు నెస్సెట్‌లో నెతన్యాహుకు చెందిన లికుడ్‌పార్టీ 32 సీట్లను గెలుచుకుంది. మరో రెండు ఛాందసవాద యూదు పార్టీలకు 18,మతపరమైన జియోనిజం అని పిలిచే అతివాద కూటమికి 14 కలిపి నెతన్యాహుకు మద్దతిచ్చే మితవాద కూటమికి మొత్తం 64సీట్లు వచ్చాయి. ఇప్పటివరకూ కేర్‌టేకర్ ప్రధానిగా వ్యవహరించి యాయిర్ లాపిడ్ ఆధ్వర్యంలోని సెంట్రిస్ట్‌కూటమి 51సీట్లు గెలిచింది. దీనితో నెతన్యాహు మళ్లీ పాలనాపగ్గాలు చేపట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అవినీతిపరమైన ఆరోపణలపై నెతన్యాహు గద్దెదిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికలతో ఇజ్రాయిల్‌లో నెలకొన్న రాజకీయ ప్రతిష్టంభనకు తెరపడుతుందని ప్రస్తుత స్థితి తేటతెల్లం చేస్తోంది. ఇజ్రాయిల్ పాలస్తీనియన్ల మధ్య పెరుగుతున్న హింసాకాండ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఇజ్రాయిల్‌వైపు అనేక రాకెట్లు ప్రయోగించినందుకు స్పందనగా దిగ్బంధించిన ఘాజా స్ట్రిప్‌లోని రాకెట్ల తయారీ ప్రదేశాన్ని ఇజ్రాయిల్ సైన్యం ధ్వంసంచేసాయి. ఇక స్వదేశంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుపై నెతన్యాహు దృష్టికేంద్రీకరించారు. మితవాద వ్యక్తులను కీలక స్థానాల్లోకి పంపించడంవల్ల విదేశాల్లో సంబంధాలు దెబ్బతినే ప్రమాదం ఉందని నెతన్యాహుకు రాజకీయ నిపుణులు సలహాలిస్తున్నారు. నెతన్యాహు మళ్లీ అధికారంలోకి రావడాన్ని ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, హంగరీ విక్టర్ ఓర్బన్ తదితరులు స్వాగతించారు.73 ఏళ్ల ఫైర్ బ్రాండ్ నాయకుడుగా ముద్రపడిన నెతన్యాహు ఇపుడు దేశంలోని అత్యు న్నత పదవిని మళ్లీ అధిష్టించబోతున్నాడు. 14నెలల పాటు విపక్షంలో ఉన్న నెతన్యాహు ఎట్టకేలకు తన రాజకీయ చాతుర్యంతో మళ్లీ ప్రధాని పీఠంపైకి వస్తున్నాడు. అనేక అవినీతి ఆరోపణలు, మోసం వంటి అభియోగాలతో గద్దెదిగిన నెతన్యాహు ఎట్టకేలకు శాంతియుతంగా పదవిని చేపడుతున్నాడు. ఆపద్ధర్మ ప్రధాని యాయిర్ లాపిడ్ తన ఓటమిని అంగీకరించి నెతన్యాహును స్వాగతించారు. లికుడ్ 32 స్థానాలతో పాటు యెష్ అటిడ్ ల్యాపిడ్‌పార్టీకి 24 జియోనిజమ్‌కు 14, నేషనల్ యూనిటీకి 12, షాస్‌కు 11, యనైటెడ్ టోరాహ్ జుదాయిజమ్‌కు ఏడ స్థానాలు లభించాయి. వీటితోపాటు ఇజ్రాయిల్ మేతెనుకు ఆరు, హదస్ తాల్‌కు ఐదు, రామ్‌కు ఐదు, లేబర్ పార్టీకి నాలుగు చొప్పున పార్లమెంటు స్థానాలు దక్కాయి. పోలింగ్‌లో ఓటర్లు కూడా అత్యధిక సంఖ్యలో పాల్గొ న్నారు. 78.6 శాతం పోలింగ్ నమోదయింది. 2015 తర్వాత అత్యధిక శాతం పోలింగ్ జరిగిందని ఆదేశ కేంద్ర ఎన్నికల కమిటీయే ధృవీకరించింది. ఇపుడు సంకీర్ణ కూటమి ఏర్పాటు కోసం నెతన్యాహు చకచకా పావులు కదిపారు. చరిత్రలోనే మొట్టమొదటిసారిగా అతివాద సంకీర్ణ కూటమి సర్కారు ఏర్పాటుకు నెతన్యాహు మొగ్గ చూపుతున్నారు. వచ్చే వారమే నెతన్యాహును అధ్యక్షుడు ఇజాక్ హెర్జ్‌రోగ్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆహ్వానించే అవకాశాలు కూడా ఉన్నాయి. రానున్న 42 రోజుల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసి తన మెజార్టీని నెతన్యాహు నిరూపించుకోవాలి. ఈ అతివాద కూటమి లికుడ్, జియోనిజమ్, షాస్, యునైటెడ్ టోరా జుదాయిజమ్ పార్టీల కూటమి మొత్తంగా 64 ఓట్లు సాధించింది. 120 మంది సభ్యుల పార్లమెంటు నెస్సెట్‌లో అవసరమైన మెజార్టీ మార్కుకంటే మూడుస్థానాలు ఎక్కువ ఉన్నాయి. ఇక ఇతరత్రా తాత్కాలిక ప్రధాని లాపిడ్ కూటమి 51 స్థానాలు గెలుచుకుంది. ఈసారి నెతన్యాహుకు చెందిన లీకుడ్ పార్టీకి శక్తివంతమైన భాగస్వామి అతివాద భావజాలం ఉన్న జియోనిజం పార్టీ ముందుకు వస్తోంది. ఇటామార్ బెన్‌గ్వివిర్ అధ్యక్షతన ఆ పార్టీ నడుస్తోంది. ఈసారి సుస్థిర ప్రభుత్వం కొనసాగించేందుకు వీలుగా నెతన్యాహు తన అతివాద భాగస్వామ్య పార్టీలకు ఎక్కువ కేబినెట్ పదవులు ఇచ్చే అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయని తెలుస్తోంది. అందుకోసమే ప్రజాభద్రత మంత్రిత్వశాఖను జియోనిజం అధ్యక్షుడు బెన్‌గ్వివిర్‌కు కట్టబెట్టవచ్చని అంచనా. అయితే ఈయన అరబ్ వ్యతిరేక వైఖరితో ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో పాలస్తీనియన్లపై ఉక్కుపాదం మోపేందుకు వెనుకాడడని కూడా అంచనా. గతంలో కూడా వెస్ట్‌బ్యాంక్‌ను మొత్తం దండయాత్రచేసి ఆక్రమించుకోవాలని పిలుపునిచ్చిన జియోనిజం పార్టీనేత ఈసారి కూడా అదేపనికి పూనుకుంటాడని ఇజ్రాయిల్ రాజకీయ అధ్యయనకారులు చెపుతున్నారు.నెతన్యాహు సంకీర్ణ భాగస్వాములు కూడా రెండు దేశాల పద్ధతిని వ్యతిరేకిస్తూ వెస్ట్‌బ్యాంక్‌పై దండ యాత్రచేసి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలనే కోరుతున్నారు. అయితే ఇందుకు సంబంధించి పాలస్తీనియన్లు తీవ్రస్థాయిలో ప్రతిఘటించారు. ఇపుడున్న అతివాద సంకీర్ణం పాలనా పగ్గాలు చేపడితే ఈ ఏడాది ఇప్పటివరకూ వందమందికిపైగా చనిపోయిన వెస్ట్‌బ్యాంకులో మరింతగా పాలస్తీనియన్ల మరణాలు ఉంటాయని కలవరం వ్యక్తం అవుతోంది. అంతేకాకుండా ఆక్రమణల పర్వం మరింత పెరుగుతుందని పాలస్తీనా విమోచన సంస్థ చెపుతోంది. ఏది ఎలా ఉన్నా ఈసారి ఎన్నికైన నెతన్యాహు సుదీర్ఘకాలం కొనసాగేందుకు పావులు కదుపుతున్నారు. తన స్థానం పదిలం చేసుకునేందుకు వీలుగా విపక్ష కూటమికి చిక్కకుండా అతివాద వామపక్ష కూటమి పార్టీలతో జతకట్టి మరోసారి తన ప్రాభవాన్ని ప్రపంచదేశాలకు చూపించేందుకు నెతన్యాహు తహతహలాడుతున్నట్లు ప్రస్తుత సమీకరణలే చెప్పకచెపుతున్నాయి. ●



నెతన్యాహు

# పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇదేమి రాజకీయం!



**డాక్టర్ తిరునహరి శేషు**

భారతదేశంలో జరిగిన అనేక ఉద్యమాలలో తెలంగాణ ఉద్యమానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. 1969 ఉద్యమంలో హింసాత్మక ఘటనలు జరిగినా ప్రత్యేకరాష్ట్రం కోసం జరిగిన మలిదశ ప్రజా ఉద్యమం ప్రజల భాగస్వామ్యం, ప్రజలు పోరాడిన విధానంతో తెలంగాణ ప్రజలు తమ రాష్ట్రసాధన కలను నిజం చేసుకున్న అపురూప దృశ్యం ఉద్యమ ఘట్టాలను ఇంకా తెలంగాణ ఉద్యమకారులు ప్రజలు మర్చిపోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయితే అద్భుతాలు జరుగుతాయని, దేశంలోనే ఒక గొప్ప రాష్ట్రంగా అభివృద్ధి చెందుతుందని ఉద్యమకాలంలో ప్రజలు బలంగా నమ్మారు కాబట్టే తెలంగాణ ప్రాంతంలో ఒక బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణం జరగడం వలన రాష్ట్ర సాధనకు బాటలు పడ్డాయి. తెలంగాణ ప్రజల కల సహకారమైన ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో రాష్ట్రం సాధించినఅభివృద్ధి సంక్షేమం తోపాటు పాలన రాజకీయాలు రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న వైఖరి చూస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలు దగాపడ్డారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భాష ప్రాంతం సంస్కృతి భౌగోళిక అంశాల ఆధారంగా కొత్త రాష్ట్రాల ఏర్పాటు జరిగితే ఒక్క తెలంగాణ రాష్ట్రం మాత్రం ప్రజల ఆకాంక్షల మేరకు అణచివేతకు వివక్షతకు వ్యతిరేకంగా ఏర్పడిన రాష్ట్రంగా దేశంలోనే ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. ఉద్యమకాలంలో నీళ్ల నిధులు నియామకాలలో ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని ఎత్తిచూపుతూ సుపరిపాలన ఆత్మగౌరవం సామాజిక న్యాయం అనే నినాదాలను ప్రజల ముందు పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని కోరాం. తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రజలు ముఖ్యంగా కింది వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని పాలనలో ప్రజల పక్షాన గుణాత్మకమైన మార్పువస్తుందని ప్రజలు ఆశించారు. కానీ రాష్ట్రం ఏర్పాటైన తరువాత గడిచిన ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణలో పాలన జరగలేదు. సమస్యలు పరిష్కారం కాలేదు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యంలాంటి రంగాలలో ఆశించిన స్థాయిలో మార్పురాలేదు. అలాగే వ్యవసాయ రంగంలో ఉత్పత్తి పెరిగినా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపించలేకపోయినాం. కంటితుడుపు లాంటి సంక్షేమ పథకాలతో కింది వర్గాలకు పెద్దగా ప్రయోజనం లేకపోవడం వలన దగాపడ్డామా అనే భావన తెలంగాణ ప్రజలలో మొగ్గ తొడుగుతుందనేది వాస్తవం. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల భవిష్యత్తు అభివృద్ధికి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టంలో హామీలు ఇవ్వడం జరిగింది. కానీ ఎనిమిది సంవత్సరాల కాలంలో విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను సాధించడానికి రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసినట్లుగా కనిపించలేదు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, రైల్వేల అభివృద్ధి కాజీపేట కోచ్ వ్యాగన్ ఫ్యాక్టరీలు పిరియాడికల్ ఓవర్ హాలింగ్ ఫ్యాక్టరీ రైల్వే డివిజన్ జాతీయ విద్యాసంస్థల ఏర్పాటు రెండు రాష్ట్రాల మధ్య ఆస్తుల పంపకాలు నీటి వనరుల పంపకాలు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కావలసిన నిధులను సాధించడంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ పెద్దగా కనిపించదు. విభజన హామీలను నెరవేర్చే విషయంలో రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేసుకుంటూ రాష్ట్రానికి, ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. కానీ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను నెరవేర్చడానికి చిత్తశుద్ధితో పనిచేయడం లేదని ప్రజలు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ ఒత్తిడి లేకపోవడం వలన విభజన చట్టంలో పొందుపరిచిన హామీలు కార్యరూపం దాల్చడం లేదు అనే భావన వ్యక్తం అవుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినతర్వాత రాజకీయాలు పార్టీలు ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తాయని ప్రజలు ప్రగాఢంగా విశ్వసించారు. 2014 మొదటి శాసనసభ ఎన్నికలు అయిన తర్వాత ఉద్యమపార్టీ రాజకీయ పార్టీగా ప్రకటించుకోవడమేకాదు పార్టీ ఫిరాయింపులకు వలసలకు తెరలేపారు. సాధారణ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన అధికార పార్టీలోకి బహుజన సమాజ్ పార్టీనుండి గెలిచిన




ఇద్దరు శాసనసభ్యులతో ప్రారంభమైన పార్టీ ఫిరాయింపులు టిడిపి నుండి కాంగ్రెస్‌నుండి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి కమ్యూనిస్టు పార్టీనుండి గెలుపొందిన దేవరకొండ శాసన సభ్యుడు రవీంద్రకుమార్ నాయక్‌లతో సహా శాసనసభ్యులు అధికార పార్టీలోకి ఫిరాయించారు. పార్టీలు ఫిరాయించిన వారికి డబ్బులు కాంట్రాక్టులు పదవులతో ప్రలోభ పెట్టారనే ఆరోపణలు వచ్చాయి. బిఎస్పీ నుండి ఫిరాయించిన ఇంద్రకరణ్ రెడ్డికి టిడిపి నుండి ఫిరాయించిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌లకు వారి శాసనసభ సభ్యత్వాలకు రాజీనామాలు చేయించకుండా మంత్రి వర్గంలోకి తీసుకోవడం వలన ఆ ఆరోపణలకు బలం చేకూరింది. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్ నుండి టిడిపి నుండి అధికార టిఆర్‌ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యేలు ఫిరాయించడం తెలంగాణలో పార్టీ ఫిరాయింపులు పరాకాష్ఠకు చేరాయి. తెలంగాణలో ప్రతిపక్షం లేకుండా చేయడం రాజకీయంగా శాసన సభ వేదికగా ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతులకు బలం లేకుండా ఏకపక్ష పాలనకు అడ్డులేకుండా చేయాలనే పాలక పక్షం చర్యలు ఆలోచన తెలంగాణలో రాజకీయాలను దిగజార్చామనే చెప్పాలి. 2017 ఎమ్ఎల్‌సి ఎన్నికల సందర్భంగా టిడిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించడానికి కావలసిన ఒక్క ఎమ్మెల్యే మద్దతు కోసం నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్ సన్‌నీ ప్రలోభ పెట్టే సందర్భంలో అధికారపార్టీ పన్నిన ఉచ్చులో చిక్కుకున్న తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాజకీయాలలో ఎంతగా బలహీనపడిందో మనకు తెలుసు. ఇప్పుడు కూడా ఓటుకు నోటు తరహాలోనే మొయినాబాద్ ఫామ్‌హౌస్ ప్రలోభాలు ఒక్కొక్క ఎమ్మెల్యేని కొనడానికి 100 కోట్ల రూపాయల భేరసారాలు జరిగినట్లుగా వస్తున్న వార్తలు దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాల భ్రష్టత్వాన్ని బయటపెట్టింది. మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో పార్టీలు వలసలను ప్రోత్సహించడమే కాదు ఒక పార్టీపై మరొక పార్టీపై చేయిసాధించే క్రమంలో జరిగిన ఫామ్‌హౌస్ ప్రలోభాలు తెలంగాణలో రాజకీయాల పరువుని బజార్‌కి ఈడ్చినాయి. తెలంగాణలో జరుగుతున్న రాజకీయాలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారడమే కాదు. తెలంగాణ రాష్ట్ర పరువుని ప్రజల ఉద్యమ చరిత్రను మసకబారుస్తున్నాయనే భావన కలుగుతుంది. 2018తెలంగాణ శాసనసభ ఎన్నికల తరువాత జరిగిన నాలుగు శాసనసభ ఉప ఎన్నికలతోపాటు మునుగోడు శాసనసభ ఉపఎన్నిక స్థానిక సంస్థల ఎన్నికలలో పాలక ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్న తీరు ఎన్నికలవ్యవస్థనే అపహాస్యం చేసేవిధంగా ఉన్నాయి. ప్రతి ఎన్నికను ప్రతిష్టాత్మకంగా భావించిన పార్టీలు విచ్చలవిడిగా డబ్బు, మద్యాన్ని పంపిణీ చేసి గెలవడానికి పార్టీలు ప్రయత్నించడంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు అత్యంత ఖరీదు అయినవిగా మారిపోయినాయి. హుజురాబాద్ ఉప ఎన్నికలో గెలవడానికి అధికార పార్టీ అనుసరించిన రాజకీయ ఎత్తుగడలు పంపిణీ చేసిన డబ్బులు ఎన్నికల ఔన్నత్యాన్ని దెబ్బతీశాయి. మునుగోడు ఉప ఎన్నికలో గెలుపు కోసం పార్టీలు సర్వశక్తులు ఒడ్డుతున్న తీరు చూస్తుంటే తెలంగాణలోని రాజకీయ పార్టీలకు ఎన్నికలు గెలుపుపై ఉన్న ఆసక్తి ప్రజాసమస్యలపైన వాటి పరిష్కారంపైన లేదనేదిస్పష్టంగా కనబడుతుంది. ఉపఎన్నిక వస్తేనే నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయనే అభిప్రాయం ప్రజలలో బలంగాఏర్పడింది. స్థానిక నాయకత్వంలో జరగాల్సిన ఉపఎన్నికలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన లక్ష మంది కార్యకర్తలు మునుగోడు ఉప ఎన్నికలో మోహరించారు. అంటే తెలంగాణలో పార్టీలు ఎన్నికలను ఎంత అపహాస్యంపాలు చేస్తున్నాయో అర్థమవుతుంది. ఈ ప్రాంతం అనేక సామాజిక ఆర్థిక సమస్యలకు నిలయంగా మారిపోయింది. కాబట్టి ప్రత్యేక రాష్ట్రసాధన ద్వారా ఈ ప్రాంతం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అవుతాయని భావించాం. కానీ అధికారంలోకి వచ్చిన పార్టీ ప్రతిపక్ష పార్టీలు రాజకీయాలపై పెట్టిన దృష్టి ప్రజాసమస్యల పరిష్కారంపై పెట్టలేదు. ప్రజాసమస్యలను గాలికి వదిలేసి పార్టీలను కాపాడుకోవడానికి అధికారంలోకి రావడానికి అధికారాన్ని నిలబెట్టుకోవడానికి పార్టీలు ప్రయత్నాలుచేస్తున్నాయి. కానీ ప్రజాసమస్యలు ఎవరికి పట్టడంలేదనేది ప్రజలఅభిప్రాయం. తెలంగాణ రాష్ట్రం దేశంలో నిరుద్యోగంలో 8వస్థానం, పేదరికంలో 13వస్థానం, రైతుల ఆత్మహత్యలలో నాలుగోస్థానంలో ఉండటమేకాదు. కీలకమైన విద్యా ఆరోగ్యరంగాలలో తెలంగాణ రాష్ట్రం ఏమాత్రం ఆశాజనకంగా లేదు అని నీతిఆయోగ్ తన మొదటి సుస్థిరాభివృద్ధి సూచికలో పేర్కొంది. అంటే తెలంగాణ రాష్ట్రంలో సమస్యల తీవ్రత ఏవిధంగా ఉందో అర్థంచేసుకోవచ్చు. రాష్ట్రంలో ఆదాయం తలసరిఆదాయం పెరిగిందని ప్రభుత్వాలు చెబుతున్నా దానివలన ప్రజలకు ఒరిగిందేమీ లేదు అనేది వాస్తవం. ●



వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి, ఉమ్మడి విశాఖ జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి సమక్షంలో శనివారం ఉదయం జన్మదిన వేడుకలు జరుపుకున్న విశాఖ వైఎస్సార్‌సీపీ కార్యాలయం మేనేజర్ కె.కృష్ణకాంత్. చిత్రంలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకులు ఫరూకీ తదితరులను చూడవచ్చు. (ప్రభాతవార్త-విశాఖపట్నం)


విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త



# ఫ్యాషన్ టెక్నాలజీ రంగంలో జెడి మేటి

**- జెడి వార్షిక అవార్డుల వేడుకలో మంత్రి గుడివాడ అమర్నాథ్ - ఆకట్టుకున్న ఫ్యాషన్ డిజైనర్ షో**



అల్లిపురం, నవంబర్ 5, ప్రభాతవార్త

ఫ్యాషన్ టెక్నాలజీ రంగంలో జెడి ఇన్స్టిట్యూట్ మేటుగా నిలుస్తోందని రాష్ట్ర పరిశ్రమల ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. 35ఏళ్ల చరిత్ర కలిగిన జేడీ ఇన్నిట్యూట్ ఫ్యాషన్ టెక్నాలజీ రంగంలో వేలాదిమంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించిందని కొనియాడారు. శనివారం సాయంత్రం నవోటల్ హోటల్లో జరిగిన జెడి ఇన్నిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ 9వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన మిగతా7లో



# ప్రధాని బహిరంగ సభకు ముమ్మర ఏర్పాట్లు

**పరిశీలించిన ఎంపి విజయసాయిరెడ్డి ఇతర ప్రముఖులు**

ప్రభాతవార్త, విశాఖపట్నం

ఈనెల 12న విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ ప్రధాన గ్రౌండ్‌లో జరగనున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈమేరకు రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, ఇతర ప్రముఖులు అధికారులతో కలిసి శనివారం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశం, హెలీప్యాడ్, బహిరంగ సభ ఏర్పాట్లకు సంబంధించి ఇప్పటి వరకూ పూర్తయిన పనులు, చేపట్టబోయే పనులు గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం మీడియాతో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ప్రధాన మంత్రి నరేంద్ర మెదీల బహిరంగ సభ, ప్రారంబోత్సవాలు, శంకుస్థాపనలకు సంబంధించిన ఏర్పాట్లు చరుగ్గా సాగుతున్నాయని అన్నారు. 10వ తేదీలోగా ఏర్పాట్లు పూర్తవుతాయని అన్నారు.





ప్రధానమంత్రి రాక గురించి కొంత మంది సందేహాలు వెళ్ళబుచ్చారు. అవి ఏ మాత్రం వాస్తవాలు కావన్నారు. 11వ తేదీన ప్రధాని, ముఖ్యమంత్రి విశాఖ చేరుకుంటారన్నారు. బహిరంగ సభ అనంతరం మధ్యాహ్నం ప్రధాని తిరుగు ప్రయాణమవుతారని వివరించారు. సుమారు 2 లక్షల మంది ప్రజలు బహిరంగ సభకు హాజరవుతారని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి వివరిస్తారన్నారు.

**భోగాపురం ఎయిర్‌పోర్టు శంకుస్థాపనకు పీఎంఓకు ప్రతిపాదన...**

కోర్టులో అడ్డంకులు తొలగిపోవడంతో భోగాపురం ఎయిర్ పోర్టుకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి మిగతా7లో



# ప్రధాని పర్యటన ఏర్పాట్లు ముమ్మరం

**- కేంద్ర బలగాలతో నాలుగంచెల భద్రతా ఏర్పాట్లు..? - ఏయూ పరిసర ప్రాంతాల్లో మొదలైన ట్రాఫిక్ ఆంక్షలు - ప్రధాని పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు**

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ప్రధాని ఈనెల 11న సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకోనున్నారు. 12న పలు పథకాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. తర్వాత ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో భారీ బహిరంగ సభలో మాట్లాడనున్నారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. చేయవల్సిన ఏర్పాట్లపై రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి, కలెక్టర్ మల్లికార్జున్, పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్‌లు పలు శాఖల అధికారులతో చర్చలు జరుపుతున్నారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సంబంధిత శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**కేంద్ర బలగాలతో నాలుగంచెల భద్రతా ఏర్పాట్లు..?**

విశాఖలో ప్రధాని పర్యటన నేపథ్యంలో స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్పీజీ), కేంద్ర బలగాలతో కలిసి నాలుగంచెల భద్రత ఏర్పాట్లను సమాయత్తం అవుతున్నారు. ఎస్పీజీ, ఎన్ఎస్‌జీ, అక్టోపస్, శాంతిభద్రతలు, క్రైమ్, ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్ విభాగాలతో భద్రత, బందోబస్తు విధులు నిర్వర్తింపజేయడానికి ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే ఆంధ్రా యూనివర్శిటీ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు కనిపిస్తున్నాయి. ఏయూ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లను పర్యవేక్షించడానికి అధికార యంత్రాంగంతో పాటుగా వైసీపీ, బీజేపీ నాయకులు సైతం రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో మద్దిలపాలెం నుంచి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్‌కు వెళ్లే రోడ్డు మార్గంతో పాటుగా రిలేటెడ్ మార్గాల వద్ద పోలీసులు పహారా కాస్తున్నారు. ట్రాఫిక్ ఆంక్షలను విధిస్తూ అనుమి లేని వాహనాలను ఆ మార్గాలలో పంపడం లేదు. అలాగే విశాఖ నగర వ్యాప్తంగా నిఘా పెట్టారు. అన్నీ హోటళ్లు, లాడ్జీలు, అతిథి గృహాలలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. విశాఖలో ప్రధాని పర్యటన చేయబోయే మార్గాల్లో రోడ్డుకు అడ్డంగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడంతో విద్యుత్ సమస్యలు లేకుండా చూసుకోవాలని ఇప్పటికే కలెక్టర్ మల్లికార్జున్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఆదేశాలు జారీ చేశారు.





**ఏర్పాట్లను పరిశీలించిన రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి...**

విశాఖలో ప్రధాని పర్యటన నేపథ్యంలో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, ఇతర ప్రముఖులు, అధికారులతో కలిసి శనివారం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశం, హెలీప్యాడ్, బహిరంగ సభ ఏర్పాట్లకు సంబంధించి ఇప్పటివరకు పూర్తయిన పనులు, చేపట్టబోయే పనులు గూర్చి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గత నాలుగు రోజుల నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్రమోదీల బహిరంగ సభ, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు సంబంధించిన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయని అన్నారు. పదో తేదీలోగా ఏర్పాట్లు పూర్తవుతాయని మిగతా7లో

# మోదీ పర్యటనపై... రైల్వేకు సమాచారం లేదు!

**శంకుస్థాపనలపై రైల్వే వర్గాల్లో ఆందోళన -పిఎంఒ ... రైల్వే బోర్డు నుంచి ఆదేశాల కోసం ఎదురు చూపులు**




వార్త 7 లో

# ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి

**పార్టీ క్యాడర్‌కు విజయసాయిరెడ్డి దిశానిర్దేశం**




ప్రభాతవార్త, విశాఖపట్నం

ఈనెల 12న విశాఖపట్నంలో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమమని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు మద్దిలపాలెంలో నగర పార్టీ కార్యక్రమంలో పార్టీకి చెందిన జీవీఎంసీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వార్డు ఇన్‌చార్జ్‌లతో శనివారం జరిగిన సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ప్రధాని బహిరంగ సభను విజయవంతం చేయడం రాష్ట్రప్రభుత్వం ఆయనకు ఇచ్చే గౌరవమని అన్నారు. ఈమేరకు చేపట్టాల్సిన చర్యలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జ్, టీటీడీ చైర్మన్, వైవి సుబ్బారెడ్డి, మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీలు సత్యవతి, ఎంవివి సత్యనారాయణ, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ యాదవ్, వరుదు కళ్యాణి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు అదీప్‌రాజు, తిప్పలనాగిరెడ్డి వాసుపల్లి గణేష్ కుమార్, వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్ మిగతా7లో

# ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు

**ప్రధాని సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి**





విశాఖపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త

ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ పర్యటనలో భాగంగా ఈనెల 12వ తేదీన ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో జరగనున్న సభా ప్రాంగనాన్ని టీటీడీ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి శనివారం సాయంత్రం ఎంపీ విజయసాయిరెడ్డి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, అనకాపల్లి ఎంపీ సత్యవతి, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్దేశించిన సమయానికి ఏర్పాట్లు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సభా స్థలిని పరిశీలించి పలు సూచనలు చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ప్రధాని సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ప్రజల ఆరోగ్యంతో చెలగాటమా..?

**అక్రమ చేపల చెరువులతో రైతులు గగ్గోలు**

**: సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న**



విశాఖపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలంలోని అక్రమ చేపల చెరువులతో ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడు తున్నా... యంత్రాంగం నిమ్మకినీరెత్తనట్లు వ్యవహరి స్తోందని సీపీఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న ఒక ప్రకటనలో ఆరోపిం చారు.

నిబంధనలు గాలికొది లేసి... జీఓ నెం. 7-15ను పక్కన పెట్టేసి... అక్రమ చెపలు చెరువుల్లో పశు, కోడి తదితర వ్యర్ధాలతో.. చేపల పంపకం చేపట్టినా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అక్రమ చేపల చెరువులపై ఫిర్యాదులు వస్తుండడంతో... ఎక్కడికక్కడ వ్యర్థాలను కనబడకుండా తగలబెడుతున్నారన్నారు. దాదాపు వెయ్యి ఎకరాల్లో చేపల చెరువులను అక్రమంగా తవ్వినట్లు ఆరోపించారు. పంటలు పండే భూముల మధ్య చేపల చెరువులకు తవ్వకాలు ఏమిటని రైతులు గగ్గోలు పెడతున్నా... అధికారుల మిగతా7లో

# అప్పుల్లో ఏపీ అగ్రస్థానం

**ఐదేళ్ళు పూర్తయేసరికి రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో చేరే ప్రమాదం**

**సీఎం జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్రాభివృద్ధిపై దృష్టిలేదు-మాజీమంత్రి యనమల రామకృష్ణుడు**

ప్రభాతవార్త, విశాఖపట్నం



అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతోందని, జగన్మోహన్‌రెడ్డి పాలన అయిదేళ్ళు పూర్తియ్యేలోగా ఏపీ రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయే ప్రమాదముందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. శనివారం నగర పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన మూడేళ్ళలో ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి 11శాతం పడిపోయిందని, దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోతోందన్నారు. టీడీపీ హయాంలో విశాఖలో మూడు పర్యాయాలు సమ్మిట్‌లు నిర్వహించి దాదాపు రూ.16లక్షల కోట్లు పెట్టుబడులకు ఎంఓయులు చేస్తే, వాటి పరిస్థితి ప్రస్తుతం ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. 30 రాష్ట్రాలతో పోలిస్తే, ఏపీ 21వ స్థానంలో మిగతా7లో

# విశాఖలో క్రికెటర్ కపిల్ దేవ్

విశాఖపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త



ఇండియన్ క్రికెటర్ ఆఫ్ ది సెంచరీగా కీర్తించబడిన ఎవరెస్టు శిఖరమైన పద్మశ్రీ, పద్మభూషణ్ కపిల్‌దేవ్ నగరంలోని మధురవాడ, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో శనివారం జరుగుతున్న జీఎస్ఎల్ రోటరీ ప్రీమియర్ లీగ్(ఆర్‌పీఎల్)కు చీఫ్ గెస్ట్‌గా విచ్చేశారు. ఈ సందర్భంగా వెటరన్ క్రికెటర్, భారత జట్టు మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ మాట్లాడుతూ, క్రికెట్టే ఎందరో అభిమానులను సంపాదించిపెట్టిందని ఆయన పేర్కొన్నారు.

# చర్చించకుండానే.. ఏకపక్షంగా ఆమోదమా?

**తూతుమంత్రంగా 'గ్రేటర్' కౌన్సిల్ సమావేశం : జనసేన కార్పొరేటర్లు**

విశాఖపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త



అజెండాలో పొందుపరిచిన అంశాలను పూర్తి స్థాయిలో చర్చించకుండా, జీవీఎంసీ కౌన్సిల్ సమావేశాన్ని తూతూ మంత్రంగానే జరిగిందని జనసేన కార్పొరేటర్లు పీతల మూర్తి యాదవ్, భీశెట్టి వసంతలక్ష్మి ఆరోపించారు. శనివారం మధ్యాహ్నం జీవీఎంసీలోని జనసేన ఫ్లోర్ లీడర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. పేరుకే మేయర్ అని, అంతా ఆ మిగతా7లో

# ప్రధాని సభ విజయవంతం మనల్ని మనం గౌరవించుకోవడమే

**-వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి**

అల్లిపురం, నవంబర్ 5, ప్రభాతవార్త

విశాఖలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి ఈనెల 11, 12, తేదీల్లో వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయడం దేశ పౌరులుగా మనల్ని మనం గౌరవించుకోవడమేనని టీటీడీ ఛైర్మన్ వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. ప్రధాని సభ విజయవంతం కోసం పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 3 లక్షల మంది ప్రజలను సభకు సమీకరించి విశాఖపట్నం అబివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి గట్టి మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని సభ విజయవంతం చేసుకోవడం మన బాధ్యత అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఢి-ఫారం గుల్లబట్టీల భూములకు నష్టపరిహారం చెల్లించాలి

నక్కపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త



చందనాడ దళితులు ఢిఫారం భూములకు గుల్లబట్టీలభూములకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ శనివారం రైతుసంఘం అనకాపల్లి కార్యదర్శి ఎం అప్పల రాజు సిపిఎం మండలకార్యదర్శి ఎంరాజేష్‌లు చందనాడ దళితుల భూములు పరిశీలించడం జరి గింది. ఈసంధర్భంగా నాయకులు మాట్లాడుతూ 1975 సంవత్సరంలో చందనాడ దళితులు ఆనాటి ప్రభుత్వం చందనాడ గ్రామం సర్వే నెంబర్లు 120-5లో 18ఎకరాలు 6గురికి, సర్వేనెంబరు 135, 137, 138లలో 43సెంట్లు 26మందికి ఢిఫారం భూములు ఇవ్వడం జరిగిందని వాటిని నమ్ముకుని జీవిస్తున్నారని ఈభూములు అభివృద్ధికి ఎస్సీ కార్పోరేషన్ అధికారులు ఆర్థికసహాయం అందించారని వీటితో పాటుగా తరతరాలుగా సాంప్రదాయంగా చందనాడ రెవెన్యూ సర్వేనెంబర్లు 65-2 65-3లలో సుమారుగా 10-50సెంట్లు భూములలో గుల్లబట్టీలలో గుల్ల కాల్చుకుని తద్వారా జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. అయితే ఈఢిఫారం గుల్లబట్టీల భూములను ప్రభుత్వం వైజగ్ చెన్నై కారిడార్ పేరుతో సేకరిస్తున్నారు. ఈభూములకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. మాకు ఈభూములు తప్ప వేరే ఆధారం లేదని మేమంతా నిరుపేదలమన్నారు. మాయొక్క పేదరికాన్ని దృష్టిలో పెట్టుకుని మమ్మల్ని ఆదుకోవాలని తెలిపారు. ఈభూసేకరణ సందర్భంగా సేకరిస్తున్న ఢిపారం భూములకు నష్టపరిహారం చెల్లించాలని కనీసం దళితుల భూములు సర్వేచేయలేదని ఆవేదన చెందారు. ఎందుకు అధికారులు ఈవిధంగా దళితులకు అన్యాయం చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే భూములు సర్వేలు పూర్తిచేసి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో చందనాడ దళితనాయకులు ఏడిదసన్యాశి, ఏడిదమన్నియ్య, ఏడిద పోతురాజు, పెదపూడి సువర్నరాజు, ఏడిదిదేముళ్ళు గోరిట పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాండురంగ దేవస్థానంలో ప్రత్యేక పూజలు

పాయకరావుపేట, నవంబర్ 5 ప్రభాతవార్త




పాయకరావుపేట శ్రీపాండు రంగ దేవ స్థానం వద్ద కార్తీకమాసం శని వారం క్షీరాబ్దిద్వాదశి పురస్కరించుకుని భక్తులు స్వామిని విశేషంగా దర్శిం చారు. దేవస్థానం ఇవో నరిశేవెంకటాద్రి దేవస్థానం అభివృద్ధివిషయంలో ప్రత్యేకదృష్టి సారించారు. దేవస్థా నంనకు విచ్చేసే భక్తులకు మనోభీష్టం కలిగేవిధంగా శోభాయమానంగా తీర్చి దిద్దేపనులు చేపడుతున్నారు. దేవ స్థానం ప్రవేశగోపురప్రదేశం పైన ముందుభాగంలో ఉన్న శ్రీకృష్ణుడు ఇత్యాది దేవతల విగ్రహాలకు ఆకర్షనీయమైన రంగులతో తీర్చిదిద్దారు. ఇవోగా విదినిర్వహణతో పాటు దేవస్థానం దర్శించే భక్తులకు సౌకర్యాల కల్పనపట్ల తదేకదృష్టి సార్తిస్తున్న ఇవో వెంకటాద్రికి దాతలు సహాయసహకారాలు అందిస్తే దేవస్థానం మరింతగా అభివృద్ధి సంతరించుకుంటుందన్న అభిప్రాయాలు పలువురు భక్తులలో వ్యక్తమవుతున్నాయి. భక్తులలో దైవంపట్ల మరింత భక్తిభావాలు పెంపెందించే విధంగా వెంకటాద్రి ఆలోచనలు చేస్తున్నారు. ఈనేపధ్యంలో శ్రీపాండురంగదేవస్థానం వైభవోపేతంగా తీర్చిదిద్దేపనుల్లో వెంకటాద్రి నిమగ్నమయ్యారు. దేవస్థానం స్వామి ఎదురుగా ఉన్న శ్రీఆంజనేయస్వామి విగ్రహంఉన్న గోపురకట్టడాల రంగుల వర్ణాకృతి భక్తుల హృదయాలను ఆకట్టుకునేవిధంగా మలిచారు. దేవస్థానం శ్రీపాండురంగడు విగ్రహాల ఎదురుగా పూలకుండీలను పకృతికనువిందుచేసేలా మొక్కలను ఇవో వెంకటాద్రి ఆదేశాలమేరకు దేవస్థానం ప్రధానఅర్చకులు కృష్ణస్వామి ప్రత్యేకంగా అమర్చారు. హైదరాబాద్‌కు చెందిన ఆకులగోపాలకృష్ణ చంద్రకళ దంపతుల కుమార్తె సాయిహర్షిత వివాహకార్యక్రమం పురస్కరించుకుని బంగారు, వెండి వివాహానికి సంభందించిన ఆభరణాల సామగ్రి స్వామిముందు ఉంచి ఆచారంగా ప్రత్యేక పూజలు ఆచరించారు. శ్రీపాండురంగడు ఆశీస్సులు పొందేందుకు ప్రత్యేకంగా దేవస్థానంకు విచ్చేసారు. దేవస్థానం అభివృద్ధిలో భాగంగా తోచిన విరాళం ఆకులగోపాలకృష్ణ అందచేసారు. పేటకు చెందిన సాయిహర్షిత గత2015 అప్పటి రిపబ్లిక్ డే పురస్కరించుకుని అప్పట్లో ఢిల్లీలో ఒబామో, ప్రణబ్‌ముఖర్జీ, నరేంద్రమోడీ చేతులమీదుగా బంగారుపతకం పొందిన సంగతి ఈసంధర్భంగా ఆకులగోపాలకృష్ణ గుర్తుచేసారు.

### కౌన్సెలింగ్ పారదర్శకంగా ఉండే విధంగా

# జిల్లా కలెక్టర్ సమగ్ర దృష్టి సారించాలి

పాయకరావుపేట రూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త



సచివాలయం మ్యాపింగ్‌కోసం రూపొందించిన సీనియర్ల జాబితాలో జాయినింగ్ ఆర్డర్ ప్రకారం కాకుండా తక్కిడమార్ తార్‌మార్‌గా జాబితాలు ఉన్నా యని ఈవిషయంలో జిల్లాకలెక్టర్ సమగ్రదృష్టి సారించి జాబితా పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పాయకరావుపేట ప్రాంత పిహెచ్‌సిలకు చెందిన హెల్త అసిస్టెంట్లు పిఎన్‌విఎస్ ప్రసాద్, చక్రవర్తి సంయుక్తంగా కోరుతున్నట్లు తెలిపారు. మండలంలో శ్రీరామపురం పిహెచ్‌సికి చెందిన పిఎన్‌విఎస్ ప్రసాద్, పట్టణ పిహెచ్‌సి హెల్తుఅసిస్టెంటు చక్రవర్తి శనివారం స్థానిక విలేఖరులతో మాట్లాడారు. కౌన్సిలింగ్ విషయంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు రూపొందించిన జాబితా అర్హతాని అయోమయ పరిస్థితులలో అభ్యర్థులు ఉన్నట్లు ఆరోపించారు. ఇప్పటికే రెండుమార్లు కౌన్సిలింగ్ వాయిదాలు వేయడంతో అభ్యర్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా నెలకొన్నట్లు చెప్పారు. సుధీర ప్రాంతాల నుండి వచ్చిన తాము కౌన్సిలింగ్ కోసం విశాఖపట్నం డియంఅండ్ హెచ్‌ఓ కార్యాలయానికి వెళితే రాత్రి 8గంట ప్రాంత వరకూ ఉంచి ఆసమయంలో సోమవారానికు వాయిదావేసినట్లు చెప్పడం జరిగిందన్నారు. అలాగే గత 19 ఏళ్లగా ఒకేచోట పనిచేస్తూ ఆరోగ్యపరంగా పిల్లల చదువులకోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఎంతో మంది అభ్యర్థులు అలాగే యూనియన్ నాయకులు అధికారుల సిఫార్సుల మేరకు ఒకేచోట ఉండటం వల్ల కొత్తవాళ్ళు ఆదివారాలయంకు బదిలీ అయ్యే అవకాశం ఉండదని వారిని తొలగించి కావాలంటే ప్రస్తుత ఉన్న పిహెచ్‌సి బదిలీ చేయాలని అలాగే 5ఏళ్ళు సర్వీసు పూర్తైతిని అభ్యర్థులకు అదే పిహెచ్‌సి పరిధి సచివాలయంలోనే అవకాశం కల్పించాలని అధికారులు నాయకులు రికమెండ్ షన్‌లు తల్గొగుకుండా కౌన్సిలింగ్ పారదర్శకంగా జరిగేవిషయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని ఈసం ధర్భంగా విజ్ఞప్తి చేస్తున్నట్లు వీరు తెలియచేసారు.

# 'సేవ'లోనూ పోటీతత్వం.. ఎంతో అభినందనీయం

### 'సదరమ్ క్యాంప్'కు దివ్యాంగులను మోసుకెళ్లిన సిఐ, ఎస్ఐలు



కొయ్యూరు, నవంబర్ 5, ప్రభాతవార్త

సమాజానికి తనవంతుగా సేవచేయాలన్న భావన మనిషిలో రావడమే హర్షణీయమైతే, ఆ సేవాకార్యక్రమాల్లో ఒకరిపై ఒకరు పోటీపడటం, అదికూడా వారు అధికారులై ఉండటం నిజంగా ఎంతో అభినందనీయం, మరోవిధమంటే ఆదర్శ వంతం. స్వయానా పోలీసుశాఖకు చెందిన ఒక సిఐ, ఎస్‌ఐలు తమతమవంతుగా సమాజానికి సేవ చేయాలన్న సదుద్దేశ్యంతో ఒకరిపైఒకరు పోటీ పడటం చూపరులకు ఎంతోమెచ్చుకునేలా ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. అల్లూరిసీతా రామరాజుజిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, జిల్లాకలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలమేరకు చింతపల్లి ఏఎస్పీ ఆధ్వర్యంలో ఈనెల4,5తేదీల్లో చింతపల్లిలో వికలాంగులకు సదరమ్ క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరానికి విశేషస్పందన లభించింది. ఈ శిబిరానికి మండలంలోని కొయ్యూరు, మంప పోలీసుస్టేషన్ల పరిధిలోని పలువురుమారుమూల గ్రామాలనుండి కూడా కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు, కొయ్యూరు ఎస్‌ఐ రాజారావు, మంప ఎస్‌ఐ లోకేష్‌కుమార్‌ల నేతృత్వంలో వికలాంగులకొరకు ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటుచేసిమరీ సదరమ్‌క్యాంపుకు తరలించారు. ఇందులోభాగంగా మండలంలోని ఎం.భీమవరం పంచాయితీలోని కొమ్మనూరు, ఉడుత తదితర గ్రామాలనుండి వికలాంగులు సదరమ్‌క్యాంపుకు రావడానికి వీలుగా కొయ్యూరుసిఐ స్వామినాయుడు, మంప ఎస్‌ఐ లోకేష్‌కుమార్, కొయ్యూరు ఎస్‌ఐ రాజారావులు వాహనాలతో తరలించారు. కాగా వాహనాలనుండి క్యాంపులోని వైద్యపరీక్షల వద్దకు నడవలేని దివ్యాంగులను సిఐ స్వామినాయుడు, మంపఎస్‌ఐ లోకేష్‌కుమార్ స్వయానా మోసుకునివెళ్లడం చూపరులను ఒకింత ఆశ్చర్యానికి, ఒకింత ఆనందానికి, ఒకింత ఉద్వేగానికి గురి చేసింది. పోటీపడిమరీ అధికారులు చేస్తున్న 'సేవ' చూసిన చూపరుల్లో తాముకూడా ఏదోచేయాలన్న భావన కలిగింది. ఇటువంటి అంకితభావంగల అధికారులను మనమంతా గా అభినందిద్దాం..వేతస్తే ఆదర్శంగా తీసుకుని ఆదరిద్దాం.

# రాజేంద్రపాలెం రామాలయంలో కార్తీకమాస 'మనగుడి'

కొయ్యూరు, నవంబర్5, ప్రభాతవార్త



హరిజన,గిరిజనవాడల్లో ఆధ్యాత్మికవాతావరణాన్ని పెంపొందించే తద్వారా వారిలో భక్తిభావాన్ని నింపే లక్ష్యంతో తిరుమలతిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పలుగ్రామాల్లో మనగుడి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో శనివారం మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం రామాలయంలో కూడా మన గుడి కార్యక్రమం ఎంతో ఆధ్యాత్మికంగా నిర్వహించారు. టిటిడి హిందూధర్మప్రచారపరిషత్ మనగుడి కార్తీక మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిటిడి ధర్మప్రచారక్ డి.పద్మరాజు ఆధ్వర్యంలో అర్చకులు కృష్ణశర్మ భక్తులచే కైసెక్యద్వాదశి వ్రతాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాజేంద్రపాలెంసర్పంచ్ పీటా సింహాచలం, వైస్ఎంపిపి అంబటినూకాలమ్మ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# పోలీసులకు 'తోడు'గా.. తమవంతు సాయంగా

### 'లోకుల గాంధీట్రస్టు' ద్వారా వికలాంగులకు ఉచిత వాహనాల ఏర్పాటు

కొయ్యూరు, నవంబర్5, ప్రభాతవార్త



వికలాంగులకు ధృవీకరణపత్రాలు మంజూరు కొరకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో చింతపల్లిలో ఏర్పాటుచేసిన సదరమ్‌క్యాంపుకు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వికలాంగులను తరలించేందుకు 'తోడు'ది లోకులగాంధీట్రస్టు సభ్యులు ప్రత్యేకచొరవ తీసుకున్నారు. కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడుతో కలిసి ట్రస్టుసభ్యులు ఉచితంగా వాహనాలు ఏర్పాటు చేసి వికలాంగులను చింతపల్లి తరలించారు. శుక్ర, శనివారాలు ఈ రెండురోజులుపాటు వికలాంగులకు రవాణాసౌకర్యం కలిగించారు. ఈ సంధర్భంగా ట్రస్టు ప్రధానకార్యదర్శి ఎం.మురళీకృష్ణ మాట్లాడుతూ-ఈ క్యాంపుకు సుమారు 120మంది వికలాంగులను తరలించామన్నారు. వికలాంగులకొరకు పోలీసుశాఖ చేస్తున్న సేవాకార్యక్రమాలు చూసి తాముకూడా ఏదో చేయాలన్న తపనతో ముందుకొచ్చినట్లు ఆయన వివరించారు. గిరిజనప్రాంతంలోని తమ దృష్టికివచ్చిన ఏ సమస్య పట్లనైనా తాము స్పందిస్తామన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ట్రస్టుగౌరవఅధ్యక్షులు లోకులచంద్ర కిరణ్, సంపరిశివ, తదితర ట్రస్టుసభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# చోడవరం చిత్రకళ ప్రదర్శనకు విశేష స్పందన

చోడవరం, నవంబరు 5, ప్రభాతవార్త



చోడవరం చిత్రకళా నిలయం ఆధ్వర్యంలో రెండోరోజు జాతీయ చిత్రకళా ప్రదర్శనం ప్రేమసమాజం చోడవరం కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు అనకాపల్లి జిల్లా వివిధ ప్రాంతాల విద్యాసంస్థల నుంచి వందలాది విద్యార్థులు పాల్గొన్నారు. తోటాడ, వీరనారాయణం, రావిక మతం, చోడవరం, కె.కోటపాడు, అనకాపల్లి, కోటబొమ్మాలి, నరసన్నపేట, కోటవురట్ల, తాజంగి లాంటి ప్రాంతాల నుంచి రావడం ఎంతో చెప్పుకో తగిన విషయం. ఈ సందర్భంగా పిల్లల చిత్రాలకు బహుమతి ప్రధాన సభ నిర్వహించారు. డీఫెన్స గణేష్ ఆహ్వానించగా ఇంగ్లీష్ టీచర్ రామలక్ష్మి అధ్యక్షత వహించారు. సీనియర్ జర్నలిస్ట్ కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా విశిష్ట వ్యక్తులు ఆర్టీసీ ఆర్‌జేడీ తిరుపతిరావు, దేముడు మాస్టర్ టీవీరమణ ప్రసాదరాజు తదితరులు ప్రసంగించారు. చోడవరం చిత్రకళా నిలయం అధ్యక్షులు బీ.సూర్యనారాయణ కార్యక్రమం విశిష్టత విజన్ నేటి తరాన్ని తయారు చేయం గురించి తెలిపారు. సాకేత్ ఫౌండేషన్ ప్రకాశరావు తెలుగు పండితులు కొండలరావు పోస్టల్ కృష్ణ, ఎర్రినాయుడు, ఇతర పెద్దలు పెద్ద ఎత్తున విజేతలు పాల్గొన్నారు. బహుమతి ధ్రానం పెద్దలు ద్వారా చేశారు. డీఏవీ పాఠశాల అయ్యన్న కోటపాడు చోడవరం బాలికల ఉన్నత పాఠశాల, ఆరిపాక, కోటవురట్ల, మచిలీపట్నం, ఫ్యూచర్ వరల్డ్ స్కూలు, కేంద్రీయ విద్యాలయం స్టీల్ ప్లాంట్ తోటాడ పాఠశాల ఇతర పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐఐటి కాన్పూర్ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు

పరవాడ,నవంబర్5, ప్రభాతవార్త



ఐఐటి కాన్పూర్ వారు ఆవిష్కరించిన భూసార పరీక్షలు రెండు నిమషాల్లో పరీక్షించెందుకు రూపొందించిన పరికరంతో మట్టి నమూనాలు రైతులకు అందిస్తున్నామని అనకాపల్లి వ్యవశాయ సహాయ సంచాలకులు జే ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక వ్యవశాయకార్యాలయంలో ఐఐటి కాన్పూర్ ఔట్రీచ్ సెంటర్ నోయిడా నుండి అగ్రోనెక్స్ట్ సర్వీసెస్ టీమ్ లీడ్ ఇషాంత్‌రావు మండలంలోగల పరవాడ, నాయుడుపాలెంకలపాక, గొర్లివానిపాలెం గ్రాగామాల నుండి రైతులు తీసుకువచ్చిన మట్టికి కేవలం 2 నిమషాల్లో రిపోర్టులు అందించారు. ఈసందర్భంగా భూ సేకరణ పరీక్షలు ఇకపై సులభతరంగా చేయగలుగుతామని వ్యవశాయ అధికారులు ప్రకటించారు. భూ సార పరీక్షలు ఏరకంగా చేయాలనే వాటిపై ఐఐటి కాన్పూర్ తయారు చేసిన పరికరం వాడుక విధానంను వ్యవశాయ అధికారులకు, సిబ్బందికి వివరించారు. ఈకార్యక్రమంలో వ్యవశాయ అధికారులు ఏ శిరీష,శ్రీదేవి,నరసింహా నాయక్, మండల వ్యవశాయ అధికారిణి చంద్రావతి, రైతు బరోసా కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర భూసర్వే విధానానికి భూ యజమానులు సహకరించండి

### -ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మిశ్రీనివాస్


పరవాడ,నవంబర్5, ప్రభాతవార్త



100 సంవత్సరాల తరువాత చేపడుతున్న సమగ్ర భూ సర్వే చేపట్టడానికి రెవెన్యు, సర్వే సిబ్బందికి భూ యజమానాలు అందరు సహకరించండి అంటు ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి అన్నారు.శనివారం సమగ్ర భూ రక్షాసర్వే పధకంకు సంభదంచి గ్రామాల్లో భూ సర్వే చేపట్టడానికి ముందు రైతులకు సర్వే ఏరకంగా చేపడతారనే విషయాలపై అవగాహన కల్పించడం కోసం తహాశీల్దార్ ప్రకాశరావు ఆధ్వర్యంలో మండలంలో అన్ని గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. భరిణికం, పరవాడ గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి మాట్లాడుతు రైతులకు సంభందించిన భూముల వివరాలు సక్రమంగా తయారు చేయడానికి ఈ సర్వే ఎంతగానో ఉపయెగపడతాయని అన్నారు.వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో ఇకపై తప్పులు జరిగే అవకాసం ఉండదని అన్నారు. గ్రామాల్లో రెవెన్యు సిబ్బంది ఇప్పటికే డ్రోన్ సర్వే పూర్తి చేసారని ఇక సర్వే సిబ్బంది భూ సర్వే చేయడానికి భూముల వద్దకు వస్తారని రోజుకు 20 ఎకరాలు చేపట్టడానికి మొదటి విడతగా చర్యలు చేపట్టారని అన్నారు. ఇకపై భూమి సర్వే నెంబర్‌లుగా మాత్రమే ఉంటాయని ఒక సర్వే నెంబర్‌లో సబ్‌డివిజన్‌లు ఉండవని అన్నారు.ప్రతి రైతు యొక్క భూమి ఇప్పటి వరకు పక్కపక్కనే ఉన్న వివిధ సర్వే నెంబర్లు, సబ్‌డివిజన్‌లుగా ఉండడంతో ఇబ్బందిగా ఉండేవని ఇకపై యజమానికి ఒక దగ్గర ఉన్న భూమికి ఒక సర్వే నెంబర్ విధానం రానుందని అన్నారు. భూ కొళతలు వేసి సర్వే రాళ్లు వేస్తారని అన్నారు.గ్రామాల్లోకి వచ్చె రెవెన్యు, సర్వే సిబ్బందికి రైతులు తమ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశాల్లో తహాశీల్దార్ ప్రకాశరావు, వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు,భరిణికంలో జరిగిన సభలో సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, పంచాయితీ కార్యదర్శి జానకేశ్వరబాబు, విఆర్ఓ శ్రీనువాసరావు, వైసిపి నాయకులు పెదిశెట్టి శేఖర్,తదితరులు పాల్గొన్నారు. పరవాడలో జరిగిన గ్రామ సభలో వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసరావు,సర్పంచ్ సిరపురపు అప్పల నాయుడు, ఎండిఓ హేమ సుందరరావు, డిప్యూటి తహాశీల్దార్ వరహాలు,పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు,విఆర్ఓ వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చీపురుపల్లిలో మంచినీటి బోరు, పైపు లైన్లు ప్రారంభం

పరవాడ, నవంబర్ 5, ప్రభాతవార్త




గ్రామంలో మంచినీటి కొరత రాకుండా వాటర్ ట్యాంకులకు అదనపు బోర్ నిర్మాణం చేపట్టామని సర్పంచ్ శివలంక లక్ష్మి అన్నారు. తమ పంచాయితీకి మంజూరు అయిన 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 40కెఎల్, 90కెఎల్ ట్యాంకులకు అదనపు బోర్ వెల్, పైపు లైను పనులు పూర్తి కావడంతో సర్పంచ్ లక్ష్మి ఆద్వర్యంలో శనివారం వాటిని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీను, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భరిణికం గ్రామానికి ఎంపిపి నిధులు అందించండి

### -ఎంపిపి పద్మను కోరిన సర్పంచ్ పూజ

పరవాడ,నవంబర్5, ప్రభాతవార్త



విస్తీర ్ణంలో పెద్ద పంచాయితీ, శివారు గ్రామాలు, కాలనీలతో అభివృద్ధి చెందుతున్న తమ భరిణికం గ్రామ పంచాయితీకి మండల పరిషత్ నిధులు కేటాయించాలని ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాస్‌ను కోరారు భరిణికం సర్పంచ్ పూజశేఖర్. శనివారం సమగ్రభూ హక్కు,సర్వే గ్రామ సభకు భరిణికం గ్రామానికి వచ్చిన ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మిని సర్పంచ్ పూజ, పంచాయితీ కార్యదర్శి జానకేశ్వరబాబు, విఆర్ఓ శ్రీనువాసరావులు ఘనంగా సన్మానించి తమ అభినందనలు తెలియజేసారు.అనంతరం గ్రామ అభివృద్ధికి పంచాయితీ నిధులు సరిపోవడం లేదని అదనంగా ఎంపిపి గ్రాంటు నుండి నిధులు మంజూరు చేయాలని కోరారు.భరిణికం గ్రామంలో అభివృద్ధి సంక్షేమ పధకాలకు మండలంలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు, పెదిశెట్టి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కెరియర్ ప్లస్‌కు విద్యార్థుల ఎంపిక

పి.ఎం.పాలెం, నవంబర్ 5 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో ఆకాష్ బైజూస్ వారిద్వారా అందిస్తున్న కెరియర్ ప్లస్ రెండు సంవత్సరాల లాంగ్ టెర్మ్ శిక్షణా తరగతులకు డా.బి. ఆర్.అంబేద్కర్ గురుకులం (పిఒఇ) కొమ్మాది నందు ఇంటర్ మీడియట్ మొదటి సం. చదువుతున్న విద్యార్థినులు బైపీసీ గ్రూపు నుంచి 15 మంది, ఎంపీసీ గ్రూపు నుంచి 15 మంది విద్యార్థినులు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ పి.నిర్మల ఆనందం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగాగురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయ కర్త ఎస్.రూపావతి ముఖ్యఅతిధిగా విచ్చేసి ఆకాష్ బైజూస్ వారి ద్వారా పంపిణీ చేయబడ్డ ట్యాబులు, స్టడీ మెటీరియల్ విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జెఈఈ, నీట్ కోచింగుకు శిక్షణా కేంద్రంగా విశాఖపట్నం జిల్లాలో గల కొమ్మాది గురుకుల పాఠశాల, కళాశాల ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని,ఆకాష్ బైజూస్ ఆన్‌లైన్ ద్వారా అందస్తున్న శిక్షణలో మంచి మెళకువలు, శిక్షణను పొందాలని ఈ శిక్షణ ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించి గురుకులాల ప్రతిష్టను ఇనుమడింప జేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.నిర్మల, సీనియర్ అధ్యాపకులు ఆర్.రామప్రసాదరావు, ఎన్.అప్పలనాయుడు, ఎస్.వి.రమణ, కె.వి.ఎల్ నర్సింహారావు, మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోసంగూడుకు విద్యుత్ సదుపాయం కల్పించాలి

ముంచంగిపుట్టు, నవంబర్ 5 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం బంగారుమెట్ట పంచాయితీ అతిమారుమూల కోసంగూడ గిరిజన గ్రామం అంధకారంలో మగ్గుతుందని, విద్యుత్ సదుపాయం కల్పించాలని ఆ గ్రామ గిరిజనులు ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైసీపీ నేతలకు శనివారం వినతిపత్రం అందించారు. కోసంగూడ గ్రామానికి వెళ్లిన నేతల ఎదుట విద్యుత్ సమస్యను గ్రామస్తులు తెలియజేసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో 7 కుటుంబాలకు చెందిన 36 మంది జనాభా నివసిస్తున్నామని గ్రామం కొండ ప్రాంతానికి దగ్గరగా ఉండడం రాత్రి వేళ్లల్లో విషసర్పాలు, అడవి జంతువులతో భయపడుతూ జీవనం సాగిస్తున్నామని గతంలో విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు సర్వే సైతం చేసి తరువాత పట్టించుకోలేదని తమ గ్రామానికి విద్యుత్ సదుపాయం కల్పించాలని కోసంగూడ గ్రామ గిరిజనులు కోరారు. దీనికి స్పందించిన ఎంపీపీ సీతమ్మ విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యాలయంలో సర్పంచ్ వంతాల రత్న, ఎంపీటీసీ చెండా కొండమ్మ, వైసీపీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్, వైసీపీ మండల నేతలు అరబీరు జగబంధు వంతాల కొండలరావు, చెండా జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ హయాంలోనే గిరిజనుల సంక్షేమం

ముంచంగిపుట్టు, నవంబర్ 5 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలోనే గిరిజనులు సంక్షేమ బాటలో పయనిస్తున్నారని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. మండలంలో గల జర్రెల పంచాయితీ సెల్లంపుట్టు గ్రామంలో జలజీవన్ మిషన్ నిధులు రూ.9 లక్షలతో నూతన బోరు బావి పనులను శనివారం ఎంపీపీ సీతమ్మ, సర్పంచ్ భాగ్యవతి, వైసీపీ నేతలు కొబ్బరికాయలు కొట్టి, పూజలు, శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని, గ్రామంలో బోరు నిర్మాణం పూర్తి అయితే వాటర్ ట్యాంకు ఏర్పాటు చేసి ఇంటింటికి పైపు లైను ద్వారా తాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని ఎన్నడూ జరగని సంక్షేమం జగనన్న పాలనలో జరుగుతుందని గిరిజనులంతా వైసీపీ పక్షాన ఉండి అభివృద్ధి పథంలో నడవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నేత సురేష్, వార్డు మెంబర్ మద్దు, గ్రామస్తుల రాజు, గంగా, చిన్న, పొదలం, ఆనందరావు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# వేంపాడులో గురుస్వాములకు సన్మానం




నక్కపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు గ్రామంలో శనివారం కార్తిక శుద్ధ ద్వాదశి పర్వదినం సందర్భంగా గురుస్వాములను నేడు ఘనంగా సన్మానించారు. ఈ గ్రామానికి చెందిన భార్గవరాజు నివాసం వద్ద అయ్యప్ప దీక్షా పరులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపమాక గ్రామానికి చెందిన గురు భవానీని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంఎస్ఎన్ రాజు, చందనాడ ఎంపీటీసీ సభ్యులు గంటా తిరుపతిరావు, తళ్లో భార్గవ్, వేంపాడు అయ్యప్పస్వామి పీఠం భక్తులు దుశ్శాలువాతో సత్కరించారు. అదే విధంగా ఉపమాక గురుభవానీ పీఠం తరుపున వేంపాడు గురుస్వామి, ఎంఎస్ఎన్ రాజును వీసం రామకృష్ణ, గురుభవానీ డి.రాంబాబు తదితరులు దుశ్శాలువాతో సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు.



గడప గడపకు కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాజయ్యపేట గ్రామంలో ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఉన్న దృశ్యం. వారితో పాటు జెడ్పీటీసీ గోసలకాసులమ్మ, వైకాపా నాయకులు సిరం నరసింహామూర్తి బొల్లం బాబ్జి, గొర్ల బాబూరావు, లొడగల చంద్రరావు ఎరుపల్లి నగేష్ ఉన్నారు. (ప్రభాతవార్త-నక్కపల్లి)



జోన్-5 వార్డు 50లో తెన్నేటీ నగర్ తదితర ప్రాంతాల్లో శానిటేషన్‌పై అవగాహన కల్పిస్తున్న జేసీ. ఈ సందర్భంగా సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు. (మాధవధార-ప్రభాతవార్త)

## మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణ కార్యక్రమం ప్రారంభం
### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక, నవంబర్ 5, ప్రభాతవార్త

అప్పారల్ పార్కు ఆటోనగర్, వడ్లపూడిలో కుట్టు మిషన్ల శిక్షణ, నైపుణ్యత కార్యక్రమంను గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయి శుక్రవారం ప్రారంభించారు. రిబ్బన్ కటింగ్ చేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు శిక్షణ ఇచ్చి అనంతరం వారికి ఉపాధి కూడా వీరే ఏర్పాటు చేయడం అభినందనీయమని అవకాశం ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డా.వి.పద్మ(అడ్మినిస్ట్రేటర్), 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్, సునీల్‌కుమార్.బి, అభివృద్ధి అధికారి మహేష్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ గాజువాక, పారిశ్రామికవేత్తలు, వైసీపీ నాయకులు దుగ్గపు దానప్పలు, కోమటి శ్రీనివాస్, బొడ్డ గోవింద్, ప్రగడ శ్రీనివాస్, బొండా గోవిందరాజులు, జెర్రిపోతుల ఈశ్వరరావు, ఆడారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యనమలను, అయ్యన్నను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రసాదుల శ్రీనివాస్

గాజువాక, నవంబర్ 5, ప్రభాతవార్త



టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడులను విశాఖ జిల్లా టీడీపీ పార్లమెంటు అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గం టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు, పోరాటాలు వారి దృష్టికి తీసుకురావడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు.

## 87వ వార్డు టీడీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం



గాజువాక, నవంబర్5, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీమతి గాడు చిన్ని కుమారి లక్ష్మీ గెలుపుకై కార్యచరణ ప్రణాళిక రూపొందించుటకై పట్టభద్రులైన ప్రతి ఒక్కరి చేత ఓటు నమోదు చేయించే విధంగా ప్రతి కార్యకర్త తన వంతు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజన్‌రాజు, విజయరామరాజు, సత్తిబాబు, జీవీ రమణ, వై.భాస్కర్‌రావు, డీవీ సూరిబాబు, బి.సన్యాసిరావు, అప్పారావు, పైడిరాజు, సూరిబాబు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద అన్నసమారాధన

గాజువాక, నవంబర్ 5, ప్రభాతవార్త



జీవీఎంసీ 65వ వార్డు వాంబేకాలనీలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీని గాజువాక బీజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అని ఎంత డబ్బు ఉన్న ఇంకా కావాలని సంపాదించాలని అనుకుంటారని కాని అన్నం ఒక్కటే మనిషికి చాలు అనే విధంగా సంతృప్తినిస్తుందని అన్నారు. ఆలయ నిర్మాణానికి తమ బీజేపి తరుపున అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావుకి చెప్పి జిల్లా కలెక్టర్‌ని కలిసి ఆలయానికి అన్ని అనుమతులును వెంటనే మంజూరు చేయాలని కోరతామని, అధికారులు తప్పుడు ఫిర్యాదులను సాకుగా చూపి ఆలయం జోలికి వస్తే సహించేది లేదని హిందువుల మనోభావాలను కాపాడుతామని బీజెపి తరుపున హామీ ఇస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డి రమణ, ధర్మకర్త మంత్రి మంజుల, హనుమంతురావు, గురుస్వామి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 62వ వార్డులో చురుకుగా ఓటరు నమోదు



గాజువాక, నవంబర్5, ప్రభాతవార్త

పశ్చిమనియోజకవర్గం శాసన సభ్యులు గణబాబు ఆదేశాలతో 62వ వార్డు అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం దుర్గానగర్‌లో టీడీపీ కార్యాలయం వద్ద నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో నీలాపు జోగి, కోరుబిల్లి రాము, ఆది, త్రినాథ్, అప్పన్న, మైలపిల్లి శ్రీను, మురళి, దొప్ప సన్యాసిరావు, సూరిబాబు, భూలోక, నాగరాజు, గంగాధర్, రూప, మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొణతాల సుధ ఆధ్వర్యంలో ఓటరు నమోదు

గాజువాక, నవంబర్ 5, ప్రభాతవార్త



పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆదేశాల మేరకు 4వ రోజు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రం మల్కాపురం బస్టాప్ వద్ద ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొణతాల సుధ మాట్లాడుతూ పట్టభద్రులంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములై నమోదు చేయించుకోల్సిందిగా కోరారు. కార్యక్రమంలో దాడి సత్యనారాయణ(డిపో) తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడి మాటలు విని ఆశ్చర్యపోయిన ఎమ్మెల్యే బాబూరావు



నక్కపల్లి, నవంబర్5,ప్రభాతవార్త:

గడప గడపకు కార్యక్రమంలో భాగంగా ఆగ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఒక ఇంటి వద్దకు వెళ్లగా, ఇంటివద్దే జీవిస్తున్న ఒక దివ్యాంగుడిని కలిశారు. ఆ దివ్యాంగుడితో ముచ్చటించారు. ఆయన మాటలు విన్న ఎమ్మెల్యే బాబూరావు ఆశ్చర్య పోయారు. ఫించన్ అందుతుందా అని అడగ్గా, అందుతుందని తనకున్న పర్సంటేజీ బట్టి ఫించన్ రాలేదని చెప్పడంతో 100శాతం దివ్యాంగుడేనని, పూర్తిస్థాయిలో ఫించన్ వచ్చే ఏటట్లు చూస్తానని అక్కడే ఉన్న అధికారులకు ఆదేశించారు. జెడ్పిటిసి గోసల కాసులమ్మ, వైకాపా నాయకులు ఎరిపల్లి నగేష్, శీరం నర్సింహమూర్తి, బొల్లం బాబ్జీ, సూరకాసుల గోవిందు, లొడగల చంద్రరావు, గొర్ల బాబూరావు, నల్లల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ప్రధాని బహిరంగ సభకు ముమ్మర ఏర్పాట్లు

5వపేజీ తరువాయి



కార్యాలయం నుంచి ప్రధానమంత్రి కార్యాలయానికి ఒక ప్రతిపాదన పంపించడం జరిగిందని విజయసాయిరెడ్డి అన్నారు. పీఎంఓ నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే ఏడు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు భోగాపురం ఎయిర్‌పోర్టు శంకుస్థాపన కూడా జరుగుతుందని అన్నారు. పర్యావరణానికి హాని జరుగుతుందన్నది పూర్తిగా తప్పుడు ప్రచారమని, నీడ నిచ్చే చెట్లను సమీపంలోనే వేరే ప్రాంతానికి జాగ్రత్తగా తరలించడం జరుగుతుందని, టేకు చెట్లు మాత్రం ఆక్షన్ వేస్తామన్నారు. ఒక చెట్టు తొలగిస్తున్నందుకు గాను 10 చెట్లు నాటడం జరుగుతుందని వాల్టా చట్టంలోబడే చెట్లు తరలింపు, తొలగింపు, తిరిగి నాటడం వంటి పనులు చేపడుతున్నామన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయిస్తుందని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమేయం ఉండదని దానిని తప్పు పట్టిన మాజీ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడుకు ఈ విషయం తెలియపోవడం బాధాకరమని ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. క్లారిటీ కోసం యనమల కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని సూచించారు. అప్పులు దిశగా ఏపీ వెళ్తోందన్న ఆయన ఆరోపణలను ఖండించారు. యనమల వాస్తవాలు తెలుసుకోవాలని, తేదేపా ప్రభుత్వంలో ఉండే అప్పులు, ఇప్పటి అప్పలతో చూసుకోవాలని అన్నారు. అనవసరమైన రాజకీయ విమర్శలు చేయడం కన్నా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ అన్నారు. కార్యక్రమంలో మంత్రి గుడివాడ గురునాధరావు, టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి, కలెక్టర్ ఏ.మల్లికార్జున, అనకాపల్లి ఎంపి బివి సత్యవతి, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పోలీసు కమిషనర్ శ్రీకాంత్, వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణకుమారి, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఏయూ వీసీ ప్రసాద్‌రెడ్డి, కమిషనర్ రాజాబాబు, ఆర్అండ్‌బి ఎస్ఈ జాన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి

5వపేజీ తరువాయి

అక్కరమాని విజయనిర్మల, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు, పశ్చిమ నియోజకర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్, పార్టీకి చెందిన కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వార్డు ఇన్చార్జులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లు ముమ్మరం

5వపేజీ తరువాయి

అన్నారు. ప్రధానమంత్రి రాక గురించి కొంతమంది సందేహాలు వెల్లబుచ్చారు. అవి ఏ మాత్రం వాస్తవాలు కావని అన్నారు. 11వ తేదీన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి విశాఖ పట్నానికి చేరుకుంటారని అన్నారు. బహిరంగ సభ అనంతరం, మధ్యాహ్నం ప్రధాని తిరుగు ప్రయాణమవుతారని అన్నారు. సుమారు 2 లక్షల మంది ప్రజలు బహిరంగ సభకు హాజరవుతారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో జరుగు అభివృద్ధి పనులపై ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి మాట్లాడుతారని అన్నారు.

### ప్రధాని పర్యటన నేపధ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

విశాఖలో ఈనెల 12న ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ బహిరంగ సభ నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలను విధిస్తూ విశాఖ నగర ట్రాఫిక్ పోలీసులు ప్రకటన విడుదల చేశారు. ప్రధాని సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ మొదలగు ప్రముఖులతో పాటు వేలాది మది వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు, బహిరంగ సభకు హాజరయ్యే అవకాశం ఉన్నందున 12న ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలను పాటించాలని కోరారు. ముఖ్యంగా హనుమంతవాక జంక్షన్ నుంచి మద్దిలపాలెం మీదుగా సత్యం జంక్షన్ వరకు జాతీయ రహదారిపై ఆశీలమెట్ట జంక్షన్ నుంచి మద్దిలపాలెం మీదుగా హనుమంతవాక జంక్షన్ వరకు, జోడుగుల్లపాలెం, బీచ్ రోడ్డు నుంచి ఆర్కే బీచ్ వరకు ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంటందని పేర్కొన్నారు. కావున సాధారణ వాహనదారులు 12వ తేదీ అనగా శనివారం ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల మధ్య ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించినట్టయితే ట్రాఫిక్ రద్దీ నుంచి తప్పించుకొనవచ్చని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ప్రస్తుతం బహిరంగ సభకు సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్న సందర్భంగా మద్దిలపాలెం, ఏయూ ఆర్చ్ నుంచి 3టౌన్ పోలీస్ స్టేషన్ జంక్షన్ వరకు ఉన్న ఆంధ్రా యూనివర్శిటీ రోడ్డులో సాధారణ వాహనదారులకు ప్రవేశం లేదని స్పష్టం చేశారు. కావున ట్రాఫిక్ ఆంక్షల నేపథ్యంలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించి, ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా చేరుకోగలరని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, విశాఖపట్నం పరిసర ప్రాంతాల నుంచి బహిరంగ సభకు వాహనాలపై వచ్చు వాహనదారుల సౌలభ్యం కొరకు పోలీసులు ముందుగా తెలియపర్చిన మార్గంలో ప్రయాణించి, నిర్ధేశించిన స్థలంలో వారి వారి వాహనాలకు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలో పార్కింగ్ చేసుకోవలెనని విజ్ఞప్తి చేశారు.

## అప్పుల్లో ఏపీ అగ్రస్థానం

5వపేజీ తరువాయి

ఉందని, ఇందుకు కారణం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వ్యవహార శైలి కారణమని ఆరోపించారు. పాలన చేతకాక వల్లే ఏపీ ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోందన్నారు. ఇన్ని లక్షల కోట్లు అప్పులు చేసినా రాష్ట్రంలో అభివృద్ధి జాడ ఎక్కడని ఆయన ప్రభుత్వ పెద్దలను నిలదీశారు. జగన్మోహన్‌రెడ్డి దోపిడీ విధానాల కారణంగా కొత్తకొత్త ధనవంతులు పుట్టుకొస్తున్నారని పేదవాడు మరింత పేదవాడుగా దిగజారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అప్రతిష్టపాలు కావడం వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు రావడం లేదని, ఫలితంగా నిరుద్యోగం పెరిగిపోతోందని వాపోయారు. యువతకు ఆదాయం లేదని, దీనిని ముఖ్యమంత్రి చాలా తేలిగ్గా తీసుకుంటున్నారన్నారు. సర్వీస్ సెక్టార్ మైనస్‌లో ఉందన్నారు. ముఖ్యమంత్రి విధానాలకు భయపడి పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి రావడానికి హడలిపోతున్నారని అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎకనమిక్ డెవప్మెంట్ బోర్డ్‌ను, ఎంతో అధ్యయనం చేసి తీసుకువస్తే, వైసీపీ ప్రభుత్వం దానిని మూలన పడేసిందన్నారు. కక్ష సాధింపుల్లో ముఖ్యమంత్రికి మొదటి ర్యాంకు ఇవ్వొచ్చని విమర్శించారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ విశాఖ భూ దోపిడీలపై ఆధారాలతో తాము మాట్లాడుతుంటే మంత్రులు బొత్స, ధర్మాన ఎందుకు సమాధానం ఇవ్వడం లేదని నిలదీశారు. పర్యావరణాన్ని రక్షించాల్సిన ప్రభుత్వమే రుషికొండను బోడి గుండులా తవ్వేసిందని, ఇదేమని ప్రశ్నించిన వారిపట్ల కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని మండిపడ్డారు. టీడీపీ హయాంలో అక్రమ అరెస్టులు, కూల్చివేతలు ఉన్నాయా అని ప్రశ్నించారు. న్యాయవ్యవస్థపేఐ పూర్తి నమ్మకం ఉందన్నారు. తెల్లవారుజామున మూడు గంటలకు దౌర్జన్యంగా తలుపులు పలగొట్టి ఇంట్లోకి దూరాల్సిన అవసరం ఏంటని నిలదీశారు. ఎఫ్ఐఆర్ లేకుండా వారెంట్ ఏంటని అధికారులను ప్రశ్నించానని, చెప్పులు కూడా వేసుకోనివ్వకుండా దౌర్జన్యంగా పోలీసులు వ్యవహరించారని మండిపడ్డారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ తీరును హైకోర్టు తప్పుపడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు వైసీపీకి తగిన విధంగా బుద్ధిచెప్తారన్నారు. సమావేశంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ, విశాఖ పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, టిడిపి నేతలు పాసర్ల ప్రసాద్, టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చర్చించకుండానే.. ఏకపక్షంగా ఆమోదమా?

5వపేజీ తరువాయి

నలుగురు షాడో మేయర్లే మేయర్ సీటును నడుపుతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి జాతీయ జెండాను అందించిన నేపథ్యంలో జీవీఎంసీ పరిధిలోని పంపిణీకి సంబంధించిన ఖర్చు భరించాల్సి వుండగా... రాష్ట్రంలోని 17 కార్పొరేషన్ల జెండాలు ఖర్చు జీవీఎంసీ భరించాలనడం దారుణమని విమర్శించారు. జెండాల ఖర్చు కోసం ఆ నలుగురు షాడో మేయర్లు కక్కుర్తిపడ్డారన్నారు. సమస్యలపై ప్రశ్నించిన మహిళా కార్పొరేటర్ కవితను అసభ్యకరంగా ఈడ్చుకుని వెళ్లడం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమేనని పేర్కొన్నారు. దుకాణాల నుంచి జీవీఎంసీకి రూ.80 కోట్లు రావాల్సి వుందని, రానివ్వకుండా షాడో మేయర్లు లక్షల రూపాయలను కాజేస్తున్నారని మూర్తి యాదవ్ ఆరోపించారు. కోడి వ్యర్థాల విషయంలో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు దొడ్డి కిరణ్‌చే మాఫియా నడుపుతున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా బీచ్‌రోడ్డులో దుకాణాలను ఏర్పాటు చేసి షాడో మేయర్లు జేబులు నింపుకుంటున్నారన్నారు. తమ స్వార్ధ ప్రయోజనాల కోసం నగర ప్రజలను షాడో మేయర్లు దోచుకుంటున్నారని, వార్డుల్లోని జీవీఎంసీ ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తీర ప్రాంతంలోని లైఫ్ గార్డ్స్ ఉద్యోగాల కోసం వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు ఒక్కో స్విమ్మర్ నుంచి రూ.2 లక్షలు బేరం పెట్టారని, ఈ అంశంపై కమిషనర్ దృష్టిసారించాలని కోరారు.

## ఫ్యాషన్ టెక్నాలజీ రంగంలో జెడి మేటి

5వపేజీ తరువాయి

ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఫ్యాషన్ టెక్నాలజీ రంగంలో కూడా ముందంజలో నిలుస్తుందని ఆయన అన్నారు. డిజైన్ చేసిన దుస్తులు చాలా అందంగా ఆకర్షనీయంగా, మోడ్రన్‌గా ఉన్నాయని కొనియాడారు. ఫ్యాషన్ టెక్నాలజీ రంగం అభివృద్ధికి ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. రేస్ ఎంటర్టైన్మెంట్స్ ఈవెంట్ మేనేజర్ దాడి రవికుమార్ నేతృత్వంలో జరిగిన ఈ డిజైనర్ దుస్తును ధరించి ర్యాంప్ పై క్యాట్ వాక్‌లు చేశారు. ఈ కార్య క్రమంలో జెడి ఫ్యాషన్ టెక్నాలజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రూపల్ దళాల్ సెంటర్, డైరెక్టర్ కట్టమూరి ప్రదీప్, బ్రాండిక్స్ ఇండియా పార్ట్నర్ దొరై స్వామి, ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడా కృష్ణప్రసాద్, కంకటాల మల్లిక్ జనసేన నాయకుడు బొడ్డెపల్లి రఘు, రెడ్ మ్యాగజైన్ ఎండి తిప్పల చందు తదితరులు పాల్గొన్నారు. విజేతలైన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా అవార్డులు ప్రధానోత్సవం జరిగింది.

## ప్రజల ఆరోగ్యంతో చెలగాటమా..?

5వ పేజీ తరువాయి

నుంచి స్పందన లేకుండా పోయిందన్నారు. చేపల పంపకానికి వేస్తున్న పశు, చికెన్ వ్యర్థాలతో ఆ ప్రాంతమంతా కలుషితమవుతున్నదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. చేపల చెరువుల్లో వున్న కలుషితమయ్యే నీటిని పక్క భూములకు వదలడంతో... ఆ భూములన్నీ బీడు భూములుగా మారుతున్నాయని ఆరోపించారు. చేపల చెరువుల తవ్వకాలకు ప్రభుత్వం ఎటువంటి అనుమతులు ఇవ్వకపోయినా... వైసీపీ నేతల అండతో వ్యాపారులు రెచ్చిపోతున్నారని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా వీటి నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## 5 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
### ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి అమర్నాథ్, ఎంపీ డాక్టర్ బి.వి సత్యవతి

కశింకోట, నవంబరు 5,ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోట గ్రామంలో ఐదు కోట్లు రూపాయల నిధులతో పంచాయతీ అభివృద్ధికి రాష్ట్ర ఐటీ భారీ పరిశ్రమల శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్, ఎంపి డాక్టర్ బి.వి సత్యవతి చేతుల మీదుగా శంకుస్థాపనలు ప్రారం బోత్సవాలు జరిగాయి. శనివారం కశింకోట మేజర్ పంచాయతీలో జిల్లా పైసీపి అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు ఆద్వర్యంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్, వివిధ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం, శంకుస్థాపనల కార్యక్రమాలు చేశారు. ముందుగా అమర్నాధ్‌కు, ఎంపి సత్యవతి ఇరువురుకు గ్రామ పంచాయతీ పెద్దలు పార్టీ నాయకులు బుల్లిబాబు నేతృత్వంలో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలో 150 సీసీ కెమేరాలు మంత్రి అమర్నాధజ్ సహకారంతో ఏర్పాటు చేసిన వాటిని పర్యవేక్షించే కంట్రోల్, స్థానిక పోలీస్ కంట్రోల్ రూమ్ నూతన భవనం ఏర్పాటుచేసి మంత్రి ప్రారంభించారు. సచివాలయాలు 1లో 24 లక్షలతో, సచివాలయంలో నూతన భవన నార్మానం 40 లక్షలతో ప్రారంభోత్సవాలు చేశారు. బజార్‌వీధిలో ఎస్సీ కాలనీ 10 లక్షలతో



ఏర్పాటు చేయబోతున్నా రెల్లి కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, గ్రామపంచాయతీ నిధులతో 6 లక్షలతో వేసిన సిసి రోడ్ల ప్రారంభోత్సవం చేశారు. నాడు.. నేడులో భాగంగా డీ.పి.ఎస్ హైస్కూల్ అభివృద్ధికి పనులకు నాబర్డ్ నిధులు కోటీ ఎనిమిది లక్షలతో ప్రారంభోత్సవం,హైస్కూల్లో 25 లక్షలు డైనింగ్ హాల్ నార్మానానికి ఒక దాత సహకరించారు. ఆ డైనింగ్ హాల్ ను మంత్రి ప్రారంభించారు.మరో 66 లక్షలతో అదనపు గదులకు శంకుసా ్ధపన, జిల్లాపరిషత్ గర్ల్స్ హై స్కూల్లో 61 లక్షలతో లభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, 36 లక్షలతో అదనపు గదులకు శంకుస్థాపన నిర్వహించారు, కశింకోట గవర ్నమెంట్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 46 లక్షలతో నిర్మించిన ప్రహరీ గేడ ప్రారంభోత్సవం, నాడు నేడు ఫైస్ వన్ ప్రాడజమిక పాఠశాలలో 26 లక్షలతో జరిగిన పనులకు ప్రారంభోత ్సవం,అదేవిధంగా అంగన్వాడి కేంద్రానికి 16 లక్షలతో శంకుస్థాపన చేశారు.

**మేజర్ పంచాయతీ కశింకోటలో మంత్రి అమర్నాథ్ సహకారంతో 25 లక్షలతో 150 సిసి కెమేరాలు ఏర్పాటు**

మేజర్ పంచాయతీ కశింకోటలో శాంతి భద్రతలకు, రహదారో భద్రతకు సంబందించి మంత్రి అమర్నాథ్ సహకారంతో గ్రామ సరిహద్దులు ప్రధాన కూడళ్ల వద్ద 25 లక్షలతో 150 కెమెరా సీసీ కెమోరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్యనాయుడు, జడ్పీటీసి దంతులూరి శ్రీధర్‌రాజు, కశింకోట సర్పంచ్ మంత్రి జయరజని,వైసీసిపి జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, వైసీపీ మండల అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు,వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి,అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు,మలసాల కిషోర్ అధికారులు అనకాపల్లి డిఎస్పీ సునీల్‌కుమార్,రూరల్ సిఐ రవికుమార్,కశింకోట ఎస్సై ఎ.ఆదినారాయణరెడ్డి, ఎంపిడిఓ కొంకి అప్పారావు తదితరులు పాల్గోన్నారు.

## మోదీ పర్యటనపై ... రైల్వేకు సమాచారం లేదు

జ్ఞానాపురం, నవంబర్ 5, ప్రభాతవార్త

ప్రధాని మోదీ విశాఖ పర్యటన ఖరారైంది. ప్రధాన పర్యటనపై రైల్వేశాఖకు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు అందలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తాయని రైల్వే అధికారులు ఎదురు చూస్తున్నారు... వస్తాయన్న ఆశకూడా తమకు లేదని వారు అంటున్నారు. రాజకీయ ప్రముఖుల చెప్పినట్టు చేయడం మినహా తామేమీ చేయలేమన్న ఆందోళనను రైల్వే వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రధానమంత్రి కార్యాలయం, రైల్వే బోర్డు నుంచి ప్రధాని పర్యటన వివరాలు అందలేదని రైల్వే ఉన్నతాధికారులు చెబుతున్నారు. దీంతో రైల్వేపరంగా ఏర్పాట్లు చేయాలా వద్దా అనే చర్చ నడుస్తోంది. ఈనెల 12వ తేదీన రైల్వేలో జరుపతలపెట్టిన పలు శంకుస్థాపన పనులపై ముందుకు ఎలా వెళ్ళాలన్న తర్జన, భర్జనలో రైల్వే అధికారులు ఉన్నారు. విశాఖలో ప్రధాని రైల్వే పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నుంచి కూడా తమకు ఎలాంటి ఉత్తర్వులు అందలేదని రైల్వే ఉన్నతాధికారులు చెబుతున్నారు. పట్టుమని వారం రోజులు కూడా గడువు లేకపోవడంతో శంకుస్థాపనను అవసరమైన పనులు ఎలా ముగించగలమన్న ఆవేదనలో రైల్వే అధికారులు ఉన్నారు. సుమారు రూ. 446 కోట్లతో రైల్వేస్టేషన్ జ్ఞానాపురం వైపు ఆధునీకరణ పనులు చేపట్టనున్నట్టు తెలుస్తోంది. దీనిలో భాగంగానే ప్రస్తుతం జ్ఞానాపురం వైపు ఉన్న ప్రవేశ ద్వారాలతో పాటు అన్ని భవంతులు పడగొట్టి జ్ఞానాపురం నుంచి ప్రధాన రైల్వేస్టేషన్ వైపు పూర్తిగా వినియోగించుకునేలా నిర్మాణాలు చేపట్టే అవకాశాలున్నాయి. జ్ఞానాపురం వైపు నిర్మితమయ్యే స్టేషన్ కూడా ప్రస్తుతం ఆధునీకరణ పనులు పూర్తి చేసుకున్న ప్రధాన స్టేషన్ మాదిరిగానే ఏర్పాటు కానున్నట్టు రైల్వే ఉన్నతాధికారులు చెబుతున్నారు. మోది విశాఖ పర్యటన నేపథ్యంలో రూ. 446 కోట్లతో ఆధునీకరణ పనులకు శంకుస్థాపన కోసం నేరుగా స్టేషన్‌కు వచ్చి శంకుస్థాపన చేపడతారా ... బహిరంగ సభ నుంచి బటన్ నొక్కి వీటిని ప్రారంభిస్తారా అనేది సందేహాత్మకంగా మారిందని రైల్వే ఆరోపిస్తోంది. ఇదిలా ఉండగా తూర్పు కోస్తా జోన్ ప్రకటన చేసిన నాటినుంచి నేటివరకు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చేయలేదు. రూ. 5 కోట్ల బడ్జెట్‌లో ఏర్పాటు చేయడం, దానితో జ్ఞానాపురం వైపు ఒఎస్‌డి కార్యాలయం ఏర్పాటుతో విశాఖ జోన్ నిలిచిపోయింది. ఇటీవల అనేక ఆరోపణలు వినిపించడం... జోన్ కథ ముగిసినట్టు రాజకీయ ప్రముఖులు చర్చించుకోవడం ... ప్రతిపక్షాలు పాలకపక్షంపై దుమ్మెత్తి పోయడం జరుగుతున్నాయి. దీంతో ఎలాగైనా విశాఖ కేంద్రంగా తూర్పు కోస్తా రైల్వే జోన్ వచ్చితీరుతుందని వైఎస్ఆర్‌సిపి ప్రకటించింది. ఈ ప్రకటన ఎలా ముందుకు సాగుతుందో అన్న మీమాంశలో ఉండగా తాజాగా ప్రధాని విశాఖ పర్యటన ఖరారైంది. తూర్పు కోస్తా ప్రధాన కార్యాలయం విశాఖలో ఏర్పాటు చేసేందుకు కేంద్రం ఏకంగా రూ. 120 కోట్లు మంజూరు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నిధులతో ఏర్పాటయ్యే రైల్వే ప్రధాన కార్యాలయానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నట్టు తెలుస్తుంది. వడ్లపూడిలో రూ. 320 కోట్లతో నిర్మించిన వ్యాగన్ వర్కుషాపును మోది జాతికి అంకితం చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ఎన్నో ఏళ్ళుగా నత్తనడకగా సాగింది. మోది ప్రభుత్వం వచ్చిన తర్వాత నిధులు సమకూర్చడంతో 2022 నాటికి పనులు పూర్తి చేసుకుని నెలకు సుమారు 200 వ్యాగన్‌ల ఓవర్ హ్యాలింగ్ జరిగేలా నిర్మించారు. హెచ్‌పిసిఎల్‌లో 26వేల కోట్లతో నిర్మించిన పనులకు ఆయన శంకుస్థాపన చేపట్టనున్నారు. గంబీరంలో రూ. 445 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఐఐఎం తొలివిడత క్యాంపస్‌ను ప్రారంభించనున్నారు. రూ. 30 కోట్లతో ఏర్పాటయ్యే ఈఎస్ఐ ఆసుపత్రికి శంకుస్థాపన పనులను శంకుస్థాపనలు చేయనున్నారు.

**మోది పర్యటన సాగేదిలా --**

ఈనెల 11వ తేదీ రాత్రి 7 గంటలకు మోది నేవీ ఐఎన్ఎస్ డేగాలో దిగనున్నారు. మోదికి ఏపి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్వాగతం పలుకనున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి ప్రధాని నేరుగా తూర్పు నౌకాదళం ప్రధాన కార్యాలయానికి చేరనున్నారు. అక్కడ నేవీ ఉన్నతాధికారులతో రక్షణకు చెందిన పలు కీలక అంశాలపై చర్చించనున్నట్టు తెలుస్తోంది. నవంబర్ 12వ తేదీన ఏయు మైదానంలో భారీ బహిరంగ సభలో మోది ప్రసంగించనున్నారు. ఇక్కడ నుంచి పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేపట్టనున్నారా ... నేరుగా ఆయా ప్రాంతాలకు వెళ్లి శంకుస్థాపన పనులు చేపడతారా అనే దానిపై స్పష్టత చేకూరలేదని తెలుస్తోంది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యలమంచిలి బ్రాంచ్ - 06501
మెయిన్ రోడ్డు, యలమంచిలి, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్-531055.
ఫోన్: 08931-231042. ఇ-మెయిల్ ఐడి: ubin0806501@unionbankofindia.bank
డిమాండ్ నోటీసు
To :

## పశువుల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీను



**ఆనందపురం నవంబర్ 5 ప్రభాతవార్త**

పాడి రైతులు పశువులకు సంక్రమించే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రౌతు శ్రీను పేర్కొన్నారు శనివారం పాలవలస గ్రామంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పలు కారణాలు వలన పశువుల్లో వ్యాధులు ప్రబలి అనారోగ్యానికి గురవుతున్నాయన్నారు. గత కొంత కాలంగా పశువులకి ముద్ద చర్మ వ్యాధి అధికంగా వస్తుందని ఈ వ్యాధి పశువులకు అనారోగ్యాలకు గురిచేస్తుందన్నారు. ముందుగానే మేల్కోకపోతే పాడి రైతులు నష్టపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున పాడి రైతులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ లీలారాణి పశువులకు ఎల్ఎస్‌డి టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏహెచ్‌ఏ రఘురాం రైతులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షనేత రక్షణలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం

### - టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త**

ప్రజలకు రక్షణగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వ రక్షణ వ్యవస్థ, భక్షక భటులుగా తయారయిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌పై కొంతమంది దుండగులు రాళ్లతో దాడి చేయడం రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న చేతకానితనానికి నిదర్శనమని అన్నారు. ప్రతిపక్ష నేతకు రక్షణ కల్పించడంలో రాష్ట్రంలో ఉండే పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమయిందని అన్నారు. 14 సం.లు ముఖ్యమంత్రిగా పనిచేసి ఈ రాష్ట్రానికి విశిష్టమైన సేవలందించారని, నేడు ప్రధాన ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్న నారా చంద్రబాబు నాయుడుకి దేశంలో ఉండే అత్యున్నత రక్షణ వ్యవస్థ బ్లాక్ కమాండోస్ (ఎన్‌ఎస్‌జి) వ్యవస్థ రక్షణగా ఉందని అన్నారు. అంతమంది ఎన్‌ఎస్‌జి రక్షణలో ఉండే చంద్రబాబు నాయుడుకే రాష్ట్ర పోలీసులు రక్షణ కల్పించలేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని గంటా నూకరాజు ప్రశ్నించారు. ప్రభుత్వ నిబద్ధత పూర్తిగా లోపించిందని అన్నారు. దీనికి డిజిపి పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితిలో ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు సేవలు చాలా అవసరమని, ఆయనకు రక్షణ విషయంపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టాలని గంటా నూకరాజు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రజల్లో వైకాపా ప్రభుత్వానికి నూకలు చెల్లాయని ఆ ఫ్రస్టేషన్ ఉండి ప్రతిపక్ష పార్టీల ముఖ్య నాయకులపైన దాడులు చేయడమే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై వైసీపీకి చెందిన కొంతమంది రౌడీ మూకలు దాడులు చేస్తే వారిపై ఇంతవరకు పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. అధికార పార్టీకి చెందిన వైసీపీ నాయకులు చేస్తున్న ఆగడాలు, భూ కబ్జాలు, రౌడీయిజాన్ని పోలీసులు ప్రేక్షకులుగా చూడటం తప్ప వారిపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. కేవలం ప్రతిపక్ష నాయకులపై దాడులు, అర్ధరాత్రి అరెస్టులు చేయడానికే పరిమితమయ్యారని అన్నారు. అధికారం శాశ్వతం కాదని ఈ విషయం అన్ని ప్రభుత్వ వ్యవస్థలు గమనించాలని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితిల్లో జగన్ రెడ్డి నుండి ఈ రాష్ట్రాన్ని కాపాడాలని, అందుకు ఒకే ప్రత్యామ్నాయం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం అని, ఇది యావత్ రాష్ట్రమంతా భావిస్తున్నారని గంటా నూకరాజు అన్నారు.

## బైరో భజన కార్యక్రమం

**భీమునిపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త**

కార్తీక మాసం సందర్భంగా బైరో భజన కార్యక్రమం జీవీఎంసీ-2వ వార్డు జీరుపేట గ్రామంలో శ్రీ రామాలయంలో బైరో భజన బృందాల గాయకులు కే.శ్రీ చిల్ల ఎర్రయ్యగారు శిష్యులు చిల్లపిల్లలు (ట్రూప్), చిల్ల గోవింద రెడ్డి, సి.హెచ్.ఎర్రయ్య రెడ్డి, కొల్లి ఎర్రయ్య రెడ్డి, బైర్రెడ్డి అప్పలరెడ్డి, కమిటీ పెద్దలు బోను రాంబాబు, దల్లి అప్పల రెడ్డి, ఏరుసు గోవిందం తదితర జీరుపేట భజన బృందాల కుర్రాళ్లు ఈ స్వామి వారి ఆలయంలో బైరో భజన కార్యక్రమాన్ని జయప్రదం చేసినందు దుకు అభినందనలు తెలియజేశారు.

## హిందీ పరీక్షలకు ఉచిత శిక్షణ

**భీమునిపట్నం, నవంబర్ 5, ప్రభాతవార్త**

దక్షిణ భారత హిందీ ప్రచార సభ, చెన్నై వారి హిందీ పరీక్షలైన హిందీ పరిచయ్ ప్రాథమిక, మధ్యమ, రాష్ట్ర భాష, ప్రవేశిక, రాష్ట్ర భాష విశారద పూర్వార్థ, రాష్ట్ర భాష విశారద ఉత్తరార్థ, రాష్ట్ర భాష ప్రవీణ పూర్వార్థ, రాష్ట్ర భాష ప్రవీణ ఉత్తరార్థ పరీక్షలకు వచ్చే సంవత్సరం, ఫిబ్రవరి-2023 రెండవ శనివారం, రెండవ ఆదివారం జరుగబోయే హిందీ పరీక్షలకు, ఆదర్శ హిందీ ప్రేమీ మండలి, భీమునిపట్టణం వారి ద్వారా ఉచిత శిక్షణా తరగతులు ఈ నెల 11వ తేదీ జాతీయ విద్యా దినము రోజున ప్రారంభించి, రెండవ శనివారం, ఆదివారం, ఇతర సెలవు దినాల్లో పరీక్షలు అయ్యేంత వరకు ఉచిత శిక్షణా తరగతులు, పండిట్ నెహ్రూ నగర పాలక ఉన్నత పాఠశాల, భీమునిపట్టణం నందు, తగినంతమంది అనగా కనీసం 30-40 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నచో చిట్టివలసలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవీఎంసి ఉన్నత పాఠశాల నందు కూడా సెలవు దినాల్లోనే ఉచిత శిక్షణా తరగతులు వేరు వేరు సమయాలలో తగిన తర్ఫీదు ఇచ్చి పరీక్షలకు కూర్చుండ బెట్టబడునని హిందీ భాష నేర్చుకొనుట ద్వారా జాతీయ సమైక్యత, జాతీయ సమగ్రతలకు తోడ్పడవలసిందిగా కాళ్ల సూర్య రామకృష్ణరావు కోరారు.

## ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ

**పద్మనాభం, నవంబర్ 5 ప్రభాతవార్త**

పద్మనాభం నవంబర్ ఐదు పద్మనాభ మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అత్యంత వేగంగా గ్రామాల్లో ఉన్న తెలుగుదేశం కార్యకర్తలు ప్రతి పట్టభద్రుని కలుసుకొని ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయుటలో ముందంజలో ఉండి తద్వారా తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ గాడు చిన్న కుమారి లక్ష్మిని గెలిపించుటకు తెలుగుదేశం మండల పార్టీ సిద్ధంగా ఉందని పద్మనాభం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ తెలిపారు. డిసెంబర్ 9 లోపు మిగిలిన పట్టభద్రులు ఎవరైనా ఓటరుగా నమోదు చేసుకొని ప్రతి పట్టభద్రుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**పియంపాలెం నవంబర్ 05 ప్రభాతవార్త**

శిల్పారామం విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నేడు (ఆదివారం) సాయంత్రం 6 గం.లకు బ్రహ్మకుమారిస్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తిక దీపోత్సవంలో భాగంగా ప్రత్యేక శాస్త్రీయ, జానపద నృత్యములు ప్రదర్శింపడబునని శిల్పారామం పపిపాలనాదికారి తెలిపారు.

## పెదలబుడు సర్పంచ్ కుటుంబానికి
## మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెట్టి వికాస్ పరామర్శ

**అరకులోయ, నవంబర్ 5, ప్రభాతవార్త**



అరకులోయ మండలం పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు పినతండ్రి పెట్టేలి బుద్దు (మల్లి-70) వృద్ధాప్య వయోభారంతో శనివారం వారి స్వగృహం నందు పరమప దించారు. ఈ మేరకు విషయాన్ని తెలుసుకున్న మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెట్టి వికాస్, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాలు మేరకు పెదలబుడు గ్రామానికి చేరుకొని, ముందుగా బుద్దు పార్థివ దేహానికి వస్త్రాన్ని కప్పి నివాళులర్పించారు. కన్నీటి పర్యంతం అవుతున్న వారి కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆయన వారికి మనోధైర్యాన్ని అందించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెట్టి వికాస్, సర్పంచ్ పెట్టేలి దాసు బాబు, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సివేరి దొన్నుదొర, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబలం పూజ

**మాడుగుల నవంబర్ 5 ప్రభాతవార్త**



అయ్యప్ప దీక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి మాడు గుల గవర వీధిలో జరిగిన అయ్యప్ప అంబలం పూజ ఘనంగా జరిగింది. గవర వీధి అయ్యప్ప భక్తుల ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాడుగులలో గల వివిధ పీఠాలకు చెందిన అయ్యప్పలతో పాటు వివిధ గ్రామాల చెందిన అనేక మంది అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. రాత్రి సుమారు 12 గం.ల వరకు ప్రత్యేక పూజలు, స్వామివారి పాటలతో పూజ ఆకట్టుకుంది. అనేకమంది స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇప్పటికే మాడుగులతో పాటు మండలంలో పలుచోట్ల అమ్మడం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. రానున్న రోజుల్లో మరికొన్ని చోట్ల నిర్వహించే అవకాశం ఉంది.

## అంగన్ వాడీ కేంద్రంలో పాలు నిల్వలుంటే ఉపేక్షించను : కలెక్టర్

**పాడేరు నవంబరు 5 ప్రభాతవార్త**



లబ్ధిదారులకు పాలు పంపిణీ చేయకుండా అంగన్వాడీ కేంద్రాలలో పాల నిల్వలుంటే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. ప్రతీ నెలా బాలింతలకు, గర్భవతులకు, చిన్నారులకు బలవర్ధకమైన పోషకాహారాలను సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఎనిమియా నివారణకు పటిష్టమై చర్యలు తీసుకోవాలని సూచించారు. పాడేరు డివిజన్ పరిధిలోని 11 మండలాల సిడిపిఓలు, సూపర్ వైజర్లతో శనివారం కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పోషకాహారం పంపిణీపై సమావేశం నిర్వహించారు. అక్టోబరు నెలకు సంబంధించిన పాలు, గుడ్లు, సంపూర్ణ పోషణ పూర్తి స్థాయిలో లబ్ధిదారులకు పంపిణీ చేశామని ధృవీకరణ పత్రం సమర్పించాలని సిడిపిఓలను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న సరకులు ఎక్కడా నిల్వ ఉండటానికి వీలు లేదని స్పష్టం చేశారు. చిన్న పిల్లలకు పాల సరఫరాలో జాప్యం చేయకూడదని అన్నారు. లబ్ధిదారులు అంగన్వాడీలకు ఏకారణం చేతనైనా రాకపోతే ఇళ్లకు సరుకులు పంపించాలని ఆదేశించారు. డీలర్లు సక్రమంగా ఆయిల్ సరఫరా చేయడం లేదన్నారు. డీలర్లకు ఆయిల్ సరఫరా చేస్తున్నారని అంగన్వాడీ కేంద్రాలకు డీలర్లు సకాలంలో పంపిణీ చేయడంలేదని సిడిపిఓలు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. నిత్యావసర సరకులు పంపిణీకి ముందుగానే థంబ్ అథెంటికేషన్ వేయించి తరువాత సరకులు పంపిణీ చేయడంలేదని సిడిపిఓ వివరించారు. బియ్యం, ఆయిల్ పంపిణీలో సమస్యలుంటే తహశీల్దార్లకు, సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని సిడిపిఓలకు సూచించారు. పాలు పంపిణీ చేయడానికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సెకండరీ ట్రాన్స్‌పోర్టేషన్‌కు ఎన్ని వాహనాలు ఉన్నాయి? నెలకు ఎన్ని వాహనాలు పెట్టాలి, ఎన్ని పెడుతున్నారని ప్రశ్నించారు. పూర్తి స్థాయిలో వాహనాలను ఏర్పాటు చేయవలసిన బాధ్యత కాంట్రాక్టరు పైనే ఉందన్నారు. సిడిపిఓలు క్లస్టర్ల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సూపర్‌వైజర్లు నెలకు 20 అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని చెప్పారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ సక్రమంగా పంపిణీ చేసి రక్తహీనత లోపాలను నివారించాలన్నారు. అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు పనిచేయకుండా బినామీలతో పనిచేయడానికి వీలు లేదన్నారు. అటువంటి ఉంటే సిడిపిఓలు పిడి దృష్టికి తెచ్చి పరిష్కరించాలన్నారు. గర్భవతుల ప్రసవ సమయాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అంగన్వాడి సేవల్లో మహిళా పోలీసుల సేవలను వినియోగించాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో నాడు నేడు పనులకు ప్రభుత్వం రూ.3కోట్లు విడుదల చేసిందన్నారు. నిర్మాణ సామగ్రి కొనుగోలు చేస్తున్నారని తగిన లేబర్‌ను పెట్టి పనులు పూర్తి చేయాలన్నారు. సూపర్ వైజర్లు, సిడిపిఓలు, అంగన్వాడి భవన నిర్మాణాలను పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం గర్భవతులకు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్‌ను పంపిణీ చేశారు. ఐసిడిఎస్ పిడి సూర్యలక్ష్మి, 11 మండలాల సిడిపిఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణం





**నక్కపల్లి, నవంబర్5, ప్రభాతవార్త:**

మండలంలోని కాగిత గ్రామంలో సర్పంచ్ పోతంశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో సిసిరోడ్లను నిర్మిస్తున్నారు. గ్రామంలో ప్రతీ వీధికి సిసి రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా 14, 15ఆర్థిక సంఘం నిధుల ద్వారా ఈ రహదారి నిర్మాణం చేపడుతున్నామని రాజేష్ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సిసి రోడ్లకోసం ఎదురుచూస్తున్న గ్రామస్థులు రాజేష్‌ను అభినందిస్తున్నారు.

## సమస్యలు చెప్పండి.. పరిష్కారం నా పని

### - గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబూరావు

**నక్కపల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త:**



సమస్యలుంటే చెప్పండి ఆ సమస్యలను పరిష్కరించే విషయంలో ఎంతమేరకైనా కష్టపడతానని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు గ్రామస్థులకు హామీ ఇచ్చారు. గడప గడపకు కార్యక్రమంలో భాగంగా శాసన సభ్యులు గొల్లబాబూరావు రాజయ్యపేట గ్రామానికి శనివారం వాచ్చరు. జెడ్పిటిసి గోసల కాసులమ్మ, వైకాపా నాయకులు ఎరిపల్లి నగేష్‌లతో పాటు పలువురు వైకాపా నాయకులు స్వాగతం పలికారు. అనంతరం



గ్రామంలో మహిళలు ఎమ్మెల్యేను కలసి అర్హతలున్నాయి, ఇళ్ల మంజూరు చేయలేదని, రహదారులు లేవని మొరపెట్టుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే ఎవరికైతే అర్హత ఉండి పథకాలు రాలేదో అటువంటి వారి సమస్యలు తెలుసుకొని పరిష్క రించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మీ వద్దకుపంపించారని ఎమ్మెల్యే తెలిపారు. సమస్యలు ఉండకుండా చూడటమే నా బాధ్యత అని తెలిపారు. వీధి మధ్యలో విద్యుత్ స్తంభం ఉండటంవల్ల ప్రమాదాలకు గురవుతున్నామని, తక్షణమే స్తంభం తొలగించాలని మహిళలు మొరపెట్టు కున్నారు. ఏ.ఈ కృష్ణ స్తంభం తీసి వేరొక చోట వేస్తామని చెప్పారు. గ్రామంలో యువకులు రహదారులు లేవని, ప్రతీ వీధి వర్షం వస్తే ఇబ్బందిపడుతున్నామని చెప్పగా, పరిష్కరిస్తానని, అదనంగా నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఒకానొక సమయంలో వైకాపా యువకుడు గ్రామంలో విచ్చలవిగా ఉందని, తక్షణమే అరికట్టాలని ఎమ్మెల్యేను కోరారు. గ్రామంలో వైన్ షాపు ఏర్పాటు చేయాలని , మద్యం సేవించే వాళ్లు జాతీయ రహదారికి వెళ్లడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, దానినిదృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయాలని కోరారు. గడప గడపకు కార్యక్రమంలో వైకాపా లొడగల చంద్రరావు, శీరం నర్సింహ గొర్ల బాబూరావు, సూరకాసుల గోడిందు, నల్లల రామకృష్ణ, చాప్కా శ్రీను, పల్లా చినబ్బాయి, నర్సింగరావులతో పాటు పలువురు నాయకులు, సర్పంచ్‌కుమారుడు పిక్కి కామేశ్వరావు, పిక్కిపైడితల్లి, బొందు నూకరాజులు ఉన్నారు.

## అట్టహాసంగా పోటీలు ప్రారంభం

**నక్కపల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త:**



స్కూల్ గేమ్స్ ఫెడేరషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల ఎంపిక శనివారం ఎస్.రాయవరం మండలం దార్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈపోటీలను శాసన సభ్యులు గొల్లబాబూరావు ప్రారంభించారు. పిల్లలతో చిడతలు పట్టుకొని నృత్యం చేశారు.



అనంతరం పోటీలను ఆయన ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్థానిక నాయకులు, వ్యాయామ ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. పలువురు నాయకులు కార్యక్రమంలో ఉన్నారు. ఇదిలా ఉండగా, ఎస్.రాయవరం మండలం పెద ఉప్పలం, తిమ్మాపురం పంచాయితీల పరిధిల్లో నాడు నేడు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

## విశాఖలో మరో రౌడీ షీటర్‌పై నగర బహిష్కరణ

### - నేరస్థులపై ఉక్కుపాదం మోపుతున్న సీపీ సిహెచ్.శ్రీకాంత్

**(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)**



విశాఖ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా సిటీ పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ దూకుడు ప్రదర్శిస్తున్నారు. నగరంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈనెల 2వ తేదీన పిఎంపాలెం పిఎస్ లిమిట్స్‌కు చెందిన రౌడీషీటర్ పెంటకోట కిరణ్‌పై ఆరు నెలల పాటు నగర బహిష్కరణ విధించిన సంగతి తెలిసిందే. తాజాగా శనివారం నగరంలోని మరో రౌడీషీటర్ పెంటకోట కిరణ్‌పై ఆరు నెలల పాటు నగర బహిష్కరణ విధించిన సంగతి తెలిసిందే. తాజాగా శనివారం నగరంలోని మరో రౌడీషీటర్‌ను కూడా నగరం నుంచి బహిష్కరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గోపాలపట్నం ఇన్స్పెక్టర్ దాఖలు చేసిన సమాచారంపై రౌడీషీటర్ నాగం శ్రీను



(33)కు ఇప్పటికే నోటీసులు అందజేశారు. నాగం శ్రీనుపై నగర కమిషనరేట్‌లోని పశ్చిమ సబ్‌డివిజన్ పరిధిలో గోపాలపట్నం పోలీస్‌స్టేషన్‌లో పది కేసులతో పాటుగా రౌడీషీట్, హిస్టరీ షీట్‌లు నమోదయ్యాయి. దీంతో నాగం శ్రీను అలవాటుగా నేరాలకు పాల్పడుతూ గుండాగా ప్రవర్తిస్తున్నట్టు గుర్తించారు. 6 నెలల్లో అతని కదలికలు, కార్యకలాపాల ద్వారా నగరంలోని వ్యక్తులకు, ఆస్తులకు ప్రమాదముందని గుర్తించారు. అలాగే సాక్షులు కూడా భయం కారణంగా ఇతనికి వ్యతిరేకంగా సాక్ష్యం ఇవ్వడానికి ముందుకు రావడానికి ఇష్టపడకపోవడం తదితర కారణాలు చేత రౌడీషీటర్ నాగం శ్రీనుపై బహిష్కరణాస్త్రం ప్రయోగించారు. షరతులతో ఆరు నెలల పాటు నగరం నుంచి బహిష్కరించారు.

**నగర ప్రశాంతతకు, భద్రతకు భంగం కలిగేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదు. : సీపీ శ్రీకాంత్**

విశాఖనగరంలోని కొన్ని రోజుల క్రితం పెంటకోట కిరణ్ అనే రౌడీ షీటర్‌ను మొట్టమొదటిసారిగా నగర బహిష్కరణ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా రెండో రౌడీషీటర్ నాగం శ్రీనును నగర బహిష్కరణ విధించారు. సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రౌడీయిజం, గూండాయిజం, ఇతర నేరాలకు ఎవరూ పాల్పడరాదని, నగర ప్రశాంతతకు, భద్రతకు భంగం కలిగేలా ఎవరైనా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ హెచ్చరించారు. నగర శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సీపీ శ్రీకాంత్ స్పష్టం చేశారు.

## ఊహించని ప్రమాదం.. దివ్యాంగురాలు మృతి

### - విషాదంలో కుటుంబం



**నక్కపల్లి, నవంబర్5, ప్రభాతవార్త**

కొద్ది క్షణాల్లో తన స్వగ్రామానికి చేరుకుంటామనే సమయానికి రోడ్డు ప్రమాదం ఆమెను చుట్టి ఊహించని సంఘటన చోటుచేసుకుంది. ఎస్.రాయవరం మండలం కోరుపోలుకు చెందిన పొంగర రాజ్యలక్ష్మి (35) తన అక్క కుమార్తె శరణ్యతో కాకినాడ జిల్లా తుని వెళ్లింది. తిరుగుప్రయాణంలో గ్రామమైన



కొరుప్రోలు వస్తుండగా, నక్కపల్లి జంక్షన్ వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. ఒక్కసారిగా క్రిందిపడిపోవడంతో లారీ చక్రాల ఆమెపై నుంచి దూసుకపోవడంతో అక్కడికక్కడే మృతిచెందింది. శరణ్యకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. కళ్లముందే పిన్నిరాజ్యలక్ష్మి చనిపోవడంతో బోరున విలపించింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు విషాదంలో మునిగారు. రాజ్యలక్ష్మికి 9 సంవత్సరాల పాప ఉంది. రెండు సంవత్సరాల క్రితమే భర్త సూర్యచంద్ర మృతిచెందాడు. ఒక్కసారిగా ఈ ప్రమాదం చూసిన ప్రతీ ఒక్కరూ కన్నీరుమున్నీరుగా విలపించారు. సంఘటన విషయం తెలుసుకున్న ఎస్.ఐ శిరీషా చేరుకొని ప్రమాద పరిస్థితులను అడిగి తెలుసుకొని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భూములును కాపాడండి - టీడీపీ వినతి



**ఎస్.రాయవరం, నవంబర్ 5, ప్రభాతవార్త:**

మండలంలోని రేవుపోలవరం పంచాయితీ చివరిలో ఉన్న సర్వేనెంబర్ 428లో ఉన్న 112.84 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తుల చేతులలో నుంచి రక్షించాలని టీడీపీ నాయకులు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కొత్తరేవుపోలవరం, రేవుపోలవరం మధ్య ప్రజలను మభ్యపెట్టి వైసీపీ నాయకులు మోసపూరితమైన రాజకీయాలుచేస్తున్నారని, భూములు పంచుతామని మోసం చేస్తూ వస్తున్నారని తహశీల్దార్ ఎదుట ఆరోపించారు. ఒక వేళ ఈ భూమినే పంచితే అర్హత కలిగిన రేషన్ దారులందరికి పంచాలని డిమాండ్ చేశారు. తహశీల్దార్‌ను కలసిన వారిలో టీడీపీ నాయకులు గుర్రం రామకృష్ణ , బంగారి తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

**నక్కపల్లి, నవంబర్5, ప్రభాతవార్త:**



మండలంలోని రాజయ్యపేటలో గొడిచర్ల పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపుకు స్పందన లభించింది. సర్పంచ్ పక్కి అప్పలనర్స ఆధ్వర్యంలో డాక్టర్ కిషోర్, డాక్టర్ కీర్తిలు ఈ కార్యక్రమంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు అందజేశారు. ప్రతీనెలా మొదటి శనివారం ఈ మెడికల్ క్యాంపు ఉంటుందని తెలిపారు. పిక్కి కామేశ్వరావు, ఏ.ఎన్.ఎం వెంకటలక్ష్మి, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## సచివాలయ రిజిస్ట్రేషన్ సేవలపై అవగాహన

**నక్కపల్లి, నవంబర్5 ,ప్రభాతవార్త:**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సచివాలయ భూముల రిజిస్ట్రేషన్ సేవలపై సచివాలయ సిబ్బందికి అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. నక్కపల్లి సబ్‌రిజిస్ట్రర్ బేగం ఆధ్వర్యంలో మండలంలోని కాగిత, నక్కపల్లి, సచివాలయాల్లో సర్పంచ్‌లు పి. రాజేష్, వెదుర్ల వరలక్ష్మి, రెడ్డి వరహాలు, ఉపసర్పంచ్ వీసం రాజు తదితరుల సమక్షంలో రిజిస్ట్రేషన్ సేవలపై సచివాలయంలో సిబ్బంది ఏవిధంగా వ్యవహరించాలి అనేది, ఆన్‌లైన్‌లో ఉన్న మెళకువులు బేగం వివరించారు. కార్యదర్శులు పి.వి.పి.రాజశేఖర్, నర్సింగరావు తదితరులు ఉన్నారు.



గడప గడపకు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు చేతులమీదుగా జెడ్పి నిధుల ద్వారా నిర్మించే పిక్కి పైడితల్లి ఇంటి వరకు రహదారి నిర్మాణానికి సంబంధించిన పనులకు శంకుస్థాపన చేశారు. జెడ్పిటిసి గోసల కాసులమ్మ, ఎరిపల్లినగేష్, పిక్క పైడితల్లి ఉన్నారు.
( నక్కపల్లి - ప్రభాతవార్త )

### విద్యావనరుల కేంద్రాలుగా
## ప్రభుత్వ విద్యాసంస్థలను మలచడమే సీఎం సంకల్పం

**–నాడునేడు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో శాసనసభాపతి తమ్మినేని సీతారాం**



**ఆమదాలవలస, నవంబర్ 5 ప్రభాతవార్త :** రాష్ట్రంలో విద్యారంగం ప్రగతిమార్గంలో పయనిస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ప్రజల కనీస అవసరాలు అయిన విద్య, వైద్యం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన నాడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇదే విషయాన్ని గుర్తురెగి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రెండురంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ముఖ్యంగా విద్యారంగం ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పూర్తిస్థాయిలో ప్రక్షాళనకు నడుం బిగించారన్నారు. శనివారం మండలం వంజంగి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో రూ.1.25 కోట్ల అంచనాలుతో చేపట్టిన నాడు నేడు పనులు ప్రారంభోత్సవానికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంలో స్పీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడునేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు ఆధునీకరణ, సుందరీకరణ ద్వారా పూర్తిస్థాయి మౌళిక వసతలు సమకూర్చుకుంటూ ఆహ్లాదకర వాతావరణాన్ని తలపిస్తున్నాయన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలనువిద్యా వనరుల కేంద్రాలుగా తీర్చిదిద్దడమే సిఎం అభిమతమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, ఎంపిపి తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటిసి బెండి గోవిందరావు, వైస్ ఎంపిపి మానుకొండ వెంకటరమణ, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డిసిఎంఎస్ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, స్థానిక సర్పంచ్ బెండి సత్యవతి, స్థానిక ఎంపిటిసి టి.లక్ష్మి, మాజీ ఎంపిటిసి పూజారి మన్మధరావు, నాయకులు గురుగుబెల్లి ప్రభాకరరావు, గురుగుబెల్లి నీలారావు, పొన్నాడ రాము, మొదలవలస జానకిరామ్, చల్లా సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్‌కి జెడ్ కేటగిరి భద్రత కల్పించాలి



**సోంపేట, నవంబర్ 5 ప్రభాతవార్త :** కొన్ని రోజులుగా జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్‌పై హత్యయత్నానికి కుట్ర జరుగుతున్నట్లు వస్తున్న వార్తలపై వెంటనే పూర్తిగా దర్యాప్తుచేసి జెడ్ కేటగిరి భద్రత సిబ్బందిని పవన్‌కళ్యాణ్‌కు కేంద్ర ప్రభుత్వం కేటాయించాలని సోంపేట పట్టణంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ దాసరి రాజు, జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బి.ఈశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోంపేటలో ర్యాలీ నిర్వహించారు. ఏదైతే 250 కోట్లతో సుఫారి వస్తున్న కథనాలపై ఎక్కడ ఎవరు చేతులు మారాయో అని పూర్తిగా దర్యాప్తు చేసి వెంటనే వాళ్లని శిక్షించాల్సిందిగా జనసేపార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహం ముందు నినాదాలు చేస్తూ వినతిపత్రం ఇచ్చారు. అలాగేసోంపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ సెక్రటరీ నాగుల హరిబెహరా, కంచిలి జెడ్పీటిసి అభ్యర్ధి ఈశ్వరరావు, సంతోష్, మణికంఠ, రవకుమార్, ఉమాపతి, ప్రదీప్, ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పంట రుణాలు రెన్యువల్‌పై అవగాహన కార్యక్రమం



**సంతకవిటి, నవంబర్ 5 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సంతకవిటి ఆధ్వర్యంలో కొండగూడెం గ్రామంలో బ్యాంకు అధికారులు మొండి బకాయిదారులు మరియు పంట రుణాలు రెన్యువల్ చేయని రైతులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం రీజనల్ మేనేజర్ రాఘవేంద్ర మాట్లాడుతూ సకాలంలో రుణాలు రెన్యువల్ చేస్తే వచ్చే లాభాలను తెలిపారు. అదే విధంగా మొండి బకాయిదారులకు రుణ సమాధాన్ అనే సెటిల్‌మెంట్ పథకం కింద వారి రుణాలను కొంత రాయితీతో చెల్లించి రుణ విముక్తి పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ రీజనల్ మేనేజర్ బి.రాఘవేంద్రరావు, మాజీ డిసిసిబి చైర్మన్ సిరిపురపు వెంకటరమణారావు, సర్పంచ్ వెంకట అప్పలనాయుడు, బ్యాంక్ మేనేజర్ బంగార్రాజు,ఫీల్డ్ ఆఫీసర్ కె.సుధాకరరావు, బిజినెస్ మేనేజర్ సోమేశ్వరరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఐతమ్‌లో మెగా రక్తదాన శిబిరం



**టెక్కలి, నవంబర్ 5 ప్రభాతవార్త :** టెక్కలి ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మెగా రక్తదాన శిబిరాన్ని ఐతమ్ చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు ప్రారంభించారు. ఇటీవల మృతి చెందిన తన వియ్యంకుడు, ఐతమ్ డైరెక్టర్ తండ్రి స్వర్గీయ ఎస్.రామారావు ఆత్మకు శాంతి చేకూరాలని ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడిన డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు సృష్టిలో మనిషి నుంచి మాత్రమే లభ్యమయ్యే రక్తాన్ని దానం చేసి ప్రమాదంలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడం ఎంతో ఔదార్యమైన సేవా కార్యక్రమమని ప్రశంసించారు. మెగా రక్తదాన శిబిరంలో 204 యూనిట్లు రక్తాన్ని దాతల నుంచి సేకరించినట్లు జెమ్స్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ మహేష్‌కుమార్ తెలిపారు.

## పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోండి



**ఇచ్ఛాపురం, నవంబర్ 5 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలోని పట్టభద్రులందరూ ఓటుహక్కు నమోదు చేసుకోవాలని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య చెప్పారు. సార్వత్రిక ఓటు హక్కు విధిలాగే పట్టభద్రుల ఓటుహక్కు కూడా విధిగా నమోదు చేసుకోవాలని ఈ నెల 8వరకు గడువు ఉండడంతో ప్రతి ఒక్కరు ఆన్‌లైన్ ద్వారా ఓటుహక్కు నమోదుచేసుకుని తహాశీల్దార్ కార్యాలయంలో ధరఖాస్తులను అందజేయాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు రానున్న ఉత్తరాంధ్ర శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల కోసం సమాయత్తం అవుతున్నట్లు చెప్పారు.

## డివిజన్‌స్థాయి స్పందనను ప్రతి ఒక్కరు వినియోగించుకోండి



**కొత్తూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త :** కొత్తూరు మండలంలోని ఓంద్రుజోల గ్రామసచివాలయ పరిధిలో ఈ నెల 7 సోమవారం టెక్కలి సబ్‌కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగు డివిజన్‌స్థాయి స్పందన కార్యక్రమాన్ని డివిజన్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరూ తప్పక సద్వినియోగపర్చు కోవాలని కొత్తూరు డెప్యూటీ తహశీల్దార్ కొప్పల బాలకృష్ణ స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ఈ మేరకు ఓంద్రుజోల గ్రీవెన్స్‌కు టెక్కలి సబ్‌కలెక్టర్‌తో పాటు డిడిజన్ పరిధిలో ఉన్న అన్ని శాఖల అధికారులు, అలాగే స్థానిక మండల స్థాయి అధికారులంతా హాజరు కానున్నట్లు కొత్తూరు డిటి బాలకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. టెక్కలి డివిజన్ పరిధిలో ఉన్న 8 మండలాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారులకు విన్నవించుకొనుటకు అవసరమైన వేదికను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కావున డివిజన్ పరిధిలో ఉన్న ప్రజలంతా హాజరై ఈ డివిజన్‌స్థాయి స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకుంటూ వారి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని డెప్యూటీ తహశీల్దార్ కె.బాలకృష్ణ కోరారు.

## ఘనంగా కార్తీక వనభోజనాలు



**సంతబొమ్మాళి, నవంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలో పలు చోట్ల దేవాలయా ల్లో భక్తులు ద్వాదశిపూజలు నిర్వహిం చారు. శనివారం మండలంలో నౌపడ, మర్రిపాడు, భావనపాడు, శెలగపేట, సీతానగరం, బోరుభద్ర, సంతబొమ్మాళి, దండుగోపాలపురం, మూల పేట, ఆకాశ లక్కవరం తదితర గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో భక్తులు వేకువజాము నుండే పూజలు నిర్వహించారు. అలాగేవృక్షాల వద్ద సామూహిక పూజలు చేశారు. మండలంలో చాలా చోట్ల కార్తీక ద్వాదశి సందర్భంగా ఆలయాల వద్ద భక్తులు వనభోజనాలు నిర్వహించారు. నౌపడ సాల్ట్ కాలనీ నివాసులు భక్తిశ్రద్ధలతో కాలనీ వెనుక వాడరేవు నాగేశ్వరరావు కొబ్బరి తోటలో ఉన్న ఉసిరి చెట్టు, రావిచెట్టు, మర్రిచెట్టు, వేపచెట్టులకు బాబ్జి పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి అక్కడే వంటావార్పు చేసుకుని కుటుంబ సభ్యులు, స్నేహితులు, సన్నిహితులతో వనభోజనాలు చేసి ఉపవాసాలు పూర్తి చేశారు.

## ఉచిత న్యాయ సహాయంపై అవగాహన



**కోటబొమ్మాళి, నవంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలోని తులసిపేట, నిమ్మాడ గ్రామాల్లోని ప్రజలకు ఉచిత న్యాయ సహాయం గూర్చి ఎఎస్సై నాగభూషణం అవగాహన కల్పించారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా పాన్ ఇండియా 2వ విడత కార్యక్రమం నిర్వహించమని జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థల ఆదేశాల మేరకు ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి మరియు అధ్యక్షులు మండల న్యాయసేవా సంఘం సి.హరిప్రియా కోటబొమ్మాళి వారి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటబొమ్మాళి కోర్టు నందు ఫ్రంట్ ఆఫీసు, లోక్‌అదాలత్‌ల ద్వారా కేసుల పరిష్కారం యొక్క ప్రాధాన్యం వివరించారు. ఉచిత న్యాయ సహాయం తదితర అంశాలపై కరపత్రాలు పంచి అవగాహన కల్పించారు.

## సమాజంలో మార్పు అవసరం : జిల్లా జెడ్జి గోపి



**సీతంపేట,నవంబర్ 5 ప్రభాతవార్త :** నేటి సమాజంలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా న్యాయ మూర్తి గుత్తాల గోపి అన్నారు.శనివారం ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు జిల్లా న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతీ వ్యక్తికి సమాజం పట్ల సామాజిక స్పృహ,సామాజిక బాధ్యత ఉండాలన్నారు. ప్రతీ పౌరుడు నాణ్యమైన జీవితం పొందగలమని అన్నారు.స్వయం ప్రకటిత క్రమశిక్షణ కలిగి ఉండాలని అన్నారు.జీవితంలో గమ్యాన్ని చేరుటకు నిబద్ధత,అంకితభావంతో ముందుకు సాగాలన్నారు.ప్రతీ వ్యక్తి చట్టానికి లోబడి ఉండాలని,సమాజాన్ని గాడిలో పెట్టడానికి చట్టాలు ఉపయోగపడతాయన్నారు. ఈ మధ్య కాలంలో సైబర్ క్రైమ్స్ ఎక్కువగా జరుగుతున్నాయని, టెక్నాలజీ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. టెక్నాలజీని అవసరం మేరకు మాత్రమే ఉపయోగించాలని అన్నారు. విద్యార్థులంతా మొబైల్ వినియోగానికి వీలైనంత దూరంగా ఉండాలన్నారు. ఐటిడిఎ పీవో బి.నవ్య మాట్లాడుతు ప్రతీ వ్యక్తికి న్యాయ స్పృహ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్‌జడ్జ్ సన్యాసినాయుడు,జూనియర్ సివిల్ జడ్జ్ విజయ్‌రాజ్ కుమార్,పాలకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ,ఏపీవో రోస్‌రెడ్డి,ఏవో విజయరాణి,ఓఎస్‌డి యుగంధర్,ఎంపిడివో గీతాంజలి,తహశీల్దార్ నర్శింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక పూజల్లో పాల్గొన్న మాజీ కేంద్ర మంత్రి దంపతులు



**టెక్కలి, నవంబర్ 5 ప్రభాతవార్త :** నందిగాం మండలం నౌగాం గ్రామంలో జరిగిన ఆధ్యాత్మిక పూజా కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి దంపతులు పాల్గొని తదుపరి జడ్యాడ గ్రామంలో జరిగిన అయ్యప్ప స్వాముల పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈమెతో పాటు వైస్ ఎంపిపి వసంత్, మాజీ జెడ్పీటిసి ధర్మారావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు బలరాం, సర్పంచ్ సత్యం, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

### మెళియాపుట్టిలో ఐటిడిఎ నిర్మించుటకు
## టిఎసి తీర్మానం మంచిదేకానీ....



**మెళియాపుట్టి, నవంబర్ 5 ప్రభాతవార్త :** పరశరాంపురం పంచాయతీ నందవ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ జిల్లా విభజన వల్ల సీతంపేట ఐటిడిఎ మన్యం జిల్లాలో ఉండడం వల్ల శ్రీకాకుళం జిల్లాకు ఐటిడిఎ ఏర్పాటు చేయాలని ధర్నాలు, ర్యాలీలు చేయడం జరిగింది. కాని రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెంబర్ 52 శ్యామూల్ ఆనంద్ ఏకసభ్య కమిషన్ వేసి బోయ, వాల్మీకి, నకిలీ బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలోచేర్చాలన్న ప్రయత్నాన్ని రాష్ట్ర ఆదివాసీ సంఘాలు ఉద్యమాలు చేస్తున్న తరుణంలో శ్రీకాకుళంలో ఐటిడిఎ ఏర్పాటు చేస్తున్నామని విజయవాడలో గిరిజన ఎమ్మెల్యేల టిఎసి తీర్మానం చేశారు. ఆదివాసి గిరిజన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు సవర చౌక్కారావు ఉద్యమాన్ని పక్కదోవ పట్టించడానికి ప్రభుత్వం గిరిజన ఎమ్మెల్యేలు చూస్తున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో మండల కార్యదర్శి లక్ష్మిపురం కిరణ్, సవర రమణమూర్తి, ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది

**వీరఘట్టం, నవంబర్ 5 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఇన్ని ప్రభుత్వాలు మారాయి గాని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ప్రజలకు మన శ్శాంతి లేకుండా పోతుందని, రాష్ట్రంలో మూడేళ్ల కాలంలో రాక్షస పాలన కొనసాగు తుందని స్థానిక జనసేన పార్టీ నాయకులు వజ్రగడ రవికుమార్, ఎం.పుండరీకములు ఆరోపించారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో మాట్లాడారు. పార్టీ అధినేత కొణిదల పవన్‌కళ్యాణ్ గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఇప్పటం గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు వెళ్లిన జనసేన అధినేతకు పోలీసులు అడ్డగించడం సబవు కాదని విమర్శించారు.ప్రజలకు రక్షక భటులుగా పని చేయవల్సిన పోలీసులు ప్రజల సమస్యల కోసం పోరాడిన ప్రజలపై కేసులు నమోదు చేయడం వంటివి మానుకోవాలని అన్నారు. భారతదేశంలో రాజ్యాంగం హక్కు ప్రతి పౌరుడు తమ స్వేచ్ఛ కోసం పోరాడే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని గుర్తు చేశారు. జగన్మో హన్‌రెడ్డికి నైతిక బాధ్యత వహించవల్సిన అవసరం ఉందన్నారు.



## చురుగ్గా రోడ్డు పనులు

**గార, నవంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలోని సిఎస్‌పి రోడ్డుకు 4.5 కోట్ల రూపాయలతో బిటిరోడ్డు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. గార ఆర్‌బి ఎఇ హరనాథ్ శనివారం ఆ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు పనులకు నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. పని విషయంలో ఎటువంటి రాజీ పడే ప్రసక్తి లేదని, నాణ్యత లోపిస్తే బిల్లులు నిలుపుదల చేస్తామని ఆయన తెలిపారు. అందువలన నాణ్యతగా చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

శ్రీకాకుళం విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
ఆదివారం, 06 నవంబర్ 2022

## భావనపాడులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**సంతబొమ్మాళి, నవంబర్ 5 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి మండలం భానవపాడు గ్రామ సచివాలయానికి ఇటీవల మంజూరైన 20లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచ్ బుడ్డా మోహన్‌రెడ్డి శనివారం శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీలోని మద్యపేట, వాడపేట, కొత్తపేట గ్రామాల్లో 5 ముఖ్యమైన రోడ్లు, డ్రైన్లు నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈకార్యక్రమంలో సంతబొమ్మాళి జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపిపి మేరుగు రాజేశ్వరి అప్పారావు, వైస్ ఎంపిపి భీమారావు, కిల్లి జగన్నాయకులు, ఎంపిటిసి బుద్ద రాజ్యలక్ష్మి, కార్యదర్శి రాజు, సచివాలయం అధికారులు, గ్రామపెద్దలు,పంచాయతీ వాలంటీర్లు,గ్రామ యువత, మహిళలు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరాలయంలో సౌచ్ఛాలయం



**ఇచ్ఛాపురం,నవంబర్ 5 ప్రభాతవార్త :** స్థానిక రామలింగేశ్వర ఆలయంలో సౌచ్ఛాలయాన్ని నిర్మించారు. పాక తులసీ దాస్ కుటుంబ సభ్యుల సౌజన్యంతో సౌచ్ఛాలయం నిర్మించారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ లాబాల స్వర్ణమణి, కౌన్సిలర్లు గువ్వాడ ప్రదీప్‌కుమార్, బచ్చు జగన్, రామ లింగేశ్వర ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పాక తులసీదాస్‌రెడ్డి, కార్యదర్శి గుజ్జు కూర్మారావు, పాక యాదవరెడ్డి, బలివాడ ప్రకాష్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతి స్కూల్‌లో ఇంగ్లీష్ క్లబ్ ఫెలిసిటేషన్



**రాజాం, నవంబర్ 5 ప్రభాతవార్త :** రవీంద్రభారతి పాఠశాలలో శనివారం జరిగిన ఇంగ్లీష్ క్లబ్ ఫెలిసిటేషన్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.విజయ కరుణ పాల్గొని ఆంగ్లభాషపై మంచి ప్రావీణ్యం పొందాలని, కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చక్కగా ఆంగ్లంలో మాట్లాడారు. వీరికి రవీంద్రభారతి పాఠశాల తరపున గుర్తింపు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేదారిపురంలో రేషన్ బియ్యం పక్కదారి



**ఇచ్ఛాపురం, నవంబర్ 5 ప్రభాతవార్త :** మండలం కేదారిపురం గ్రామంలో పేదలకు అందాల్సిన ప్రజాపంపిణీ రేషన్ బియ్యం పక్కదారి పడుతుందని జనసేన నాయకులు దాసరి రాజు ఆరోపించారు. బియ్యం పంపిణీ చేయకుండా అవినీతికి పాల్పడుతున్నారని, రేషన్ డీలర్ అందుబాటులో లేకపోవడంతో స్థానిక నాయకులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఇకెవైసి పేరుతో సాంకేతిక సమస్యగా చూపుతూ రేషన్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నెట్‌వర్క్ ఉన్న చోట బయోమెట్రిక్ చేయించి డోర్ డెలివరీ చేయాలని చెప్పారు. లేనియెడల ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, గణేష్, సంతోష్, భాస్కర్, మోహన్, సారధి పాల్గొన్నారు.

## ఆంగ్లభాషపై పట్టు సాధించాలి



**ఇచ్ఛాపురం, నవంబర్ 5 ప్రభాతవార్త** ప్రతిఒక్కరు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని రవీంద్రభారతి ప్రిన్సిపాల్ జీకేనాయుడు అన్నారు. పాఠశాల ఆవరణలో ఇంగ్లీష్ పెలిస్టేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఆంగ్ల భాషలో ఎలా మాట్లాడాలి అనే అంశంపై జరిగిన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో బహుమతులు, సర్టిఫికేట్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తోట లోకేశ్వరరావు పాల్గొన్నారు.



**కొత్తూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త :** కార్తీక మాస ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరు రామా లయంలో శనివారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు మహా అన్న ప్రసాదాలు పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. ఈ మహా అన్న ప్రసాద కార్యక్రమానికి విచ్చేసిన భక్తులంతా స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మెట్టూరు బిట్ 2 రోడ్డు నెంబర్ 6లో కూడా ఏకాదశి సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, ఎంపిటిసి పొడ్డిన సింహాచలం,పెద్దకోట ఆదినారాయణ, ఇసై ప్రశాంత్‌కుమార్‌లతో పాటు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## ఏబిసిపేటలో భూములు రీసర్వే



**బూర్జ, నవంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలోని ఎబిసిపేట గ్రామంలో తహశీల్దార్ రమణారావు ఆధ్వర్యంలో శనివారం భూములు రీసర్వే ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు అన్ని గ్రామాల్లో ఈ ప్రక్రియ విడతల వారీగా జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు. రీసర్వేలో భాగంగా సర్వేస్టోన్ ప్లాంటేషన్ చేశారు. అనంతరం రైతులు, ఉపాధిహామీపథకం వేతన దారులతో గ్రామ సభ నిర్వహించారు. అవసరమైన రాళ్లను రైతుల పొలాలకు తరలించి స్టోన్‌ప్లాంటేషన్ వేగవంతం చేస్తున్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు, విఆర్‌ఓలు, విఆర్‌ఎలు, రైతులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా సీఎం పరిపాలన



**శృంగవరపుకోట, నవంబర్ 5 ప్రభాతవార్త :** ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండలంలోని సీతమ్మపేట గ్రామంలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా 63 లక్షల రూపాయల నిధులతో 625 కుళాయిలు ఏర్పాటు పనులకు సంబందించి ఎమ్మెల్యే కడుబండి శంకుస్థాపన చేశారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పాటై మూడున్నరరేళ్లలో అన్ని తరగతుల ప్రజలకు అనేక సంక్షేమాభివృద్ధి పథకాలు సిఎం జగన్ అమలు చేశారన్నారు. ముఖ్యంగా విద్య, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధిపై సిఎం జగన్ ఎక్కువగా దృష్టిసారిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమీపం పోతనాపల్లి సచివాలయ పరిధిలో ఎస్.సి కాలనీలో నాలుగు లక్షల రూపాయల వ్యయంతో 125 మీటర్ల డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కడుబండి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, ఎస్.కోట వైస్ సర్పంచ్ మోపాడ కుమార్, ఎస్.కోట వైస్ ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, పోతనాపల్లి సర్పంచ్ వెంకటరావు, పలువురు వైసిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల మహిళల్లో చైతన్యం నింపాలి

**గరివిడి, నవంబర్ 5 ప్రభాతవార్త :** స్వయం సహాయక సంఘాల సభ్యులను చైతన్యపరిచి, సంఘాల బలోపేతానికి వైఎస్సార్ క్రాంతి పథం, సిఆర్‌పిలు పాటు పడాలని వైకెపి అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ కె.సావిత్రి సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి, సభ్యులు పొదుపు, అప్పులు ఆర్థిక లావాదేవీలు తదితర అంశాలపై పూర్తి అవగాహన చైతన్యం కలిగింప బాద్యత క్షేత్ర స్థాయి సిబ్బందిదేనని ఆమె పేర్కొన్నారు. సిఆర్‌పిల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఉపన్యసిస్తూ ప్రతీ ఒక్కరూ బాద్యతాయుతంగా తమ తమ విధులు నిర్వర్తించాలన్నారు. నిబద్దత, అంకిత భావంతో పని చేసి స్వయం సహయక సంఘాలను బలోపేతం చేయడం, ఆయా సంఘాల మహిళల్లో చైతన్యం నూరుపోయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు లబ్ధితోపాటు, తమ కుటుంబాలు జీవనస్థితి గతులు మార్చేందుకు సంఘాలకు సర్కార్ అందిస్తున్న చేయూత అంశాలను వివరించాలన్నారు. మహిళలు స్వయం సమృద్ధి దిశగా పురోగమించేందుకు సిఆర్‌పిలప పాత్ర ఎంతో కీలకమని సావిత్రి పేర్కొన్నారు. గరివిడి, చీపురు పల్లి, గుర్ల, నెల్లిమర్ల, మెరకముడిదాం మండలాలకు చెందిన సిఆర్పీల శిక్షణ శనివారం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె పలు అంశాలపై ఆమె వెలుగు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ బి.సీతారామయ్య, ఎపిఎం లోపింటి పద్మ, ఎల్.సి.సి.సి పి.దుర్గాప్రసాద్, స్త్రీనిధి ఎజిఎం ఎ.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.




## నెలలో 40 వేల మందికి గృహాల రిజిస్ట్రేషన్



**పార్వతీపురం, నవంబర్ 5 ప్రభాతవార్త :** నెలరోజుల్లో 40 వేల మందికి గృహాలకు రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ తెలిపారు. పార్వతీపురం మండలం అడ్డాపుశీల వద్ద నిర్మిస్తున్న టిట్కో గృహాలను శనివారం చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 21 నాటికి 1.50 లక్షల గృహాలను రాష్ట్రంలో లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో టిట్కో గృహాల నిర్మాణాన్ని ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామన్నారు. పార్వతీపురంలో 768 టిట్కో గృహాలను నిర్మిస్తున్నామని చెప్పారు.ప ఆగస్టు 20న తేదీన పనులను ప్రారంభించామని ఇప్పటికే 324 గృహాల నిర్మాణం పూర్తి చేశామని ఆయన అన్నారు. రీవర్స్ టెండరింగ్ విధానంలో ప్రాజెక్టు గృహాలను 65 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. 1992 నుంచి 2020 సంవత్సరం వరకు చేపట్టిన ప్రాజెక్టులలో టిట్కో గృహాల ప్రాజెక్టు అతి పెద్ద ప్రాజెక్టు అని ప్రసన్నకుమార్ అన్నారు. పేద ప్రజలకు జగన్మోహన్‌రెడ్డి ఈ గృహాలను బహుమతిగా అందించారని, అలాగే 24గంటలు నీటి సరఫరా ఉండే విధంగా రాష్ట్రంలో అన్ని టిట్కో కాలనీలను తయారు చేస్తున్నామన్నారు. మురుగు నీటిపారుదలకు అండర్ గ్రౌండ్ డ్రేనేజి విధానాన్ని ప్రవేశపెడుతున్నామని, జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో మూడు వందల చదరపు అడుగుల ఇళ్లను ఒక రూపాయికే లబ్దిదారులకు అందిస్తామని తెలియజేశారని ఆ మేరకు పార్వతీపురంలో 768 గృహాలను ఒక రూపాయికే లబ్దిదారులకు అందిస్తున్నట్లు చెప్పారు. ఒక యూనిట్ ఖరీదు 6.50 లక్షలుగా ఉందని దాంతోపాటు 20 గజాల అవిభాజ్య స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేస్తున్నామని వీటి మొత్తం వెరసి పది లక్షల రూపాయలు ఖరీదు చేస్తుందని వీటిని లబ్దిదారులకు ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గృహాలకు పుట్టి, వెట్రిఫైడ్ ఫ్లోరింగ్, వంటగదిలో గ్రానైట్ శ్లాబ్ చేస్తున్నామని అన్నారు. ఇంత గొప్ప సంక్షేమ ప్రభుత్వం చూడలేదని అన్నారు. ప్రదానమంత్రి అవాస్‌యోజన కింద దేశంలో కోటి 20 లక్షల యూనిట్లు ఇల్లు మంజూరు చేస్తే 32.60 లక్షల ఇళ్ల ఆంధ్రప్రదేశ్‌కు మంజూరై దేశంలోనే మొదటి స్థానంలో రాష్ట్రం ఉందని అన్నారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర రెండు, మూడుస్థానాల్లో నిలిచాయన్నారు. 17 మున్సిపాలిటీలలో 50 వేలు గృహాలను ఇప్పటికే లబ్దిదారులకు అందించామని అందులో 25 వేలు గృహాలను రూపాయి విలువకే అందించామని అన్నారు.

**తోటపల్లి నుంచి నీటి సరఫరా :**

తోటపల్లి ప్రాజెక్టు నుంచి టిట్కో గృహాలకు నీటిని సరఫరా చేయుటకు చర్యలు చేపట్టామని ప్రసన్నకుమార్ తెలిపారు. ఉల్లిభద్ర వద్ద ఇంటిక్‌వెల్‌ను నిర్మించి అచ్చడ నుంచి టిట్కో గృహాలకు నీటిని సరఫరా చేయుటకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. నీటి వసతులు కల్పించుటకు తోటపల్లి వద్ద ప్రసన్నకుమార్ శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీరు డి.నరసింహామూర్తి, కార్యనిర్వాహక ఇంజనీరు ఎస్.జ్యోతి, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు బాలకృష్ణమూర్తి, సహయ ఇంజనీరు ప్రవీణ్, కన్సల్టెంట్ ప్రొపెసర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో సచివాలయాలు పూర్తి చేయాలి



**పాచిపెంట, నవంబర్ 5 ప్రభాతవార్త :** సచివాలయాల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ సంబందిత అధికారులకు ఆదేశించారు. శనివారం ఆయన పాచి పెంట మండలంలో పద్మాపురం సచివాలయాల నిర్మాణాలు, పాచిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్థితిగతులు, పద్మాపురం వ్యవసాయశాఖ రైతు భరోసా కేంద్రాల్లో ఇక్రాప్ నమోదు గురించి పరిశీలన జరిపారు. సచివాలయాల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణం చేపట్టే మండలంలో పలువురు కాంట్రాక్టర్లు, వైసిపి నాయకులు చిన్నబాబు కలిసి ఆయనకు తమగోడు వినిపించుకున్నారు. నిర్మాణాలు త్వరితగతిన చేపడతామని సమాధానం ఇస్తూ, మాకు రావాల్సిన బిల్లులు సకాలంలో మంజూరు చేయడం లదని వారి సమస్యలను కలెక్టర్‌కు తెలియజేశారు. వెంటనే స్పందించిన ఆయన అమరావతిలో సిఎంఒ ఆఫీస్‌లో అదికారుల దృష్టికి తీసుకెళ్ళి బిల్లులు చెలింపులపై చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంఆ ఆయన హామీ ఇచ్చారు. సచివాలయంలో రికార్డులు పరిశీలించారు.ఆయన పాచిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో మద్యాహ్న భోజనం నిర్వహణపై విద్యార్థులను ప్రశ్నించారు. మీకు అందిస్తునన భోజనం బాగుందా లేదా అని విద్యార్థులను ప్రశ్నించగా బాగున్నాయని సమాధానం ఇచ్చారు. వారితో కొద్దిసేపు ముచ్చటించిన ఆయన పదోతరగతి విద్యార్థుల గదిలోకివెళ్ళి వారికి విద్య బోధన చేశారు. పదోతరగతి పాఠశాలను కొన్నింటిని విద్యార్థులకు తెలియజేయగా వాటి ప్రశ్నలకు సమాధానం విద్యార్థులకు ప్రశ్నించారు. పరీక్షలకు మీరంతా ఏ విధంగా సిద్దం కావాలో మీ టీచర్లను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఆయన వెంట తహశీల్దార్ రాజశేఖర్, ఎంపిడిఒ లక్ష్మీకాంత్, వైసిపి నాయకులు చిన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సీఎంతో చర్చిస్తా!

**- ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య**



**గజపతినగరం, నవంబర్ 5 ప్రభాతవార్త :** గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని అవసరమైతే సిఎంతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాయలయ ఉద్యోగులు మండలస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో 21 సచివాలయాలుండగా ఏడు సచివాలయంలో గడపగడపకు పూర్తయ్యాయని నియోజకవర్గంలో 30 పూర్తయ్యాయని తెలిపారు. సచివాలయానికి మంజూరై 20 లక్షల రూపాలయతో అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. ప్రజలిచ్చిన వినతుల్లో ఏ మేరకు పరిష్కారమయ్యాయో శాఖలవారీగా అధికారులతో సమీక్షించారు. సీఎం స్థాయిలో పరిష్కారం కావాల్సిన వాటిని సిఎంతో చర్చిస్తానని వివరించారు. పక్కా ఇళ్ల నిర్మాణానికి సంబందించి ఎట్టి పరిసిథతుల్లోనూ పనులు ప్రారంభమవ్వాల్సిందేనని హౌసింగ్ అదికారులను ఆదేశించారు. పార్టీలకు అతీతంగా మంజూరు చేయాల్సిందేనని తెలిపారు. ఎలక్ట్రికల్, పెన్షన, ఇళ్ల స్థలాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. స్థానిక ఎంపిడిఒ కిశోర్, ఎమ్మార్ఒ అరుణకుమారి, జడ్పీటీసీ గార తవుడు, సొసైటీ అద్యక్షులు కరణం ఆదినారాయణ, బెల్లాన త్రినాథ, తదితరులంతా పాల్గొన్నారు.

## క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్



**బొండపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త :** చదువుతో పాటు క్రీడలు పట్ల ఆసక్తి కనబరిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ లబిస్తుందని ఎమ్మెల్యే బొత్స అప్పల నర్సయ్య పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయి స్కూల్‌గేమ్స్ అండ్ స్పోర్ట్స్ క్రీడా కారులు ఎంపిక పోటీలను శనివారం బొండపల్లిలో జిల్లా పరిషత్ హై స్కూల్‌లో నిర్వహించారు. ఈ క్రీడాకారులు ఎంపిక పోటీలకు మెంటాడ, గజపతినగరం, బొండపల్లి, దత్తిరాజేరు, గంట్యాడ మండలాలకు చెందిన 750 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలను లాంచనంగా క్రీడా జ్యోతిని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే నాడు-నేడు కింద ప్రభుత్వ స్కూళ్ళను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడంతో పాటు విద్యార్థులకు క్రీడలు ఆడేందుకు గాను మైదానాలను అభివృద్ది చేస్తున్నట్లు చెప్పారు. గతంలో కంటే ప్రభుత్వ స్కూల్లో చేరే విద్యార్థులు సంఖ్య గణనీయంగా పెరిగిందని ఇదంతా కూడా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు ద్వారానే సాద్యం అవుతున్నదని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇటువంటి పోటీలు దోహదపడతాయని చెప్పారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కూడా జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని చెప్పారు. క్రీడలు ఆడటం ద్వారా భవిష్యత్‌లో మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలను పొందడానికి అవకాశం కలుగుతుందన్నారు. వచ్చే ఏడాది నుంచి కూడా ప్రభుత్వ స్కూల్లో సిబిఎస్ సిలబస్‌ను పేద విద్యార్థులకు అందించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. అలాగే కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు ఒకటో తరగతి నుంచి ఆంగ్ల మద్యమంలో బోదన చేస్తూ విద్యార్థులు భవిష్యత్‌కు బంగారు బాటలు వేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

## ఘనంగా తీరువీధి మహోత్సవం



**మెరకముడిదాం, నవంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలో గర్భాం గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 414 జయంతి సందర్భంగా ఊరూరు బ్రహ్మంగారు కార్యక్రమంలో భాగంగా తీరువీధి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు అధిక సంఖ్యలో పూర్ణకళశాలతో తిరువీధి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం మండలాల్లో ఈ కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో త్రిమండల విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకులు బాస్కరరావు, మెరకముడిదాం మండల సంఘ అదయక్షులు మాచర్ల జనార్ధనరావు, అదిక సంఖ్యలో విశ్వబ్రహ్మణులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలి

**- సెంచూరియన్ విసి రాజు**



**నెల్లిమర్ల, నవంబరు 5 ప్రభాతవార్త :** మహిళలు స్వయం ఉపాధి వైపు దృష్టి సారించి పారిశ్రామిక వేత్తల స్థాయికి ఎదగాలని సెంచూరియన్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ జిఎస్ఎన్ రాజు అన్నారు. విశ్వ విద్యాలయంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శనివారం జరిగిన కార్యక్రమంలో ఉత్తీర్ణతా ధృవపత్రాలను రాజుచేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్ధిక పరిపుష్టి సాధించాలనే లక్ష్యంతోనే టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం వల్ల నెల్లిమర్ల, బొండపల్లి మండలాలకు చెందిన పలు గ్రామాల మహిళలు లబ్దిపొందారని వివరించారు. అలాగే తెలంగాణ లోని మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల సొసైటీ ఉంచి వచ్చిన ఇంటర్ విద్యార్దులకు కూడా శిక్షణ ఇచ్చామని ఆయన వివరించారు. ఈ శిక్షణలో కోటు, పైజమా, కుర్ధా,షేర్వాణి,చిన్న పిల్లల దుస్తులు తయారీపై నైపుణ్యం సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ పిఎస్‌వి రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్ఎస్ వర్మ,డీన్ కృష్ణమూర్తి,డాక్టర్ సతీష్,డాక్టర్ సన్నీ డియోల్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై రాళ్ల దాడి అనైతికం

**- టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు వనజాక్షి**



**విజయనగరం, నవంబరు 5 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై దుండగుల రాళ్ల దాడి అనైతిక మని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అన్నారు. ఈ రాళ్ల దాడి సంఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. రాళ్ల దాడికి నిరసనగా తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద 101 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వనజాక్షి విలేకర్లతో మాట్లాడారు.సిఎం జగన్‌మోహనరెడ్డికి మంచి బుద్దిని ప్రసాదించాలని భగవంతుడ్ని కోరినట్లు తెలిపారు. చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్ల దాడి ప్రభుత్వ వైఫల్యమే అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు అయిన చంద్రబాబుకు సరైన భద్రత కల్పించలేని తస్థితిలో ప్రభుత్వం పోలీస్ు వ్యవస్థలు ఉన్నాయని స్పష్టమవుతున్నాయని ఆమె ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి అనూరాధ బేగం,మహిళా విభాగం రాష్ట్ర కమిటి సభ్యురాలు పత్తిగిల్లి సూర్యకుమారి,నెల్లిమర్ల నియోజక వర్గ అధ్యక్షురాలు చిల్లా పద్మ, విజయనగరం నియోజక వర్గ అధికార ప్రతినిధులు కిల్లాన పార్వతి,జిల్లా కార్యదర్శి కింతాడ కళావతి,నెల్లిమర్ల కౌన్సిలర్ నరవ రామలక్ష్మి,నెల్లిమర్ల నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి కోట్ల సునీత, ప్రతినిధులు సిహెచ్.సుహాసిని,ఎన్.సత్యవతి,పొడుగు కృష్ణవేణి,మహిళలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
ఆదివారం, 06 నవంబర్ 2022

## పేర్లు మార్చడం మంచి సంస్కృతి కాదు

**- రాష్ట్రపతి, ప్రధాని, గవర్నర్‌కు పోస్టుకార్డు ఉద్యమం**

**- మాజీ కేంద్ర మంత్రి పి.అశోక్ గజపతిరాజు**



**విజయనగరం (ప్రభాత వార్త) :** డా.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా ఎందరో విద్యార్థులకు, ప్రజలకు సేవలందిస్తున్న సంస్థ పేరును మార్చడం మంచి సంస్కృతి కాదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ కేంద్ర మంత్రి పి.అశోక్ గజపతిరాజు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, నగరంలోని వివిధ డివిజన్ల నుండి పార్టీ నాయకుల ద్వారా సేకరించిన 17వేల పోస్టు కార్డులను మీడియా ముందు ప్రదర్శించారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగానే కొనసాగించాలని కోరుతూ ఈ పోస్టుకార్డులను ప్రజల నుండి సేకరించడం జరిగిందన్నారు. రాష్ట్రపతి, దేశ ప్రధాని, రాష్ట్ర గవర్నర్‌కు ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాన్ని, విజ్ఞప్తిని పోస్టుకార్డు ద్వారా పంపించడం జరుగుతుందన్నారు. ప్రజలు స్వయంగా రాసిన ఈ ఉత్తరాలను త్వరలోనే పంపిస్తామని చెప్పారు. పోస్టుకార్డులు సప్లయి తక్కువగా ఉండడం వల్ల అందుబాటులో ఉన్న మేరకు పోస్టుకార్డు ఉద్యమం కొంచెం ఆలస్యమైందని అయినప్పటికీ కూడా వివిధ ప్రాంతాల నుండి పోస్టుకార్డులను రప్పించి ప్రజల ద్వారా అభిప్రాయాలను సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, పార్లమెంటరీ పార్టీ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల నర్సింగరావు, నగర పార్టీ అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి ప్రసాదుల ప్రసాద్, పార్టీ నాయకులు విజ్జపు ప్రసాద్, కంది మురళీనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గంటా పోలినాయుడు, మైలపల్లి పైడిరాజు, పొగిరి పైడిరాజు, కోండ్రు శ్రీనువాసరావు, చిగురుపాటి కుటుంబరావు, మహేష్, పాలూరి రాజినాయుడు, షేక్ బాష, బెవర భరత్, వేచలపు శ్రీనివాసరావు, జొన్నవలస రాజు, వివిధ డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

## ఆదాయవనరుల పుష్కలం!
## అధికారుల కృషి స్వల్పం!!

**ఆర్థికంగా నగరపాలక సంస్థ ఉక్కిరిబిక్కిరి**



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 5 ప్రభాతవార్త :** విజయనగరం నగరపాలకసంస్థ పరిధిలో ఆదాయ మార్గాల అన్వేషణ, ఆర్థికవనరుల సమీకరణ, పెంపుదలపై అధికారులు ఏమాత్రం దృష్టిసారించడం లేదు. నగరపాలక సంస్థకు కోట్లాది రూపాయల ఆదాయం వచ్చే మార్గాలు ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదు. పురపాలక సంఘం నుంచి నగరపాలక సంస్థగా స్థాయి పెరిగినప్పటికీ, ఆర్థికంగా ఒనగూరే ప్రయోజనం కూడా కనిపించడం లేదు. మరోవైపు శరవేగంగా నగర విస్తీర్ణం పెరగడంతో పాటు భవన నిర్మాణాలు జోరుగా జరుగుతున్నా, ఆదాయం మాత్రం పెరగడం లేదు. ఫలితంగా నగరపాలక సంస్థ ఆర్థికంగా ఉక్కిరిబిక్కిరి అవుతూ 'ఎక్కడవేసిన గంగోళి' అక్కడే అన్న చందంగా ఉంది.నగరపాలక సంస్థకు ఆదాయాన్ని, ఆర్థిక వనరులను సమకూర్చే పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ విభాగం అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో అనుకున్నరీతిలో ఆదాయం పెరగడంలేదు. నగరంలో జోరుగా కొత్తభవనాలు నిర్మాణాలు జరుగుతున్నా వాటి అనుమతుల పరిశీలనలో పట్టణ ప్రణాళిక విభాగం నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. అదేవిధంగా కొత్తభవనాలకు పన్నులు వేయడంలో రెవెన్యూ విభాగం అధికారులు దృష్టి పెట్టడం లేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. నగర శివారు ప్రాంతాల్లో వందలాది అపార్ట్‌మెంట్లు, గ్రూపు హౌస్‌లు, ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నా, పట్టణ ప్రణాళిక, రెవెన్యూ విభాగాల అధికారుల అలసత్వం వల్ల లక్షలాది రూపాయల ఆదాయాన్ని కోల్పోవలసి వస్తోంది.

ప్రకటనల పన్నులను వసూలు చేయడంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండగా, ఆస్తిపన్ను మొండిబకాయిలను వసూలు చేయడంలో రెవెన్యూ విభాగం అధికారులు అశ్రద్ధ వహిస్తున్నారు. ఈ కారణంగా పన్నుల రూపంలో వసూలయ్యే కోట్లాది రూపాయల బకాయిలు పేరుకుపోతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వం నుంచి వివిధ రకాల గ్రాంట్లు నిలిచిపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నగరపాలక సంస్థకు వివిధ మార్గాల ద్వారా అంతంత మాత్రంగా ఆదాయం రావడంతో మరిన్ని ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుంది. దీనికితోడు అనూహ్యంగా పెరిగిన ఖర్చుల వల్ల గతంలో ఎన్నడూలేని విధంగా నగరపాలక సంస్థ ఖజానా కూడా ఖాళీ అవుతోంది. నగరపాలక సంస్థకు ప్రతియేటా ఆస్థి పన్ను, నీటి పన్ను, ప్రకటనల పన్ను, భవన నిర్మాణ అనుమతులు తదితర వాటి ద్వారా 27 కోట్ల రూపాయలు ఆదాయం రాగా 28 కోట్ల రూపాయలకు పైబడి ఖర్చు అవుతోంది. ప్రతీనెలా వీధిదీపాలు, మంచినీటి సరఫరా కోసం విద్యుత్‌చార్జీలు నిమిత్తం 63 లక్షలు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు, పారిశుద్ధ్య వాహనాల డీజిల్‌ఖర్చులు, వార్డు సచివాలయాల అద్దెలు, కార్యాలయ నిర్వహణ, తదితర ఖర్చులు నిమిత్తం నెలకు కోటీ 50 లక్షల రూపాయల మేరకు చెల్లింపులు జరుగుతున్నాయి. అనుహ్యంగా పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ఆదాయమార్గాల అన్వేషణ ఆర్థిక వనరుల సమీకరణ, ఆదాయం పెంపుదల తదితర వాటిపై అధికారులు దృష్టి సారించకపోవడంతో ఆర్థికంగా నగరపాలక సంస్థ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొవలసి వస్తోంది. ముఖ్యంగా అద్దె రూపంలో లక్షలాది రూపాయల ఆదాయం వచ్చే షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్వహణపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించడం లేదు. ఈ షాపింగ్ కాంప్లెక్స్‌ల ద్వారా ఎంత మేరకు అద్దె వసూలు జరుగుతుందని తెలియని దుస్థితి నగరపాలక సంస్థ విభాగంలో ఇప్పటికైనా అధికారులు మేల్కొకపోతే భవిష్యత్‌లో ఆర్థికంగా వెనుకబడి అనేక ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు.

## కోర్టు భవనాల సముదాయం ప్రారంభం



**బొబ్బిలి నవంబర్5 ప్రభాతవార్త :** బొబ్బిలి శిధిలా వస్థలో ఉన్న కోర్టు భవనాన్ని సమూలంగా విడిచిపెట్టి కొత్త భవనం నిర్మాణం చేపట్టాలన్న రాష్ట్ర కోర్టు ఆదేశించారు. ఈ ఆదేశాలతో బొబ్బిలిలో గతంలో ఇందిరాడిగ్రీ కశాల భవనంలో కోర్టుకు ప్రారంభించుటకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ విజయనగరం బి. సాయి కళ్యాణ చక్రవర్తి సెకండ్ అడిసినల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ పార్వతీపురం ,సిహెచ్ రాజగోపాలరావు, ఎస్సీ ఎస్టీ కోర్టు విజయనగనం కోర్టు జడ్జి బాషా, సీనియర్ సివిల్ జడ్జి బొబ్బిలి టి వాసుదేవన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం సరోజినమ్మ,ఎడిసినల్ జూనియర్ సివిల్ జడ్జి జే సౌమ్య జోసెప్‌ఫైన్ బొబ్బిలిబార్ ఆషోషియేన్ ప్రెసిడెంట్ రామారావు, వైస్ డి అప్పలరాజు. కార్యదర్శి జగధీశ్వరరావు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ పాత భవనం స్థానే కొత్తభవనం నిర్మానం చేపట్టినంత వరకు ఇక్కడ కోర్టు నిర్వహించబడుతుందన్నారు.

## 14వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె కె రాజు

అల్లిపురం, నవంబర్ 5, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వ వార్డు బిఎస్‌లేఓట్‌లో 121 సచివాలయంలో గడపగడపకు కార్యక్రమం నిధులు ద్వారా 20 లక్షల రూపాయల వ్యయంతో డ్రైనేజీలు, రోడ్డు



అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్‌రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు, ఏ.ఈ. శ్రీరామూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్, సత్యనారాయణ, ప్రవీణ్, అదిరెడ్డి అప్పారావు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిలో నైపుణ్యాభివృద్ధి, వృత్తి నైపుణ్యం నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే టోస్ట్ మాస్టర్స్ ముఖ్య లక్ష్యం

### డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్ మాయూరి ఆస్సుదాని

అల్లిపురం, నవంబర్ 5, ప్రభాతవార్త



ప్రతీ ఒక్కరిలో వ్యక్తిత్వం వికాసం భావవ్యక్తీకరణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే టోస్ట్ మాస్టార్స్ ఇంటర్నేషనల్ లక్ష్యమని వయసుతో నిమిత్తం లేకుండా 18ఏళ్ళు దాటిన ప్రతీ ఒక్కరు తమ క్లబ్ సభ్యులు కావొచ్చునని డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్ మయూరి ఆస్సుదాని డిస్ట్రిక్ట్ డైరెక్టర్ జాయ్ బి హన్స్, ప్రోగ్రామ్ క్వాలిటీ డైరెక్టర్ టోస్ట్ మాస్టర్ సందీప్ మదాను పేర్కొన్నారు. నగరంలో పామ్బీచ్ హోటల్లో డిస్ట్రిక్ట్ లీడర్స్ సమావేశం డిస్ట్రిక్ట్ 126, టోస్ట్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. 98 సంవత్సరాలు, ఘన చరిత్ర కలిగిన క్లబ్ తమదన్నారు. ప్రపంచంలో 144 దేశాలలో 14,700 క్లబ్‌లు 2,80,000 మంది సభ్యత్వం కలిగివున్న అతి పెద్ద క్లబ్ టోస్టుమాస్టర్ ఇంటర్నేషనల్ అన్నారు. లక్షలాది మంది జీవితాలలో వెలుగులు నింపినటోస్ట్ మాస్టర్స్ దేశంలోని అనేక రాష్ట్రాలలో విస్తరించి ఉందన్నారు. తమ ముఖ్య లక్ష్యం యువత, వ్యాపారవేత్తలు ఇతర వర్గాల వారికి నాయకత్వ లక్షణాలను వెలికితీసే వారి భవిష్యత్తులకి భరోసాను కల్పించడమేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పురస్కరించుకొని విశాఖలో డిస్ట్రిక్ట్ 126 ఆధ్వర్యంలో మూడు రోజుల వర్క్‌షాప్ ఏర్పాటు చేశామన్నారు. ఈ వర్కుషాప్ ద్వారా అనేకమందికి కొత్త కొత్త విషయాలపై అవగాహన పెంచుకుని అన్ని రంగాలలో రాణించే విధంగా శిక్షణ అందిస్తామన్నారు. ఈ సమావేశంలో క్లబ్ గ్రోత్ డైరెక్టర్ విక్రమ్ చంద్ర, డి టి ఎమ్ డివిజన్ డైరెక్టర్ జాహనవి, ఏరియా డైరెక్టర్ శుభాష్ పాల్గొన్నారు.

## ఉత్సాహంగా రైల్వే 5కె రన్

### విజిలెన్స్ అవగాహన ర్యాలీలో డిఆర్ఎం సత్‌పతి... ఉద్యోగులు...

జ్ఞానాపురం, నవంబరు 5, ప్రభాతవార్త

వాల్తేరు డివిజన్ ఆధ్వర్యంలో 5కె వాక్‌థన్ కార్యక్రమంలో వందలాది మంది పరుగు తీశారు. శనివారం ఉదయం డిఆర్ఎం సత్‌పతి ఆధ్వర్యంలో వాల్తేరు డివిజన్ ఉద్యోగులు, ఈస్ట్‌కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వహణలో ఈ 5కె రన్‌ను చేపట్టారు. విశాఖ రైల్వే స్టేషన్ నుంచి సిరిపురం వరకు తిరిగి సిరిపురం నుంచి రైల్వేస్టేషన్ వరకు ఈ నడక సాగింది. రైల్వే విజిలెన్స్ అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా ఈ రన్ చేపట్టినట్టు సత్‌పతి తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్ఎం అనూప్ సతపతి మాట్లాడుతూ అవినీతి లేని సమాజ స్థాపన ద్వారా మెరుగైన సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. దీనికోసం రైల్వే ఉద్యోగులంతా నిబద్ధత, నిజాయితీతో పని చేసి సంస్థకు మంచి పేరు ప్రఖ్యాతులు, గుర్తింపును తీసుకురావాలని కోరారు. ప్రతి ఒక్కరు గౌరవంతో జీవించేలా వారి జీవితాలను తీర్చిదిద్దుకోవాలని ఆయన కోరారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిఆర్ఎంలు సుదీర్ కుమార్ గుప్తా, మనోజ్ కుమార్, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ఎకె మహారాణ, స్పోర్ట్ అదికారి ప్రవీణ్ భట్టి, సీనియర్ డివిజనల్ వ్యక్తిగత అదికారి ఆర్ఎన్ఎ పరీద, అసిస్టెంట్ స్పోర్ట్ అదికారి బి. అవనీష్, స్పోర్ట్స్ కోచ్ పిట్టా శ్రీనివాస్‌లతో పాటు స్పోర్ట్స్ ప్లేయర్స్, రైల్వే ఉద్యోగులు భారీగా పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు సమీక్షించిన జిల్లా కలెక్టర్

### డిపిఆర్ఒ వి.మణిరాం

ప్రభాతవార్త, విశాఖపట్నం



ప్రధానమంత్రి నగరంలో పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించినట్టు సమాచార పౌర సంబంధాలశాఖ ఉప సంచాలకులు వి.మణిరాం శనివారం తెలిపారు. ఈనెల 11, 12 తేదీల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నగరంలో పర్యటనను దృష్టిలో ఉంచుకుని భద్రత, శానిటేషన్ తదితర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అత్యవసర సమావేశం నిర్వహించినట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో విశాఖపట్నం పోలీసు కమిషనర్ సి.హెచ్. శ్రీకాంత్, విశాఖపట్నం జీవీఎంసీ కమిషనర్ పి. రాజాబాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్, నేవీ, పోలీసు, రెవెన్యూ, ఏయు రెక్టర్, ఆర్ అండ్ బి ఎస్ఇ, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## బ్యాడ్మింటన్ టోర్నమెంట్ టెక్నికల్ టీమ్‌కు మేమొంటోస్ అందజేసిన వంశీకృష్ణ యాదవ్

అల్లిపురం, నవంబర 5, ప్రభాతవార్త




స్వర్ణభారతి స్టేడియంలో యోనెక్స్ సన్రైజ్ ఆల్ ఇండియా సీనియర్ రాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్-22ను గత 3 రోజులకు నిర్వహిస్తున్న నేపద్యంలో టెక్నికల్ టీమ్ సభ్యులకు విశాఖ షట్టిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ వంశీకృష్ణ





యాదవ్ చేతుల మీదుగా టోర్నమెంట్ మేమొంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మరిన్ని అంతర్జాతీయ క్రీడలు విశాఖలో నిర్వహణకు కృషి చేస్తామని అన్నారు. క్రీడా హబ్‌గా విశాఖ నగరం కానున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి క్రీడలకు ఎంతో కీలక ప్రాధాన్యత కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు ఎసిపి చుక్క శ్రీనివాస్, సెక్రటరీ పల్లా శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉష్ణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపట్నంలో దారుణం

### ప్రియురాలు పిల్లలని చితకబాదిన ప్రియుడు రాజ్‌కుమార్ అలియాస్ రామారావు

### - పిల్లల పిన్ని మహేశ్వరి గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

గోపాలపట్నం చంద్రనగర్‌లో దారుణం చోటు చేసుకుంది. ప్రియురాలు పిల్లలను చంద్రానగర్‌లో రాజ్‌కుమార్ దగ్గర పెట్టుకొని నానా చాకిరి చేయించుకుంటూ టేబుల్స్ సరిగ్గా సర్దలేదని నెపంతో ఎలక్ట్రికల్ వైర్‌తో చితకబాదిన రాజకుమార్.. ధనుష్, ప్రణీత్ తల్లి శరగడం, మాధవి 15 రోజుల కిందట ఉద్యోగ రీత్యా మస్కట్ వెళ్ళింది. తన పిల్లలు తల్లి మాధవి అక్రమ సంబంధం పెట్టుకున్నా రాజ్‌కుమార్ అనే వ్యక్తి దగ్గర పెట్టింది. రాజ్‌కుమార్ అనే వ్యక్తి గోపాలపట్న చంద్రనగర్ ప్రాంతం కృష్ణుడు గుడి సమీపంలో నివాసం ఉంటున్నాడు. మాధవి వదిలిపెట్టి వెళ్ళిన శరగడం ప్రణీత్‌పై రాజ్‌కుమార్ అనే వ్యక్తి వైర్‌తో కొట్టి తీవ్రంగా గాయపరిచాడు. పిల్లలు భయబ్రాంతులకు గురై సుజాతనగర్‌లో నివాసం ఉంటున్న పిన్ని వాళ్ళ ఇంటికి వెళ్లిపోయారు. పిల్లోడు ఒంటి మీద దెబ్బలు చూసి ఏమైంది అని పిల్లోడని వాళ్ళ పిన్ని ప్రశ్నించగా ప్రణీత్ పిన్నికి అంతా వివరించాడు. అది చూసి వెంటనే అతనుపై చర్యలు తీసుకోవాలని గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో రాజకుమార్‌పై పిన్ని మహేశ్వరి ఫిర్యాదు చేశారు. దీంతో గోపాలపట్నం పోలీస్ స్టేషన్లో రాజ్‌కుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రస్తుతం రాజకుమార్ పరారీలో ఉన్నట్టు పోలీసులు వివరించారు. రాజ్‌కుమార్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, నవంబర్ 5, ప్రభాతవార్త



కంచరపాలెంలో 56వ వార్డు వైఎస్సార్సీపి ఇంచార్జి అయినటువంటి ఆడారి శ్రీనివాసరావు సారథ్యంలో గౌరీపరమేశ్వరులను దర్శించుకుని దివ్యఆశీస్సులు



పొందారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెంటకోట సురేష్, మజ్జి, రామకృష్ణ, శ్రీధర్, దాసరి దుర్గ, వెంకటరావు, నూకరత్నం, ఇతర సభ్యులు ఆర్పీలు వాలంటీర్లు, ముఖ్య కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కౌన్సిలర్ సస్పెన్షన్ అప్రజాస్వామికం

### వైసీపీ నాయకులు క్షమాపణలు చెప్పాలి

### ఎంపీ జీవీఎల్ డిమాండ్

ప్రభాతవార్త, విశాఖపట్నం



ప్రజా సమస్యలపై పోరాడుతున్న కార్పొరేటర్ గంకాల కవితా యాదవ్‌ను జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం నుంచి ఫ్లోర్ లీడర్‌ను సస్పెన్షన్ చేయడం అధికార వైసీపీ వికృత ప్రవర్తనను ఆయన తీవ్రంగా ఖండించారు. కవితా యాదవ్ కౌన్సిల్ సమావేశంలో చిరుతలా పోరాడి ప్రజావాణిని వినిపించారని అభినందించారు. వెనుకబడిన యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళ పట్ల వైసీపీ నేతలు, పార్టీ ఇలాగే వ్యవహరిస్తారా అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. విశాఖపట్నం అభివృద్ధి కోసం పాటుపడుతున్న వ్యక్తిగా గుర్తింపు పొందిన కార్పొరేటర్ కవిత పట్ల అమర్యాదగా ప్రవర్తించిన వైసీపీ నేతలు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దోచుకున్న భూములు కాపాడుకోవడంలో వైసీపీ, తెలుగుదేశం పార్టీ మునిగితేలుతున్నాయని, విశాఖ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఎంపి జీవీఎల్ నరసింహారావు తన ప్రకటనలో పేర్కొన్నారు.

## రేషన్ డిపోలో కందిపప్పు పంచదారకు జగన్‌రెడ్డి మొండి చెయ్యి

### -టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, నవంబర 5, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాలో గత మూడు మాసాల నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇవ్వవలసిన కందిపప్పు పంచదార వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు చేరడం లేదని ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువుటద్దమని మాజీ శాసనమండలి సభ్యులు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ ఘాటుగా విమర్శించారు. పంచదార బహిరంగ మార్కెట్లో కందిపప్పు, పంచదార, ధరలు పెరగడం రేషన్ డిపోలో నిల్వలు అందుబాటులో లేకపోవడంతో వినియోగదారుల తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రేషన్ డిపోలో కందిపప్పు 67 రూపాయలకే విక్రయిస్తుండగా మార్కెట్లో దాని విలువ 120 నుంచి 140 వరకు ధరలు ఉన్నాయని అదేవిధంగా రేషన్ డిపోలో కిలో పంచదార 34 రూపాయలు ఉంటే మార్కెట్లో 45నుంచి 48 రూపాయలకు విక్రయిస్తున్నారని మార్కెట్లో ధరలు పెరుగుతుండగా ప్రజా పంపిణీ ద్వారా వివ్వవలసిన కందిపప్పు పంచదార ఇవ్వకపోవడంతో వినియోగాదారులు అధిక ధరలతో కొనవలసిన పరిస్థితి ప్రభుత్వం కల్పించిందని నాగజగదీష్ మండిపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పౌరసరఫరాల శాఖ రేషన్ డిపోల ద్వారా అన్ని రకాల సరుకులు పంపిణీ జరిగేదని వైసీపీ రివర్స్ ప్రభుత్వం వల్ల రేషన్ డిపోల ద్వారా తీవ్ర అధ్వానంగా తయారయిందని నాగజగదీష్ అన్నారు. నవంబర్ నెలలో డీలర్లు కందిపప్పు పంచదారలకు డీడీలు చెల్లించిన సగం సరుకులు కూడా చేరలేదని ఇప్పటికే వీధుల్లో రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుందని లబ్ధిదారులకు కందిపప్పు పంచదార లేదని వాలంటీర్లు చెబుతున్నారని పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా శాసనసభలో ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని ఇస్తామని ప్రకటనలకే పరిమితం అయిందని అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత బియ్యాన్ని డిసెంబర్ వరకు ప్రకటించిన నేపథ్యంలో వాటిని కూడా సకాలంలో పంపిణీ చేసే ఏర్పాటు చేయడంలో కూడా ప్రభుత్వ విఫలమైందని నాగజగదీష్ వాఖ్యానించారు. విలేకరుల సమావేశంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రదాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ పార్లమెంట్ కమిటీ సభ్యులు మల్ల శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలను సందర్శించిన సత్యనారాయణ

అల్లిపురం, నవంబర్ 5, ప్రభాతవార్త



విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన స్కిల్ హబ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండి ఎస్ సత్యనారాయణ శనివారం సందర్శించారు. హబ్‌లో విజయవంతంగా నిర్వహిస్తున్న స్వింగ్ మేషిన్ ఆపరేటర్ కోర్సు వివరాలను కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శోభారాణి, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి జిల్లా అదికారి కె సాయికృష్ణ చైతన్య వివరించారు. స్వింగ్ మేషిన్ ఆపేరేటర్ కోర్సు ఆసక్తిగా నేర్చుకుంటున్న మహిళలను అభినందించారు.

## పరంపర నిర్వహిస్తున్న గుడి సంబరాలు

అల్లిపురం, నవంబర్ 5, ప్రభాతవార్త



ఎన్నోవేల సంవత్సరాలుగా భారతదేశంలో సంగీతం సాహిత్యంనాట్యం ఎంతో ఆధ్యాత్మిక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అవి ఆధ్యాత్మికపరంగా సామాజికపరంగానూ ప్రయోజనాన్ని చేసూర్చి భగవంతుని సన్నిధికి చేర్చే శక్తివంతమైన సాధనాలుగా ఉపయోగపడు తున్నాయి. ప్రాచిన కాలంలో మన సంస్కృతి సంప్రదాయాలను నిలబెట్టేందుకు అటు పాలకులు, ఇటు ప్రజు అందరూ సంగీతంతో నాట్యంతో భగవంతునేఇ స్తుతిస్తూ ప్రదర్శినలిచ్చేవారు విదేశీయుల పాలన ప్రారంభమైనప్పటి నుంచి మన సంస్కృతి విలువలు అంతరించిపోయాయి. ఆసాంస్కృతిక పరంపర కనుమరుగైపోయింది. ఇటీవల దేవాలయాలలో గుడిసంబరాలు అనే పేరిట జరిగిన కార్యక్రమంతో ప్రారంభమైన ఆ ప్రాచీన వైభవం తిరిగి ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. దీనివలన భావితరాలవారుమన లలితకళల ప్రదర్శన చూసి వాటి ఔన్నత్యాన్ని అర్థం చేసుకుని వానిని పాటించడానికి ఉపయోగపడుతుంది. ప్రతి సంవత్సరం జనవరి, ఫిబ్రవరి మాసాలలో రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణా ఏపీలో జరుగుతున్న ఈ గుడి సంబరాలు కార్యక్రమాలలో ప్రదర్శించబడుతున్న వేరు వేరు కళారూపాలు మధురమైన సంగీత నాట్యాలతో కూడి మువ్వల సవ్వడితో నూతనోత్సాహంలో మలయమారుత వీచికల్ని ప్రసరింపచేస్తున్నాయి. పండుగలాగా జరిగే ఈ ఉత్సవాలలో రెండు రాష్ట్రాలోనూ అన్ని జిల్లాలోనూ పేరొందిన కళాకారుల ప్రదర్శనలు దేవాలయ ముంగిట వేదపఠనంతో సంగీత నాట్యాల మధురిమలతో అలరారుతున్నాయి. ఈ గుడి సంబంరాలలో వివిధ దశలలో జరుగుతున్న విజ్ఞానదాయకమైన వికాసవంతమైన, వినోదభరితమైన ఈ ప్రదర్శనలు మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని చూపించే అర్ధవంతమైన కళలుగా బాసిల్లుతాయనడంలో అతిశయొక్తి లేదన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మీ ఆర్ధిక సహాయాన్ని సంపూర్ణ సహకారాన్ని అలాగే మీ అగమానాన్ని విజయవంతం చేయడానికి మీ ఆర్ధిక సహాయాన్ని సంపూర్ణసహకారాన్ని అలాగే మీ అగమానాన్ని కోరుతున్నాము, ఈ దేవాలయ సంప్రదాయ సంస్కృతులను పరిరక్షించడానికి మీరు మాతో కలిసి ప్రయాణం చేయాల్సిందిగా మా ఆకాంక్ష అన్నారు. కార్యక్రమంలో పరంపరా ఫౌండేషన్ ఫౌండర్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ శ్రీనాగి, శశికళ పాల్గొన్నారు

## బీచ్ రోడ్డులో పి.ఎన్.బి వాక్‌థాన్

అల్లిపురం, నవంబర్ 5, ప్రభాతవార్త



విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ సందర్భంగా పంజాబ్ నేషనల్ బ్యాంకు విశాఖ సర్కిల్ హెడ్ (డి.జి.ఎమ్) నీలిమ ఆధ్వర్యంలో కరప్షన్ ఫ్రీ ఇండియా ఫర్ ఏ డెవలపడ్ నేషన్ అనే నినాదంతో బ్యాంకు సిబ్బంది అంతా కలిసి శనివారం ఉదయం వాక్‌థాన్ నిర్వహించారు.

## వైషాఖి స్పోర్ట్స్ పార్కులో 3వ సౌత్ ఇండియా మినీ రోల్‌బాల్ చాంపియన్షిప్ గేమ్స్‌లో పాల్గొన్న కె కె రాజు

అల్లిపురం, నవంబర్ 5, ప్రభాతవార్త



50వ వార్డులో విశాఖ రోల్‌బాల్ అసోసియేషన్ ఆద్వర్యంలో శనివారం మాధవధార వైషాఖి స్పోర్ట్స్ పార్కులో 3వ సౌత్ ఇండియా మినిరోల్ బాల్ ఛాంపియన్షిప్ 2022-23



గేమ్స్ జరిగినవి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, వైశాఖి స్పోర్ట్స్ పార్కు ప్రెసిడెంట్ సనపల వరప్రసాద్, బి.సూర్య నారాయణ, శాంతి భూషణ్, ఎంవి రెడ్డి, కె విశ్వనాధ్‌రాజు, ఏ అనిల్‌కుమార్‌రెడ్డి, పి సంతోష్‌కుమార్, డైరెక్టర్స్ ఐ రవికుమార్, ప్రసూనరెడ్డి, బి విజయ్,రామారెడ్డి, ఎం లక్ష్మి, వరలక్ష్మి, సోని, ఏవిఎన్ రాజు, నమ్మి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు మీ గడప గడపకు

### -విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, నవంబర్ 5, ప్రభాతవార్త



92వ వార్డులో శనివారం సాయంత్రం బెహరా భాస్కరరావు జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు ఆధ్వర్యంలో గోపాలపట్నం-1 సచివాలయం పరిధిలో బాపూజీ నగర్, వుడా కాలనీ అజంతపార్క్‌ల ఏరియాకు సంబంధించి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నందు



పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 92వ వార్డు కార్పొరేటర్ వి ఎస్ ఎస్ దేవి (స్వాతి), 91వ వార్డు కార్పొరేటర్ కుంచె జోష్ణ, 92వ వార్డు కార్పొరేటర్ అధ్యక్షులు గొర్లి అప్పస్వామి నాయుడు, 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, బి గోపిప్రకాష్, పి శ్రీను, బి సురేష్, ఎస్ కోటేశ్వరావు, కేబుల్ శేఖర్ నాయుడు,గోవిందు, నూకరాజు, అప్పలకొండ, ఏ నాగరాజు కన్నారావు నర్సింగరావు, ఈశ్వరరావు, రమణ, ప్రసాద్ అప్పారావు, ఇతరవ వైయస్సార్ స్రీపీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు సచివాయం సిబ్బంది, ఆర్పీలు, వాలంటీర్లు, యువత, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగహణం సందర్భంగా శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనం నిలిపివేత

అల్లిపురం, నవంబర్ 5, ప్రభాతవార్త



నగరంలో గల శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం ఈనెల 8వ తేదీన చంద్రగ్రహణం సంభవించుచున్నందున భక్తులకు దర్శనములు నిలిపివేయబడును అని పై విధంగా సంభవించిచున్న చంద్ర గ్రహణం కారణంగా మంగళవారం ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు శ్రీ అమ్మవారి ఆలయం మూసివేయబడును తిరిగి గ్రహణానంతరం సంప్రోక్షణాధి కార్యక్రమములు నిర్వహించి తిరిగి రాత్రి 8గంటలకు తర్వాత దర్శనములకు అనుమతించబడునని ఆలయ కార్యనిర్వహణాధికారిణి కె శిరీష ఒక ప్రకటనలో తెలిపారు.

## గుడివాడ మాటల మంత్రే

### కంపోస్టు యార్డు తరలింపు హామీ ఏమైంది ? - 2 గజాల దురాక్రమణ అంటూ అయ్యన్నను అరెస్టు చేశారు - 500 ఎకరాల కబ్జాపై చర్యలేవి : జనసేన నేత పరుచూరి సూటిప్రశ్న

ప్రభాతవార్త, విశాఖపట్నం




మూడుశాఖల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాటల మంత్రే కాని చేతల మంత్రి కాదని, శంకుస్థాపనల పేరిట తన ఫోటోలతో శిలాఫలకాలకే పరిమితం అయ్యారు తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని జనసేన పార్టీ నేత, అనకాపల్లి పార్టీ ఇన్‌చార్జి పరుచూరి భాస్కరరావు అన్నారు. శనివారం ఆయన అనకాపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైయస్సార్‌సీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కల్లబొల్లి మాటలు చెప్పి అనకాపల్లి నియోజకవర్గ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన అమర్‌నాథ్ నియోజకవర్గానికి చేసిందేమిటన్నది ఆదివారం పూర్తి వివరాలతో మీడియా ముందుకు రావాలని సవాల్ విసిరారు. శారదానగర్ సమీపంలోని కంపోస్టు యార్డును తరలించడమే తన ప్రధాన అజెండా అంటూ గత ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చి ఎన్నికైన గుడివాడ నేటికీ దాని విషయంపై కనీసం పట్టించుకోలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి వద్ద ప్రాపకం కోసం ఉదయం లేచిన దగ్గర నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై నోరు పారేసుకుంటున్న మూడు శాఖల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ రాత్రిళ్ళు పవన్ కళ్యాణ్ సినిమా పాటలకు స్టెప్పులు వేసి మురిసిపోతుంటారని సటైర్లు వేశారు. దీనికి సంబంధించి తమ వద్ద సాక్ష్యాలున్నాయంటూ మీడియాకు చూపించారు. రికార్డింగ్ డాన్సులు వేయడం తప్ప మూడున్నరేళ్ళలో నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. రెండు గజాల ప్రభుత్వ స్థలం ఆక్రమించారంటూ మాజీ మంత్రి అయ్యన్నను అర్ధరాత్రి ఇంట్లోకి దూరి అక్రమంగా అరెస్టు చేసిన ప్రభుత్వం అనకాపల్లి నియోజకవర్గంలో 500 ఎకరాలను కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వెంచరేసి మరీ అమ్మకాలు సాగిస్తున్నా వారిపై కనీస చర్యలు లేవెందుకని ఆయన నిలదీశారు. దీనిపై మీడియాలో వస్తున్న వార్తలకు ప్రభుత్వం ఏం సమాధానం చెప్తుందని ప్రశ్నించారు. షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేస్తానంటూ నమ్మబలికి మాట తప్పిన గుడివాడ నియోజకవర్గంలో తిరిగే అర్హత లేదన్నారు. క్వారీలు, స్టోన్ క్రషర్లపై ఉన్న శ్రద్ధ నియోజకవర్గ రోడ్లపై లేదని ఎద్దేవా చేశారు. కూండ్రం రోడ్డులో ఒక సారి పర్యటించాలని ఆయన సవాల్ విసిరారు. వంద మీటర్ల రోడ్డు వేయలేని, మరమ్మత్తులు చేయలేని దౌర్భాగ్య ప్రభుత్వమిదని దుయ్యపట్టారు. 2014లో నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిలో మూడున్నరేళ్ళ నుంచి మంత్రి పది శాతం పనులైనా చేశారా అని నిలదీశారు. దమ్ముంటే ఒక్కరోజులో తాను చేసిన అభివృద్ధిపై మీడియా ముందుకు రావాలని సవాల్ విసిరారు.

## సివేజు ట్రీట్మెంట్ ప్లాంట్ వినియోగంలోకి తీసుకురావడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

### ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ

అగనంపూడి, ప్రభాతవార్త




అగనంపూడి ప్రాంత అప్రస్కుత సమస్యలపై అఖిలపక్ష నాయకులు సందర్శించడం జరిగింది. బలిరెడ్డి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ అగనంపూడిలో 6.0 ఎంఎల్‌డి సమార్థ్యం గల సివేజు ట్రీట్మెంట్ ప్లాంట్‌ను జీవీఎంసీ నిర్మాణం చేపట్టి సుమారు 5 సంవత్సరాలు జరుగుతునన్నప్పటికి వినియోగంలోకి తీసుకురావడం లేదు అగనంపూడి సిగ్నల్‌పాయింట్ నుంచి దువ్వాడ రైల్వే స్టేషన్ వరకు తారు రోడ్డు వేయడం జరిగిందని, అది ప్రారంబం రోజే జీవీఎంసీ కమిషనర్ వీధిలైట్లు వెయ్యలేదని ఈ రోడ్డు చాలా రద్దీగా తయారై వీధిలైట్ల్ వేస్తామని హామీ ఇచ్చినప్పటికీ సుమారు 4 సంవత్సరాలు అవుతున్న వీధిలైట్లు వేయ్యలేదని ఈ రోడ్డు చాలా రద్దీగా తయారై వీధిలైట్లు లేక ఇబ్బంది పడుతున్నారని తక్షణమే వీధిలైట్లు వేయాలని కోరుచున్నాము. అగనంపూడి సెక్టార్ 3బోర్రమాంబ ఆలయము దగ్గర నుంచి అమ్మ అపార్ట్మెంట్ దరి దువ్వాడ రోడ్లు కలుపుకునే రోడ్డు విస్తరణ చేయాలని రోడ్లకి ఇరుపక్కల సీసీ కాలువలో నిర్మాణం చేపట్టాలని జీవీఎంసీ అధికారులు తగు చర్యలు తీసుకోవాని కోరారు. వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు శీరంశెట్టి గోవిందరావు, ఉక్కునిర్వాసిత నాయులు చట్టి నర్సింగిరావు జిల్లా ఓబీసీస వర్కింగ్ ప్రెసిడెంట్ తోకాడ రాము పాల్గొన్నారు.

## నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**యలమంచిలి, నవంబర్ 5 ప్రభాతవార్త**



నేవీనిర్వాసితులు సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నేటికి 6 రోజులుగా నేవీ నిర్వాసితులు 8 గ్రామాల ప్రజల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నేవీ మెయిన్ గేటు ముందు బైటాయించి పోరాటం చేస్తున్నా జిల్లా అధికారం యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారించడం తగదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కె లోకనాథం హెచ్చరించారు. నేవీ అధికారులతోను, నిర్వాసితులతోనూ ఉమ్మడి సమావేశం వేసి ఎందుకు పరిష్కరించటం లేదని అన్నారు. నేవీ నిర్వాసితుల సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టకపోవడం బాధాకరమన్నారు. జెట్టి నిర్మాణం అయ్యేవరకు నిర్మాణం అయ్యేవరకు సాంప్రదాయ మత్స్యకారులు, శారదా, వరహా నదుల వేటకు ఎందుకు అనుమతించటం లేదని ప్రశ్నించారు. కనీసం మత్స్యకారులు బ్రతకడానికి నేవీ గేట్లు తెరవండని కోరినా పట్టించుకోకపోవటం దుర దృష్టకరమని అన్నారు. ఉపాధి కోల్పోయిన వారికి ప్రత్యమ్నాయ ఉపాధి కల్పించాలని చట్టం చెబుతున్నా దాన్ని పట్టించుకున్న నాథుడే లేరని వాపోయారు. నేవీకోసం సర్వస్వం త్యాగం చేసిన నేవీ కాలనీ నిర్వాసితులకు, ఉపాధి, మౌళిక సదుపాయాలు అయిన త్రాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, రోడ్లు వెయ్యకపోవడం అత్యంత దారుణం అని జీవచ్ఛవాల్లాగా జీవనం కొనసాగిస్తున్నారన్నారు. నేవీ వలన తమ భూములు, ఉపాధి కోల్పోయిన ప్రభావిత గ్రామాలు అయిన చినకళవలాపల్లి, కొత్తపేట, గోవిందపాలెం, వాడ రాంబిల్లి గ్రామాలను నేటికీ గుర్తించకుండా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం సరైంది కాదన్నారు. నేవీ నిర్వాసితులు పోరాటాలు సమయంలో అధికారులుతో చర్చించిన అంశాలను కూడా చిత్తశుద్ధితో అమలు చేయకపోవటం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రంగం జోక్యం చేసుకుని ఎన్ఏఓ బి.నిర్వాసిత సమస్యలు వెంటనే పరిష్కరించ నట్లయితే ప్రజా ఆగ్రహానికి గురికావల్సి వస్తుందని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ మత్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెశ్రీనువాసరావు, ఐద్వా మహిళా సంగం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి మాణిక్యం, ఎస్.అరుణ జిల్లా నాయకులు ఆర్ లక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి జి.దేవుడు నాయుడు నిర్వాసిత గ్రామాలు పెద్దలు పాల్గొన్నారు.

## ఆర్‌బికె భవనాలు మంజూరు

**జి.మాడుగుల, నవంబర్ 5 ప్రభాతవార్త**



జి.మాడుగుల మండలంలో ప్యాక్స్ గోడౌన్స్, ఆర్‌బికె భవనాలు మొత్తం 14 మంజూరయ్యాయని వీటి నిర్మాణానికి స్థల పరిశీలన చేయడం జరిగిందని జి.మాడుగుల తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్‌స, ప్యాక్స్ ఛైర్మన్ నాయుడు, సిఈఓ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లతో సామాజిక భద్రత : ఎమ్మెల్యే

**చింతపల్లి నవంబరు 5 ప్రభాతవార్త**



చింతపల్లి, రాష్ట్రంలో 68 లక్షల మందికి వైకాపా ప్రభుత్వం పింఛన్లను అందిస్తూ వారికి సామాజిక భద్రత కల్పిస్తోందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్య లక్ష్మి అన్నారు. చింతపల్లిలో జరుగుతున్న సదరం శిబిరాన్ని ఆమె శనివారం సందర్శించారు. ఐటీడీఏ పీఓ గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ అభిషేక్‌తో కలసి శిబిరంలో దివ్యాంగులకు జరుగుతున్న పరీక్షలను విభాగాలవారీగా వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మారుమూల గ్రామాల నుంచీ వచ్చిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రభు త్వం పేద ప్రజలకోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం రాష్ట్రంలో 32లక్షల పింఛన్లు మాత్రమే గ్రామాల్లో ఉండగా ఇప్పుడవి 68లక్షల కు పైగా చేరుకున్నాయన్నారు. మారుమూల ఎటువంటి సమాచార వ్యవస్థ, రహదారి. రవాణా సదుపాయాలు లేని పల్లె ప్రాంతాల నుండి దివ్యాంగులకు వాహన సదుపాయం ఏర్పాటు చేసి సదరం శిబిరానికి తీసుకువచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఆమె అభినందించారు. ముఖ్యంగా గ్రామవాలంటీర్లు, గ్రామసచివాలయ సిబ్బంది చేసిన సేవలను ఆమె ప్రశంసించారు. ఐటీడీఏ పీఓ మాట్లాడుతూ చింతపల్లి సబ్ డివిజన్లో నిర్వహించిన సదరం శిబిరం విజయవంతం కావడంతో కలెక్టర్ అనుమతితో మరో 15 రోజుల వ్యవధిలోనే పాడేరులో మరో సదరం శిబిరాన్ని ఏర్పాటు చేస్తామన్నారన్నారు. గ్రామవాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది చేసిన సేవలను ఆమె ప్రశంసించారు. ఐటీడీఏ పీఓ మాట్లాడుతూ చింతపల్లి సబ్ డివిజన్లో నిర్వహించిన సదరం శిబిరం విజయవంతం కావడంతో కలెక్టర్ అనుమతితో మరో 15 రోజుల వ్యవధిలోనే పాడేరులో మరో సదరం శిబిరాన్ని ఏర్పాటు చేస్తామన్నారన్నారు. మరికొద్ది రోజుల వ్యవధి తీసుకుని అరకు లోనూ దీన్ని ఏర్పాటు చేస్తామన్నారు. చింతపల్లిలో గుర్తించిన సాంకేతిక సమస్యలు ఉత్పన్నం కాకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటామన్నారు. సదరం శిబిరానికి అధి కంగా చికిన్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్న చిన్నారులు అధికంగా రావడాని తాము గుర్తించామన్నారు. ఇదివరకు నుంచీ ఈసమస్య ఉందన్నారు. మొత్తం మన్యం వ్యాప్తంగా ఈ చికెన్ సెల్ ఎనిమియాతో బాధపడుతున్న రోగుల సంఖ్య అధికంగా ఉందన్నారు. త్వరలో వీరందరికి మరొక ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నామన్నారు. విద్యార్థుల్లోనూ ఈ సమస్య ఉన్నట్టు గుర్తించామని వారందరిని ప్రత్యేకంగా మైదాన ప్రాంతంలోని సంక్షేమ వసతి గృహాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. అనంతరం సదరం శిబిరంలో కొందరు దివ్యాంగులకు మంజూరు అయిన ధ్రువపత్రాలను ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. మొత్తం మన్యం వ్యాప్తంగా ఈసికిల్ సెల్ అనిమి యాతో బాధపడుతున్న రోగుల సంఖ్య అధికంగా ఉందన్నారు. త్వరలో వీరందరికీ మరొక ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నామన్నారు. విద్యార్థుల్లోనూ ఈసమస్య ఉన్నట్టు గుర్తించామన్నారు. ఈకార్యక్రమంలో ఏపీ నైద మండలి సభ్యులు నర్సింగరావు, ఎమ్మెల్సీ డీసీసీ వెంకటరావు, డీఎల్సీఎ కుమార్, తహశీల్దారు ప్రసాద్, ఎంపీడీఓ అర్బీఎన్ రమేష్, చింత పల్లి, కొయ్యూరు సీఐలు కె.రమేష్, చిన్నమనాయుడు వైస్రెలు అప్పలసూరి, అలీ, ఎటీడీబ్లుహో జయలక్ష్మి, ఎంపీపీ అనూషాదేవి, జెడ్పిటీసీ సభ్యుడు బాలయ్య పలువురు ఎంపీటీసీ సభ్యులు పంచాయితీ సర్పంచ్లు, హెచ్ఎం రామరాజుపడాల్ తదితరులు పాల్గొన్నారు. సదరం శిబిరానికి దూరప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యుల సహాయంతో చేరుకున్నారు. దీంతో సదరం శిబిరం నిర్వహించే ప్రాంగాణం అంతా రద్దీగా కనిపించింది.

## ప్రజల ప్రభుత్వం కాదు... అరెస్టుల ప్రభుత్వం వైకాపా

### టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ ఆరోపణ

**చింతపల్లి నవంబర్5 ప్రభాతవార్త**



ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేయడమే వైసీపీ ప్రభుత్వం లక్ష్యమని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మొట్టడం వీర వెంకట సత్య ప్రసాద్ అన్నారు. శనివారం ఆ పార్టీ నాయకుడు వర్తక సంఘం అధ్యక్షుడు పెద్దిరెడ్డి బేతాళుడుతో కలిసి స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సామాన్యుడికి భరోసానిచ్చే ప్రభుత్వం కాదని, ప్రజల సమస్యలను నిర్వీర్యం చేస్తూ ఇబ్బందులను పాలు చేయడమే కాకుండా, ప్రతిపక్ష నాయకులను గొంతు నొక్కి, అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ప్రజల పక్షం నిలబడి పోరాటం చేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ప్రజలకు ఏ అవసరం వచ్చినా ముందుండి నిలబడి పోరాటం చేసేది తెలుగుదేశం పార్టీ అన్నారు. తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పోలిట్ బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారుడు రాజేష్‌ను దొంగల మాదిరిగా ప్రహరీ గోడలను దూకి వెళ్లి అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. వైకాపా ప్రభుత్వం నిర్వీర్య నాట నుంచి ఆంధ్రప్రదేశ్లో ఎక్కడైనా అభివృద్ధి చెందింది అంటే అది ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడమే అభివృద్ధి అని ఆయన అభివర్ణించారు. ఉమ్మడి విశాఖ గిరిజన ప్రాంతంలో జీవో నెంబర్ 3 రద్దు చేయాలని, తెలుగుదేశం పార్టీ రివ్యూ పిటిషన్ వేస్తే ఇంతవరకు వైకాపా ప్రభుత్వం జీవో నెంబర్ 3కు ఎటువంటి సమాధానం చెప్పకపోవడం గిరిజన శాసనసభ్యులు, గిరిజన పార్లమెంట్ సభ్యులు ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. గిరిజన ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే గిరిజన విద్యార్థులు చదువుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చింతపల్లి ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీ మంజూరు చేశామని నేడు గిరిజన యూనివర్సిటీ కనుమరుగైపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. అదే క్రమంలో విశాఖపట్నంలో రుషికొండ దొంగల చేతిలో నాశనమవుతుందని దానిపై సమగ్ర విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కిముడు శ్రీరాములు, ఉండ నాగేశ్వరరావు, ముర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

**చింతపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త**



చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన వైఎస్సార్ గ్రామీణ పథకం ద్వారా చేపడుతున్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఐటిఐ ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణ ఆదేశించారు. శనివారం చింతపల్లి మండల పరిషత్ సమావేశం మందిరంలో చింతపల్లి గూడెం కొత్త వీధి కొయ్యూరు మండలాల్లో జరుగుతున్న గృహ నిర్మాణాలపై ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అల్లూరు జిల్లాలో మొత్తం 14 వేల గృహాలు మంజూరు కాగా అందులో పాడేరు డివిజన్లో 11,525 ఇల్లు ఉన్నాయన్నారు. చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలో సుమారు 6, వేలఇళ్ళు మంజూరు అయ్యాయన్నారు. ఇప్పటికే ఇవన్నీ గ్రౌండింగ్ పూర్తి చేసుకోవలసి ఉండగా ఇంకా చాలా మండలాల్లో ఇంకా నేటికి పనులు ప్రారంభం కాకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. గృహ నిర్మాణ బాధ్యతలో సచివాలయం ఇంజనీరింగ్ సహాయకులను చురుగ్గా వ్యవహరించాలన్నారు. నాడు నేడు ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, గడపగడపకు మన ప్రభుత్వం గృహ నిర్మాణాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఇకపై పనుల్లో ఆలస్యం జరిగితే సచివాలయ ఇంజనీరింగ్ సహాయకులని భాద్యులను చేస్తామన్నారు. ఎప్పటికప్పుడు వీరితోనూ లక్ష్యాలపై సమీక్ష నిర్వహించాలన్నారు. గృహనిర్మాణ శాఖ పిడి శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎఇ వెంకటరమణ తహశీల్దారు ఎస్‌విఎల్ ప్రసాద్, ఎంపిడిఒ పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.80 లక్షలతో చెరువులవెనం.. అభివృద్ధికి కృషి

### పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ

**చింతపల్లి నవంబర్5 ప్రభాతవార్త**



మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం చెరువుల వెనంను రూ.80లక్షల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నామని పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణ రోణంకి అన్నారు. శనివారం లంబసింగి పంచాయితీ పరిధిలోని చెరువుల వెనం పర్యాటక ప్రాంతానికి నిర్మిస్తున్న రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డున 7.5 మీటర్లు విస్తరిస్తున్నామని ఆయన వివరించారు. దారిపొడవునా వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. పర్యాటకులకు సౌకర్యంగా ఉండే విధంగా పగోడాలు నిర్మిస్తామని అన్నారు. ఎం.పి. నిధులు రూ.10లక్షలతో వ్యూపాయింట్, రూ.10లక్షలతో మరుగు దొడ్లు నిర్మిస్తున్నామని అన్నారు. చెరువులవేనం గ్రామంలో తాగు నీటి పథకానికి, అదే క్రమంలో పాఠశాల, అంగన్వాడీ భవనాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ, ఎఇ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గాడు చిన్ని కుమారి లక్ష్మి

### ఘనస్వాగతం పలికిన శ్రేణులు

**పాడేరు, నవంబర్5, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి గాడు చిన్ని కుమారి లక్ష్మి అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో శనివారం పర్యటించారు. ముందుగా ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్ని కుమారి లక్ష్మికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొర్రా విజయ రాణి, టిడిపి రూరల్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఎం.వరహాలురాజు ఆలయం వద్ద స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ఆలయంలోకి తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను పూజారి అందజేశారు. అమ్మవారి ఆలయాన్ని దర్శించుకోవడానికి వచ్చిన టీడీపీ అభ్యర్థికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో టీడీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎస్.నాగబ్బాయి, మర్ల మణి, బొడ్డేటి వరలక్ష్మి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన విజయానికి సహకరించాలని ఆమె కోరారు.

## 6 నుంచి సెమిస్టర్ తరగతులు ప్రారంభం

**పాడేరు, నవంబర్5, ప్రభాతవార్త**

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభ్యాసకుల అధ్యయన కేంద్రం 128- ద్వారా సెమిస్టర్ వన్ త్రీ ఫైవ్ తరగతులు ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి తెలియజేశారు. అడ్మిషన్లు పొందిన విద్యార్థులు, అకాడమిక్ కౌన్సిలర్స్ విధిగా తరగతులకు హాజరు కావాలని డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఏ మురళీధర్ రావు తెలియజేశారు. ఇతర వివరాలకు అధ్యయన కేంద్రాలను సంప్రదించాలని తెలియజేస్తున్నామన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న కుమారి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

**పాడేరు, నవంబర్5, ప్రభాతవార్త**



పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థిని గాడు చిన్న కుమారి లక్ష్మి అన్నారు. శనివారం పాడేరు మండలం కుమ్మరి పుట్టు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం, నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గాడు చిన్ని కుమారి లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్ని కుమారి లక్ష్మి, మాట్లాడుతూ విద్యావంతులు, మేధావులు, ప్రతి యొక్క పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటుని తమ బాధ్యతగా భావించి ప్రజాస్వామ్య వ్యవస్థను ఒక నీతివంతమైన మార్గాన ప్రజల తరపున శాసనమండలిలో తమ వాణిని వినిపించే అభ్యర్థిని ఎన్నుకోవాలన్నారు. పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ దయచేసి మేధావులంతా కూడా ఆలోచించి, నీతి, నిజాయితీగా ప్రజల కోసం పోరాటం చేసేటటువంటి గాడు చిన్ని కుమారి లక్ష్మికి ఓటెయ్యాలని ఆమె కోరారు. గత సర్పంచ్ ఎన్నికల్లో పాడేరు మేజర్ పంచాయితీలో నాలుగు ఓట్లతో ఓటమిపాలైన సర్పంచ్‌తో పాటు 100 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరిని పాడేరు నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి టిడిపి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల మండల అధ్యక్షులు ముఖ్యనాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మూడు చక్రాల వాహనాల దరఖాస్తు గడువు పొడిగింపు

**పాడేరు, నవంబర్ 5, ప్రభాతవార్త**

విభిన్న ప్రతిభావంతులు (శారీరక అంగ వైకల్యం) ప్రభుత్వం ఉచితంగా అందజేసే మూడు చక్రాల వాహనాలు పొందడానికి ఈ నెల 15వ తేదీ వరకు గడువు పెంచినట్లు విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సహాయ సంస్థ సహాయ సంచాలకులు సి.హెచ్. సుబ్బి రెడ్డి తెలిపారు. అభ్యర్థులు 18 నుంచి 45 సం.ల మధ్య వయసు కలిగి ఉండాలని, వారి కుటుంబ వార్షిక ఆదాయము రూ.3లక్షల లోపుగల 70 శాతం వికలాంగత్వం ఉన్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సహాయ సంచాలకులు స్పష్టం చేశారు. అదేవిధంగా అభ్యర్థులు కనీసం పదోతరగతి చదివి ఉండాలని, స్వయం ఉపాధి పొందుతున్నవారు మండల, మున్సిపల్ అధికారులతో కనీసం ఏడాది నుంచి వ్యాపారం చేస్తున్నట్లు ధృవీకరణ పత్రం తీసుకొని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని తెలిపారు. విద్యార్థులైతే, యూనివర్సిటిలో లేదా ఏదైనా కళాశాలలో రెగ్యులర్‌గా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుతూ ఉన్నవారు ఆయా కళాశాల ఉన్నతాధికారుల నుంచి బోనఫైడ్ ధృవ పత్రం ఆన్‌లైన్ అప్లోడ్ చేయాలన్నారు. ఎస్.సి/ఎస్.టి అభ్యర్థులైతే కుల ధృవీకరణ పత్రం జత చేయాలి. అభ్యర్థి ఎంపిక కాబడిన తదుపరి రెండు నెలలలోపు మోటార్ వెహికిల్ నడుపుటకు డ్రైవింగ్ లైసెన్సు పొంది ఉండాలి. మోటార్ వెహికిల్ కొరకు గతంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసినవూ, మంజూరు కాకుండా ఉన్న అభ్యర్థులు మరల ఆన్ లైన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. కావున విశాఖపట్నం, అల్లూరి సీతారామ రాజు జిల్లాలకు చెందిన శారీరక దివ్యంగ అభ్యర్థులు వెబ్ సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఏపిడిఎస్‌సిఎసి.ఏపి.జిఓవి.ఇన్‌లో దరఖాస్తు చేసుకొని, హార్డ్ కాపీలను సహాయ సంచాలకులు, జిల్లా మేనేజర్, విభిన్న ప్రతిభావంతుల, వయో వృద్ధుల సహాయ సంస్థ కార్యాలయం, రాణి చంద్రమణీ దేవి ఆసుపత్రి ప్రాంగణం, పెదవాల్తేరు జంక్షన్, విశాఖపట్నంనకు అంద చేయవచ్చని ఆయన తెలిపారు.

## ప్రశాంతంగా జరిగిన హెల్త్ అసిస్టెంట్ల మ్యాపింగ్

**పాడేరు, నవంబర్5, ప్రభాతవార్త**

శనివారం ఉమ్మడి జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి, అల్లూరి జిల్లా అడిషనల్ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ లీలప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైఎస్సార్ హెల్త్ క్లినిక్ కార్యక్రమంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ల యొక్క మ్యాపింగ్ ప్రశాంతంగా నిర్వహించడం జరిగింది.11 మండలాలకు సంబంధించి 183 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్కులకు 153 మంది మల్టీపర్స్ హెల్త్ అసిస్టెంట్లతో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. దీని మూలంగా గిరిజన గ్రామాల్లో ప్రతి పల్లె పల్లెకు ఫ్యామిలీ డాక్టర్ ఫిజీషియన్ కార్యక్రమం సంపూర్ణంగా ప్రజలకు అందుతుందని ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన ఉమ్మడి జిల్లా డిఎం అండ్ హెచ్‌ఓకి, సూపర్డెంట్‌కి వారి కార్యాలయం సిబ్బందికి గిరిజన ప్రాంత వైద్యాలు ఉద్యోగుల సంఘం తరపున తెలియజేస్తున్నామని అధ్యక్షులు శెట్టి నాగరాజు, కే.లక్ష్మణరావు బాలయ్య పి వెంకట రమణ, ఎస్ లక్ష్మణరావు పత్రిక ముఖంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాలంటీర్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం : కలెక్టర్

**పాడేరు, నవంబర్ 5, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 50 గ్రామ వాలంటీర్ల పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఈ 50 ఖాళీలు భర్తీతో అన్ని గ్రామ సచివాలయాలకు గ్రామ వాలంటీర్లు ఉంటారని తద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలోని యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామ వాలంటీర్ల భర్తీకి ఆయా మండల అభివృద్ధి అధికారులు ఈ నెల 7న నోటిఫికేషన్ జారీ చేస్తారని, 8వ తేదీ నుండి 10వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. 11న ధరఖాస్తులు పరిశీలించి 14వ తేదీన సెలక్షన్ కమిటీ మౌఖిక పరీక్ష నిర్వహిస్తుందని, ఎంపికైన అభ్యర్థులకు 15న తెలియజేసి 16న ఒక రోజు శిక్షణను ఇచ్చి 17 న నియామక ఉత్తర్వులు జారీ చేస్తారని జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలోని వివిధ మండలాలలో గల ఖాళీలను వెల్లడించారు. చింతూరు మండలంలో 10, జి. మాడుగుల మండలంలో 7, జి.కే వీధిలో 5, అడ్డతీగల, పాడేరు, మండలంలలో నాలు గేసి ఖాళీలు, కొయ్యూరు, మారేడుమిల్లి, వి.ఆర్.పురం, వై.రామవరం మండలంలలో మూడేసి, చింతపల్లి, రాజవొమ్మంగి మండలాలలో రెండేసి ఖాళీలు, హుకుంపేట, దుంబ్రిగుడ, కూనవరం, రంపచోడవరం, మండలాల్లో ఒక్కొక్కటి చొప్పున వాలంటీర్ల ఖాళీలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

## 15 నుంచి 29 వరకు వెల్లూర్‌లో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

**పాడేరు, నవంబర్ 5, ప్రభాతవార్త**

తమిళనాడులోని వెల్లూర్ జిల్లా క్రీడా ప్రాంగణంలో ఈనెల 15వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించనున్నట్లు చెన్నై రిక్రూట్‌మెంట్ కార్యాలయం శనివారం తెలిపింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల అభ్యర్థుల కోసం ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగుతుందన్నారు. అగ్నివీర్ (పురుషులు), అగ్నివీర్ (మహిళా మిలిటరీ పోలీస్), సోల్జర్ టెక్నికల్ నర్సింగ్ అసిస్టెంట్, వెటర్నరీ నర్సింగ్ అసిస్టెంట్, సైన్యంలోని జూనియర్ కమిషన్ ఆఫీసర్ ఉద్యోగాలకు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఆన్‌లైన్‌లో డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు.జాయిన్ ఇండియన్ నేవీ.నిక్.ఇన్ అనే వెబ్‌సైట్ లో నమోదు కావచ్చన్నారు. ర్యాలీకి ఖచ్చితమైన ధృవపత్రాలతో హాజరుకావాలని కోరారు. దళారులకు స్థానం లేదని, అర్హత మేరకు పారదర్శకంగా ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు.

## డిస్కాన్‌కి సర్వం సిద్ధం

**మాడుగుల, నవంబర్ 5 ప్రభాతవార్త**



అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 6న అనకాపల్లి వేదికగా నిర్వహించిన వాసవి క్లబ్ జిల్లా సర్వ సభ్య సమావేశం (డిస్కాన్)కి ఏర్పాట్లు పూర్తయ్యాని జిల్లా గవర్నర్ ఎస్. శ్రీను శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో జిల్లా వ్యాప్తంగా జరిగిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడంతోపాటు క్లబ్బుల వారిగా జరిగిన కార్యక్రమాలపై సమీక్ష బ్యానర్ ప్రజెంటేషన్ అంటే కార్యక్రమాలు ఉంటా యన్నారు. అలాగే ఉత్తమ ప్రతినిధులకు క్లబ్బులకు అవార్డులు అందజేయన్నట్టు తెలిపారు. ఈ సమావేశానికి అంతర్జాతీయ వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు ప్రస్తుత కమిటీ ఎన్నికల కమిటీ అధ్యక్షుడైన యాద నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరు అవుతారని చెప్పారు. అలాగే జిల్లా మంత్రులను పలువురు ఎమ్మెల్యేలను ఎంపీని కూడా ఆహ్వానించడం జరిగిందని చెప్పారు.

## ఘనంగా సహస్ర దీపార్చన

**మాడుగుల నవంబర్ 5 ప్రభాతవార్త**



కార్తీక శుద్ధ ద్వాదశి పురస్కరించుకొని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం రాత్రి సహస్ర దీపార్చన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో గల అనేకమంది మహిళలు స్వామివారిని దర్శించుకుని దీపారాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఇంతకుముందు ఆలయ అర్చకుడు శ్రీనివాస్ ఆకాశ దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చక ప్రతినిధి సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. కార్తిక మాసం పురస్కరించుకొని నెలరోజులపాటు ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

## రామవరంలో ఉచిత వైద్య శిబిరం



**ఆనందపురం, నవంబర్ 5 ప్రభాతవార్త**

రామవరం(రామవరం సచివాలయం) గ్రామాలలో కుటుంబ డాక్టర్ విధాన ప్రక్రియ భాగంలో ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ షేక్ షహనాజ్ సాధ్య ఆధ్వర్యంలో రామవరం గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. సర్పంచ్ ఎర్ర పైడిరాజు అధ్యక్షత వహించారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారుగా 63 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. బాలింతలు, మధుమేహం, రక్తపోటు ఉన్నవారికి పరీక్షలు జరిపారు. గర్భిణులకు ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. తదుపరి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని మేడం ఇంటింటికి వెళ్లి యోగక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి, స్కూల్ తనిఖీ చేశారు. 104 వైద్యాధికారి డా.జి.ఆదిత్య మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపడే మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతిరోజూ మందులు సక్రమంగా వాడాలని కోరారు. సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి మాట్లాడుతూ మీ ఇంటి పరిసరాలలో నీటి నిలువ లేకుండా చూసుకుంటే, దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయని తద్వారా డెంగు, మలేరియా, చికెన్ గునియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు నుండి రక్షించబడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కె.పుష్పారావు, డిపిఎంఓ ప్రసాద్‌రావు, ఆరోగ్య పర్యవేక్షకులు పి.సన్యాసిరావు సిహెచ్‌ఓ అని పూర్ణిమ, ఆరోగ్య కార్యకర్తలు ఎస్.నర్సింమూర్తి, ఎస్.బంగారమ్మ, డిఈఓ కె.జ్ఞానేశ్వరరావు ఆశా కార్యకర్తలు ఎర్ర ఈశ్వరమ్మ, లక్ష్మి పైలెట్ బి.తాతబాబు, ప్రజలు పాల్గొన్నారు.

## భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సమావేశం

**భీమునిపట్నం, నవంబర్5, ప్రభాతవార్త**




భీమిలి మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశం శనివారం మండల పరిషత్ సమావేశం మం దిరంలో ఎంపిపి డి.వి.ఎస్.ఎస్.ఎన్.రాజు (వాసురాజ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరై మండలంలో ఉన్న వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ మండలంలో మంచినీటి సమస్య ఎక్కువుగా ఉందని దానిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదే శించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.వెంకటరమణ, తహశీల్దార్ కె.వేణుగోపాల్, డిఎల్‌డి చైర్మన్ భీమిలీ జెడ్పిటీసి గాడు వెంకటప్పడు, వైస్‌ఎంపిపి బోని బంగారు నాయుడు, వైసిపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భగవద్గీత 8వ అధ్యాయంపై ప్రవచనాలు

**పియంపాలెం నవంబర్ 5 ప్రభాతవార్త**

వేదాంత ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో భగవద్గీత 8 వ అధ్యాయం అక్షర పరబ్రహ్మ యోగంపై గత మూడు రోజుల నుండి జరుగుతున్న బాగంలో నేటి (ఆదివారం) సాయంత్రం 6.30ని.ల నుండి 7.45 ని.ల ప్రవచనంలో బాగంగా వరకు శ్రీస్వామి పార్థసారధి శిష్యురాలైన సుషీలా అక్షర పరబ్రహ్మ యోగంలో 28 శ్లోకాలు ఉంటాయని ఈ అధ్యాయంలో పరమాత్ముని ఎలా చేరుకోచ్చునో శ్రీకృష్ణుడు అర్జునుడి ద్వారా మానవ జాతికి తెలియపరచారని చెప్పారు. ఈఅధ్యాయము లో ముఖ్యంగా ఈ సృష్టిలోని చరాచర జీవుల సృష్టికంతటికీ తానే మేల కారణమని పరమాత్ముని చేరుకోవాలనే గాఢమైన కోరిక తనను చేరుకోవచ్చునని యద్ భావం తద్ భవతి అని శ్రీకృష్ణుడు తెలిపెనని తెలియజేసారు.

06-11Pg5:Layout 1 11/6/22 12:09 AM Page 1



## భారత్ తొలి ఓటరు నేగీ మృతి



సిమ్లా, నవంబరు 5: స్వతంత్ర భారత్ తొలి ఓటరు, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన 106 యేళ్ల శ్యామ్ శరణ్ నేగీ శనివారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మృతిచెందినట్లు నేగీ కుటుంబసభ్యులు వెల్లడించారు. మూడు రోజుల క్రితమే ఆయన రాబోయే శాసనసభ ఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. హిమాచల్‌లోని కిన్నౌర్‌కు చెందిన నేగీ, 1917 జులై 1న జన్మించారు. స్కూల్ టీచర్‌గా పని చేసిన ఆయన, స్వాతంత్ర్యం తర్వాత దేశంలో 1951లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. నిజానికి తొలి సార్వత్రిక ఎన్నికల్లో చాలా దశలు 1952 ఫిబ్రవరిలో జరిగినప్పటికీ, హిమాచల్ ప్రదేశ్‌లో మాత్రం వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అక్కడ 5 నెలలు ముందుగానే జరిగాయి. ఆ యేడాది అక్టోబరు 25న జరిగిన ఎన్నికల్లో ఓటువేసిన తొలి వ్యక్తి ఆయనే కావడం విశేషం. అప్పటి నుంచి ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుంటూ వస్తున్నారు. వందేళ్లు దాటినా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఎన్నికల్లో ఆయన ఓటు వేయడం ఇది 34వ సారి. నేగీ అనారోగ్య దృష్ట్యా అధికారులే ఆయన ఇంటికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించారు. నేగీ మృతిపట్ల హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి జైరాం ఠాకూర్ విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సంతాపం ప్రకటించారు. నేగీ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేసింది.

# అధికారంలోకి వస్తే లక్ష ఉద్యోగాలు

●300 యూనిట్ల ఉచిత విద్యుత్ ●రైతులకు గిట్టుబాటుధరల కల్పన ●హిమాచల్‌లో మేనిఫెస్టో విడుదలచేసిన కాంగ్రెస్



సిమ్లా,నవంబరు 5: హిమాచల్‌ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులకు పాత పింఛన్ విధానం అమలుచేస్తామని, లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. శనివారంఎన్నికల సందర్భంగా తన మేనిఫెస్టోను విడుదలచేసింది. ఈనెల 12వ తేదీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో హిమాచల్ కాంగ్రెస్ తన ఎన్నికల హామీలు కుమ్మరిస్తోంది. ఉచితాలపై తామేమీ తక్కువతినలేదన్నట్లు పార్టీ 300 యూనిట్లవరకూ నెలవారీ ఉచిత విద్యుత్ అందిస్తామని, 18 నుంచి 60 ఏళ్లవారికి నెలవారీ 1500 భత్యం కల్పిస్తామని ప్రతిబింబించింది. అలాగే అధికారంలోకి వచ్చినవెంటనే పాత పింఛన్ విధానం అమలుకు తెస్తామని వ్యవసాయం, ఉద్యాన వనన కమిషన్ ఏర్పాటు చేస్తామని, ఇందు కోసం రైతులు, ఉద్యానవన ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతామన్నారు. యాపిల్‌తోపాటు ఇతర పండ్లకు కూడా గిట్టుబాటుధరలు కనీస కొనుగోలుధరలు కల్పిస్తామని వెల్లడించారు. అలాగే అధికారంలోకి వచ్చినప్పటినుంచి లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రతి గ్రామంలోను మొబైల్ క్లినిక్‌లు ఏర్పాటుచేస్తామని వెల్లడించింది. స్టార్టప్ యూనిట్ల యువత ఏర్పాటుకు ప్రోత్సహిస్తామని, పరిశ్రమలు ఇందుకోసం అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలోను నిధులు ఏర్పాటు చేస్తామన్నారు. వడ్డీరహిత రుణాలను యువతకు అందుబాటులోకి తెస్తామని వెల్లడించింది. హిమాచల్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రాజీవ్‌శుక్లా, ఛత్తీస్‌ఘఢ్ ముఖ్యమంత్రి భూపేష్ భాగెల్ పార్టీ ప్రచారకమిటీ ఛైర్మన్ సుఖ్విందర్‌సింగ్ సుఖు కాంగ్రెస్‌రాష్ట్ర అధ్యక్షుడు ప్రతిభాసింగ్‌లు సంయుక్తంగా సిమ్లాలో ఈమేనిఫెస్టోను విడుదల చేశారు. గ్రామీణ పర్యాటకరంగం వృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని స్మార్ట్ విలేజ్‌ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు తెలిపారు. పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే అన్ని హామీల అమలుకు కార్యాచరణ ప్రతిపాదిస్తున్నారు. పార్టీకి ఎప్పుడూ ప్రజలకిచ్చిన హామీలను అమలుచేసే సాంప్రదాయం ఉందన్నారు. బిజెపి తరహాలో తమ పార్టీ కొనసాగదని, ఆపార్టీ ముందు హామీలిచ్చి తర్వాత విస్మరిస్తుందన్నారు. కేబినెట్‌మొదటి సమావేశంలోనే లక్ష కొలువుల భర్తీకి ఆమోదం తెలుపుతామన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల స్థానాల్లో భర్తీచేస్తామని, యువతకు అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.వృద్ధాప్య పింఛన్లు పెంచుతామని, 75 ఏళ్లకుపైబడినవారికి ప్రత్యేక సామాజికభద్రత పథకం అమలుచేస్తామని తెలిపారు. అధికారంలోని బిజెపిపై విరుచుకుపడిన శుక్లా హిమాచల్‌ప్రదేశ్‌లోని బిజెపి ప్రభుత్వం అన్నిరంగాల్లోను విఫలం అయిందని, అవినీతి అరికట్టడంలోను, ధరల పెరుగుదల, నిరుద్యోగం పెరుగుదలను అరికట్టలేకపోయిందన్నారు. సమిష్టి నాయకత్వంతో హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు.

## జెజె ఆసుపత్రిలో 130యేళ్లనాటి సొరంగం



ముంబయి: దేశంలో పురాతన విగ్రహాలు, ప్రాచీన సొరంగాలు బయటపడుతుండటం సహజమే. అదే దారిలో మహారాష్ట్ర రాజధాని ముంబయిలో బ్రిటిష్ కాలంనాటి సొరంగం ఒకటి బయట పడింది. జెజె ఆసుపత్రి ప్రాంగణంలోగుర్తించారు. ఆసుపత్రిలో కొన్ని చోట్ల నీరు లీక్ అవుతుండటంతో ఆ నీటి లీకేజిని అరికట్టేందుకు తవ్వకాలు జరుపుతుండగా ఈ రహస్య సొరంగం బయట పడింది.ముంబయిలోని ఈగ్రాంట్ మెడికల్ కాలేజి, సర్‌జెజె గ్రూపు ఆసుపత్రుల్ని జెజె ఆసుపత్రులు అని పిలుసానతరు. మొదట్లో మహిళలు, పిల్లలకు వైద్యసదుపాయం అందించే వారు.ఆభవనాన్ని తర్వాత కళాశాలగా మార్చారు. 132 ఏళ్లనాటిసొరంగం ఇపుడు బయటపడింది. 200 మీటర్ల పొడవైన ఈ సొరంగం పునాదిరాయిలో 1890 సంవత్సరం అని రాసి ఉంది. గతంలో జమ్ముకాశ్మీర్‌లోకూడా ఇలాంటి సొరంగం బయ టపెట్టారు. సరిహద్దు వెంబడి 150 మీటర్ల పొడ వున్న రహస్య సొరంగ మార్గాన్ని జవాన్లు కనిపె ట్టారు. భారత్‌లోకి చొరబడేందుకు ఉగ్రవాదులు ఆసొరంగం వినియోగించి ఉంటారని అప్పట్లో ఆర్మీ జవాన్లు భావించారు. అయితే లోపల భారీ సొరంతం ఉందని, ఎందుకోసం ఈ సొరంగం నిర్మించిందీ తెలియ రాలేదు. వివరాలపై పురా వస్తు అధికారులు అధ్యయనం చేస్తున్నారు. రాజుల కాలం నాటిదా లేక బ్రిటిష్ కాలంలోనే ఈ సొరంగం నిర్మించారా అన్నది ప్రస్తుతం నిర్ధారణ కావాల్సి ఉంది.

## తనపైకి చెప్పు విసిరారని రోడ్డు అనుమతివ్వని బీహార్ సిఎం

### జన్‌సంవాద్‌లో ప్రశాంత్‌కిశోర్



పాట్నా, నవంబరు 5: బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌పై రాజకీయవ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ తనదైన బాణిలో విమర్శలు సంధిస్తున్నారు. తాజాగా మరోసారి సంచలన విమర్శలుచేసారు. 15 ఏళ్లక్రితం తన ర్యాలీపై ఒక వ్యక్తి షూ విసిరినందుకు ఓప్రాంతంలో రోడ్డునిర్మాణానికి అనుమతివ్వలేదని ఆరోపించారు. పశ్చిమ చంపారన్ జిల్లాయోగాపట్టి బ్లాక్‌లో జన్‌సంవాద్ కార్యక్రమంలో ప్రశాంత్ ప్రజలతో ముచ్చటించారు. కేవలం ర్యాలీలో ఒక వ్యక్తి తన స్టేజిపైకి షూ విసిరిన కారణంగా ఆప్రాంత ప్రజలపై నితీష్ కక్ష కట్టారని ఆరోపించారు. ఆకారణంతోనే పశ్చిమ చంపారన్ జిల్లాలోని నావల్‌పూర్‌నుంచి జిల్లాకేంద్రం బేటియాను కనెక్ట్ చేసిన 32 కిలోమీటర్ల రహదారిని ఇప్పటికీ నిర్మించలేదన్నారు. అక్కడి రహదారి దుస్థితి గురించి ఆరాతీస్తే స్థానికులే స్వయంగా ఈ సమాచారం అందించారన్నారు. సరైన దారిలేక ప్రజలు నానా ఇబ్బందులుపడుతున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. ఆమార్గంలో తాను ప్రయాణిస్తున్నంతసేపూ దగ్గుతూనే ఉన్నానన్నారు. ఇక రోజు ప్రయాణించే స్థానికులపరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్థంచేసుకోవాలన్నారు. కేవలం చెప్పు విసిరారనే కారణంతో మొత్తం గ్రామాలప్రజలను ఇబ్బంది పెట్టడం దారుణమని ప్రశాంత్ పేర్కొన్నారు. స్థానికులు మేల్కొంటే పరిస్థితుల్లో మార్పులు తప్పవని సూచించారు. రాబోయే తరాలకోసమైనా ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు. అలాగే తాను ఇంకా ఏ రాజకీయ పార్టీ పెట్టలేదని, ఓట్లకోసం పాదయాత్రచేయడంలేదని ప్రశాంత్ అన్నారు. చమరోవైపు పికె ఆరోపణలపై జెడియునేతలు విరుచుకుపడుతున్నారు. తమ సిఎంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు.

## కొడుకుని ఎత్తుకుని కలెక్టర్ స్పీచ్

### కేరళలో వైరల్ అయిన విడియోలు



తిరువనంతపురం, నవంబరు 5: కేరళలోని ఓ కలెక్టర్ తన బిడ్డను ఎత్తుకుని స్పీచ్ ఇవ్వడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆమె తీరుకు కొందరు విమర్శిస్తే మరికొందరు ప్రశంసిస్తున్నారు. కలెక్టర్ దివ్య అయ్యర్ తన మూడున్నరేళ్ల కొడుకు మల్హార్‌ని కేరళలో జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవానికి తీసుకెళ్లారు. ఆ కార్యక్రమంలో దివ్య తన బిడ్డను ఎత్తుకుని ప్రసంగించారు. ఆ విడియోని రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ ఈవెంట్ నిర్వాహకుల్లో ఒకరయిన చిట్టయం గోపకుమార్ తన ఫేస్‌బుక్‌పేజిలో షేర్‌చేసారు. దీనితో ఆ విడియో వివాదానికి దారితీసింది. అందులో అడూర్ ఇంటర్నేషనల్ ఫిలింఫెస్టివల్ ముగింపు వేడుకలో ప్రసంగానికి ముందు పతనంతిట్ట జిల్లా కలెక్టర్ దివ్య అయ్యర్ తన కుమారుడు మల్హార్‌తో కలిసి వేదికపై కూర్చోవడం ఆ అబ్బాయితో ముచ్చటిస్తున్న దృశ్యాలున్నాయి. అంతేకాకుండా వేదికపై ప్రసంగించాల్సిన సమయంలో లేచి నిలపడినపుడు తన కొడుకుతో ఆప్యాయంగా మాట్లాడటం కూడా చూడవచ్చు. అయితే ఆమె అలా స్పీచ్ ఇవ్వడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఉన్నతాధికారి స్థానంలో ఉన్న దివ్య తన కొడుకుతో ప్రైవేటు కార్యక్రమానికి వెళ్లడం సరికాదని అన్నారు. మరికొందరు ఆమె ఓవర్ యాక్షన్ చేసిందని కూడా అన్నారు. కొందరు మాత్రం కలెక్టర్‌కు మద్దతిచ్చారు. చాలామంది మహిళలు ఇది మీ సమస్య మాత్రమే కాదు అంటూ వ్యాఖ్యలు చేసారు. కలెక్టర్ దివ్యకు పెద్ద వ్యక్తులు కూడా అండగా నిలిచారు. విమర్శలపై ధీటుగా ఆమె సమాధానం ఇచ్చారు. ఈ విమర్శలపై దివ్య కూడా కౌంటర్ ఇచ్చారు. తాను 24 గంటలపాటు అమ్మను, అలాగే నిరంతరం జిల్లాకలెక్టర్‌ని అని మహిళలు జీవితంలో నిరంతరం అన్ని పాత్రలు పోషిస్తారు. ఇక్కడ మేం షిఫ్టులు చేయలేం అని చెప్పారు. తాను తన పదవీబాధ్యతలను జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకుంటానని చెప్పుకొచ్చారు. తన కొడుకు మంచి సమయాన్ని కేటాయించడానికి విభిన్న అనుభవాలను అందించడానికి ప్రయత్నిస్తానని చెప్పారు.

## లగేజి కంపార్టుమెంట్‌లో అగ్నిప్రమాదం



### బోగీలువేరుచేసి రైలును పంపిన అధికారులు

ముంబయి, నవంబరు 5: శాలిమార్ ఎల్టీటి ఎక్స్‌ప్రెస్ రైల్లో అగ్నిప్రమాదం జరిగింది. రైలు ఇంజన్ వెనుక ఉండే లగేజ్ కంపార్టుమెంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. లోకోపైలట్ వెంటనే గమనించి రైలును నిలిపివేసాడు. ప్రమాదానికి సంబంధించిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలిపాడు. దాంతో వారు సెంట్రల్ రైల్వే అధికారులకు తెలిపాడు. ఇంజన్‌ను, రైల్‌లోని ప్రయాణీకులున్న బోగీలను మంటలు చెలరేగిని లగేజ్ కంపార్టుమెంట్‌నుంచి వేరుచేసారు. తర్వాత ప్రయాణీకుల బోగీలతో రైలును అక్కడి నుంచి పంపించి వేసారు. మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతంలో శనివారం ఉదయం 8.43 గంటలకు ఈ ప్రమాదంజరిగింది. లగేజ్ కంపార్టమెంట్‌లో చెలరేగిన మంటలవల్లప్రయాణీకుల బోగీలకు ఎలాంటిహాని వాటిల్లలేదని అధికారులు చెప్పారు. ఈప్రమాదం ఎలా జరిగిందన్న వివరాలు తెలియాల్సి ఉంది. దర్యాప్తుచేస్తున్నట్లు ముంబయి సెంట్రల్‌రైల్వే సిపిఆర్‌ఒ పేర్కొన్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను వెలికి తీసేందుకు సమగ్ర విచారణజరిపిస్తున్నట్లు ఆయన తెలిపారు. మరోవైపు ముంబయిలోని చబిల్దాస్ ఇంగ్లీష్ మీడియా స్కూలు టెర్రస్‌పై బుధవారం ఎల్పీజి గ్యాస్ సిలిండర్‌పేలి పెదనద ఎత్తున మంటలు అలుముకున్నాయి. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్కూలు ఆవరణలో పార్కుచేసిన రెండు కార్లు దెబ్బతిన్నట్లు స్థానిక కార్పొరేషన్ అధికారులు తెలిపారు. అలాగే ఈనెల ఒకటవ తేదీ అమ్రావతిలోని పింపాల్ విహార్‌లో రాష్ట్ర రవాణాశాఖ బస్సులో మంటలు చెలరేగాయి. అయితే అందులో ఉన్న 35 మంది ప్రయాణీకులు సురక్షితంగా ఉన్నారు.

# సుస్థిర ప్రభుత్వం కోరుతున్న హిమాచల్ ఓటర్లు

## సుందర్‌నగర్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ



సుందర్‌నగర్(హిమాచల్‌ప్రదేశ్), నవంబరు 5: హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు బిజెపితో ఉండాలని కోరుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోడీ శనివారం అన్నారు. ఇక్కడి జనం ఎప్పుడూ శీఘ్రమైన ప్రగతికి స్థిరమైన ప్రభుత్వం ఉండాలని కోరుకుంటారని, ఈ రాష్ట్రంలో అటువంటి స్థిరమైన ప్రభుత్వం అవసరమెంతైనా ఉందని ఆయన అన్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికలు ఎంతో ప్రత్యేకమైనవని, ఈ నెల 12న ఇక్కడి ఓటర్లు కేవలం వచ్చే ఐదేళ్ల కోసం ఓటు వేయాలనుకోవడం లేదని మండి జిల్లాలోని సుందర్‌నగర్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో మోడీ అన్నారు. ఇక్కడి ప్రజలు ఈ నెల 12న తాము వేసే ఒక్కో ఓటు ద్వారా రాష్ట్రంలో వచ్చే 25 ఏళ్లలో జరగనున్న అభివృద్ధి గురించి కోరుకుంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జైరామ్‌ఠాకూర్ స్వంత జిల్లా అయిన మండిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో సిఎం కూడా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఇదిలా ఉండగా ప్రధాని మోడీ ప్రసంగిస్తూ.. కొద్ది వారాల క్రితమే భారత్ తన 75వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నదని అన్నారు. మరో పాతిక సంవత్సరాల్లో భారత్ తన వందవ స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకుంటుందని, అదే రెండున్నర దశాబ్దాల కాలంలోనే హిమాచల్‌ప్రదేశ్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తవుతాయని ప్రధాని అన్నారు. ఈ దృష్ట్యా రాగల 25 యేళ్ల కాలం అటు దేశానికి, ఇటు పర్వత సానువులతో నిండిన హిమాచల్ ప్రదేశ్‌కు ఎంతో కీలకమైనవని ఎన్నికల ర్యాలీలో గుర్తు చేశారు. రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వంతోపాటు అభివృద్ధి త్వరితగతిన సాధించాల్సిన అవసరమెంతైనా ఉందని, ఈ విషయాన్ని హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు ముఖ్యంగా యువత బాగా అర్థం చేసుకున్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేశం సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన సేవాభావానికి, సమభావానికి కట్టుబడి ఉండే పార్టీ బిజెపియేనని అది స్థిరమైన ప్రభుత్వాన్ని అందిస్తుందని ఇక్కడి ప్రజలకు తెలుసనని ప్రధాని మోడీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికే మళ్లీ పట్టం కట్టాలని ప్రజలు నిర్ణయించుకున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**హిమాచల్‌ప్రదేశ్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదు** హిమాచల్‌ప్రదేశ్ చాలా చిన్న రాష్ట్రమని కాంగ్రెస్ ఎప్పుడూ నిర్లక్ష్యం చేస్తు న్నదని, లోక్‌సభలో ఈ రాష్ట్రం నుంచి ముగ్గురు, నలుగురు ఎంపీల కన్నా ఎక్కువ ప్రాతినిధ్యం వహించలేదని బాగా చిన్నచూపు చూసేదని ప్రధానమంత్రి మోడీ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. సుందర్‌నగర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. కలిసిఉంటేనే రాష్ట్రం ముందుకు సాగుతుందని అందుకోసమే ఇక్కడి ఓటర్లు మళ్లీ బిజెపిని అధికారంలోకి తీసుకురాబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతితో నిండిపో యిందని, ఎంతో సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ పార్టీ అవినీతి చివరకు రక్షణ రంగానికి కూడా పాకిందని ప్రధాని దుయ్యబట్టారు.

## పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌కు రూ.3651కోట్ల నికరలాభం

న్యూఢిల్లీ, నవంబరు 5: ప్రభుత్వరంగంలోని పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ గడచిన ఆరునెలల కాలానికిగాను 7451 కోట్ల నికర ఆదాయం సాధించింది.మొత్తం స్థూల రాబడులను పరిశీలిస్తే 22,518 కోట్ల రూపాయలుగా ఉంది. గత ఏడాది ఇదేకాలంతోపోలిస్తే వరుసగా 11శాతం, ఎనిమిదిశాతంచొప్పున వృద్ధిని సాధించింది. అలాగే రెండోత్రైమాసికానికిగాను పవర్‌గ్రిడ్ 3650 కోట్ల రాబడులుసాధించింది. కంపెనీ మొత్తం ఆదాయవనరులు 11,349 కోట్లుగా ఉంది. వార్షిక పద్ధతిన చూస్తే ఎనిమిదిశాతం వ1ద్ధిని నమోదుచేసింది. పన్నులు చెల్లింపుల అనంతరం నికరలాభాలు, ఆదాయవ నరులను చూస్తే 3651 కోట్లు లాభం, 11,190 కోట్లు ఆదా యంగా కంపెనీ ప్రకటించింది. అలాగే ఆరునెలల కాలానికి గాను పన్నులు చెల్లింపుల అనంతరం మొత్తం రాబడి 7417 కోట్లుకాగా స్థూల రాబడి 22,207 కోట్లుగా కంపెనీ ప్రకటించింది. కంపెనీ ఇప్పటివరకూ 3219 కోట్ల మూలదన వ్యయం నమోదు చేసింది. కంపెనీ మూలధనంగా ఆస్తుల విలువ 3133 కోట్లుగా ఉంది. కంపెనీ స్థూల ఆస్తులు సమిష్టిగాచూస్తే మొత్తం 2,67,256 కోట్లుగా ఉందని కంపెనీ ప్రకటించింది. పవర్‌గ్రిడ్ బోర్డు డైరెక్టర్లు తాత్కాలిక డివిడెండ్‌ప్రతి షేరుకు రూ.5 చొప్పున ప్రకటించారు. రెండోత్రైమాసికంలో పవర్‌గ్రిడ్ నీముచ్‌ట్రాన్స్‌మిషన్ కంపెనీని కొనుగోలుచేసింది. తూర్పు, ఉత్తరప్రాంతాల పవర్‌గ్రిడ్‌లకోసం వ్యవస్థను పటిష్టంచేసే బిడ్డరుగా నిలిచింది. ఇక సరిహద్దుల్లో ఇంధన బదలీ సామర్థ్యం పెంచేందుకుగాను పవర్‌గ్రిడ్ నేపాల్ విద్యుత్ ఏజెన్సీ, బుత్వాల్ గోరక్‌పూర్‌క్రాస్‌బోర్డర్ పవర్‌ట్రాన్స్‌మిషన్ సంస్థలతో జాయింట్ వెంచర్‌గా పనిచేస్తోంది. భారత్‌వైపు 400 కెవి గోరక్‌పూఏర్‌లోను, నేపాల్‌వైపు ముత్వాల్ ట్రాన్స్‌మిషన్‌లైన్లను అభివృద్ధిచేస్తుంది. ఈ త్రైమాసికం చివరినాటికి పవర్‌గ్రిడ్ మొత్తం 1,72,982 కిలోమీటర్ల నిడివికలిగిన ట్రాన్స్‌మిషన్ లైన్లు, 267 సబ్‌స్టేషన్లు, 486,592 మెగావాట్ల విద్యుత్ పంపిణీ సామర్థ్యంతో ఉందని కంపెనీ వెల్లడించింది. పర్యవేక్షణ, నిర్వహణ సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, డిజిటైజేషన్‌తో పవర్‌గ్రిడ్ సగటున 99.82శాతం వ్యవస్థను మరింత పటిష్టంచేసుకోగలిగిందని కంపెనీ వివరించింది.

## భారత్‌కు చమురు సరఫరా చేసేందుకు మేం రెడీ: ఇరాన్



న్యూఢిల్లీ, నవంబరు 5: భారత్‌కు ముడి చమురు సరఫరాను పునః ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ అంశంపై భారత అధికారులతో మాట్లాడినట్లు, అయితే ఇరుదేశాల జాతీయ ప్రయోజనాలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని భారత్‌లో ఇరాన్ రాయబారి ఇరాజ్ ఇలాహి అన్నారు. మరోవైపు అక్టోబరు 26న ఇరాన్‌లోని షిరాజ్‌లో షా-ఎ-చెరాగ్ నేల షియా ముస్లింల ప్రార్థనస్థలంపై ఉగ్రవాదులు దాడి చేసిన అంశాన్ని ప్రస్తావిస్తూ ఇస్లామిక్ స్టేట్‌తో పోరాడేందుకు ఆసియా రీజియన్‌లోని దేశాలు ఉమ్మడిగా ప్రయత్నించాలని ఇలాహి పిలుపునిచ్చారు. షా-ఎ-చెరాగ్‌లోని ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఢిల్లీలో ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇలాహి మాట్లాడుతూ చమురు వ్యాపారంలో భారత్, ఇరాన్ మంచి స్నేహితులు అనడంలో ఏమాత్రం సందేహం లేదు.గతంలో భారత్ చమురు అవసరాలను ఇరాన్ తీర్చేది.అయితే కొన్ని ఆంక్షలవల్ల చమురు సరఫరాకు అంతరాయలు ఏర్పడ్డాయి. భారత్‌కు చమురు అవసరాలు తీర్చడంలో ఇరాన్ ముందుంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ఇదే విషయాన్ని భారత్‌లో చాలా సార్లు చెప్పాం. తమ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఇరుదేశాలూ ఆమోదయోగ్యమైన నిర్ణయాన్ని తీసుకుంటాయని ఆశిస్తున్నా అని ఆయన పేర్కొన్నారు. భారత్‌కు చమురు సరఫరా చేసిన మూడు ప్రధాన దేశాల్లో ఇరాన్ ఒకటిగా ఉండేది. అయితే 2019లో అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఆ దేశంనుంచి ముడిచమురు కొనుగోలును భారత్ నిలిపివేసింది. ఈ అంశంపై ఇరాన్ పలుమార్లు భారత్‌తో సంప్రదింపులు జరిపింది.ఈవిషయమై ఇటీవల ఉజ్బెకిస్థాన్‌లో నిర్వహించిన షాంగై కోపరేషన్స్ సమావేశాల్లో ఆ దేశ అధ్యక్షుడు ప్రధాని మోడీతో కూడా చర్చించారు.

## ఆరెస్సెస్ కవాతుపై నిబంధనలు విధించిన మద్రాస్ హైకోర్టు

### హిందూ సంఘాలు అభ్యంతరాలు



చెన్నై, నవంబరు 5: తమిళనాడులో ఆరెస్సెస్ నిర్వహించ తలపెట్టిన కవాతుపై సందిగ్ధం నెలకొంది. నవంబర్ 6వ తేదీన తలపెట్టిన కవాతును రద్దు చేయాలని ఆరెస్సెస్ నిర్ణయించుకుంది. మద్రాస్ హైకోర్టు కవాతు నిర్వహణకు అనుమతి ఇచ్చినప్పటికీ ప్రత్యేక షరతులు విధించడంపై హిందూ సంఘాల విభాగం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తమిళనాడు ప్రభుత్వ ఆదేశాలను పక్కనపెడుతూ మొత్తం 50 ప్రాంతాలకుగాను 44 ప్రాంతాల్లో కవాతు నిర్వహణకు మద్రాస్ హైకోర్టు అనుమతులు ఇచ్చింది. మతపరమైన సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తింపు పొందిన ఆరు చోట్ల మాత్రం ఇప్పుడు మార్చ్ నిర్వహించవద్దని కావాలనుకుంటే మరో రెండు నెలల తర్వాత కవాతు నిర్వహించుకోవచ్చని తెలిపింది. అయితే ఆ 44 ప్రాంతాల్లో కూడా రోడ్లపై, ఇతర ప్రాంగణాల్లో కాకుండా, మైదానాలు, స్టేడియం లేదంటే ఆడిటోరియంలలో మాత్రమే నిర్వహించాలని షరతు విధించింది. కవాతులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఒకవేళ ఏదైనా తేడా జరిగితే పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని మద్రాస్ హైకోర్టు, ఆరెస్సెస్‌కు స్పష్టం చేసింది. అయితే ఈ ఆదేశాలపై ఆరెస్సెస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కశ్మీర్, పశ్చిమబెంగాల్, కేరళ, ఇతర ప్రాంతాల్లో రూట్ మార్చ్‌లను నిర్వహించిన విషయాన్ని ప్రస్తావిస్తూ తమిళనాడులో మాత్రం ఇలా సమ్మేళన ప్రాంగణంలో నిర్వహించుకోవడంతోపాటు మద్రాస్ హైకోర్టు తీర్పును సవాల్ చేసేందుకు సిద్ధమైంది. అంతకుముందు తమిళనాడు ప్రభుత్వం కేవలం మూడు చోట్ల మాత్రమే కవాతులను నిర్వహణకు అనుమతి ఇవ్వగా మద్రాస్ హైకోర్టు జోక్యంతో ఆరెస్సెస్‌కు ఊరట లభించింది. ఓ ముస్లిం రాజకీయ సంఘంపై కేంద్రం నిషేధం విధించడం,కోయంబత్తూర్ పేలుళ్ల నేపథ్యంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లవచ్చని తమిళనాడు పోలీస్‌శాఖ ఆరెస్సెస్ కవాతుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వచ్చింది.

## బాటిల్ నిండా దోమలతో కోర్టుకెళ్లిన గ్యాంగ్‌స్టర్



ముంబై, నవంబరు 5: జైల్లో దోమల బెడద తీవ్రంగా ఉందని చెప్పేందుకు ఓ దోషి విచిత్ర పంథాను ఎంచుకున్నాడు. ఓ బాటిల్‌లో చనిపోయిన దోమలతో కోర్టుకు వెళ్లాడు. విచారణ సందర్భంగా ఆ బాటిల్‌ను చూపించి, దోమల బారి నుంచి రక్షించుకునేందుకు తనకు దోమ తెరను ఏర్పాటు చేయాల్సిందని కోర్టును కోరాడు. పలుకేసుల్లో నిందితుడైన గ్యాంగ్‌స్టర్ ఎజాజ్ లక్డావాలా ప్రస్తుతం ముం బైలోని తలోజా జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. అతడు అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం మాజీ అనుచరుడు కూడా. అయితే తలోజా జైల్లో దోమల బెడద తీవ్రంగా ఉందని, తన గదిలో దోమ తెరఏర్పాటు చేయాల్సిందిగా సెషన్స్ కోర్టులో దరఖాస్తు దాఖలు చేశాడు. ఈ పిటిషన్‌కు సంబంధించి విచారణ జరగ్గా ఎజాజ్ హాజరయ్యాడు. జైలు గదిలో తాను చంపిన దోమలను ఓ ప్లాస్టిక్ బాటిల్ లో నింపి దాన్ని కోర్టుకు తీసుకువచ్చాడు. విచారణ సందర్భంగా ఆ బాటిల్‌ను చూపిస్తూ జైల్లో పరిస్థితి ఇదీ అని, రక్షణగా దోమ తెర ఏర్పాటు చేసేలా ఆదేశించాలని కోర్టును కోరాడు. 2020లో తాను అరెస్టయిన సమయంలో ఓ దోమతెర ఏర్పాటుచేశారని, కానీ భద్రత కారణాలను చూపిస్తూ కొద్ది రోజులకు దాన్ని తొలగించారని పేర్కొన్నాడు.అయితే వాదనలు విన్న తర్వాత ఆ పిటి షన్‌ను కోర్టు కొట్టివేసింది. దోమలబారి నుంచి కాపాడుకునేందుకు దోమ తెరలేవాడుకోవాల్సిన అవసరంలేదని, ప్రత్యామ్నాయంగా ఓడోమోస్‌లేదా దోమలను అరికట్టేఇతర సాధనాలను వాడాలని స్పష్టం చేసింది.

## ప్రపంచదేశాల్లో 63.74 కోట్లకు చేరిన వైరస్ బాధితులు

### 66.04 లక్షలకు పెరిగిన కరోనా మృతులు

జెనీవా, నవంబరు 5: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. శనివారం నాటికి మొత్తం కేసులు 63.74 కోట్లకుపైగా నమోదయినట్లు తేలింది.కాగా చికిత్సపొందుతూ 66.04 లక్షలమందిచనిపోయారు. మరో 36,068 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.69 కోట్లకుపైబడితే మరో 1.38 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 23.50 కోట్లమందికి వైరస్‌సోకి 19.46 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 22.83 కోట్లకుపైగానమోదుకాగా మరో 47.09 లక్షలమంది ఇప్పటికీ చికిత్సల్లో ఉన్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.80 కోట్లకుపైగా కరోనా కేసులురాగా వాటిలో 15.55 వరకూ మరణాలున్నట్లు తేలింది. రికవరీలు 11.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.67 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.45కోట్లకుపైగా కేసు లు నమోదుకాగా 14.90 లక్షలమందిచనిపోయారు. రిక వరీలు 18.77 కోట్లవరకూ ఉన్నాయి. మరో 53 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశా ల్లో మొత్తం 6.44 కోట్లమందికి వైరస్ సోకి 13.33 లక్ష లమంది చనిపోయారు. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.25 లక్షలమంది ఇప్పటికీ ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నట్లు తేలింది.ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదు కాగా వారిలో 2,58 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.15లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడు తున్నారు. ఇక 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.26కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,707మంది చనిపోయారు. రికవరీలు 1.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,44,564మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.



## ఒక్క రోజులో కరోనా కేసులు 1080,మృతులు 5

### దేశంలో మొత్తం బాధితులు 4,46,59,447

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్5:భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 1080 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో బాధితుల సంఖ్య 4,46,59,447కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,13,761మంది కోలుకోగా 15,200మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,486కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 81,32,954కి చేరగా,79,82,858మంది వరకు కోలుకున్నారు. 1,48,391మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,22,869కిచేరింది.అందులో 67,48,514మంది కోలుకున్నారు. 71,410మంది మరణించారు.కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,69,409కిచేరింది.అందులో 40,27,267మంది కోలుకున్నారు.40,299మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య35,92,577కి చేరింది. అందులో 35,53,305మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

# శాకుంతలం..తాజా కబుర్లు



సౌత్‌స్టార్‌బ్యూటీ సమంత ప్రధానపాత్రలోనటిస్తున్న చిత్రాల్లో భారీ చిత్రంలోశాకుంతలం ఉంది.. భారీ సెట్టింగ్‌లు, పీరియాడిక్ సినిమాల స్పెషలిస్టు దర్శకుడు గుణశేఖర్ తెరకెక్కిస్తున్నారు.. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈచిత్రం ఇపుడు పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.. ఈచిత్రంపైమంచి అంచనాలు ఏర్పడిన సంగతి వదితమే.. తాజాగా మేకర్స్ ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను అందించారు.. మోషన్ పోస్టర్ టీజర్‌ను రిలీజ్ చేసి ఈచిత్రాన్ని కూడ 3డిలో కొత్త రిలీజ్ డేట్‌ను అతిత్వరలో ప్రకటిస్తామని కన్ఫర్మ్‌చేశారు. కాగా ఇందులో మాత్రం భారీ సెట్టింగ్‌లతోపాటు సంగీత దర్శకుడు మణిశర్మ ఇచ్చిన నేపథ్యగీతం..ఈచిత్రానికిమరింత గ్రాండియర్ తెచ్చిపెట్టేలా అన్పిస్తోంది. చాలా కాలం తర్వాత మణిశర్మ నుంచి ఇలాంటి గ్రాండియర్ ట్యూన్‌రావటం కూడ ఫ్యాన్స్‌కు మంచి ట్రీట్ కానుందని తెలిసింది.. ఈచిత్రాన్ని దిల్ రాజు గుణ టీం వర్క్స్ నిర్మాణం వహిస్తున్నారు.. దేవ్ మోహన్ మేల్‌లీడ్ రోల్‌లో కన్పించబోతున్నారు.

# సూపర్‌స్టార్ స్పెషల్ రోల్..



సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు సంబంధించి నూతనచిత్రంపై అభిమానులు చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. తలైవర్ 170వ సినిమా అనౌన్స్ అవుతుందా అని ఎగ్జయిటింగ్‌గా ఉన్నారు.. ఆయన స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చే చిత్రంపై శనివారం అధికారికంగా అప్‌డేట్ వచ్చింది.. లాల్ సలాం..అనే చిత్రంలో తమిళ హీరో విష్ణువిశాల్, విక్రాంత్ సంతోష్ హీరోలుగా నటిస్తున్నారు. ఈచిత్రాన్ని ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు.. వారు తమ చిత్రంలో రజనీ స్పెషల్ అప్పియరెన్స్ ఇవ్వనున్నట్టు కన్ఫర్మ్‌చేశారు. దీంతో ఇపుడు తలైవర్ అభిమానులకు మంచి పండుగలాంటి కబురు అందించింది.. ఈచిత్రానికి ఎఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. శనివారం ఉదయం పూజా కార్యక్రమాలతో ఈచిత్రం ప్రారంభమైంది.

# 'వాల్తేరు వీరయ్య'లో ఊర్వశి రౌతేలా స్పెషల్ సాంగ్



మెగాస్టార్ చిరంజీవి మెగా మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ వాల్తేరు వీరయ్య.. బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ క్రేజీ ప్రాజెక్టులో ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలు ఉంటాయి. మాస్ మహా రాజా రవితేజ ప్రజెన్స్ సినిమాకు బిగ్గెస్ట్ ఎట్రాక్షన్. చిత్రంలో చిరంజీవి , రవితేజ ఇద్దరిపై మెగా మాస్ నంబర్ ఉంది. ఈ పాటను హైదరాబాద్‌లో చిత్రీకరించారు.. అంతే కాదు.. ఈసినిమాలో మెగాస్టార్ చిరంజీవి , గ్లామరస్ క్వీన్ ఊర్వశి రౌతేలాపై ఓ భారీ సెట్‌లో ఓ స్పెషల్‌సాంగ్ చిత్రీకరించనున్నారు. దీనికోసం దేవిశ్రీ ప్రసాద్ ఫుల్ ట్యాపింగ్ నంబర్‌ను స్కోర్ చేయగా, టాప్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు.. లావిష్ ప్రొడక్షన్ డిజైన్‌కు పేరుపొందిన మైత్రీ మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తోంది..సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అంచనాలను పెంచుతోంది.. తప్పకుండా ఈ చిత్రం థియేటర్లలో ప్రేక్షకులకు ఒక పండుగలా ఉంటుంది.. ఈ చిత్రంలో చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మైత్రీ మూవీమేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మించగా, జికెమోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 2023 సంక్రాంతికి ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం'..

వెర్సటైల్ హీరో అల్లరి నరేష్ ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం అనే ఆసక్తికరమైన ప్రమోషనల్ కంటెంట్‌తో క్యూరియాసిటీని పెంచింది.. ఈసినిమా టీజర్ మెలోడీ సాంగ్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఏఆర్ మోహన్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని జీస్టూడియోస్‌తో కలిసి హాస్య మూవీస్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో అల్లరి నరేష్ గిరిజన ప్రాంతమైన



మారేడుమిల్లిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఎన్నిలక విధులు నిర్వహించే ప్రభుత్వ అధికారిగా ఇంటెన్స్ పాత్రలో కన్పించనున్నారు. ఈసినిమా విడుదల కొంచెం ఆలస్యమైంది.. నవంబర్ 11న కాకుండా ఈచిత్రాన్ని 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈమేరకు అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈపోస్టర్‌లో గిరిజన ప్రాంతంలోపోలీసుల అధికారులతో ప్రయాణిస్తూ విచారిస్తున్నట్టుగా అల్లరి నరేష్ కన్పిస్తున్నారు.ఆనంది ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.. వెన్నెల కిశోర్,ప్రవీణ్, సంపత్‌రాజ్, ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు.. బాలాజీ గుప్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.




# శివనాగేశ్వరరావుకు పెద్ద ఫ్యాన్‌ని: సుకుమార్

ప్రణవచంద్ర, మాళవిక సతీషన్, తదితరులు ముఖ్యపాత్రల్లో కోటి శ్రీనివాసరావు, తనికెళ్ల భరణి, బెనర్జీ అతిథి పాత్రల్లో నటించిన చిత్రం 'దోచేవారెవరురా'.. ఐక్యూ క్రియేషన్స్ పతాకంపై బొడ్డు కోటేశ్వరరావు నిర్మించిన ఈచిత్రంలోని సుక్కు సుక్కు. సాంగ్‌ను దర్శకుడు సుకుమార్ విడుదల చేశారు.. సిరాశ్రీ సాహిత్యం అందించారు. సుకుమార్ మాట్లాడుతూ, ఒక సారి



దర్శకుడు అయిన తర్వాత ఎపుడూ ఏదో ఒకటి చేస్తుండాలని అనుకుంటారని, అందుకే శివ నాగేశ్వరరావుగారు వన్స్‌మోర్ అని ఒక యూట్యూబ్ ఛానల్ పెట్టారని, అందులో ఆయన అనుభవాలను ఒక్క అబద్ధం లేకుండా చాలా సిన్సియర్‌గా మాట్లాడారని అన్నారు. అజయ్ ఘోష్ చాల మంచి ఆర్టిస్టు అని, సినిమా పరిశ్రమకు ఆయన లేటుగా పరిచయం అయ్యారేమో అన్పిస్తుందన్నారు. నేను విడుదల చేసిన రెండో పాటలో సుక్కు సుక్కు అనే సౌండ్ నాకు బాగా నచ్చిందన్నారు. నా పేఉతో వచ్చిన ఈపాటలో 58ఏళ్ల అజయ్‌ఘోష్‌తో డాన్స్ చేయించాలి అనే ఆలోచన వచ్చిన శివనాగేశ్వరరావుకు హ్యాట్సాఫ్ అన్నారు. ఈసినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. శివనాగేశ్వరరావు మాట్లాడుతూ, సుకుమార్‌గారికి లవ్‌యూ చెబుతున్నానని అన్నారు.. అజయ్‌ఘోష్ రంగస్థలం, పుష్ప సినిమా ద్వారానే పూర్తిస్థాయి నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. ఆయన ముఖ్యపాత్రల్లో నటించిన ఈసినిమాతో మరో మెట్టెక్కుతారని అనుకుంటున్నానని అన్నారు.

# తెలుగు ప్రేక్షకులకు థాంక్స్: 'బొమ్మ బ్లాక్‌బస్టర్' యూనిట్

విజయీభవ ఆర్ట్స్ పతాకంపై నందు విజయ్‌కృష్ణ హీరోగా, యాంకర్ రష్మీగౌతమ్ హీరోయిన్‌గా విరాజ్ విరాట్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ ప్రవీణ్ పగడాల, బోసుబాబు నిడుమోలు, ఆనంద్‌రెడ్డి మద్ది, మనోహర్‌రెడ్డి యెడ సంయుక్తంగా నిర్మించిన చిత్రం బొమ్మ బ్లాక్‌బస్టర్. ఈనెల



4న ఈచిత్రం విడుదలై విజయవంతమైంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాటాడింది...చిత్ర నిర్మాతల్లో ఒకరైన బోసుబాబు మాట్లాడుతూ, నందు విరాట్, రష్మీలు ఎంచుకున్న కథకు, సీనియర్ ఆర్టిస్టులను కాకుండా కొత్త టాలెంట్ ఉన్న వారిని ఎంకరజ్ చేయాలనే ఉద్దేశ్యంతో తీసిన మా సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వసోతనందన్నారు. దీంతో ఇపుడు తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లను పెంచుతున్నామన్నారు.. ప్రశాంత్‌విహారి చక్కటి సంగీతం అందించారన్నారు.. దర్శకుడు మాట్లాడుతూ తన తొలి ప్రాజెక్టు అయిన ఈచిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావటం ఆనందంగా ఉందన్నారు. నటీనటులందరూ చక్కగా నటించారన్నారు.. ఈచిత్రం ఫ్యామిలీ ఆడియెన్స్ కలిసి చూసేలా ఉంటుందన్నారు.కార్యక్రమంలో చిత్ర హీరో నందు విజయ్‌కృష్ణ, హీరోయిన్ రష్మీగౌతమ్ తదితరులు మాట్లాడారు.

# 'నచ్చింది గాళ్ ఫ్రెండూ' ట్రైలర్

డిఫరెంట్ కథలతో ఆకట్టుకుంటున్న యువ హీరో ఉదయ్‌శంకర్ నటిస్తున్న కొత్త చిత్ర నచ్చింది గర్ల్ ఫ్రెండూ.. జెన్నీ హీరోయిన్‌గా నటిస్తోంది.. మధునందన్ మరో కీలకపాత్రలో నటిస్తున్నారు. కమర్షియల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ మూవీని దర్శకుడు గురుపవన్ తెరకెక్కిస్తున్నారు.. శ్రీరామ్ ఆర్ట్స్ బ్యానర్‌పై అట్లూరి ఆర్.సౌజన్య సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మిస్తున్నారు.. ఈనెల 11న ఈచిత్రం రిలీజ్ అవుతున్న ఈ మూవీ ట్రైలర్‌ను విక్టరీ వెంకటేష్ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు. ట్రైలర్ చాలా బాగుందన్నారు కాన్సెప్ట్‌కూడ



ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు... ఈసినిమాలో ఫ్యామిలీ ఎమెషన్స్‌తోపాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కూడ ఉన్నాయన్నారు. ఉదయ్ శంకర్‌కు మంచివిజయం దక్కుతుందని ఆశిస్తున్నానని అన్నారు. హీరో ఉదయ్‌శంకర్ మాట్లాడుతూ, ఈసినిమా యూత్‌కు బాగా కనెక్ట్ అవుతుందన్నారు. హీరోయిన్ జెన్నీఫర్ ఇమ్మాన్యుయేల్, కమెడియన్ మధునందన్ తదితరులు మాట్లాడారు. నిర్మాత అట్లూరి నారాయణ మాట్లాడుతూ, రామానాయుడు స్టూడియోస్‌లో విక్టరీ వెంకటేష్‌గారి చేతులమీదుగా ఈచిత్రం ట్రైలర్ లాంచ్ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. విక్టరీ వెంకటేష్‌గారు మా ట్రైలర్‌ను చూసి ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ మాకు ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు.. యూత్‌ఫుల్ కంటెంట్‌గా రూపొందిన ఈచిత్రం ఈనెల 11న రిలీజ్‌కు సిద్ధం అవుతుందన్నారు.. తప్పకుండా ప్రేఓకులు ఆదరిస్తారని నమ్ముతున్నామన్నారు.

# ఆకట్టుకుంటున్న 'వరిసు' సాంగ్ ప్రోమో

విజయ్ హీరోగా ఊపిరి, మహర్షి చిత్రాల దర్శకుడు వంశీ పైడిపల్లి దర్శకత్వంలో తాజాగా తెరకెక్కుతున్నచిత్రం 'వారసుడు'.. తమిళంలో వరిసు పేరుతో తెరకెక్కుతున్న ఈమూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత దిల్‌రాజు భారీస్థాయిలోనిర్మిస్తున్నారు.. థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈమూవీ వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ కానుంది.. శరత్‌కుమార్, ప్రకాష్‌రాజ్,జయసుధ, శ్రీకాంత్, ఖుష్బూ, స్నేహ తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు.. వరిసు మూవీ నుంచి రంజితమే.. అప పల్లవితోసాగే ఫస్ట్ సాంగ్ ప్రోమోనుతాజాగా యూట్యూబ్‌లో రిలీజ్ చేశారు.. ఈ సాంగ్‌ను ఎంఎం మానసితోకలిసి స్వయంగా హీరో విజయ్ ఆలపించారు.. వివేక్ లిరిక్స్ అందించారు. మంచి మాస్ బీట్ ట్యూన్‌తో లిరిక్స్ ఆకట్టుకుంటున్నాయి.. ఈ సాంగ్ ప్రోమోలో మరోసారి తన మార్క్ స్టెప్స్‌తో ఆట్టుకున్నారు విజయ్.. ఈ ప్రోమో ప్రస్తుతం యూట్యూబ్‌లో మంచి వ్యూస్‌తో దూసుకుపోతోది.. పూర్తి పాట నవంబర్ 5న విడుదల చేస్తున్నట్టు తెలిపారు.



# తేజ సజ్జ 'హనుమాన్' టీజర్ ముచ్చట్లు

యువహీరో తేజ సజ్జ హీరోగా డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ దర్శ కత్వంలో తెరకెక్కుతున్న సూపర్ హీరో చిత్రం హనుమాన్.. ఈచిత్రాన్ని అనౌన్స్‌మెంట్ చేసినప్పటి నుంచి సినిమాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె.నిరంజన్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. అయితే ఈచిత్రా నికి సంబంధించిన టీజర్ కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే.. ఎట్టకేలకు ఈ టీజర్ రిలీజ్ డేట్‌పై ఒక క్లారిటీ వచ్చింది.. ఈ టీజర్ రిలీజ్‌కు సంబంధించిన అప్‌డేట్‌ను నవంబర్ 7వ తేదీన విడుదల చేయనున్నారు. ఫిక్షనల్ స్టోరీగా ప్రేక్షకులముందుకు రాబో తున్న ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.






# భారీ వసూళ్లు

కన్నడ స్టార్ నటుడు రిషబ్‌శెట్టి హీరోగా సప్తమి గౌడ హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం కాంతారా. రిషబ్ స్వీయ దర్శకత్వంలో నే ఈచిత్రం తెరకెక్కింది.. ఇపుడు భారీ హిట్‌కాగా, తెలుగు సహా హిందీ, కన్నడలో సెన్సేషన్ రేపుతోంది.. తాజాగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్‌ను ఈచిత్రం అందుకుందని మేకర్స్ తెలిపారు. హిందీలో తాజా సమాచారం ప్రకారం 50కోట్ల నెట్ వసూళ్లను క్రాస్ చేసిందని తెలిసింది.. ఈచిత్రానికి అజనీష్ కనాథ్ సంగీతం అందించారు. హోంబలే ఫిల్మ్స్ నిర్మించింది..

# 'తునివు' ఫైనల్ వర్క్ కంప్లీట్

కోలీవుడ్ స్టార్ హీరో అజయ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం తునివు.. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. తన లాస్ట్ సూపర్‌హిట్ వలిమై దర్శకుడు హెచ్ వినోద్ తెరకెక్కించిన ఈ చిత్రంపై కూడ భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. కాగా మేకర్స్ తాజాగా ఈచిత్రం రిలీజ్ పనులు మొదలు పెట్టారు. ఇక ఈచిత్రంపై ఇపుడు లేటెస్ట్ అప్‌డేట్ ఒకటి తెలుస్తోంది.. హీరో అజిత్ ఈసినిమా కోసం తన డబ్బింగ్ వర్క్‌ను కంప్లీట్ చేశారు. దీంతో మేకర్స్ పోస్ట్‌ప్రొడక్షన్ పనులు అయితే మరింత వేగంగా చేయనున్నారని తెలిసింది.. తమిళనాట అయితే ఈసినిమాపై కూడ భారీ అంచనాలు ఉన్నాయి.. సంక్రాంతి రేసులో రిలీజ్ అనే సరికి అంచనాలు భారీగా ఉన్నాయి.. కాగా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ కోసం వేచిచూడాల్సిందే మరి. ఈచిత్రానిక జీబ్రాన్ సంగీతం అందిస్తున్నారు. బోనీకపూర్ నిర్మాణం వహిస్తున్నారు.



06-11Pg10exHMNWJQE:Layout 1 11/6/22 12:05 AM Page 1



# సెమీస్‌కు చేరిన ఇంగ్లండ్




## నాలుగు వికెట్ల తేడాతో లంకేయుల ఓటమి

**సిడ్నీ:** నువ్వానేనాఅన్న ఉత్కంఠతో జరిగిన పోరులో ఎట్టకేలకు శ్రీలంకపై ఇంగ్లండ్ జట్టు విజయం సాధించి సెమీస్‌కు చేరింది. ఆస్ట్రేలియాలో జరుగుతున్న టి20 ప్రపంచకప్ సూపర్12లో జోస్ బట్లర్‌సేన విజయం సాధించింది. ఈమ్యాచ్‌లో ఇంగ్లండ్ బ్యాటర్ బెన్‌స్టోక్స్ ఇంగ్లండ్‌కు కీలకంగా మారాడు. హైటెన్షన్‌లో జరిగిన ఈ స్కోర్‌మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు తడబడినా నిలబడి రాణించింది. చివరివరకూ క్రీజ్‌లో నిలిచిన బెన్‌స్టోక్స్ ఇంగ్లండ్‌కు విజయం అందించాడు. ఇంగ్లండ్ విజయంతో ఆస్ట్రేలియా సెమీస్ ఆశలు ఆవిరయ్యాయి. దానితో హోంటీమ్ కనీసం సెమీస్‌కు కూడాచేరకుండానే ఇంటిదారిపట్టింది. శ్రీలంక జట్టు నిర్దేశించిన 142 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు బట్లర్, అలెక్స్ హేల్స్ భారీ భాగస్వామ్యం తెచ్చారు. ఓవర్‌కు పదిపరుగుల రన్‌రేట్‌తో తొలి వికెట్‌కు 75 పరుగులుజోడించారు. కెప్టెన్‌జోస్ బట్లర్ 23 బంతుల్లో 28 పరుగులుచేసి తొలి వికెట్‌గా ఔట్ అయ్యాడు. బట్లర్ ఔట్ అయిన వెంటనే 30 బంతుల్లో 47 పరుగులుచేసిన హేల్స్‌కూడా క్రీజును వీడాడు.

ఓపెనర్లు ఇద్దరూ తొలి వికెట్‌కు 75 పరుగులు జోడించినా తర్వాత బ్యాటర్లు క్రీజులో నిలవలేకపోయారు. బెన్‌స్టోక్స్ ఒక్కడే రాణించి చివరివరకూ క్రీజ్‌లో నిలిచి ఇంగ్లండ్‌కు విజయం అందించాడు. 36 బంతులు ఆడిన స్టోక్స్ రెండుఫోర్లతో 44పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. బ్రూక్ నాలుగు, లివింగ్‌స్టోన్ నాలుగు, మొయిన్ ఆలీ ఒకటి, శామ్‌కరన్ ఆరుపరుగులకే పెవిలియన్ చేరారు. శ్రీలంక బౌలర్లలో వానిందు హసరంగ, ధనుంజయ డిసిల్వ లాహిరి కుమార తలో రెండు వికెట్లుతీసారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంక 20 ఓవర్లలో 141 పరుగులు చేసింది. ఓపెనర్లు షనక, కుశాల్‌మెండిస్ పవర్‌ప్లేలో అద్భుతమైన ప్రదర్శనతో రాణించారు. తొలి వికెట్‌కు ఇద్దరూ కలిసి నాలుగు ఓవర్లలో 39 పరుగులుజోడించారు. ప్రపంచకప్‌లో శ్రీలంక ఓపెనర్ల అత్యధిక భాగస్వామ్యం కూడా ఇదేకావడం విశేషం మెండిస్ 14 బంతుల్లో ఒకఫోర్ ఒకసిక్స్‌తో 18 పరుగులుచేసి బౌండరీ వద్ద దొరికిపోయాడు. మరో ఓపెనర్ నిసాంక ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలుచూపించాడు. 45 బంతుల్లో రెండుఫోర్లు ఐదు సిక్సర్లతో 67 పరుగులుచేసపి 16వ ఓవర్‌లో రాణించారు.

ఒకదశలో 170 పరుగుల మార్క్‌దాటిస్తారనుకున్న శ్రీలంక బ్యాటర్లు చివరిలో వరుస వికెట్లు నష్టపోయారు. 20 ఓవర్లలోకేవలం 141పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది. భానుక రాజపక్స 22 పరుగులు తప్ప మిగిలినవారంతా సింగిల్ డిజిట్‌కే క్రీజును వీడారు. ధనుంజయ డిసెల్వ తొమ్మిది, అసలంకఎనిమిది, కెప్టెన్ షనక మూడు, హసరంగ తొమ్మిదికరుణరత్న డకౌట్‌గా పెవిలియన్‌చేరారు. ఇంగ్లండ్ బౌలర్లలో మార్క్ ఉడ్ ఆరంభంలో భారీగాపరుగులు ఇచ్చినా చివరిలో చెలరేగి మూడు వికెట్లు తీసాడు. బెన్‌స్టోక్స్, క్రిస్‌వోక్స్, శామ్‌కరన్, ఆడిల్‌రషీద్ తలోవికెట్ తీసారు. దీనితో ఇంగ్లండ్‌జట్టు సెమీస్‌కు చేరింది. గ్రూప్‌వన్‌లో ఇప్పటికే న్యూజిలాండ్‌చేరుకోగా ఇంగ్లండ్‌కూడా ఇపుడుచేరింది. ఆస్ట్రేలియాతోసహా మిగిలిన జట్లు ఇంటిబాటపట్టాయి.



## జింబాబ్వేతో టీమిండియా అమీతుమీ!

### నేడు మెల్‌బోర్న్‌లో సెమీస్ కీలకమ్యాచ్

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా కీలకపోరుకు సిద్ధం అయింది. గ్రూప్2నుంచి సెమీఫైనల్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన పోరులో జింబాబ్వేతో రోహిత్‌సేన అమీతుమీకి సిద్ధం అయింది. మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్ వేదికగా ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభం అయ్యే మ్యాచ్‌లో భారత్‌నెగ్గితే ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా సెమీస్‌చేరుతుంది. గ్రూప్ టాపర్‌గా కూడా నిలుస్తుంది. ఒకవేళ ఓడితే ఇపుడు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. దాంతో ఈమ్యాచ్‌లో విజయమే లక్ష్యంగా భారత్ బరిలోకి దిగుతోంది. ఇక టి20 ప్రపంచకప్‌లో ఇప్పటికే భారత్ నాలుగు మ్యాచ్‌లు ఆడింది. అయితే ఈ నాలుగు మ్యాచ్‌ల్లోనూ వికెట్‌కీపర్‌గాఉన్న దినేశ్‌కార్తీక్ ఆశించినస్థాయిలోఆడలేదు. ఫినిషర్‌గా తనమీదున్న నమ్మకం నిలబెట్టుకోలేకపోయాడు. దాంతో దినేస్‌కార్తీక్‌ను పక్కనూపెట్టి ఆతడిస్థానంలో రిషబ్ పంత్‌కు ఛాన్స్ ఇవ్వవచ్చు. అదేసమయంలో బౌలర్‌గా బ్యాటర్‌గా విఫలం అవుతున్న అక్షర్‌పటేల్‌ను కూడా ఈమ్యాచ్‌నుంచి తప్పించే అవకాశం ఉంది. ఆతడి స్థానంలో యుజువేంద్ర చాహల్‌ను తుదిజట్టులోకి తీసుకునే అవకాశం లేకపోలేదు. టి20 ప్రపంచకప్‌లో ప్రధానసమస్య భారత్‌కు ఓపెనింగే. నాలుగుమ్యాచ్‌ల్లోనూ ఓపెనర్లు రోహిత్ రాహుల్‌లు బోణీ చేయలేకపోయారు. రాహుల్ గత మ్యాచ్‌లో అర్ధసెంచరీసాధించి ఫామ్ లోకి రావడం మంచిపరిణామమే. అయితే రోహిత్ ఫామ్ ఆందోళనకలిగిస్తోంది. ఒక్కనెదర్లాండ్స్‌పై మినహా ఇతర అన్ని మ్యాచ్‌లోను నిరాశపరిచాడు. నెదర్లాండ్స్‌పై అర్ధసెంచరీచేసినా ఆది రోహిత్‌స్థాయి ఆటకానేకాదు. అందుకే రోహిత్‌ఫామ్‌లోకి రావడాలని టీమిండియా ఫాన్స్ కోరుతున్నారు. ఇక జట్టుబ్యాటింగ్ భారం మొత్తం కోహ్లీ,సూర్యకుమార్ యాదవ్‌లేమోస్తున్నారు. హార్థిక్‌కూడా గడచిన రెండుమ్యాచ్‌ల్లో పెద్దగా రాణించలేదు. ఈ సమస్యలను భారత్ క్లియర్‌చేసుకుంటే ఈ టి20 ప్రపంచకప్‌లో భారత్‌ను ఆపడం ప్రత్యర్థుల వల్లకాదని చెప్పవచ్చు. జింబాబ్వేమ్యాచ్‌కు రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్,కోహ్లీ, ఎస్‌కేయాదవ్, హార్థిక్ పాండ్యా, రిషబ్‌పంత్, అశ్విన్, అక్షర్‌పటేల్, చాహల్, షమీ, భువనేశ్వర్‌కుమార్, అర్షదీప్‌సింగ్‌లు ఉంటారని అంచనా.

## టి20 టోర్నీ తర్వాతనే ఐపిఎల్ ఉమన్ టోర్నీపై నిర్ణయం: రోజర్ బిన్నీ



**న్యూఢిల్లీ:** పురుషుల ఐపిఎల్ అంటేనే క్యాష్‌రిచ్‌లీగ్‌గా అందరికీ తెలిసిందే.ఇపుడు అదే తరహాలో మహిళల ఐపిఎల్‌ను కూడా నిర్వహించేందుకు బిసిసిఐ నిర్ణయించింది. ఈ లీగ్‌ఎలా నిర్వహించాలి, ఎన్ని జట్లు ఉంటాయన్న వివరాలపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. అయితే త్వరలోనే నిర్ణయాలు తీసుకుంటామని బిసిసిఐ కొత్త అధ్యక్షుడు రోజర్‌బిన్నీ తెలిపారు. గంగూలీ సారథ్యంలో ఉన్నపుడు మహిళల ఐపిఎల్‌ప్రతిపాదన వచ్చింది. వచ్చే ఏడాదిలో పురుషుల ఐపిఎల్‌కు ముందే మార్చిలోనే మహిళల ఐపిఎల్‌ను నిర్వహించాలని నిర్ణయించాడు. మొత్తంఐదు జట్లతో ఈటోర్నీ ప్రారంభించాలని ప్రతిపాదించాడు. లీగ్‌రూపురేఖలపై ఒక ఐడియా రాకముందే బిసిసిఐ వార్షిక సమావేశంలో ఈప్రతిపాదనకు ఆమోదం లభించింది. మహిళల ఐపిఎల్‌పరంగా తాము కూడా సత్వరనిర్ణయాలు తీసుకుంటామని కొత్త అధ్యక్షుడు బిన్నీ అన్నాడు. లీగ్ ఏర్పాటుకు అవసరమైన చర్యలన్నీ ముగిసాయని, జట్ల విభజన ఇంకా ఖరారుకాలేదని, తదుపరి బిసిసిఐ సమావేశంలో ఒకనిర్ణయం తీసుకుంటామని చెప్పాడు. మహిళల ఐపిఎల్‌తోపాటు టీమిండియా చీఫ్ సెలక్టర్ చేతన్‌శర్మ భవిష్యత్తుకూడా తేలనుంది. న్యూజిలాండ్, బంగ్లాదేశ్ పర్యటనలకు ప్రకటించిన జట్లలో అర్హత ఉన్న ఆటగాళ్లకు అవకాశం దక్కలేదన్న విమర్శలు వచ్చాయి దానికితోడు సెలక్షన్ కమిటీలో వెస్ట్‌జోన్‌కు ప్రాతినిధ్యం వహించేవాళ్లులేరని విమర్శలొచ్చాయి. తదుపరి బిసిసిఐ వార్షిఖ సమావేశంలో సమిష్టిగా చర్చిస్తామని, ప్రపంచకప్ ముగిసిన తర్వాతనే ఈసమావేశం ఉంటుందని బిన్నీ స్పష్టంచేసాడు.




## రన్‌మెషిన్‌కు బర్త్‌డే విషెస్

### 34వ ఏట అడుగిడిన కోహ్లీ

**న్యూఢిల్లీ:** బర్త్‌డే బోయ్ విరాట్‌కోహ్లీకి ప్రపంచ వ్యాప్తంగా నెటిజన్లు, క్రికెటర్లనుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. టి20 ప్రపంచకప్‌లో అదరగొడుతున్న విరాట్‌కోహ్లీ 34వ ఏట ప్రవేశించాడు. అభిమాన క్రికెటర్‌పుట్టినరోజు వేడుకలను ఫ్యాన్స్ అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఒకథియేటర్‌వద్ద భారీ కటౌట్ ఏర్పాటుచేసారు.జ ఆసీస్‌లో ఉన్న కోహ్లీజట్టుసభ్యుల సమక్షంలో కేక్‌కోసం అందరికీ పంచాడు. ఈ విడియోను బిసిసిఐ షేర్‌చేసింది. భారత టి20 లీగ్‌లో సహచరులుగా బెంగలూరుకు ప్రాతినిధ్యం వహించిన ఎబి డివిలియర్స్‌కూడా ప్రత్యేకశుభాకాంక్షలు తెలిపాడు. దినేశ్‌కార్తీక్, ఛతేశ్వర్‌పుజారా, క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు, వసీం జాఫర్‌లు శుభాకాంక్షలు చెపుతు పోస్టులుపెట్టారు. కోహ్లీ సతీమణి బాలివుడ్‌నటి అనుష్కశర్మ ఇన్‌స్టా వేదికగా ఆతడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. కోహ్లీ సరదా ఫోటోలను షేర్‌చేసి ఆమె నిన్ను ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటానని రాసుకొచ్చింది. కోహ్లీకెప్టెన్‌గా వ్యవహరించిన రాయల్‌చాలెంజర్స్ బెంగళూరు మేనేజ్‌మెంట్‌కూడా కోహ్లీకి శుభాకాంక్షలు చెపుతూ ట్వీట్‌చేసింది.

## భారత్‌పాక్‌లమధ్య ద్వైపాక్షిక సిరీస్‌లుజరగాలి


### ఆసీస్ మాజీ కెప్టెన్ ఇయాన్‌చాపెల్



**సిడ్నీ:** ఇండియా పాకిస్థాన్‌జట్లమధ్య ద్వైపాక్షిక మ్యాచ్‌లు జరగాలనిఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఇయాన్‌చాపెల్ పేర్కొన్నారు. సిడ్నీలో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆటపై ఉన్న ప్రేమ ఆటగాళ్లను ఐక్యంచేస్తుందన్నారు. భారత్ పాకిస్థాన్‌ద్వైపాక్షిక క్రికెట్ ఆడకపోవడంపై తన అభిప్రాయాలు చెపుతూ హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సిరీస్‌లు జరగకపోవడానికి రాజకీయ నాయకులేకారణమని అనానడు. నేను 1996లో టొరంటోలో ఒక టోర్నమెంట్‌చసానని, అక్కడ భారత్ పాకిస్థాన్ రెండూ ఆడుతున్నాయని, రెండువైపులా ఆటగాళ్లతోమ ఆట్లాడటం నాకు ఇప్పటికీ గుర్తుందని, ఎందుకు మీరు ఇష్టపడరని నేను అడిగితే బాగా కలిసిపోతామని చెప్పారు. రాజకీయ నాయకులమధ్యనే ఈసమస్య అని ఆయన అన్నారు. వీరిద్దరిమధ్య శతృత్వానికి కారణం రాజకీయ నాయకులేనని ఇయాన్‌చాపెల్ వెల్లడించాడు. యుఎఇలో భారత్ పాకిస్తాన్‌జట్లు మ్యాచ్‌కంటే మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్‌లో ఆడటం మంచిదన్నారు. పాక్ మాజీ క్రికెటర్ ఇంతిఖాబ్ తో తాను అత్యంత సన్నిహితంగా ఉంటానని చెప్పాడు. మైదానంలోనే తాముప్రత్యర్థులమని, మంచి స్నేహితులుగా ఉంటామన్నాడు. టి20 ప్రపంచకప్‌లో వెస్టిండీస్ తదుపరి రౌండ్‌కు చేరకపోవడంపై ఆస్ట్రేలియా మాజీకెప్టెన్ నిరాశ వ్యక్తంచేసాడు. బాబర్ ఆజం అత్యుతమ ఆటగాడని, ఆతడిని అన్ని గేమ్‌ఫార్మట్లలో అద్భుతంగా ఆడగల సమర్థుడని అన్నాడు.

## పెరిగిన పిఎన్‌జి, సిఎన్‌జి ధరలు

**ముంబై, నవంబరు 5:** ఒక వైపు నిత్యావసర సరకుల ధరలతో పాటు అన్నింటి ధరలు పెరిగిపోతున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు కూడా వేగంగా పెరిగి ప్రస్తుతం బ్రేకులు పడ్డాయి. ఇలాంటి సమయంలో పిఎన్‌జి, సిఎన్‌జి ధరలు కూడా మరోసారి పెరగడం వాహన దారులకు షాకిచ్చినట్లయింది. సిఎన్‌జి, పిఎన్‌జి ధరలు మరోసారి పెరిగాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ధరల పెరుగుదల ఆందోళనకు గురి చేసింది. రాష్ట్ర నియంత్రణలో ఉన్న గ్యాస్ సరఫరాదారు మహానగర గ్యాస్ లిమిటెడ్ (ఎంజిఎల్ మరోసారి సిఎన్‌జి, పైప్డ్ ఎల్‌పిజి అంటే పిఎన్‌జి ధరలను పెంచింది. ఆర్థిక దితీయార్థంలో దేశీయంగా ఉత్పత్తి అయ్యే గ్యాస్ ధరను అక్టోబరు ప్రారంభంలో కేంద్రం 40శాతం పెంచింది. అంతకుముందు ఏప్రిల్‌లో కూడా గ్యాస్ ధర 110 శాతం పెరిగింది. ధరలు పెరిగిన తర్వాత సిఎన్‌జి కిలో ధర రూ.3.50పెరిగి రూ.89.50కి చేరింది. అదే సమయంలో దేశీయ పిఎన్‌జి క్యూబిక్ మీటర్‌కు రూ.1.50 నుంచి రూ.54 వరకు పెరిగింది. కొత్త ధరలు శుక్రవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. ఏప్రిల్ 1న వాహనాల్లో ఇంధనం ఉపయోగించే సిఎన్‌జి ధర కిలో రూ.60 ఉండగా, దేశీయంగా ఎల్‌పిజి, పిఎన్‌జి క్యూబిక్ మీటర్‌కు రూ.36గా ఉంది. గ్యాస్ కొరతను దృష్టిలో పెట్టుకుని ఎంజిఎల్ సరఫరా 10శాతంతగ్గిందని, ఇది డిమాండ్ నిలకడ కారణంగా అధికధరలకు గ్యాస్‌కొనుగోలు చేయవలసి వస్తోందని ఎంజిఎల్ తెలిపింది.



## డీజిల్ వాహనాలు ప్రవేశిస్తే రూ.20వేల పెనాల్టీ

**న్యూఢిల్లీ, నవంబరు 5:** దేశరాజధాని ఢిల్లీని వాయు కాలుష్యం కమ్మేసింది. గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి పడిపోయింది. దీంతో కాలుష్య నియంత్రణకు ఆప్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా డీజిల్ వాహనాల రాకపోకలపై పలు ఆంక్షలు విధించింది. అత్యవసర, నిత్యావసర వస్తువులను తరలించే వాహనాలు మినహా, మిగతా డీజిల్ వాహనాలు ఢిల్లీలోకి ప్రవేశించకూడదని ఆదేశాలు జారీచేసింది. నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే రూ.20వేల వరకు జరిమానా విధిస్తామని ఢిల్లీ రవాణా శాఖ ఓ ప్రటకనలో తెలిపింది. ఎలక్ట్రిక్ వాహనాలతో పాటు సిఎన్‌జి వాహనాల రాకపోకలపై ఎలాంటి ఆంక్షలు లేవని రవాణా శాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. అదేవిధంగా అత్యవసర వస్తువులను సరఫరా చేసే వాహనాలకూ ఆంక్షలు వర్తించవని వివరించారు. బిఎస్ 3 పెట్రోల్, బిఎస్ 4 డీజిల్ వాహనాలకు మాత్రం ఢిల్లీలోకి ప్రవేశం లేదని స్పష్టం చేశారు. ప్రజా రవాణా కోసం 1000 సిఎన్‌జి బస్సులను అద్దెకు తీసుకోనున్నట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఢిల్లీలో పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోందని రవాణా శాఖ మంత్రి కైలాష్ గెహ్లాట్ చెప్పారు. కాలుష్య నియంత్రణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అదే సమయంలో నిత్యావసర వస్తువులను తరలించే వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. అనవసర ప్రయాణాలు మానుకోవాలని, బయటకు వెళ్లాల్సి వస్తే ప్రజా రవాణా సదుపాయాలను ఉపయోగించుకోవాలని ప్రజలకు మంత్రి కైలాష్ విజ్ఞప్తి చేశారు.



# వాణిజ్యం

## డిసిబి బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

**ముంబై, నవంబరు 5:** ప్రముఖ ప్రైవేట్ రంగ డిసిబి బ్యాంకు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసిఎల్‌ఆర్)ను 27 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. సవరించిన రేట్లు నవంబరు 5వ తేదీ నుంచి అమల్లోకి వచ్చాయి. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంకు కీలక రేటును ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 0.90 శాతం పెంచింది. దీంతో బ్యాంకులు కూడా వడ్డీరేట్లను పెంచుతున్నాయి. తాజాపెంపుతో డిసిబి బ్యాంకు ఒక యేడాది ఎంసిఎల్‌ఆర్ 9.96శాతం నుంచి 10.23 శాతానికి పెరిగింది. అలాగే ఒక నెల వడ్డీరేటు 9.63 శాతం, మూడు నెలల ఎంసిఎల్‌ఆర్ 9.79శాతం, ఆరు నెలల వడ్డీరేటు 10.02 శాతంగా, ఓవర్‌నైట్ వడ్డీరేటు 9.58శాతానికి చేరుకుంటాయని బ్యాంకు వివరించింది. బ్యాంకులు వడ్డీరేటును సవరించడం వల్ల ముఖ్యంగా ఒక యేడాది కాలవ్యవధి ఉన్న వడ్డీ రేటు వల్ల గృహ, వ్యక్తిగత, వాహన రుణాలపై వడ్డీరేట్లు భారంగా మారనున్నాయి.




## శామ్‌సంగ్ రూ.14,400 కోట్ల ఫోన్‌ల విక్రయం

**న్యూఢిల్లీ, నవంబరు 5:** దక్షిణ కొరియా దిగ్గజం శాంసంగ్ ఇండియా సెప్టెంబర్-అక్టోబర్‌లో రూ.14,400 కోట్ల విలువైన మొబైల్ ఫోన్‌లను విక్రయించింది. పండుగ సీజన్ కావడంతో ఫోన్ల అమ్మకాల్లో గణనీయమైన పురోగతిని కనబరచింది. 2022 మొదటి మూడు త్రైమాసికాలలో ప్రీమియం కేటగిరీ స్మార్ట్‌ఫోన్‌లలో 99శాతం వృద్ధిని నమోదుచేసినట్లు కంపెనీ అధికారులు తెలిపారు. 5జి టెక్నాలజీ లాంచ్ కాకముందే ఈ విభాగంలో స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు విపరీతం గా పెరిగాయి. ఈ యేడాది జనవరి-సెప్టెంబర్ మధ్య కాలంలో 5జి స్మార్ట్‌ఫోన్‌ల విలువపరం గా అమ్మకాలు 178 శాతం పెరిగినట్లు శాంసంగ్ ఇండియా సీనియర్ డైరెక్టర్, ప్రొడక్ట్ మార్కెటింగ్ హెడ్ ఆదిత్య బబ్బర్ తెలిపారు. గత యేడాది పండుగ సీజన్‌లో జరిగిన అమ్మకాలతో పోలిస్తే ప్రస్తుతం రెండంకెల వృద్ధి నమోదైంది. టైర్ 2,3 పట్టణాల్లో మార్కెట్ వృద్ధి మెరుగ్గా ఉంది. గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 2022 జనవరి-సెప్టెంబర్‌లలో రూ.30 వేల కంటే ఎక్కువ ధర కలిగిన ప్రీమియం సెగ్మెంట్ స్మార్ట్‌ఫోన్‌లో కంపెనీ విలువపరంగా 99శాతం వృద్ధిని నమోదు చేసింది. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ నివేదిక ప్రకారం, జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో విలుపపరంగా 18శాతం మార్కెట్‌వాటాతో ఇండియాలో శాంసంగ్ రెండవ అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ అమ్మకం దారుగా ఉంది. ఈ యేడాది మొదటి తొమ్మిదినెలల్లో మొత్తం మొబైల్ ఫోన్ల వ్యాపారం 20శాతం పెరిగింది. అలాగే 22శాతం రెవెన్యూ మార్కె ట్ వాటా కలిగి ఉన్నట్లు కంపెనీ పేర్కొంది.

## ఎయిర్ ఇండియాలో రెండో విడత విఆర్ఎస్





**ముంబై, నవంబరు 5:** ఎయిర్ ఇండియా తిరిగి తన సొంత గూటికి వచ్చిన తర్వాత కొత్త రూపం సంతరించుకునే పనిలో ఉంది. ఇందులో భాగంగా టాటాలు పలు చర్యలు తీసుకుంటున్నారు. గత జూన్ నుంచి విఆర్ఎస్ స్కీమ్ కింద పలువురు ఉద్యోగులు వెళ్లిపోతారనే ఉత్కంఠ చాలా మందిలో నెలకొంది. ఒకప్పుడు ప్రభుత్వ యాజమాన్యంలో నడిచిన ఎయిర్ ఇండియా టాటాల చేతిలోకి రాగానే యువ ఉద్యోగులను రిక్రూట్ చేసుకుంటోంది. ఈ రిక్రూట్ చేసుకుంటోంది. ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఇతర ఎయిర్‌లైన్ కంపెనీలను ఎంతగా ప్రభావితం చేసిందో అప్పట్లో అందరికి తెలుసు. లేబర్ ఖర్చులను తగ్గించడానికి మరోసారి విఆర్ఎస్ అమలుకు కంపెనీ ప్రకటన చేయడం విశేషం. రానున్న రెండు, మూడు నెలల్లో రెండవ విఆర్ఎస్ స్కీమ్ ఉద్యోగులకు అందుబాటులోకి రావచ్చని తెలుస్తోంది. మొదటిసారి విఆర్ఎస్ స్కీమ్ కింద 1500 మంది ఉద్యోగులను టాటాలు విడిచిపెట్టారు. తొలి విఆర్ఎస్ స్కీమ్‌లో 40యేళ్ల పైబడిన ఉద్యోగులు, 20 యేళ్ల నిరంతరంగా కంపెనీలో పనిచేసిన వారు వెళ్లిపోవచ్చని ప్రకటించారు. అప్పట్లో వెళ్లిపోయిన ఉద్యోగులకు రూ.లక్ష గ్రాట్యుటీని అందించింది. ఎయిర్ ఇండియాలో ప్రస్తుతం 12,085 మంది ఉద్యోగులు ఉండగా, అందులో 8,084 మంది పర్మనెంట్ ఉద్యోగులు. ఉద్యోగుల నిర్దిష్ట వయస్సు, స్వభావాన్ని బట్టి ఈ విఆర్ఎస్ స్కీమ్ కింద వదిలివేయవచ్చని చెప్పబడింది. అత్యుత్తమ నైపుణ్యం కలిగిన ఉద్యోగులను కంపెనీలోకి తీసుకురావడానికి ఎయిర్ ఇండియా ఈ కొత్త విఆర్ఎస్ స్కీమ్‌తో ముందుకు వచ్చిందని తెలుస్తోంది.

## టాటా మోటార్స్ ధరల పెంపు

**ముంబై, నవంబరు 5:** దేశీయ దిగ్గజ సంస్థ టాటా మోటార్స్ కీలక నిర్ణయం తీసుకుంది. తన ప్యాసింజర్ వాహనాలపై ధరలు పెంచుతున్నట్లు నవంబరు 5న ప్రకటించింది. ఈ పెంపుదల స్వల్పస్థాయిలో, వేరియంట్, మోడల్ ఆధారంగా 0.9శాతం ఉంటుందని సంస్థ తెలిపింది. ఈ ధరల పెరుగుదల నవంబరు7 నుంచి అమల్లోకి వస్తుందని కంపెనీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఉత్పత్తికి అవసరమైన ఇన్‌పుట్ ఖర్చులు పెరగడం వల్ల కంపెనీ ఆర్థిక ఫలితాలు అనుకున్న స్థాయిలో ఉండడంలేదు. ధరలను స్వల్పస్థాయిలో పెంచడం ద్వారా ఇన్‌పుట్ ఖర్చుల భారాన్ని తగ్గించుకోవచ్చని టాటా మోటార్స్ తెలిపింది. ఇంతకుముందు జులైలో టాటా మోటార్స్ తన ప్యాసింజర్ వాహనాలపై 0.55శాతం స్వల్పంగాధరలను పెంచింది. టాటామోటార్స్ గతయేడాది అక్టోబర్ నెలలో మొత్తం 67,829 యూనిట్లను విక్రయించగా, ప్రస్తుతం 2022 అక్టోబర్‌లో అమ్మకాలు 15.49 శాతం పెరిగి 78,335 యూనిట్లకు చేరుకున్నాయి. ప్యాసింజర్ వాహనాల ఎగుమతులు గత యేడాది అక్టోబర్‌లో 230 యూనిట్ల నుంచి ప్రస్తుత యేడాది ఇదే నెలలో 10శాతం తగ్గి 206 యూనిట్లకు చేరుకున్నాయి. టాటా మోటార్స్ దేశవ్యాప్తంగా టియాగో, పంచ్, నెక్సాన్, సఫారీ వంటి అనేక రకాల ప్యాసింజర్ వాహనాలను విక్రయిస్తోంది.

## టోల్ ఛార్జీలపై కొత్త విధానం !

**ముంబై, నవంబరు 5:** వాహన దారులకు గుడ్‌న్యూస్. త్వరలోనే కొత్త టోక్ వసూలు విధానం అమల్లోకి రానుంది. ఇప్పుడు నడుస్తున్న ఫాస్టాగ్ విధానం మారిపోనుంది. ప్రస్తుతం ఫాస్టాగ్ విధానంలో ఒక టోల్ ప్లాజా వద్ద వాహనం క్రాస్ చేస్తున్న సమయంలో ఆర్‌ఎఫ్ఐడి స్కాన్ ద్వారా సదరు వాహన నంబర్‌కు అనుసంధానమై ఉన్న బ్యాంకు ఖాతా నుంచి బ్యాలెన్స్ డెబిట్ అయిపోతోంది. కానీ కొత్త విధానంలో అలా కాదు. ఒక టోల్ ప్లాజా క్రాస్ చేసిన తర్వాత కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోకి ఆగిపోతే ఏంటీ? అంత ఛార్జీ చెల్లించడం అనవసరం కదా? కొద్ద విధానంలో టోల్ ప్లాట్ క్రాస్ చేసిన తర్వాత మూడు కిలోమీటర్ల దూరంలో ఆగిపోతే, అంత వరకే టోల్ ఛార్జీ చేస్తారు. శాటిలైట్ నేవిగేష్‌సిస్టమ్ ఆధారంగా వాహనం ఎంత దూరం వెళ్లి ఆగిపోయిందన్నది సిస్టమ్ ఆటోమేటిగ్గా గురించి, ఛార్జీని సదురు వాహనదారుని ఖాతా నుంచి డెబిట్ చేసుకుంటుంది. ఒక టోల్ రోడ్డుపైకి వాహనం ఎన్నో కిలోమీటర్ వద్ద ప్రవేశించి, ఎన్నో కిలోమీటర్ వద్ద ముగించిందన్నది నూతన విధానంలో గుర్తించి ఛార్జీ వసూలు చేస్తారు. దీని వల్ల వాహనదారులకు చాలా ఆదా అవుతుంది. జర్మనీ, రష్యా తదితర దేశాల్లో ఈ విధానంలోనే టోల్ ఛార్జీ వసూళ్లు అమల్లో ఉన్నాయి. ఈ విధానాన్ని మన దేశంలోనూ అమలు చేయాలన్నది కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం. ప్రస్తుతం ప్రయోగాత్మక పరీక్షలో ఉంది. ఇందుకోసం వాహనాల్లో శాటిలైట్ నేవిగేషన్ సిస్టమ్ పరికరాలను అమర్చాల్సి ఉంటుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.